A. 000436

సంపుటం: IV
నెం. 2

16 మార్చి, 1999,
మంగళవారము,
శక సం. 1920,
ఫాల్గుణ – 25).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు
అధికార నివేదిక
విషయ సూచిక

		పేజీ నెం.
1.	సభా కార్యక్రమము. వాయిదా తీర్మానముల అనుమతి గురించి	191
2.	ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు	199
3.	స్వల్పవ్యవధి ప్రశ్నలు	229
4.	జీరో అవర్	238
5.	ప్రకటన. ఏజెన్సీ ఏరియాలోవున్న గిరిజన, గిరిజనేతరుల సమస్యలపై నియమించిన సభాసంఘంలో శ్రీ కుంజా బొజ్జి నియామకం గురించి	252
6	అర్జీల సమర్పణ	252

(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1999

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ ఎమ్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ జి. బుచ్చయ్య చౌదరి
		శ్రీ కె. జయరాం
		శ్రీ కరణం రామచంద్రరావు
		శ్రీ బషీరుద్దిన్ బాబూఖాన్
		శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్
		శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ పి. వెంకటేశ్వర్
కార్యదర్శి		శ్రీ ఎస్.డి. కమలాకర్
సంయుక్త కార్యదర్శులు		శ్రీ బి.వి. శర్మ
		శ్రీ కె. తుల్జావందసింగ్
ఉప కార్యదర్శులు		శ్రీ టి.వి సత్యనారాయణ
		శ్రీ కె.వి డేవిడ్ జ్ఞానకన్
		శ్రీ ఆర్. భాస్కరన్
		శ్రీ సయ్యద్ అహమద్
		శ్రీ ఎస్.వి. రామిరెడ్డి
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి వి. జయకుమారి
		శ్రీమతి ఇందిరాగాంధి
		శ్రీ పి. కాశిరాజు
		శ్రీ కె. హరివారాయణరావు
		శ్రీ పి. వెంకటరామారావు
		శ్రీ ఎం.ఎ. సిద్దిఖీ
		శ్రీ ఎస్.ఆర్.పి వర్మరాజు
		శ్రీ బి పద్మారెడ్డి
		శ్రీ మహమ్మద్ దావూద్ అలీ
		శ్రీ జి.ఎస్. గోపాలకృష్ణ
		శ్రీ జి. నారాయణరెడ్డి
		శ్రీ ఐ రాధాకృష్ణమూర్తి
		శ్రీమతి బి. కనకరామలక్ష్మి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ ఎస్ రాజ సదారామ్

మంగళవారము, మార్చి 16, 1999

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)
గౌ సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

సభా కార్యక్రమము
వాయిదా తీర్మానముల అనుమతి గురించి

(అన్ని ప్రతిపక్ష పార్టీలకు చెందిన గౌరవసభ్యులు వారి, వారి స్థానాలలో నిలబడి వారు ఇచ్చిన వాయిదా తీర్మానాలపై మాట్లాడ ప్రయత్నించారు.)

శ్రీ పాటూరు రామయ్య(నిడుమోలు) - పబ్లిక్ అండర్‌టేకింగ్ ఇండస్ట్రీస్

శ్రీ డి రాజగోపాల్(ఆవంట) ఎస్.ఎస్ ఐ డి సి. మూసి వేస్తున్నారు సర్

Mr. Speaker:- I have received four Adjournment Motions. I- Adjournment Motion given notice of by,—

1. Sri Puvvada Nageswara Rao
2. Sri Ch. Rajeswara Rao
3. Sri Vanka Satyanarayana
4. Sri K. Subba Raju
5. Sri K. Ramakrishna
6. Sri D. China Mallaiah
7. Sri Ch. Vittal Reddy
8. Sri M. Anjaneyulu
9. Sri G. Yadagiri Reddy
10. Sri U. Narayana Rao
11. Sri V. Abbaiah

and

12. Sri G. Demudu

With regard to the brutal killing of a girijan women Tolen Kanthamma aged 32 years by the police at 11.30 p m. on 9.3.1999 in Jaggayagudem village of Gundala Mandal of Khammam District has been disallowed. మీరు వోటేసు యివ్వండి, లేకపోతే రేపు వోటే డిమాండ్ వర్చకు వచ్చినప్పుడు మాట్లాడండి;

II. Adjournment Motion given notice of by Smt. N. Lakshmi Parvathi: ,

With regard to the recommendations of Minorities Welfare Committee for creation of a status of Backward Classs to the Minorities and for providing Grant-in-Aid to all Minority Educational Institutions has been disallowed.

III. Adjournment Motion given notice of by:

1. Sri Paturu Ramayya
2. Sri Narra Raghava Reddy
3. Sri Jakka Venkaiah
4. Sri M.A. Gafoor
5. Sri E. Narasimha Reddy
6. Sri N. Ramamohana Rao
7. Smt. P. Bharathi
8. Sri D. Rajagopal
9. Sri K. Venkakta Narsaiah
10. Sri Kunja Bojji
11. Sri K. Ramulu
12. Sri S. Venkata Veeraiah
13. Sri J. Ranga Reddy
1. Sri T. Chenchaiah

and

15. Sri Ch. Raji Reddy

with regard to the proposed closure and privatisation of certain Public Sector Undertakings like A.P. State Irrigation Development Corporatiion, A.P. State Small Scale Industries Development Corporation, A.P. State Meat and Poultry Development and Allwyn Watch Limited by the State Government causing hardship to the employees has been disallowed.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి(మక్తల్):- అధ్యక్ష,

మిష్టర్ స్పీకర్:- వేరే నోటీసు అయినా యివ్వండి లేకపోతే ఇండస్ట్రీస్ డిమాండ్ పర్మిట్ మీదమాట్లాడండి.

IV. Adjournment Motion given notice of by

1. Sri P. Janardhan Reddy
2. Sri Gade Venkata Reddy
3. Sri M. Kondanda Reddy
4. Sri K. Rambhupal Reddy

5. Sri Kanna Lakshminarayana
6. Sri D.S. Redya Naik
7. Sri D. Nagender
8. Sri M. Shashidar Reddy
9. Dr.D.L. Ravindra Reddy
10. Sri K.R. Suresh Reddy
11. Sri T. Jeevan Reddy
12. Sri J.C. Diwakar Reddy
13. Sri S. Sambaiah
14. Sri M. Narayana Reddy
Sri N. Varadarajulu Reddy
16. Sri Y.S. Vivekananda Reddy
17. Sri E. Pratap Reddy
18. Sri M. Sikhamani
19. Sri R. Venkat Reddy
20. Smt. K. Jyothi Devi
21. Sri R. Damodar Reddy
22. Sri M. Narsimnulu
23. Sri G. Muddukrishnam Naidu
24. Sri Devineni Rajasekhar
25. Sri K. Prakash Reddy
26. Sri P. Indra Reddy
27. Sri T.S.L. Naicker
and
28. Sri N. Venkata Rama Raju

with regard to the irregular transfer of Excise Officials by two IAS Officers, viz. Commissioner and Secretary to Commissioner by taking kick backs has been disallowed. You come in another form.

క్వశ్చన్ నెం 6423

(ఆ దశలో గౌరవసభ్యులు కె రామకృష్ణ, పి. సాయన్న, కె. మల్లేష్, వి. అబ్బయ్య వారి సీట్ల వద్దకు ముందుకు వచ్చి మాట్లాడ ప్రయత్నించారు.)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు(ఖమ్మం) – మంత్రిగారిని స్టేట్‌మెంట్ యివ్వమనండి.

శ్రీ కె రామకృష్ణ(అనంతపూర్).– మేము యిచ్చిన వాయిదా తీర్మానాలు ఒక్కటి కూడా చర్చకు రావడం లేదు సర్ మేము వాయిదా తీర్మానాలు ఇస్తే ఇంకో ఫారమ్‌తో రమ్మని చెబుతారు గాంధేరేవ్ జరుగుతూ ఉన్నాయి. ఒక్కటి కాదు ఇలా రోజుకు రెండు, మూడు జరుగుతున్నాయి.

మిస్టర్ స్పీకర్ – ఆల్టర్‌నేట్‌గా తీరో అవర్‌లో వస్తాయి

శ్రీ కె రామకృష్ణ – రావడంలేదు సర్

మిస్టర్ స్పీకర్ – నీ పేరు పోస్ట్ పేశాను

శ్రీ పి జనార్ధనరెడ్డి (ఖైరతాబాదు) – అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్ – నిన్న మీరు లేరు నిన్న 304లు కాల్ అటెన్షన్స్ అయ్యాయి

శ్రీ కె రామకృష్ణ – తమరు వర్చుకు అనుమతించడం లేదు సర్ వాయిదా తీర్మానాలు ఇస్తే 304 క్రింద నోటీసు యివ్వమంటారు వర్చుకు అవకాశం యివ్వడం లేదు

మిస్టర్ స్పీకర్ – నేను పేస్తున్నానో, లేదో రామకృష్ణకు చెప్పండి నాగేశ్వర రావుగారు మీరు ఇచ్చినవన్నీ ఒకేరోజు వేస్తాను

శ్రీ కె రామకృష్ణ – ఒక్కటి కూడా రావడం లేదు సర్

మిస్టర్ స్పీకర్ – రొటేషన్ మీద వస్తుంది నిన్న సి.పి.ఎం.కు వచ్చింది మీకు వస్తుంది మీ లీడర్‌తో మాట్లాడండి విప్‌తో మాట్లాడండి నేను పది క్వశ్చన్స్ పోస్ట్ చేస్తున్నాను ఈ రోజు 304లు రెండు వున్నాయి ప్రతి రోజు రెండు 304లు ఒక కాల్ అటెన్షన్, రెండు షార్ట్‌నోటీసు క్వశ్చన్స్ పోస్టు చేస్తున్నాము మీరు నోటీసు యివ్వండి నేను మీ కోటా ప్రకారం పోస్ట్ చేస్తాను

శ్రీ కె రామకృష్ణ – మా ఇష్యూ చర్చకు రావడంలేదు మహిళల మీద మానభంగాలు జరుగుతూ ఉన్నాయి

శ్రీ డి రాజగోపాల్ – వేలాది కార్మికులు రోడ్లమీద ఉన్నారు

శ్రీ పి సారయ్య (పార్కల్) – అధ్యక్షా, వరంగల్‌లో జరిగిన ఇష్యూమీద దిక్కు మొక్కులేదు

మిస్టర్ స్పీకర్ – నేను ఏమీ చేయలేదు ఆల్‌రెడీ 5 నిమిషాలు లూడీ చేసుకున్నారు నేను ఇప్పుడు ఏదీ ఎలా చేయను

శ్రీ కె రామకృష్ణ – న్యాయం జరగడం లేదు సర్ ఒక్కటికూడా వర్చుకు రావడంలేదు సర్

Mr. Speaker – I can also say so many thingss. Whenever your rotation comes, I will post it. I will post according to your quota. You ask your Whip and leader I am not answerable to you. Please listen to me. I have to verify when your rotation comes

(Interruptions)

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – న్యాయం చేయడంలేదు సర్, ముడుపులు సర్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంటులో ముడుపుల పర్వం జరుగుతున్నది

మిస్టర్ స్పీకర్ రామకృష్ణగారు మీరు మీ లీడర్‌ను అడగండి నాగేశ్వర రావుగారు మీరు అడిగింది పోస్ట్ చేశాను వాళ్ళు అడిగింది పోస్ట్ చేశాను

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు – అధ్యక్షా, ఇది పోస్ట్ చేయండి అడవాళ్ళమీద దౌర్జన్యాలు జరుగుతున్నాయి అత్యాచారాలు జరుగుతున్నాయి వారికి రక్షణ అనేది కరువయింది మేము మూడు నోటీసులు ఇచ్చామండి, ఇంతవరకు రాలేదు,

9 10
ఉ | మిస్టర్ స్పీకర్ – రొటీషన్‌లో వస్తుంది

శ్రీ పి సారయ్య – మేము ఎవరికి చెప్పుకోవాలండీ? రోజుకో అత్యాచారాలు

Mr. Speaker – If that is the thing, I don't deny it. I will post it. ఫ్లోర్‌లీడర్స్ అంతా ఒప్పుకొని, కావాలంటే రేపే పోస్ట్ చేస్తాను I have no objection

శ్రీ పాటూరు రామయ్య – లక్షలాది రైతులు, కార్మికులకు ఉపయోగపడే ఐ డి సి ని తీసేస్తున్నారండీ

మిస్టర్ స్పీకర్ – ఇండస్ట్రీస్, లేబర్ డిమాండ్స్ వచ్చినపుడు మీరు మాట్లాడండి ఏద్నెన రొటీషన్‌లో వస్తుందండీ 304లో రావచ్చు షార్ట్ నోటీసు ఉంది రొటీషన్‌లో వచ్చినప్పుడు దేంట్లో వేయమంటే అందులో వేస్తాను నాకేమీ అభ్యంతరం లేదు ఐ హావ్ నో అబ్జెక్షన్

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి(పాతపట్నం) – సార్, మ్మెనార్టీల గురించి ఇచ్చారు

మిస్టర్ స్పీకర్ – మీరు ఇచ్చిన నోటీసు సరిగ్గా లేదు మీకు ఎందులో కావాలంటే అందులో ఇస్తాను కూర్చోండి 304 ఇచ్చామన్నారు I will look into the matter

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి – మ్మెనార్టీలకు గ్యాంబ్స్ ఇన్ ఎయిడ్ కావాలి అని ఇచ్చాను

Mr. Speaker – O.K. I will look into the matter. Please take your seat

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి – ఈ రోజు టీరో అవర్‌లో అడుగుతాను

Mr Speaker:- You can raise the issue. But it is left to the Government

శ్రీ పి జనార్దన్‌రెడ్డి – సార్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో ట్రాన్స్‌ఫర్ కొరకు లక్షలు లక్షలు తీసుకొంటున్నారు

Mr Speaker:- I can't help it. If you want to discuss, you give notice I don't allow anyone during question hour.

శ్రీ జి శ్యామ్‌సుందర్ శివాజీ (సొంపెట) – అధ్యక్షా, ఏ ప్రశ్నకు సమాధానం అవునండీ

(కాంగ్రెస్ పార్టీ గౌ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ – ప్లీజ్ టేక్ యువర్ సీట్స్ కావాలంటే మీరు జీరో అవర్‌లో అడగండి

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – సార్, ఎక్సైజ్ డిపార్టుమెంట్‌లో ఎస్ పి ట్రాన్స్‌ఫర్‌కు 3 లక్షల రూ లు ఇన్‌స్పెక్టర్ ట్రాన్స్‌ఫర్‌కు 3 లక్షల రూ లు

Mr. Speaker - Please take your seat. I don't allow anyone at this juncture. You come in another form.

శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతీదేవి – సార్, ఇదిగో మాడండి (వార్తాపత్రిక కటింగ్‌ను చూపిస్తూ) పెద్ద పెద్ద హెడ్డింగుల్లో వచ్చింది

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్(డోర్నకల్) – ట్రాన్స్‌ఫర్స్ కోసం డబ్బులిచ్చుకొని, వాళ్ళంతా మళ్ళీ ప్రజలమీద పడతారు

Mr. Speaker - Already 10 minutes time is lost. I am sorry. I don't allow.

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు(పుత్తూరు) – అమ్ముకొంటున్నారు ఈ పదవులకు ట్రాన్స్‌ఫర్స్ అమ్ముకొంటున్నారు

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ – ఈ ప్రభుత్వం అంతా అవినీతిమయం అయిపోతున్నది

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – అన్ని "దొంగ" విషయాలే దొంగనోట్లు, దొంగసారా, నకిలీ పురుగులు

మిస్టర్ స్పీకర్ – ఐ యామ్ సారీ మినిస్టర్ ఫర్ టూరిజం

(కాంగ్రెస్ పార్టీనుండి అంతరాయం)

I am sorry. I don't allow anyone at this juncture You come in another form.

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు – కోట్ల రూపాయలు తింటున్నారు సార్

Mr. Speaker - You give notice. I will admit and I will post it. Then you can discuss

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు సి ఐ ట్రాన్స్‌ఫర్‌కు 3 లక్షలు, ఎస్ పి ట్రాన్స్‌ఫర్‌కు 5 లక్షల రూపాయలు

Mr Speaker - I am sorry I don't allow like this Please take your seat.

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు – ముఖ్యమంత్రికి 20 కోట్ల రూపాయలు ముట్టాయి

Mr Speaker:- I am sorry, I don't allow. If you want to discuss, come in another form.

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు – స్టేట్‌మెంట్ ఇప్పించండి.

Mr Speaker - If you are sincere, you raise during zero hour If the Government wants to reply, they will reply But you cannot demand for an answer during the zero hour.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – మేము సిన్సియర్‌గా ఉన్నాం కాబట్టి నోటీసు ఇచ్చాం

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు – జీరో అవర్‌లో అడిగితే రిప్లయ్ రాదు జీరో అవర్‌లో స్టేట్‌మెంట్ ఇప్పించండి

Mr. Speaker:- There are two options for you If you want to discuss, you come in another form That is one thing The second option is that you raise the issue during the zero hour If the Government wants to reply, they will reply You cannot make the Chair to yield to you. I am sorry I will go according to the rules

శ్రీ జి శ్యామ్‌సుందర్ శివాజీ – అధ్యక్షా.

(అంతరాయం)

Mr Speaker:- Please take your seats If you want to discuss, you come in another form I will see what best I can do.

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ – లక్షలు లక్షలు బేతులు మారుతున్నాయి ప్రజల్ని దోచుకొని తింటున్నారు

Mr Speaker:- Everyday you cannot stall the proceedings like this. Please take your seat.

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ – స్టేట్‌మెంట్ ఇప్పించండి సార్ -

Mr. Speaker:- It is not my job. My job is to run the business I run the business according to rules.

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు – గవర్నమెంట్ చేత స్టేట్‌మెంట్ ఇప్పించండి.

Mr. Speaker:- I am sorry. I don't yield. I will go according to rules. You raise the issue during zero hour. If the Government wants to reply, they will reply. That's all.

శ్రీ ఎం కోదండరెడ్డి(ముషీరాబాద్) – సార్, జీరో అవర్‌లో స్పెషల్ మెన్షన్ క్రింద ఇవ్వండి

Mr. Speaker - No special mentions. I scrapped that system If you want ro raise the issue, you raised it during the zero hour

శ్రీ ఎం కోదండరెడ్డి – జీరో అవర్‌లో మాకు ఇచ్చే కోటా కాకుండా, స్పెషల్ మెన్షన్ క్రింద ఇవ్వండి

Mr Speaker - No, I cannot give, I have to give to two Independent candidates. I scrapped 'special mentions' You raise the issue during the zero hour.

శ్రీ ఎం కోదండరెడ్డి – ఈ ఒక్క రోజుకి మన్నించి, స్పెషల్ మెన్షన్ క్రింద దయచేసి అవకాశం ఇవ్వండి సార్ ఇది ప్రాధాన్యత కల్గిన అంశం

మిస్టర్ స్పీకర్ – నో స్పెషల్ మెన్షన్ మీరు జీరో అవర్‌లో మీ అవకాశాన్ని ఉపయోగించుకోండి మీరు అంతగా ప్రాధాన్యత కలిగిన విషయం అనుకొంటె

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్ – జీరో అవర్‌లో ఏమి చెపుతారు సార్? నోట్ చేసుకొన్నామంటారు

Mr. Speaker-- That is the procedure I can't help Please take your seat

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – అసెంబ్లీ ఇంకా 10 రోజులుంటుంది అప్పటివరకు ట్రాన్స్‌ఫర్స్ ఆపండి

Mr. Speaker-- I am sorry. It is not my job. You have to co-operate with the Chair. I will go according to the system.

(Interruptions)

I have already told you. You have two options left You give notice under different head. I will admit it and I will post it. Then you can discuss The other option is that you can raise the issue during the zero hour. If the Government wants to reply, they will reply. But you cannot insist for an answer.

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు-- రేట్లు పెట్టి ట్రాన్స్‌ఫర్స్ చేస్తున్నారు సి ఐ కి మూడు లక్షలు

Mr Speaker - I am not saying anything. You come under different head. Already 20 minutes time is lost.

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు – స్పెషల్ మెన్షన్ క్రింద ఇవ్వండి

Mr. Speaker:- I am sorry. So far, I have not given and I will not give. మీ జీరో అవర్ ఉపయోగించుకోండి· I have no objection.

(ఈ దశలో శ్రీ ఎం· కోదండరెడ్డి గౌ సభాపతి దగ్గరకు వెళ్ళడం జరిగింది·)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి – సార్, ఏమి ఒప్పుకొన్నారు?

Mr. Speaker:- No, I don't give 'special mention'. If time is there, I will see what best I can do.

శ్రీ ఎన్ వరదరాజులురెడ్డి(పొద్దుటూరు):- సార్, 10 లక్షల రూపాయలు వేతులు మారాయి

Mr. Speaker:- What can I do? For each minute, we have to spend Rs.5,000/-. We have lost 20 minutes time. Now, you can calculate how much loss is caused to the House.

ప్రశ్నలు – వాయిపు సమాధానములు
పర్యాటక కేంద్రాలలో సామాన్య ప్రజలకు వసతులు

191-

*6423-సర్వశ్రీ శేతంశెట్టి వెంకటేశ్వరరావు(ఎల్లవరం), జి· విజయరామారావు (గజ్వేల్), వై శ్రీనివాసులురెడ్డి(రాపూర్), ఎం వెంకట సుబ్బయ్య(రేపల్లె).- వెనుకబడిన తరగతుల సంక్షేమం, పర్యాటక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని పర్యాటక కేంద్రాలలో సామాన్య ప్రజలకు సరైన వసతి సదుపాయాలను కల్పించటానికై ప్రభుత్వం ఏదైనా పథకాన్ని ప్రవేశపెట్టనున్నదా,

(ఆ) అయినచో అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

వెనుకబడిన తరగతుల సంక్షేమం, పర్యాటక శాఖమంత్రి(శ్రీ శ్యామ్‌సుందర్ (శివాజీ) – (అ) అవునండీ

(ఆ) సామాన్య పర్యాటకుల కోసం వసతిని సమకూర్చడానికి రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో "పర్యాటక విశ్రాంతి గృహాలను" ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ బడ్జెటు వసతికోసం పెక్కు ప్రదేశాలలో "యాత్రానివాస్‌లను" నిర్మించడం జరుగుతున్నది· రహదారులకు ఇరువైపులా పర్యాటక సౌకర్యాలమకూడా ఏర్పాటుచేయడం జరుగుతున్నది·

9·20 ఉ· | శ్రీ శేతంశెట్టి వెంకటేశ్వరరావు – అధ్యక్షా, ఈ రాష్ట్రంలో పర్యాటక కేంద్రాలలో ఉన్న విశ్రాంతి భవనాలు అస్తవ్యస్తంగా పాడైపోయి, బాగుపడ్డి ఉన్నాయి· సరైన నిర్వహణ లేకుండా ఉన్నాయి· సరైన సౌకర్యాలు, భోజన సౌకర్యాలు లేవు వీటికి మరమ్మత్తులు చేయిస్తారా? రాష్ట్రంలో చాలావరకు పర్యాటక కేంద్రాలుగా

ఎంపిక చేశారు. వీటి వివరాలు ఏమిటి? పర్యాటక కేంద్రాలలో ఉత్సవాలు చేయడానికి నిర్ణయించారా? ఏ ఏ ప్రదేశాలలో ఉత్సవాలు చేస్తూ ఉన్నారు? ఈ పర్యాటక కేంద్రాల అభివృద్ధికి గతంలో ఎంత డబ్బు కేటాయించారు? ఈ సంవత్సరం ఎంత కేటాయించారు? యాత్రీనివాసాలు ఎక్కడెక్కడ నిర్మాణంచేశారు? వీటి అద్దెలు కూడా చాలా ఎక్కువగా ఉన్నాయి. సింగిల్ రూముకి, డబుల్ రూముకి ఎంతెంత ఛార్జి చేస్తున్నారు? రహదారులకు ఇరువైపులా సౌకర్యాలను నిర్మాణం చేస్తున్నామన్నారు. రహదారులంటే జిల్లా రహదారులా? గ్రామీణ రహదారులా? ఏ సౌకర్యాలు నిర్మాణం చేస్తున్నారు?

శ్రీ కె. శ్యామ్‌సుందర్ శివాజీ:– అధ్యక్షా, టూరిజం డిపార్ట్‌మెంటు కంట్రోల్‌లో ఉన్న గెస్ట్‌హౌసుల పరిస్థితి గురించి రిపోర్టు మేము తెప్పించుకుంటున్నాము గతంలో బడ్జెటు ప్రావిజను సరిగా లేని కారణంగా వాటి పరిస్థితి దిగజారిన మాట వాస్తవమే. అయితే బడ్జెటు కేటాయింపులు పూర్తిగా ఉన్నందున యిపుడు అధ్వాన్న స్థితిలో ఉన్నవాటిని రెపేరుచేయడం జరుగుతోంది. అదేవిధంగా జిల్లాస్థాయిలో కలెక్టరు అధ్యర్యంలో మండలాల్లో, జిల్లాలలో అసెస్సవాటిని గుర్తించి తగు సిఫార్సులు చేయడం జరుగుతుంది. ఇప్పటికి 6 జిల్లాలలో కలెక్టర్లు మాత్రమే తమ రిపోర్టులు పంపించారు మిగిలిన రిపోర్టులు త్వరలోనే తెప్పించుకుంటాము అయినప్పటికీ జిల్లాలవారీగా గతంలో ఉన్న పర్యాటక కేంద్రాలను కొన్నిటిని గుర్తించి, వాటి అభివృద్ధికి చర్యలు కైకప్ చేయడం జరుగుతోంది.

బడ్జెట్ గురించి ప్రస్తావించారు. బడ్జెటుకి సంబంధించి గతంలో చాలా అత్యల్పంగా కేటాయించారు. గతంలో ఒక కోటి 60 లక్షలు ఉండేది పర్యాటకులను అంతర్జాతీయంగా ఆకర్షించడానికిగాను ఒక్కసారిగా రూ.45 కోట్లు కేటాయించడం జరిగింది

డా. కె. విజయరామారావు:– అధ్యక్షా, టూరిస్టు గెస్ట్‌హౌసులు, రెస్ట్ హౌసులు, యాత్రీ నివాస్‌లలో తినుబండారాల రేట్లు, విశ్రాంతి రేట్లు కార్పొరేట్ హోటల్ రేట్లుస్థాయిలో ఉంటున్నాయి. షామీర్‌పేట్‌లో టూరిస్టు డిపార్ట్‌మెంటుకి సంబంధించిన రెస్ట్‌హౌసులు ఉన్నాయి అక్కడ డబుల్‌రూముకు రూ 800 వసూలు చేస్తున్నారు తినుబండారాల రేట్లు, విపరీతంగా ఉన్నాయి సామాన్య మానవులకు అఫోర్డబిలిటీ ఏమాత్రం లేదు. రెండవది. కొన్ని ప్రాంతాలలో, నా నియోజకవర్గం గజ్వేల్ మండలం వార్‌లో గెస్ట్‌హౌసు కట్టి 5 సంవత్సరాలైంది ప్రైవేటు కాంట్రాక్టుకి యివ్వడానికి 4 టెక్సమంచి వెడికినా ఎవరూ రాలేదు ఇలాంటి సందర్భాలలో ఎక్కడైతే దేవస్థానాలున్నాయో వారికి ఆయా గెస్ట్‌హౌసులను, రెస్ట్‌హౌసులను, మేజర్ పంచాయతీలకు, మునిసిపాలిటీలకు అప్పజెపితే సక్రమంగా నడుస్తాయి మరి ఆ విధంగా అప్పజెబుతారా?

శ్రీ కె. శ్యామ్‌సుందర్ శివాజీ:– అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన రేట్ల గురించి చెబుతాము గెస్ట్‌హౌసులకు సంబంధించి ఆ రేట్లు ఉన్నమాట వాస్తవం అంతర్జాతీయ స్థాయిలో డెవలప్‌చేయడం జరిగివందున ఆ రేట్లు ఉన్నాయి. అయితే బడ్జెటు గురించి

యిందాక చెప్పాను కొన్ని ప్రదేశాలలో యాత్రీనివాస్‌లు కట్టి యాత్రీకుల కొరకు బడ్జెట్ కేటాయించడం జరిగింది- రిపేర్లు విషయంలో రిపోర్టులు తెప్పించుకుంటున్నాము- మెయిన్‌టినెన్సు ఆలోచన ఉంది ఎక్కడైతే పెద్ద టెంపుల్స్ వున్నాయో వాటి దగ్గర ఉన్న గెస్ట్‌హౌసులను ఆయా టెంపుల్స్‌కి అప్పజెప్పే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది

డా జి- విజయరామారావు:– దేవస్థానం కమిటీలకు యివ్వమని చెప్పాము-

శ్రీ జి ఎస్ ఎస్ శివాజి:– అధ్యక్షా, వేసిన్నుడే చెప్పాను, ప్రభుత్వ పరిశీలనలో ఉందది

శ్రీ ఆర్ వందగ్రశేఖర్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ టూరిస్ట్ స్పాట్స్ డెవలప్ చేసినప్పుడు నేషనల్ హైవేస్‌ను బేస్‌గా తీసుకుని నేషనల్ హైవేస్ నెడులో ఇంపార్టెంట్ షేసెస్ డెవలప్ చేసే కాన్సెప్ట్‌లో టీమపల్లి దగ్గర డెవలప్ చేశారా అది నేషనల్ హైవే- అక్కడ సరిగ్గా వసతులు కల్పించలేదు అట్లాగే హైదరాబాదులో శిల్పారామం ఉంది సమర్థులైన అధికారులు కిషన్‌రావు గారిలాంటివారిని పెట్టడంవల్ల అక్కడ బాగా డెవలప్ అయి, వారంలో శిల్పారామానికి 6 లక్షల మంది సందర్శకులు వచ్చారు తీరిక సమయాల్లో ప్రజలు ఈ విధంగా సందర్శించేలా, ఆ కాన్సెప్ట్‌తో ఇంపార్టెంటు పెంటర్లులో విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి వంటి చోట్ల యితర జిల్లా కేంద్రాలలోను శిల్పారామం కాన్సెప్టును డెవలప్ చేసే ఆలోచన చేయాలని కోరుతున్నాను-

శ్రీ జి శ్యామ్‌సుందర్ శివాజి:– అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రస్తావించిన శిల్పారామం అంతర్జాతీయంగా పర్యాటకులను ఆకర్షిస్తున్న మాట వాస్తవం ప్రస్తుతం శిల్పారామంవద్ద పార్కింగు వంటి సౌకర్యాలను అభివృద్ధిచేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది జిల్లాలలో శిల్పారామం మాదిరిగా ప్రభుత్వంవద్ద ప్రస్తుతానికి ఆలోచన ఏదీ లేదు మరో ప్రశ్న అడిగేరు వేస్టెడు ఎమెనిటీస్ అల్రెడీ కొన్నిచోట్ల గుర్తించాము- సూర్యాపేట వద్ద స్థారు చేశాము- మిగిలిన చోట్ల ఎడెంటిఫై చేశాము- మరి కొన్ని చోట్ల ప్రయత్నాలు జరుగుతున్నాయి

శ్రీ వింతల రామచంద్రారెడ్డి (వాయల్నాడు):– అధ్యక్షా, టూరిజం డిపార్టు మెంటువారు 3 విధాన్న ప్రాంతాలలో సంస్కృతిని ప్రతిబింబించే విధంగా పాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించే ప్రతిపాదన ఏదైనా ఉందా విశ్వారుజిల్లా వందగ్గిరికి వాల చారిత్రక ప్రాధాన్యత కుంది గోల్కొండలో జరిపే లైట్ అండ్ మూజిక్ మాదిరిగా వందగ్గిరిలో కూడా ఏర్పాటుచేస్తారా అదే విధంగా విశ్వారు జిల్లా తలకోన, క్లైలాసకోన, హార్స్‌లేపాల్సు వంటి 3 ప్రాంతాలలో ప్రపంచ బ్యాంకు ద్వారా గాని, వేరే వనరులద్వారా గాని డెవలప్ చేసే అవకాశం ఉందా?

శ్రీ జి శ్యామసుందర్ శివాజి:– మన రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ఉన్న సంస్కృతిని ప్రతిబింబిస్తూ రాష్ట్రస్థాయిలో 10 ఉత్సవాలు నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించుకోవడం జరిగింది జిల్లాస్థాయిలో కూడా చిన్న ఉత్సవాలు 18 నిర్వహించ డానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది- వాటికి కూడా నిధులు కేటాయించడం జరుగు తోంది ప్రత్యేకించి విశ్వారులో వందగ్గిరికోటలో ఫోర్టు క్రింద గోల్కొండ మాదిరి ఏర్పాటుచేయడం జరిగింది సౌండ్ అండ్ లైట్ సిస్టం ఏర్పాటుచేయడానికి ప్రయత్నములు జరుగుతున్నాయి

9-30 ఉ- ఈ నెలాఖరుకి హుస్సేన్ సాగర్ వద్ద వివిధ కేంద్రం వద్ద వివిధ వర్క్స్ జోన్ ఏర్పాటు చెయ్యడానికి, హరిత హోటల్స్, కళ్యాణ మండపం, గుడిమల్కాపుర వద్ద డెవలప్ చెయ్యడానికి నిర్ణయాలు సిద్ధంగా ఉన్నాయి

డా॰ అబ్దుల్ రెహమాన్ ఎస్ (విశాఖపట్నం) – విశాఖ ఉత్సవం సందర్భంగా విశాఖపట్నంలో యాత్రానివాస్ ప్రారంభించడం చాలా సంతోషదాయకం కానీ దానిని ఇప్పటి వరకు ప్రజల ఉపయోగం కోసం తెరవలేదు. కారణం ఏమిటి? ఎప్పుడు ప్రజలకు అంకితం చేస్తారు?

శ్రీ జి. శ్యామ్‌సుందర్‌శివాజి – యాత్రానివాస్‌లో ఫర్నిచర్ పూర్తిస్థాయిలో రాలేదు కనుక ఓపెన్ చెయ్యలేదు ఫర్నిచర్ ఏర్పాటుచేసి, ఏప్రిల్ నెలాఖరుకి ప్రజల అందుబాటులోకి ఉంచడం జరుగుతుంది

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – అధ్యక్షా, ఇందులో మొదటి ప్రశ్నకు 'అవును' అని చెప్పారు. రాష్ట్రంలో ఈ పర్యాటక కేంద్రాలు సామాన్య ప్రజలకు సదుపాయాలు కల్పించలేక, యాత్రానివాస్‌లను వేరే టూరిస్ట్ సెంటర్స్‌కు ఇచ్చారా? ప్రభుత్వ అసమర్థత వలనా కారణం ఏమిటి? దేనివల్ల అప్పగించారు? ఆ పర్యాటక కేంద్రాలు ఏవి? సికింద్రాబాద్‌లో యాత్రి నివాస్ ఉంది అది ప్రయివేటుకి ఇచ్చారు అక్కడ బార్ నడిపిస్తున్నారు అందుకు పర్మిషన్ ఇచ్చారా? ఇది చాలా సీరియస్ ఇస్యూ వీరు కొల్యూడ్ అయి, బార్ నడిపిస్తున్నారు సామాన్య ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని చెప్పుకునే ప్రభుత్వం, ఏమీ చెయ్యలేని పరిస్థితిలో ఉంది జవాబు చెప్పండి

శ్రీ జి శ్యామ్‌సుందర్ శివాజి – సామాన్య యాత్రికుల గురించి ఒక విధంగానూ అంతర్జాతీయ యాత్రికులను ఆకర్షించేందుకు గాను వారికి తగిన సదుపాయాలు చేపట్టడానికి ఇంకొక విధంగాను – రెండు రకాలుగా ప్రభుత్వం నిర్ణయించి, అమలుచేస్తోంది ప్రభుత్వంవద్ద గల గెస్ట్ హవుస్‌లను కొన్నిటిని లీజ్‌కి ఇచ్చారా అని అడిగారు. సుమారు 32 గెస్ట్ హవుస్‌లు యాత్రి నివాస్‌లు ప్రభుత్వ అధీనంలో ఉన్నవి. అందులో ప్రస్తుతానికి 13 గెస్ట్ హవుస్‌లకు టెండర్స్ పిలిచి, ఫైనలైజ్ చేసి ఇచ్చాము ఈ యాత్రినివాస్‌ల ప్రయివేట్మైజేషన్‌కు ప్రధాన కారణం ప్రభుత్వ పాలసీ ప్రయివేట్మైజేషన్‌తో ప్రభుత్వం కలిసి టూరిస్ట్ సెంటర్స్‌ని డెవలప్ చెయ్యాలని సిద్ధాంత పరంగా ఇస్తున్నాము బార్ నడుస్తోంది అన్నారు ఒక దగ్గర త్రీ స్టార్ హోటల్ స్టేటస్ ఉంది కనుక ఆ సదుపాయాల వల్ల బార్ నడుస్తోంది ఒక దగ్గర మాత్రమే బార్ నడుస్తోంది

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – పేరేమిటి?

మిస్టర్ స్పీకర్ – పేరు అడుగుతున్నారు చెప్పండి

శ్రీ జి శ్యామ్‌సుందర్ శివాజి – యాత్రినివాస్, సికింద్రాబాద్

మదనపల్లెవద్ద బహుద బుగ్గ కాలువలకు మరమ్మత్తులు

192–

*7624–సర్వశ్రీ చింతల రామచంద్రారెడ్డి, జి వీరశివారెడ్డి(కమలాపురం) ఆర్ చంద్రశేఖరరెడ్డి(వనపర్తి), రెడ్డి సత్యనారాయణ(మాడుగుల), జి విజయ రామారావు, శ్రీమతి వై సీతాదేవి(ముదినేపల్లి), శ్రీ శేతంసెట్టి వెంకటేశ్వరరావు పెద్దతరహా, మధ్యతరహా, సాగునీటి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) మదనపల్లె ఎగువ ప్రాంతాలలోని చెరువులనుంచి మిగులు నీటిని తీసుకు పోవు బహుద బుగ్గ కాలువలకు దశాబ్దాలపాటుగా మరమ్మత్తులు చేయని విషయం వాస్తవమేనా,

(ఆ) రెండు సంవత్సరాల క్రిందట వచ్చిన వరదలవల్ల మదనపల్లె పట్టణం మునిగిపోయి ప్రాయివేటు, ప్రభుత్వ ఆస్తులకు భారీనష్టం వాటిల్లిన విషయం కూడా వాస్తవమేనా,

(ఇ) అయినచో ఆ కాలువలకు మరమ్మత్తులను చేపట్టుటకు, చెరువుకట్టను పటిష్టపరచుటకు ప్రభుత్వం ప్రారంభించిన చర్యలెవ్వి?

భారీ, మధ్యతరహా సాగునీటిశాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు) (అ) అవునండీ

(ఆ) అవునండీ

(ఇ) చెరువు గట్టును పటిష్టపరచడాన్ని సాగునీటిశాఖ చేపట్టి త్వరలో పూర్తి చేస్తుంది మునిసిపలు అధికారుల వారు మార్జిన్లపై ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు

శ్రీ చింతల రామచంద్రారెడ్డి – అధ్యక్షా, రెండు సంవత్సరాల క్రితం వరదలు వచ్చి మదనపల్లి పట్టణాన్ని అతలాకుతలం చేయగా, అనేకమంది చనిపోవడం జరిగింది మదనపల్లి పట్టణంలో బహుదా బుగ్గకాలువల మరమ్మత్తులకు నిధులు కేటాయించారు వరదలవల్ల ఈ పట్టణానికి ముప్పు లేకుండా ఏం చర్యలు తీసుకున్నారు? బహుదా, బుగ్గ కాలువల వద్ద భూమి ఆక్రమణల వల్ల ఈ పట్టణానికి వరద నీటి ప్రమాదం ఉందా, లేదా? ఇళ్లపట్టాలు ఇవ్వడంవల్ల, కాలువలు కుదించబడి,వరదనీరు పట్టణంలోకి వస్తున్నమాట వాస్తవమేనా? ముఖ్యమంత్రిగారు స్వయంగా వచ్చి, మదనపల్లి పట్టణాన్ని మూసి, బాధితులకు ఓదార్చారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు, గోపాలకృష్ణా రెడ్డిగారు 10, 15 రోజులలో పట్టణంలో మకాం పెట్టి, అన్ని రకాల చర్యలు తీసుకున్నారు భవిష్యత్తులో ఈ సంఘటన పునరావృతం కాకుండా, వరద నీటివల్ల పట్టణానికి ప్రమాదం రాకుండా ప్రభుత్వం ఏమేం చర్యలు తీసుకుంటోంది

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు – గౌరవసభ్యులు చెప్పింది వాస్తవం 1996లో వచ్చిన వరదలవల్ల మదనపల్లి పట్టణాన్ని ముంచడంవల్ల చాలా ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగింది దానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు ఆనాడు ఆక్రమించుకున్న పేదలకు పునరావాసం కోసం మదనపల్లి టౌన్‌కి బయట హౌసింగ్ స్కీమ్స్ ఇచ్చి, పక్కా ఇళ్ల నిర్మాణం చేశారు మౌలిక సదుపాయాలు కల్పించారు ఇంకా వాగులకు ఆక్రమించుకున్నవారిని కొందరిని తొలగించే అవసరం ఉంది తొలగించగానే ఆ వాగులలను కావలసిన డిస్‌ఛార్జిని పటిష్టం చేయడానికి అవకాశం ఉంటుంది ఆ గ్రామానికి మైన 5 పంచాయతీరాజ్-ట్యాంకులు, 2 ఇరిగేషన్ ట్యాంకులు ఉన్నాయి వరదలలో అన్నీ బ్రీచ్ అయినాయి వెంటనే అన్ని పంచాయతీరాజ్ ట్యాంకులకు రు 51 లక్షలు, ఇరిగేషన్ ట్యాంకులకు రు 43 లక్షలు ఇచ్చి, బ్రీచెస్‌ను క్లోజ్ చేస్తున్నాము ఒక ఇరిగేషన్ ట్యాంక్ – ఎంకమ్మ చెరువు ఈ సంవత్సరం పూర్తిచేస్తాము

శ్రీ ఆర్ కృష్ణాసాగర్(మదనపల్లి) – అధ్యక్షా గత వరదలవల్ల నష్టపడిన వారికి పట్టాలు ఇచ్చారు ఇళ్ల కట్టించారు బుగ్గకాలువ గట్టున ఉన్న కొందరు కోర్టుకు వెళ్లారు కోర్టు స్టే వల్ల 3 సంవత్సరాలయినా, ఇంతవరకూ వారికి వెకేట్ చేయించడం కాలేదు వారు వెకేట్ చెయ్యకపోవడంవల్ల హౌసింగ్ స్కీమ్ క్రింద ఇళ్ల పొందినవారు కూడా అక్కడకు వచ్చి ఉంటున్నారు కోర్టులో ఎప్పుడు వెకేట్ చేయించి, వారికి స్టేట్స్ ఎక్స్‌పర్ చేసి, రిపోర్ట్ చేస్తారా? బహుదా నదిపైన రెండు ఆనికట్స్ ఇసుకనూతిపల్లి పికప్ ఆనికట్, బోడిరెడ్డి కాలువ పికప్ ఆనికట్స్ బ్రీచెస్ ఉన్నాయి 90 ఎకరాల రిజిస్టర్డ్ ఆయకట్టు ఉంది అడిషనల్ ఆయకట్టు 24 ఎకరాలు ఉంది రెండూ ప్రతిపాదించారు వీటికి శాంక్షన్స్ లేవు చెరువులు లేవని నీటి సంఘాలు లేవని ఎటువంటి శాంక్షన్స్ లేవు ఎప్పుడు రిపేర్ చేయిస్తారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు – ఎన్‌క్రోచ్‌మెంట్స్‌కి సంబంధించి మునిసిపల్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు కోర్టు విషయంలో స్టేడప్ చేసి, స్టే వెకేట్ చేసేందుకు చర్యలు తీసుకుంటాము పికప్ ఆనికట్స్ గురించి ప్రొపోజల్స్ అయినాయని చెప్పారు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుని చేయిస్తాము

IRREGULAR PROMOTIONS IN THE ANDHRA PRADESH STATE FINANCE CORPORATTION

193-

*9037-(K)-Q-Sarvasri Gade Venkata Reddy, D. Nagender (Asifnagar) and E Pratap Reddy (Atmakur) – will the Minister for Major Industries be pleased to state

(a) whether it is a fact that the Andhra Pradesh State Finance Corporation, which is under the process of restructuring is making promotions in various categories including the vacancies under Voluntary Retirement Scheme,

(b) if so, the number of such promotions made so far and to be made cadrewise and the financial implications thereof;

(c) the impact of filling up of the Voluntary Retirement Scheme vacancies under direct recruitment,

(d) whether it is also a fact that the Corporation has upgraded one post of Chief General Manager to that of Executive Director without cadre sanction and without the approval of the State Government, and

(e) if so, the financial implications involved therefor?

Minister for Major Industries (Sri P. Chandrasekhar) - (a) Yes, Sir.

(b) The number of promotions made/to be made in various cadres is as under:

(i) PROMOTIONS MADE.

From	To	No of Posts
Chief General Manager	Executive Director	1
General Manager	Chief General Manager	4
Deputy General Manager.	General Manager	3
Asst General Manager.	Dy General Manager	4
Senior Manager	Asst General Manager	11
Manager	Senior Manager	25
Attender	Jammedar	4

Financial implication inveled in awarding promotions as above is Rs 48,000/- per month.

(ii) PROMOTIONS TO BE MADE:

From	To	No of Posts
Deputy Manager	Manager	27
Asst. Manager	Deputy Manager	40
Junior Officer	Asst. Manager	34
Assistant	Junior Officer	40
Driver	Senior Grade Driver	2

The financial implications that would be involved in case the promotions are awarded as detailed at (ii) above is Rs.1,20,000/- per month

(c) The Corporation has direct recruitment in the Cadre of Attender, Assistant, Assistant Manager and Manager level only. The Voluntary Retirement Scheme vacancies arose in the cadre of Chief General Manager, General Manager, Assistant General Manager, Senior Manager, Deputy Manager and Junior Officer Cadres which are to be filled by promotion only. Consequential vacancies at direct recruitment categories will be filledup subsequently.

(d) Yes, Sir.

(e) Financial implication involved in the above case is Rs.950/- per month.

శ్రీ గాదె వెంకటరెడ్డి – సర్, ఇందులో 'డి' ప్రశ్నకు సమాధానమిస్తూ, whether it is also a fact that the Corporation has upgraded one post of Chief General Manager to that of Executive Director without cadre sanction and without the approval of the State Government. అదీ, దానికి ప్రభుత్వంవారు 'అవును' అన్నారు What action the Government is going to propose to rectify this defect? Who made this appointment? The Managing Director even without consulting the Board and Officers made several appointments is involved in several irregularities. Let the Government clarify this point. Without consulting the Board or the Chairman, the Managing Director has taken so many decisions regarding promotions. Regarding voluntary retirement promotions and direct recruitment also, he has taken decisions, అనేమాట మనవిచేస్తున్నాను ఉన్నతాధికారులకు ప్రమోషన్లు ఇచ్చారు సెల్ఫోన్లు ఇచ్చారని అంటున్నారు వాలంటరీ రిట్రెంమెంట్ క్రింద వచ్చిన ఖాళీలను ప్రమోషన్లద్వారా భర్తీచేసిన సమస్యను తేల్చవలసి వుంది కంప్యూటర్ల పేరుతో ఎంత ఖర్చు చేశారు? There is mal-administration and misappropriation of amounts. రంగులు వేయడానికి కూడా ఖర్చుచేసారనే మాట వినవస్తోంది He is acting as though he is a Managing Director or a Manager of a private organisations ప్రైవేటు కంపెనీ మేనేజర్ ఏ విధంగా చేస్తారో ఆ విధంగా చేసినట్లుగా కనపడుతోంది దీంట్లో ఇర్రెగ్యులారిటీస్ వున్నాయి ఒక ఇ డి ఉండగా రెండవ ఇ డి పోస్టును ఇవ్వడానికి కారణం ఏమిటి? ఈ ఇర్రెగ్యులారిటీస్ మీద ఎంక్వైరీ చేసి సభకు స్పష్టమైన సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

శ్రీ పి చంద్రశేఖర్ – అధ్యక్షా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పోస్టు శాంక్షన్ లేక పోయినా ప్రమోషన్ ఇవ్వడం జరిగింది, గవర్నమెంట్ అల్రెడీ ఎంక్వైరీ వేయడం జరిగింది రిమార్క్స్ కాల్ఫర్చేసాము రిమార్క్స్ వచ్చాయి 30 3 1998 నాడు ఒకరే ఇ డి వున్నారు

ఇంక్రిమెంట్ కావాలని కార్పొరేషన్ బోర్డు ఒక రిజల్యూషన్ పాస్‌చేసి గవర్నమెంట్‌కు పంపడం జరిగింది గవర్నమెంట్‌లో పెండింగ్ కన్‌సిడరేషన్‌లో వున్నప్పుడు అర్డర్స్ వున్నదని బోర్డులో నిర్ణయం తీసుకుని ప్రమోషన్ ఇవ్వడం జరిగింది. Pending decision of the Government, they have promoted one person as Executive Director. వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ విషయంలో రిటైర్ అయిన వారి స్థానంలో వేకెన్సీలు వున్నాయి కాబట్టి ఫిలప్ చేయడం జరిగింది ఇప్పుడు వి ఆర్ ఎస్ బంద్ వేసాము 1994లో వి ఆర్ ఎస్ ఇంట్రడ్యూస్ చేసారు కాని అప్పుడు క్యాడర్ స్ట్రెంగ్త్ ఐడెంటిఫై చేయకుండా ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. టాప్ ర్యాంక్ ఆఫీసర్లు వెళ్లిపోతున్నారని చెప్పి తరువాత దానిని స్టాప్ చేయడం జరిగింది ఇప్పుడు వి.ఆర్.ఎస్, స్కీమ్ లేదు వేకెన్సీలు ఎర్నెట్ అయిన పోస్టులు, టాప్ ర్యాంక్‌లో ఫిలప్‌చేయడం జరిగింది

శ్రీ డి నాగేందర్ – స్పీకర్‌సర్, గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానం ఒకసారి చూస్తే చాలా ఆశ్చర్యకరంగా ఉంది తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను. అధికారులు ఇచ్చిన సమాధానాన్ని మీరు చదువుతూ ఉంటే మీకు ఎడ్రస్ లేకుండా పోయే రోజుల దగ్గరకు వస్తాయని మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

26-12-98నాడు ఫ్లెనాన్స్ కార్పొరేషన్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని వార్త పేపర్లో ఒక ప్రకటన రావడం జరిగింది వార్త పేపర్లు చాలా డీటెయిల్డ్‌గా ఇవ్వడం జరిగింది

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ – మీకు సప్లిమెంటరీ వుంటే అడగండి అట్లా పేపర్లో వుండే దానిని అడగకూడదు

Sri D. Nagender:- I am coming to the point. నేను మెన్షన్ నోటీసుకు తీసుకురావడానికి ప్రయత్నిస్తాను సర్, మనకు క్యాబినెట్ సబ్‌కమిటీ ఒకటుంది ఇటువంటి ప్రమోషన్లు జరిగినపుడు క్యాబినెట్ సబ్‌కమిటీ ఆమోదం పొందాలి క్యాబినెట్ సబ్‌కమిటీ అప్రూవల్ తీసుకోకుండా ఇష్టారాజ్యంగా అప్పుడు వున్న ఎం డి గారు ప్రమోషన్లు ఇచ్చారు ఇందులో ఎన్నో అవకతవకలు జరిగాయని వార్త పేపర్లో రావడం జరిగింది

Mr. Speaker:- Again you are...What is your point? Do not waste the time of the House Please put supplementary. Why do you deviate?

శ్రీ డి నాగేందర్:- ఇక్కడ ఏమైతే అవకతవకలు జరిగాయో వాటిని ఒరిజినల్ స్టేటస్‌కు తీసుకురావడానికి చర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నాము. నేనెందుకు చెబుతున్నానంటే, అప్పుడు వున్న ఎం డి గారు చాలా అవకతవకలకు పాల్పడడం జరిగింది

స్టేట్ ఫెనాన్స్ కార్పొరేషనును ఒక మంచి ఉద్దేశ్యంతో పెట్టడం జరిగింది అందులో మిస్ యూజ్ జరుగుతోంది వార్త పేపర్లో వచ్చిన దానిని మంత్రిగారు ఒకసారి చూడాలని కోరుతున్నాను మంత్రిగారు ఏదో అధికారులు ఇచ్చిన స్టేట్‌మెంట్ చదువుతూ సభను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారు

Mr. Speaker:- Again you are deviating. Please come to the point. మీరు అడిగినదాంట్లో ఒక్క పాయింటు కూడా లేదు మిగతా ఇస్యూస్ ఎందుకు?

Sri D. Nagender:- I am not deviating ఒరిజినల్ స్టేటస్‌కు తేసుకురావడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా? నేను మంత్రిగారిని ఎందుకు కోరుతున్నానంటే, ఇది చాలా క్లియర్‌గా వుంది అక్కడ అవకతవకలు జరిగాయని మీ నోటీసుకు వచ్చిందా లేదా? వచ్చినట్లయితే మీరు ఏమి యాక్షన్ తీసుకుంటారు అటువంటి అధికారులమీద? లార్జ్ స్కేల్‌లో ట్రాన్స్‌ఫర్స్ జరిగాయని మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది ఏ అధికారుల్నైతే ట్రాన్స్‌ఫర్స్‌లో, ప్రమోషన్స్‌లో అవకతవకలకు పాల్పడ్డారో, వారే ఇచ్చిన సమాధానాన్ని స్టేట్‌మెంట్ రూపంలో మాకు ఇస్తే ఎట్లా? ఆ ప్రమోషన్స్‌లో జరిగిన అవకతవకలను ఒరిజినల్ స్టేటస్‌కు తీసుకురావడానికి ఏమి చర్యలు తీసుకుంటారు?

Mr Speaker – Before putting supplementary, you go through the records

శ్రీ పి చంద్రశేఖర్ – కార్పొరేషన్‌లో ప్రమోషన్లు ఇచ్చుకునేందుకు కార్పొరేషను బోర్డుకు అధికారం ఉంది కాని అక్కడ పోస్టు క్రియేట్ చేయడానికి గవర్నమెంట్ పర్మిషన్ కావాలి గవర్నమెంట్ పర్మిషన్ లేకుండా క్రియేట్‌చేసిన పోస్టు మీద యాక్షన్ తీసుకుంటాము బోర్డు ప్రమోషన్స్‌లో కూడా అవకతవకలు జరిగితే దానిమీద ఎంక్వైరీ వేసి చర్యలు తీసుకుంటాము

శ్రీ డి నాగేందర్ – సర్ నా దగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉంది ఇందులో మంత్రిగారి బంధువులు వున్నారు

Mr Speaker:- You send it to me

(Interruptions)

This is not correct You cannot make allegations whenever you want. Please take your seat

శ్రీ వువ్వాడ నాగేశ్వరరావు – సర్, ఈ ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం లేదని అర్థమవుతోంది ఉరుము ఉరిమి మంగలం మీద పడితే ప్రమాదం వచ్చేది క్రింది వారికి వి ఆర్ ఎస్ చిన్న ఉద్యోగస్తులకేనా పెద్దవారికి లేదా? ఎ పి ఎస్ ఎఫ్ సి-రీ-స్ట్రక్చరింగ్ చేస్తున్నారు రీస్ట్రక్చరింగ్ చేసేదాంట్లో ప్రమోషన్లు ఇచ్చే అవసరం ఏమొచ్చింది? 'బి'కు సమాధానం ఇస్తూ రు 20 00 లక్షలు సంవత్సరానికి ఈ ప్రమోషన్లవల్ల ఖర్చవుతుందని అన్నారు రీస్ట్రక్చరింగ్ చేసేటపుడు అదనంగా

ప్రమోషన్లు ఇవ్వి రు 20 00 లక్షలను భర్తు చేయవలసిన అవసరం ఏమొచ్చింది? 'డి' ప్రశ్నకు అవునండీ అని సమాధానమిచ్చారు అంటే అవసరం లేకుండానే, శాంక్షన్ లేకుండా ప్రమోషన్లను ఇచ్చారా? ఎవరో ఒకరు బాధ్యత వహించాలి మేము ఫ్రెండ్ అవుట్ చేస్తామని అంటున్నారు Who is responsible for it? He must be punished. ఆ రెస్పాన్సిబిలిటీ ఎవరిమీద ఫిక్స్‌చేసారు? వారిని పనిష్ చేసారా లేదా అనేది చెప్పాలి

శ్రీ పి చంద్రశేఖర్.– అధ్యక్షా, నేను ఇంతకుముందే చెప్పాను మార్చి, 1998లో బోర్డు రీజల్యూషన్ ప్రకారం గవర్నమెంటుని రిక్వెస్ట్ చేసారు ఇ డి పోస్టు కావాలని అది గవర్నమెంట్ పెండింగ్ కన్సీడరేషన్‌లో వుంది ఆ లోపలే అంతకు ముందున్న ఎం డి గారు ఇవ్వడం జరిగింది దానిని స్టాప్ చేయుమని చెప్పడం జరిగింది దానిని రివర్ట్ చేస్తాము ఆ ఎం డి గారు అక్కడ లేరు He has been transferred from that place. 1994లో వి ఆర్ ఎస్ ఇంట్రడ్యూస్ చేసారు అప్పుడు పోస్టులను అబెండిష్ చేయకుండా వి ఆర్ ఎస్ ఇంట్రడ్యూస్ చేసారు అప్పుడు ఎవరు పడితే వారు వి ఆర్ ఎస్ తీసుకున్నారు ఆ విధంగా 40 మంది పై అధికారులు తీసుకోవడం జరిగింది వ్యాపారానికి సంబంధించి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులో ఇబ్బంది ఏర్పడిందని వి ఆర్ ఎస్ ఆపివేసారు ఆపివేసి వున్న వేకెన్సీలను ఫిలప్ చేసారు కాని బయట నుంచి ఎవరినీ రిక్రూట్ చేయలేదు

9 50 ఉ

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు – ఎ పి ఎస్ ఎఫ్ సి-ని, రేస్ట్రక్చరింగ్ చేస్తున్నారని అన్నారు సంవత్సరానికి ప్రభుత్వముపై 20 లక్షల రూపాయలు అదనపు భారం పడుతోందని అన్నారు రేస్ట్రక్చరింగ్ చేయడానికి, అదనపు భారం వేయడానికి మీరు ఎందుకు ప్రయత్నం చేస్తున్నారు మంత్రిగారు పునరాలోచన చేసి ప్రమోషన్స్‌ని ఆపుచేస్తారా? లేదా? దయచేసి చెప్పండి

శ్రీ పి చంద్రశేఖర్.– అధ్యక్షా, కార్పొరేషన్‌లో దాదాపు రెండువందల కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయి పై స్థాయి అధికారుల సూపర్‌విజన్ లేకపోతే సక్రమంగా జరగదన్న ఉద్దేశ్యంతో ప్రమోషన్స్ ఇవ్వడం జరిగింది సాంక్షన్ పోస్టులకు మాత్రమే ప్రమోషన్స్ ఇవ్వడం జరిగింది ఏదైనా ఎక్సెస్ పోస్టులు ఉంటే బోర్డుకి చెప్పి తగ్గించమని కోరుతాను

Sri K.R Suresh Reddy(Balakonda) – Speaker Sir, in the present scenario, restructuring of any organisation is inevitable. We appreciate this. Sir, the point here is that when the APSFC has initiated steps to restructure the Corporation, under part of restructuring, they have elevated certain posts to certain positions In this connection, I would like to know the standing given to APSFC by RBI, RBI categories various financial Corporations into A, B and C. What was the categorisation given to APSFC? After the restructuring of this Organisation, has the categoriation improved? If it

has improved, what is the status? If not, what are the steps taken to improve the present position of APSFC?

శ్రీ పి చంద్రశేఖర్ – క్యాడర్ స్ట్రెంగ్త్ విషయంలో ప్రస్తుతం నా దగ్గర సమాచారం లేదు. బోలో క్యాడర్ స్ట్రెంథ్ ఈ కార్పొరేషన్‌లో 995, వి ఆర్ ఎస్ తరువాత 945 ప్రస్తుతం ఉన్న స్ట్రెంథ్ 742 ఇంకా వేకెన్సీలు ఉన్నాయి ఫైనాన్షియల్ యింప్లికేషన్స్ అంటే అందరూ సీనియర్లే ప్రమోషన్స్ ఇవ్వకపోయినా వారు అంతే సొమ్ము డ్రా చేస్తున్నారు APSFC falls under 'B' category.

శ్రీ ఎస్ రాఘవరెడ్డి – అధ్యక్షా, రేస్ట్రక్చరింగ్ పేరుతో మీరు క్రిందిస్థాయి ఉద్యోగులను ఇంటికి పంపేసి, పై స్థాయి ఉద్యోగులకు ప్రమోషన్స్ ఇచ్చేస్తున్నారు పై స్థాయి ఉద్యోగులు వారి ఇష్టం వచ్చిన వారికి అప్పుడు యిస్తున్నారు ఎగ్గొట్టే వారికి అప్పులు యిస్తున్నారు అందువల్లనే సంస్థకి నష్టము వచ్చింది ఈ నష్టాలకు కారణం పై స్థాయి అధికారులేనని ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించిందా? క్రింది స్థాయి ఉద్యోగులను పంపించివేసే కార్యక్రమం మానుకొంటుందా?

శ్రీ పి. చంద్రశేఖర్ – వి.ఆర్.ఎస్, ఇంట్రడ్యూస్ చేసినప్పుడు క్యాడర్ స్ట్రెంథ్ అయిడెంటిఫై చెయలేదు, వారు జనరల్‌గా ఒదిగారు, అడిగినప్పుడు 40 మంది పై స్థాయి అధికారులకు వి ఆర్.ఎస్, తీసుకున్నారు క్రింది స్థాయి అధికారులకు వి.ఆర్.ఎస్, యివ్వలేదు, ఒక సి.ఎం.ఒ, ఒక జి.ఎం, ఒక ఎ.జి.ఎం, 5 గురు సీనియర్ మేనేజర్లు, 13 మంది మేనేజర్లు, 10 మంది డెప్యూటీ మేనేజర్లు, 3 అసిస్టెంట్ మేనేజర్లు, ఇద్దరు జూనియర్ ఆఫీసర్లు, నలుగురు సబ్ స్టాఫ్ ఈ విధంగా 40 మంది పై స్థాయి అధికారులు వి.ఆర్.ఎస్, తీసుకొన్నప్పుడు అక్కడ చర్చలొచ్చి పెరిగింది, అందుకనే వారికి ప్రమోషన్స్ ఇచ్చాము, క్రిందిస్థాయి ఉద్యోగులను తీసివెయిలేదు, వి.ఆర్.ఎస్, ఇప్పుడు లేదు,

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – అధ్యక్షా మంత్రిగారు ఎర్నింగ్ పెరిగిందని అన్నారు వర్కింగ్ పెరిగితే రీ స్ట్రక్చర్ ఎందుకు చేయాలి? వి ఆర్ ఎస్ ఎందుకు చేయాలి? వర్కింగ్ పెరిగితే నష్టం ఎందుకు వస్తుంది? ఈ సంస్థ వేలాది, కోట్లాది రూపాయలను లోన్స్‌గా ఇస్తుంది ఇందులో పై స్థాయి అధికారుల హస్తం ఉంటుంది వారే గ్యారంటీ చేస్తారు క్రిందిస్థాయి ఉద్యోగులకు సంబంధం లేదు అటెండర్ తదితర చిన్న పోస్టులవారు వి ఆర్ ఎస్ తీసుకొన్నా వేరే వారిచే ఆ వేకెన్సీలు భర్తీ చేయరు పై స్థాయి అధికారులు వి ఆర్ ఎస్ తీసుకొంటే వారి స్థానంలో మళ్లీ ప్రమోషన్స్ ఇవ్వడం జరుగుతోంది ఈ ప్రమోషన్స్‌లో పెద్ద కుంభకోణం జరిగింది అవకతవకలు జరిగినట్లు మంత్రిగారు ఒప్పుకున్నారు మీరు విజిలెన్స్ కమీషనర్‌చే ఎంక్వయిరీ చేయించండి దీనికి మీరు ఒప్పుకోండి

మిస్టర్ స్పీకర్ – నేను ఒప్పుకోవడమేమిటి? మీరు వారిని అడగండి

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – మీరు వారిని డైరెక్టుగా అడగవద్దని అంటారు కదా అందుకని మీద్వారా వారిని అడుగుతున్నాను ఇందులో అవకతవకలు జరిగాయి ప్రమోషన్ల విషయం మంత్రిగార్కి తెలిసి జరిగిందో లేదో నాకు తెలియదు గానీ ఎం డి గార్కి తెలుసు ప్రభుత్వ లెవెల్లో ఇంతవరకు రాలేదని చెపుతున్నారు అవకతవకలు

జరిగినట్లు మంత్రిగారు ఒప్పుకొన్నారు వర్క్‌లోడ్ ఎక్కువయ్యిందని అంటున్నారు మేరు విజిలెన్స్ కమీషనర్ ద్వారా ఎంక్వయిరీ చేయించండి

శ్రీ పి చంద్రశేఖర్ – అధ్యక్షా, అటెండర్లనెవ్వరినీ తీసివేయలేదు వి ఆర్ ఎస్ క్రింద 40 మంది ఆఫీసర్లు వెళ్లిపోయారని ఇందాకనే చెప్పాను సీనియర్లు 10, 12 సంవత్సరాలు పనిచేసిన వారికి ప్రమోషన్స్ ఇవ్వడం జరిగింది వర్క్‌లోడ్ 1993–94 లో శాంక్షన్డ్ 9,140 లక్షలు, 1994–95 13,882 లక్షలు 1995–96లో 18,690 లక్షలు, 1996–97లో 16,533 లక్షలు, 1997–98లో 21,418 లక్షలు, 1998–99లో 35 లక్షలు అంటే దాదాపు 350 కోట్ల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగింది గత సంవత్సరాలలో వర్క్‌లోడ్ బాగా పెరిగింది వందకోట్ల నుండి 350 కోట్లు వచ్చింది అందువల్ల పై స్థాయి అధికారులకు ప్రమోషన్ ఇవ్వడం జరిగింది దీంట్లో అవకతవకలు జరిగి ఉంటే ప్రభుత్వపరంగా యాక్షన్ తీసుకొంటాము

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు) – అధ్యక్షా, పై స్థాయి పోస్టులోల్లనే వాలెంటరీ రిట్రెంచ్‌మెంట్ ఇచ్చిన పోస్టులనే ప్రమోషన్‌ద్వారా భర్తీచేయడం జరిగింది వాలెంటరీ రిట్రెంచ్‌మెంట్ చేసిన క్రిందిస్థాయి ఉద్యోగుల పోస్టులను అబాలిష్ చేశారు గ్లేరింగ్ మిస్టేక్ బోరుడ చేసిందని తెలియజేస్తున్నాను 1992–93లో 680 కోట్ల రూపాయలు రికవరీ కావాల్సి ఉంటే 1996–97 మరియు 1997–98 18 కోట్ల రూపాయలు మాత్రమే రికవరీ చేశారు ఈ సంస్థ ఏ విధంగా పనిచేస్తుందో నాకర్థం కావడం లేదు స్టార్‌వోటళ్లకి అప్పు ఇచ్చారు వాటికి వడ్డీ మాఫీ చేశారు అలా మాఫీ చేస్తే ఈ సంస్థ ఎట్లా నడుస్తుంది? వి ఆర్ ఎస్ అంటే అర్థం ఏమిటి? ఒక సంస్థ నష్టాల ఊబిలోకి పోతుంటే, ఆర్థిక విధానం బాగాలేకపోతే జనరల్‌గా ఆఫీసర్లు ఎంప్లాయిలు అంతా వి ఆర్ ఎస్ కి వెళతారు ఈ వి ఆర్ ఎస్ లో వెళ్లినవారి స్థానే మీరు ప్రమోషన్స్ ఇచ్చారు కార్పొరేషన్ ప్రభుత్వ అనుమతి లేకుండానే దీన్ని చేసిందా అంటే మేము ఎంక్వయిరీ చేస్తున్నామనీ, బోరుడ చేసిందన్నే చెపితే ఎట్లా? ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ లేకుండా, గవర్నమెంట్ అప్రూవల్ లేకుండా ఒక ఇడి ఉంటే రెండవ ఇడి ని వేయడం ఏమిటి? ఈ విధమైన మాల్ ప్రాక్టీసెస్ జరిగాయి ఎండి అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు, దీనిపైన సమగ్రమైన విచారణ జరిపించాలి దీంట్లో ఉన్న ఫైనాన్షియల్ యాస్పెక్ట్‌కి ఎగ్జంప్షన్ ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది ఏ ఏ సంస్థల నుంచి డబ్బు రావాలి? ఈ విషయాలన్నీ బయటకు రావాలంటే హౌస్ కమిటీ వేయండి ప్రమోషన్స్ విషయంలో పూర్వాపరాలు తెలియజేయండి హౌస్‌కమిటీ వేయమనండి దాంట్లో

10 00 ఉ | ప్రమోషన్స్ విషయాలు, ఆర్థిక ఇబ్బందులు, ఎగ్జామినేషన్స్, ఫైనాన్స్, లోన్స్, మాల్ ప్రాక్టీసెస్, మిస్‌ఎప్రాప్రియేషన్స్‌కు సంబంధించిన అన్ని విషయాలూ బయట పడతాయని మనవిచేస్తున్నాను హౌస్‌కమిటీ వేయండి ప్రమోషన్స్ విషయంలోగానీ, ఇతర తప్పులేమైతే వున్నాయో అవన్నీ రెగ్యులరైస్‌గా సరిదిద్దుకునేందుకు అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను

Sri Basheeruddin Babu Khan(Bodhan):- Sir, the process of restructuring of the Government Corporations has been going on for quite some time and even during the Congress regime it was there The Government has sought the assistance from the

World Bank under the APERP and of course Rs 100 crores has been approved So, when the restructing was in the process

Mr. Speaker:- You ask your supplementary

(Interruptions from Congress Members)

He is likely to ask supplementary.

Sri Basheeruddin Babu Khan – Sir, the restructuring arose because even the State Finance Corporation, according to the R.B I. norms, became a Sick Corporation because the non-performance assets have exceeded beyond certain limits There was down-sizing of the staff and V R S was ordered so that some of the staff could be done away with, so that the overhead expenditure could be reduced What I cannot understand and what I would like the Hon'ble Minister to inform the House is as to why the posts which were abolished and VRS was ordered when you could fill up the posts again with promotions With the promotions, the cost of the Corporation and the overheads will not come down So, what is the point is restructuring and ordering V R S and later filling up the posts by promoting people? I request the Hon'ble Minister to kindly explain

Mr. Speaker:- We have already crossed 10° clock.

శ్రీ పి చంద్రశేఖర్ – అధ్యక్షా ఇందులో టోటల్ కార్పొరేషన్ స్ట్రెంగ్త్ 985 అని తెలియజేస్తున్నాను అందులో వాలంటరీ రిట్రెర్‌మెంట్ క్రింద 40 మంది అధికారులు పోయిన తరువాత, 945 మంది అయ్యారు ఇప్పుడు ఇక్కడ ఉన్న స్ట్రెంగ్త్ 742 మాత్రమే ఇంకా 200 పైన తక్కువే వున్నారు ఆ పోస్టులను ఫిలప్ చేయడం లేదు రీస్ట్రక్చరీ చేయడంలో వి.ఆర్.ఎస్. తీసుకున్న వారి పోస్టులను ఐడెంటిఫై చేసిన తరువాత పెట్టుకోవాలని చెప్పాము 1994లో కార్పొరేషన్ సొంతంగా చేసుకుంది అప్పుడు దానిని ఆపడం జరిగింది ఎందుకంటే మొదట పోస్టులు గుర్తించిన తరువాత చేయమని చెప్పాము ఇప్పుడు ఏమీ చేయలేదు వర్క్ లోడ్ పెరిగింది కాబట్టి, బిజినెస్ పెరిగింది కాబట్టి ఆపాము మొదట్లో పెట్టిన పోస్టులు ఏవైతే వున్నాయో, అదే గవర్నమెంట్ శాంక్షన్ లేకుండా ఫిలప్ చేశారో వారిని రివర్ట్ చేస్తామని చెప్పాము మిగతావాటిని చేయడం లేదు క్రింది వాళ్లను తీయడం లేదు తరువాత సీనియారిటీని బట్టి 5 సంవత్సరాలు సీనియారిటీ వున్నవారికి ప్రమోషన్స్ యివ్వడం జరిగింది తప్ప ఇందులో అవకతవకలు ఏమీ జరగలేదని తెలియజేస్తున్నాను

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ – మీరు ఎంక్వయిరీకి అగ్రీ అవుతారా?

శ్రీ పి చంద్రశేఖర్ – ఎంక్వయిరీకి అగ్రీకావడం లేదు

(అంతరాయం)

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – కార్మికులను తీసివేశారు ఉద్యోగస్థులకు వి ఆర్ ఎస్ యిచ్చారు ఇప్పుడు కావలసిన వారికి ప్రమోషన్స్ యిస్తున్నాము అంటున్నారు అలా ప్రమోషన్స్ యిచ్చారు ఈ విషయంలో హౌస్‌కమిటీ వేయండి

(అంతరాయం)

Mr Speaker - They are not agreeable for the House Committee (To the Minister) Are you for enquiry?

Sri P Chandrasekhar - No, Sir

(Interruptions)

Mr Speaker - O K P U C is there It will look after Please take your seats PUC is also a House Committee consisting of the Members They can review They are entitled to review They can call for files and see What is there?

(Continued Interruptions)

O K I will ask the Chairman of the P U C to look into the matter Please take your seats

Sri Gade Venkat Reddy - Sir, are you convinced?

Mr Speaker - It is immaterial whether I am convinced or not It is not my concern P U C will look into the matter

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు – అధ్యక్షా, ఒకవ్వెపు రీస్ట్రక్చర్ చేస్తున్నారు అది లాస్స్‌లో వుందని చెపుతున్నారు అటెండర్స్‌ను, హ్యూన్స్‌ని, క్లర్కులను అందరినీ వాలంటరీ రిట్రెర్‌మెంట్ క్రింద ఇంటికి పంపిస్తున్నారు క్రింది ఉద్యోగస్తులను యిలా చేస్తూ, వ్వె ఉద్యోగస్తులకు మాత్రం ప్రమోషన్స్ యిచ్చారు అక్కడ కొన్ని కోట్ల రూపాయల దుర్వినియోగం అవుతోంది దానిని ప్రూవ్ చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను రీస్ట్రక్చర్ చేస్తున్నాం అంటూ క్రింది ఉద్యోగస్తులను ఇంటికి పంపిస్తున్నారు వ్వె వాళ్లకు ప్రమోషన్స్ యిచ్చుకుంటున్నారు It is an irregularity which we can prove. హౌస్‌కమిటీ వేయండని అడిగితే, మీరు పి యు సి అంటున్నారు

Mr Speaker - I will ask the Chairmen, P U C to look into the matter.

శ్రీ వువ్వాడ నాగేశ్వరరావు:– మేము హౌస్ కమిటీని డిమాండు చేస్తున్నాము ఈ ఇర్రెగ్యులారిటీల మూలంగా గవర్నమెంటు మీద ఇంకా అదనంగా 20 లక్షల రూపాయలు పడుతుంది ఇప్పటికే నష్టాలలో కూరుకుపోయి వున్నాము ఇంకా అదనంగా నష్టాలకు ప్రయత్నం చేస్తారా? కనుక హౌస్ కమిటీ వేయమని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము వాళ్లు చెప్పేదానినిబట్టి మేము వ్యాఖ్యలు చేస్తాము

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – అధ్యక్షా, గవర్నమెంటు రేస్ట్రిక్టర్ పేరుమీద ఎంతో మంది కార్మికులను వి ఆర్ ఎస్ క్రింద ఇంటికి పంపిస్తున్నది వారికి ఉద్యోగాలు కల్పించడం లేదు వి.ఆర్.ఎస్‌తో పంపుతోందే తప్ప వారికి డబ్బులు కూడా యివ్వడం లేదు నవంబరులో అల్విన్‌వాచ్ కంపెనీవారు వి ఆర్ ఎస్ తీసుకున్నారు మూడు నెలలు గడచినా యింకా వారికి బీతాలు యివ్వలేదు ఈ గవర్నమెంటుకు పాలసీ లేదు సిద్ధాంతం లేదు రేస్ట్రిక్టర్ పేరుమీద వి ఆర్ ఎస్ లను యిస్తున్నది సేట్ ఫ్రెనాన్షియల్ కార్పొరేషన్‌లో వారికి కావలసినన వారికి, ఫ్రెవ్‌స్టార్ హోటల్స్‌కు, కొన్ని ఇండస్ట్రీస్‌కు వాళ్లు చెప్పినవారికి లోన్స్‌యిచ్చి, అధికారులు చెప్పిన మాటలు విని, వారికి కావలసిన వారికి ప్రమోషన్స్ ఇచ్చారు మంత్రుల బంధువులు కూడా యిందులో వున్నారు వారికి కూడా ప్రమోషన్స్ ఇచ్చారు ఈ ప్రమోషన్స్ అన్నీ ఇల్లీగల్‌గా యిచ్చారు ఈ విధంగా ఇల్లీగల్‌గా కొన్ని కోట్ల రూపాయలను దుర్వినియోగం చేస్తున్నారు దానిమీద ఈ రోజు ఆ డిపార్టుమెంట్ బాగా ఎఫెక్టివ్‌గా పనిచేస్తోందని చెపుతున్నారు ఒకవైపు వి ఆర్ ఎస్ లు యిస్తూ, మరొకవైపు వర్క్‌లోడ్ ఎక్కువ అయిందని చెపుతున్నారు ఈ ప్రభుత్వం రెండు నాల్కల ధోరణిలో చెపుతున్నది కనుక దీనిమీద హౌస్‌కమిటీ వేయమని మేము కోరుతున్నాము ఇందులో కార్మికులు అన్యాయంగా నిరుద్యోగులు అవుతున్నారు వారికి కావలసిన వారికి ప్రమోషన్స్ యిస్తున్నారు ఇదెక్కడి న్యాయం? నా మనవి ఏమంటే ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే యిలా చేయరు ఇక్కడ మంత్రుల బంధువులకు కూడా ప్రమోషన్స్ యిచ్చారు మేము ప్రూవ్ చేస్తాము హౌస్ కమిటీ వేయమని అడుగుతున్నాము మీరు వేయనందుకు వాకౌట్ చేస్తున్నాము

(కాంగ్రెస్ పార్టీ సభ్యులందరు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు(సిరిసిల్ల) – ఒక ఇండస్ట్రీని రేస్ట్రిక్టర్ చేసేప్పుడు దానికి వచ్చే ఆదాయాన్ని, అది పెట్టే ఖర్చులను దృష్టిలో పెట్టుకుని, దాని ఎఫిషియన్సీని పెంచడానికిగాను, పరిశ్రమ అయితే యంత్రాలను కొనడం గానీ, కాకపోతే అధికారులను తగ్గించడానికి దాని ఖర్చులు తగ్గించడం అన్నది చేయడం ఈ రేస్ట్రిక్టర్ చేయడం ప్రధాన అర్థం మీరు ఇచ్చిన లెక్కప్రకారం చూస్తే రేస్ట్రిక్టరింగ్ కాదు ఉద్యోగుల 10 10 ఎక్స్‌పాన్షన్ జరుగుతున్నది ఇప్పటికైన ప్రభుత్వంవారు హౌస్‌కమిటీకి ఉ అంగీకరించి పరిశీలించడం వలన ఇతర పరిశ్రమలకు ఉపయోగపడుతుంది

Mr Speaker:– That is not agreed to.

Sri Ch Rajeswara Rao – How can you say, Sir? Let him say

Mr. Speaker:– That is not agreed to Already he has said (Addresing to the Minister) Are you for House Committee?

శ్రీ పి చంద్రశేఖర్ – అధ్యక్షా, హౌస్ కమిటీకి మేము ఒప్పుకోవడం లేదు

శ్రీ సిపివి రాజేశ్వరరావు ఇందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము-

(సి పి ఐ సభ్యులు సభనుంచి వాకౌటు చేశారు)

శ్రీ ఎన్ రాఘవరెడ్డి – అధ్యక్షా, ప్రభుత్వం, అధికారులు ఇద్దరు కలసి ఆ సంస్థకు తగినంత సెక్యూరిటీ లేకుండా అప్పులు ఇప్పి దివాలా తీయించారు ఆ కారణం చేత కొంతమందిని ఇంటికి పంపి మిగతా వాళ్లకి ప్రమోషన్స్ ఇచ్చారు- కనీసం దీనిని విచారించడానికి ప్రభుత్వం పూనుకోనందున మేము నిరసన తెలుపుతూ వాకౌటు చేస్తున్నాము

(సి పి ఎం సభ్యులు సభనుంచి వాకౌటు చేశారు)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి(కార్వాన్) – అధ్యక్షా అటెండర్స్‌కు, క్లర్కులకు వి ఆర్ ఎస్ యిప్పి ఇంటికి పొమ్మంటున్నారు అధికారులకు ప్రమోషన్స్ ఇస్తున్నారు ఎస్ ఎఫ్ సి లో సర్మైన సమయంలో వసూలు చేయకుండా, బాధ్యతలు స్వీకరించకుండా స్యూరిటీ లేకుండా అప్పులు యిచ్చారు దీనికి కారకులు ఎవరో వారిమీద వర్య తీసుకోడానికి హౌస్‌కమిటీ వేయండి హౌస్ కమిటీ వేయకపోతే మేము వాకౌటు చేస్తాము

(బి జె పి సభ్యులు సభనుంచి వాకౌటు చేశారు-)

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి – అధ్యక్షా, ఎస్ ఎఫ్ సి-లో జరుగుతున్నటువంటి అవకతవకల గురించి ప్రతిపక్ష సభ్యులందరూ ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది క్రింది వర్గం వాళ్లకు అన్యాయం జరుగుతుంది మైన అధికారులకు ప్రమోషను ఇచ్చారు ఎవరి పర్సనల్‌కోసం ఈ డిపార్టుమెంటు మెయింటైనారో ఆ ప్రయోజనం నెరవేరడం లేదు దీనిమీద హౌస్‌కమిటీ వేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను- ప్రభుత్వం హౌస్ కమిటీకి అంగీకరించకపోతే దానికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాను

(ప్రభుత్వంవారు హౌస్‌కమిటీ వేయనందుకు నిరసనగా ఎన్ టి-ఆర్ టి-డి-పి సభ్యులు శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి సభనుంచి వాకౌట్ చేశారు)

శ్రీ పి చంద్రశేఖర్ – అధ్యక్షా, కాంగ్రెస్ గవర్నమెంటు ఉన్నప్పుడు మార్చి 1994లో వి ఆర్ ఎస్ స్కీమ్ ఇండ్రడ్యూస్ చేశారు ఆ సమయంలో వి-ఆర్-ఎస్ చేసినపుడు 40 మంది మైన అధికారులు వి ఆర్ ఎస్ తీసుకొని వెళ్లిపోయారు క్రింద స్థాయివాళ్లను ఎవరినీ తీయలేదు మేము వచ్చిన తరువాత వి ఆర్ ఎస్ స్కీమ్ వేయడం జరిగింది పోస్టు ఐడెంటిఫై చేయకుండా, వి ఆర్ ఎస్ ఇంప్లిమెంటు చేయవద్దని చెప్పడం జరిగింది కొత్త పోస్టు ఏమి క్రియేటు చేయలేదు సేవియర్సుమ ప్రమోటు చేయడం జరిగింది దాంట్లో ఏమైనా అవకతవకలు జరిగినట్లయితే తప్పకుండా యాక్షన్ తీసుకొంటాము దీంట్లో ప్రభుత్వానికి, మంత్రులకు, మంత్రుల బంధువులకు ఎవరికీ సంబంధంలేదు కాంగ్రెస్‌వారు చెప్పిన దానికి వ్యతిరేకిస్తున్నాను- ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నది ప్రతి పైసా కూడా క్షితంగా ప్రభుత్వం లెక్క చూసుకొంటుంది- ఈ కార్పొరేషన్

ఇంకా ఎక్కువ లాభాలలో నడుపుకోవాలని చెప్పి ప్రజలు ఉపయోగించుకొనే దానికి ప్రయత్నం చేస్తున్నాము శాంక్షన్ లేకుండ ఉన్న ఇ డి పోస్టును మాత్రమే రివర్టు చేయడానికి సిద్ధంగా ఉన్నాము

చౌక ధరల దుకాణాలలో ధరల పట్టికను ప్రదర్శించుట

194–

*8588–సర్వశ్రీ బి పండరి(ఇక్కుల్), జి విజయరామారావు, జి బాబూరావు (వీపురుపల్లి), ఎ జె వి బి· మహేశ్వరరావు(అల్లవరం), శేతంశెట్టి వెంకటేశ్వరరావు, చింతల రామచంద్రారెడ్డి, రెడ్డి సత్యనారాయణ – పౌరసరఫరాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) రెగ్యులర్‌గాను మరియు స్పెషల్‌గాను ఇచ్చే సరుకుల ధరల పట్టికను డీలర్లు చౌకధరల దుకాణాలలో ప్రదర్శించేటట్లుగా చూడాలని పౌర సరఫరాల కమీషనరుగారు జిల్లా కలెక్టర్లను ఆదేశించిన విషయం వాస్తవమేనా;

(ఆ) పేద్దెన వస్త్రపు దుకాణంలో లభ్యంకానట్లయితే ఆ విషయాన్ని కూడా డీలర్లు ప్రత్యేకంగా తెలిపేటట్లుగా చూడాలని కూడా కమీషనరుగారు జిల్లా కలెక్టర్లను ఆదేశించిన విషయం కూడా వాస్తవమేనా,

(ఇ) అయినచో, ఆ ఆదేశాలు అన్ని జిల్లాలలోనూ అదే విధంగా వ్రాదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలోనూ అమలుజరుగుచున్నవా,

(ఈ) లేనిచో, అందుకుగల కారణములెవ్వి?

పౌరసరఫరాల శాఖామాత్యులు(డా పి సుబ్బయ్య) – (అ) అవునండీ

(ఆ) అవునండీ

(ఇ) అవునండీ

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు

శ్రీ బి పండరీ.– అధ్యక్షా, చౌకధరల దుకాణాదారులు ప్రభుత్వంవారు నిర్ణయించిన ధర ప్రకారం కాకుండా ఎక్కువ ధరకు అమ్ముతున్నారు సివిల్ సప్లయి డిపార్టుమెంటు వారు, వారిమీద ఏమి చర్య తీసుకోవడం లేదు వస్త్రములు అమ్మే టైము కూడా మెయిన్‌టైన్ చేయడం లేదు డీలర్ల రిక్రూట్‌మెంట్‌లో ఎస్ సి , ఎస్ టి రిజర్వేషన్ కూడా పాటించడం లేదు

డా పి సుబ్బయ్య – అధ్యక్షా, చౌకధరల దుకాణాలలో ధరల పట్టిక ఉండాలని, డ్రైమింగ్స్ మెయిన్‌టైన్ చేయాలని చెప్పి ప్రభుత్వపరంగా సంబంధించిన జిల్లా కలక్టర్లుకు ఆదేశాలు ఇచ్చాము 23 7 77, 23 9 97, 21 11 98 తేదీలలో ప్రభుత్వపరంగా ఆదేశాలు ఇచ్చాము తప్పుచేసిన చౌకధరల దుకాణాలపైన ఖచ్చితంగా యాక్షన్ తీసుకొంటున్నాము ఉదాహరణకు 1997లో 1848, 1998లో 3374 కేసులు పెట్టడం జరిగింది 1997లో 1859 మందిని 1998లో 2829 మందిని

అరెస్టుచేయడం జరిగింది 1997లో 28 కోట్ల రూపాయలు, 1998లో 60 కోట్ల రూపాయల విలువగల వస్తువులను సీజ్‌చేయడం జరిగింది రాష్ట్రం మొత్తం మీద 39,837 మంది డీలర్లు ఉన్నారు అందులో ఎస్ సి లు 6,875, ఎస్ టి-లు 1 487 మందికి షాపు ఇవ్వడం జరిగింది బి-సి లకు 10,724, గిరిజన ఏరియాల్లో 884 మందికి, ఫిజికల్లీ హ్యాండీక్యాప్డువారికి 774 మందికి షాపు ఇవ్వడం జరిగింది కోవరేజీవ్ నాన్‌కోస్ ద్వారా 1,785 షాపులకు స్త్రీలకు 13,979 మందికి షాపు ఇవ్వడం జరిగింది

శ్రీ బి పండరీ – అధ్యక్షా, గొడౌన్స్ దగ్గర ఉండే సూపర్‌వైజర్స్ వారు సరుకు ఇచ్చేటప్పుడు బస్తాకు 5 కేజీలు తక్కువ ఇస్తున్నారు- వారిమీద యాక్షన్ తీసుకోవడం లేదు

డా వి సుబ్బయ్య – అధ్యక్షా, లీగర్ మెట్రాలాజికల్ డిపార్టుమెంటు వారు చూస్తారు అక్కడ సక్రమంగా జరగాలని ఫ్రీక్వెంటుగా రైడ్సు కూడా చేయడం జరుగుతోంది లీగల్ మెట్రాలాజికల్ డిపార్టుమెంటువారు 1997లో 63,017 కేసులు 1998లో 45,198 కేసులు జనవరి వరకు బుక్‌చేయడం జరిగింది అందులో ఫైన్ కలక్టు చేసింది అందులో ఫైన్ 5 కోట్ల 86 లక్షల రూపాయలు కలక్టు చేయడం జరిగింది స్క్రీక్టుగా ఇన్‌స్పెక్షన్సు ఇచ్చి ఫ్రీక్వెంట్‌గా లీగల్ మెట్రాలజీ వారిచే దాడులు నిర్వహించడం జరుగుతుంది.

అనంతపురం రీజియన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థకి నష్టాలు

195–

*4519–సర్వశ్రీ సిపాయ్ విఠల్‌రెడ్డి, కె రామకృష్ణ, కె సుబ్బరాజు(విజయవాడ పడమర) రవాణా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపిదరా

(అ) అనంతపురం రీజియన్‌లో 1996 సెప్టెంబరు మాసాంతం వరకు ఆర్ టి సి కి రూ 343 లక్షల నష్టం వచ్చిన విషయం వాస్తవమేనా,

(ఆ) అయినచో, అందుకు గల కారణాలేవి?

(ఇ) నష్టాలను నివారించడానికి తీసుకున్న చర్యలెవ్వి?

రవాణాశాఖమంత్రి(శ్రీ కె వందరాశేఖరరావు) (అ) అవునండీ

(ఆ) భారీ వర్షాలు, రోడ్లకు గండ్లు పడటంవల్ల బస్సులు నడపటానికి అంతరాయం కలగటం, తక్కువ ట్రాఫిక్కు సామర్థ్యతతో లోతట్టు గ్రామాలకు తక్కువ దూరపు సర్వీసులను ఎక్కువ సంఖ్యలో నిర్వహించటం, వివిధ సంస్థలు, చేపట్టిన బంద్‌లు, ఆందోళనలు, అతివాద కార్యకలాపాల వల్ల ప్రధానంగా ఆదాయానికి నష్టం ఏర్పడింది

(ఇ) మొత్తంమీద సర్వీసు నాణ్యత మెరుగుపడింది పిబ్బంది, వాహనాల వినియోగం మెరుగుపడింది యాజమాన్య, పర్యవేక్షణ నియంత్రణలను సమర్థవంతంగా అమలుచేయటం జరుగుతున్నది- అనంతపురం జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో అంబే కొత్త వెరుపు, బుక్కపట్టణం, ధర్మవరం మొదలైన వోట్ల

ప్రజలకు ఎల్-పి 407 ని ప్రయాణించడానికి అలవాటు పడటం జరిగింది ఆ ప్రాంతాల అవసరాలను గుర్తించడం జరిగింది ఆ ప్రాంతాలలో అదనంగా వాహనాలను ప్రవేశపెట్టడం జరిగింది· ,కార్పొరేట్ ఆఫీసు స్పెషల్ టీములను లోతుగా అధ్యయనం చేయటం కొరకు డిప్యూటు చేయటం జరిగింది టీము చేసిన సిఫారసుల ఆధారంగా దిద్దుబాటు చర్యలను చేపట్టడమయింది రవాణాశాఖ చేపట్టిన ప్రత్యేక పెలవుల వల్ల రోడియను మొత్తంమీద నిర్వహణ మెరుగుపడింది· ఆదాయం 26 శాతం, నిర్వహణ పరిమాణం 18 శాతం పెరిగింది –

శ్రీ కె· రామకృష్ణ.– సర్, ఆర్ టి సి కి ప్రధానంగా అనంతపూర్, కడప, రోడియన్లలో నష్టాలు వస్తున్నాయి· లోటు పూడ్చుకోమని చెబుతూ అందుకొరకు ఎటువంటి చర్యలు చేపడతారని మంత్రిగారిని కోరటం జరిగింది మంత్రిగారు సమాధానంలో భారీవర్షాలు పడ్డాయని, రోడ్లంతా గుంతలు పడ్డాయని, ఎక్స్‌ట్రీమిస్ యాక్టివిటీస్ ఎక్కువగా ఉండటంవల్ల నష్టాలు వస్తున్నాయని చెబుతున్నారు అనంతపురం కరువు ప్రాంతం, మా కంత పెద్ద వానలు రావు ఎక్స్‌ట్రీమిస్ యాక్టివిటీస్ ఎక్కువగా ఉండటానికి మా జిల్లా మెదక్ జిల్లా కాదు అక్కడ అంత పెద్దస్థాయిలో ఎక్స్‌ట్రీమిస్ యాక్టివిటీస్ లేవు· మేము లోటు పూడ్చుకోమని చెబితే మంత్రిగారు గుంతలు పూడ్చాము· గుండ్లు పూడ్చామని చెప్పటం భావ్యం కాదు అనంతపూర్ జిల్లాలో ఆన్ కాంట్రాక్ట్ బేసిస్‌మీద ఇల్లిసిట్ ట్రాన్స్‌పోర్ట్ జరుగుతున్నది ప్రైవేటీకరణ ఈ అనంతపురం తిరిగే ఫ్రైవేటీ సర్వీసులు పగలంతా తాడిపత్రి ధర్మవరం, హిందూపురం మొదలైన ప్రాంతాలకు త త్రిప్పుతున్నారు ప్రైవేట్ బస్సులు బస్‌స్టాండు ముందే పెట్టి పిచ్చులవిడిగా త్రిప్పుతూన్నారు ఎల్ పి 407లు వందల సంఖ్యలో త్రిప్పుతున్నారు వాటివల్ల నష్టం వస్తుంది వాటిని కంట్రోల్ చేయటానికి ఏమి చర్యలు చేపట్టబోతున్నారు ఇల్లిసిట్ ట్రాన్స్‌పోర్ట్ జరుగుతుందని జిల్లా ఆర్ టి సి అధికారులు, రీజనల్ మేనేజర్ మొదలైనవారు జిల్లా కలెక్టరేకు రిపోర్టు చేశారా? మేరు వస్తే అక్రమంగా తిరుగు తున్న ప్రైవేట్ బస్సులను, ఎల్ సి 407లను ప్రత్యక్షంగా పట్టించటానికి సిద్ధంగా ఉన్నామని మంత్రిగారికి తెలియజేస్తున్నాను ఇప్పటివరకు ఇటువంటి వాటిపై ఎన్ని కేసులు పెట్టారు? అక్కడ ఉన్న ఆర్ టి-సి అధికారులతో కాకుండా ఇక్కడ నుండి స్పెషల్ ఫోర్స్‌ను పంపించి స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఆర్ టి సి యొక్క ఆదాయాన్ని మెరుగుపరచటానికి ఏమైనా చర్యలు చేపడతారా?

శ్రీ కె చంద్రశేఖరరావు – గౌరవసభ్యులు రామకృష్ణగారికి అన్ని విషయాలు బాగా స్పష్టంగా తెలుసు నేను అనంతపురం జిల్లాకు ఇన్‌ఛార్జ్ మంత్రిగా వెళ్ళిన తరువాత అక్కడి పరిస్థితులు రెవ్యూచేసి ఆ జిల్లాలో ఆర్ టి సి ఆదాయం పెంచటానికి ప్రత్యేకమైన చర్యలు చేపట్టడం జరిగింది తత్ఫలితంగా అక్కడ 122 రోజులు ప్రత్యేకంగా రవాణాశాఖ తరఫున సబ్‌డ్రైన్స్ నిర్వహించి వేలాదిగా కేసులు పెట్టాము కొన్ని లక్షల రూపాయలు కాంపౌండింగ్ ఫీజులు వసూలుచేశాము ఆర్సీసీకి చెందిన రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ వింగ్‌లోని సీనియర్ ఆఫీసర్స్‌ను అక్కడకు పంపి రూటీన్డే, డిపోవైడ్ స్టడీ నిర్వహించి అదనంగా 80 నుంచి 100 వరకు బస్సులు పంపాము

తత్ఫలితంగా చాలా చక్కటి ఫలితాలు వచ్చాయి మాది కరువు జిల్లా అక్కడ వర్షాలు తక్కువగా పడతామని వారు అన్నారు వారి క్వశ్చన్ 1996 సెప్టెంబర్ చివరి నాటికని స్పష్టంగా ఉన్నది ప్రత్యేకంగా ఆ సంవత్సరంలో భారీగా వర్షాలు వచ్చిన సంగతి రామకృష్ణుడాదికి బాగా తెలుసు అందువల్లనే ఆ విధంగా పేర్కొనటం జరిగింది 1996 సెప్టెంబర్ నాటికి ఒకసారి వివరాలు పరిశీలిస్తే అప్పుడు 756 బస్సులు ఉంటే ప్రస్తుతం 840 బస్సులు అనంతపురం రీజియన్‌లో ఉన్నాయి అనాడు 663 91 లక్షల కిలోమీటర్లు ఆపరేషన్ వేల్యూ ఉంటే ఈ రోజుకు అది 783 32 లక్షల కిలోమీటర్లకు పెరిగింది ఆ రోజు రోజువారీ ఎర్నింగ్స్ రూ 57,62,30,000 ఉండగా ఈ రోజు అది రూ 71 57,26,000గా ఉన్నది 25 94 శాతం గ్రోత్ రేటు ఉన్నది పేపర్లో అన్నీ డీటెయిల్స్‌గా ఉన్నాయి పంపిస్తాను అనంతపురం రాష్ట్రంలోని 18 రీజియన్లలో కంటే మంచి ఇంప్రూవ్‌మెంట్ ఉన్న రీజియన్ అని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను

శ్రీ కె రామకృష్ణ – అధ్యక్షా, ఇల్లీగిటిమేట్ ట్రాన్స్‌పోర్టు జరుగుతున్నట్లుగా మంత్రిగారు ఒప్పుకుంటున్నారు అందులో పెద్దపెద్దవారు ఉన్నారు ఎల్ సి 407లు విపరీతంగా తిరుగుతున్నాయి స్పెషల్ డ్రైన్స్ నిర్వహించిన తరువాత ఎన్ని కేసులు పెట్టారు ఎవరెవరి మీద కేసులు పెట్టారు ఎంత డబ్బు పెనాల్టీగా వసూలు చేశారు తెలపాలని కోరుతున్నాను దీనిపైన హౌస్ కమిటీ వేయండి మా జిల్లా శాసనసభ్యులు ఉన్నారు అన్ని పార్టీలవారితో కలిసి ఒక హౌస్‌కమిటీ వేయండి నిరూపించటానికి గాని లేక పట్టించటానికిగాని సిద్ధంగా ఉన్నాము

శ్రీ కె చంద్రశేఖరరావు – ఒక్క అనంతపూర్ జిల్లాలోనే 6 పర్యాయాలు స్పెషల్ డ్రైన్స్ నిర్వహించాము 2181కేసులు పెట్టాము గౌరవసభ్యులు అసక్తికరంగా ఉంటే ఏ వాహనం మీద పెట్టారో కావాలంటే టోటల్ లిస్ట్ సర్కులేట్ చేస్తాను రూ 11 93 624/ కాంపౌండింగ్ ఫీజు వసూలు చేసాము రాష్ట్రవ్యాప్తంగా చూస్తే 72 000 కేసులు రవాణా శాఖ వారు ఇల్లీగిటిమేట్ ఆపరేషన్స్ మీద బుక్‌చేశారు

Mr Speaker:- Question No 196(7042) is postponed.

మల్కాజ్‌గిరి పురపాలక సంఘంలో సిమెంటు పైపులు గల్లంతగుట

197–

*6755–సర్వశ్రీ జి వీరశివారెడ్డి, ఎ సుదర్శన్(సూర్యాపేట) మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) మల్కాజ్‌గిరి పురపాలక సంఘంలోని హనుమాన్‌పేట, గౌతంనగర్, జ్యోతి నగర్, గోపాల్‌నగర్‌లకు త్రాగునీటి సరఫరాకై ఉద్దేశించబడి గౌతంనగర్ ఓవర్‌హెడ్ ట్యాంకు ప్రాంతంలో భద్రపరచబడిన 404 అంగుళాల సిమెంటు పైపులు గల్లంతైనవా

(ఆ) స్థానికుల నుండి శ్రమదాన విరాళంగా రెండు లక్షల రూపాయలు సేకరించ బడిన జన్మభూమి కార్యక్రమంలో ఇది భాగమా,

(ఇ) అయినచో, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖామంత్రి(శ్రీ బి సత్యనారాయణ మూర్తి) – (అ) లేదండీ

(ఆ) లేదండీ

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు

రాజమండ్రిలో ఓ ఎన్ జి సి ప్రాంతీయ కార్యాలయం

198–

*6331–శ్రీమతి వై సీతాదేవి, సర్వశ్రీ ఎ బ్రాహ్మణయ్య(బందరు), వై శ్రీనివాసులు రెడ్డి ఇంధన శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) సహజవాయువును కనుగొనుటలో ఓ ఎన్ జి సి యొక్క అఖిల భారత సాఫల్యతా రేటు 1 10గా నుండగా, కృష్ణా, గోదావరి బేసిన్‌లో అది 1 4 గా నున్న విషయం వాస్తవమేనా,

(ఆ) పశ్చిమ గోదావరి జిల్లాలో పాలకొల్లు సమీపాన ఎలమంచలి వద్ద 6వ నెం బావిలో 3000 మీటర్ల లోతువద్ద తూర్పుగోదావరి జిల్లాలో మండపేట వెస్ట్–1 సమీపాన దేవరపల్లి వద్ద 2750 మీటర్లలోతు వద్ద గ్యాసు బయల్పడినదా

(ఇ) మన రాష్ట్రంలో అధిక విద్యుదుత్పాదనకై ఎక్కువ పరిమాణంలో గ్యాస్‌ను కనుగొనటానికి రాజమండ్రిలో ఓ ఎన్ జి సి ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు దోహదపడదా,

ఇంధన శాఖమంత్రి (శ్రీ కె రామచంద్రరాజు) – (అ) కృష్ణా, గోదావరి బేసిన్‌లో అయిలు, గ్యాసులను కనుగొనడానికి సగటు సక్సెస్ 1 3 5 దామాషాలో ఉంది ఇండియా మొత్తంమీద సక్సెస్ దామాషా కూడ 1 3 5 ఉంది

(ఆ) ఎలమంచిలి 6వ బావిలో గ్యాసు 2550 మీటర్ల లోతులో బయల్పడింది మండపేట వెస్ట్–1లో 2754 మీటర్ల లోతువద్ద హైడ్రోకార్బన్లను కనుగొనడమయింది

(ఇ) కృష్ణా, గోదావరి ప్రాజెక్టు కార్యాలయం ఇన్‌ఛార్జి గ్రూపు జనరల్ మేనేజరు ఆర్థిక అధికారాలను 1998 జనవరిలో ప్రాజెక్టు ఒక్కింటికి రూ 1 00 కోట్ల నుండి రూ 7 5 కోట్లకు పెంచడం జరిగిందని ఓ ఎన్ జి సి అధికారులు తెలియజేశారు పెంచిన ఆర్థిక అధికారాలతో ప్రాథమిక ప్రాసెస్సింగు, ల్యాబ్ అధ్యయనాలు, లాజిస్టిక్స్ మున్నగు వాటిని రాజమండ్రిలోనే నిర్వహించవచ్చును రాష్ట్రంలో మరింత గ్యాసును కనుగొనడానికి రాజమండ్రిలో ప్రాంతీయ కార్యాలయం లేక పోవడం ఎంతమాత్రం అటంకం కాదని ఓ ఎన్ జి సి వ్యక్తం చేసింది

10 30 ఉ శ్రీ ఎ బ్రాహ్మణయ్య – స్పీకర్ సర్, కృష్ణా, గోదావరి బేసిన్‌లో సహజ వాయువు నిక్షేపాలు ఎక్కువగా ఉండడం మూలాన విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి గ్యాస్ అవసరం కలిగివుండడం వల్ల గ్యాస్ నిక్షేపాలను కనుగొనడానికి

ఓ ఎన్ జి సి ప్రాంతీయ కార్యాలయాన్ని రాజమంతడ్రిలో ఏర్పాటు చేయడానికి ఏడ్నెనా అవకాశాలున్నాయో అనేది మంత్రిగారు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను

శ్రీ కె రామచంద్రరాజు – అధ్యక్షా, తమరికి కూడా తెలుసు ఓ ఎన్ జి సి లో బ్లోఅవుట్ జరిగినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి ఎన్ టి రామారావుగారు ప్రత్యేకంగా ఒక హౌస్ కమిటీని వేయడం, రాజమండ్రిలో ఓ ఎన్ జి సి వారి ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లయితే అలాంటి బ్లోఅవుటట్లు జరగకుండా ఉండడానికి అవకాశాలున్నాయని ఆ హౌస్ కమిటీవారు అప్పటప్పటి కేంద్ర ఇంధన శాఖమంత్రి శ్రీ సతీష్ శర్మగారిని ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు కోరడం, వారు కూడా ఒక డేట్‌ను నిర్ణయించి రాజమండ్రిలో ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తానని వాగ్దానం చేయడం ఇవన్నీ జరిగాయి అయితే ఆ తరువాత ఆ కార్యాలయాన్ని ఏర్పాటు చేయలేదు ముఖ్యమంత్రిగారు కూడా చాలాసార్లు రాజమండ్రిలో రీజనల్ ఆఫీసు ఏర్పాటుచేయాలని కేంద్రాన్ని కోరడం జరిగింది అక్కడ సహజ వాయువు, క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి అవుతుందన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు కూడా ప్రయత్నం చేశారు మేము కూడా అక్కడ ప్రాంతీయ కార్యాలయాన్ని తీసుకురావడానికి లెటర్ రాసి ఒత్తిడి చేస్తాము

కర్నూలు జిల్లాలోని సిద్ధాపురం జలవరువుకు నీటి సరఫరా

199–

*9032–సర్వశ్రీ ఇ ప్రతాపరెడ్డి, ఎం శిఖామణి(కొడుమూరు) ఎస్ వరద రాజులరెడ్డి పెద్దతరహా, మధ్యతరహా నీటి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) కర్నూలు జిల్లా ఆత్మకూరు మండలంలోని సిద్ధాపురం చెరువవుకు నీటిని సరఫరా చేయాలని రైతులు అందోళన చేస్తున్న విషయం వాస్తవమేనా,

(ఆ) వెలుగోడు రిజర్వాయరు నుంచి కాని మిట్టకండ్ల డీప్‌కట్ నుంచి కాని ఎత్తిపోతల ద్వారా సిద్ధాపురం చెరువుకు నీటిని సమకూర్చాలను ప్రతిపాదనలు ఏవైనా కలవా,

(ఇ) పై వనరులనుండి సిద్ధాపురం చెరువుకు నీటిని సమకూర్చినట్లైతే 20 000 ఎకరాలకు పైగా భూమి సాగుకాగలదన్న విషయం కూడా వాస్తవమేనా,

(ఈ) అయినచో, ఈ విషయమై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు (అ) అవునండీ

(ఆ) లేదండీ

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు

శ్రీ ఎం ఎ గఫూర్(కర్నూల్) – అధ్యక్షా, సిద్ధాపురం చెరువు చాల పురాతనమైనది దానిక్రింద 20వేల ఎకరాలపైన ఆయకట్టు ఉంది క్రమేపీ ఆ చెరువు నీటి

నిలువ సామర్థ్యం తగ్గిపోతున్నది నీరు సరిపోక వేల ఎకరాలలో పంటలు ఎండిపోతున్నాయి ఆత్మకూరు ప్రాంతంలో డెడ్‌కట్ పోవడంవల్ల మొత్తం పెన్నున్న బావులలో నీరు ఇంకిపోతున్నది ఈ డెడ్‌కట్ వల్ల ఇంతకుముందున్న ఇరిగేటెడ్ ప్రాంతం కూడా ఎండిపోతున్నది ఈ రిజర్వాయర్ క్రింద అనేక వేల ఎకరాల భూమి కూడా పోవడం జరిగింది ఈ చెరువు కూడా క్రమంగా ఎండిపోవడం వల్ల మొత్తం ఆత్మకూరులో క్షామ పరిస్థితులు ఏర్పడుతున్నాయి అందువల్ల ప్రక్కనే ఉన్న వెలుగోడు రిజర్వాయర్ ద్వారా లిఫ్ట్ చేయమని అక్కడి రైతులు అడుగుతున్నారు ఈ ప్రశ్నకు తావులేదంటున్నారు మంత్రిగారు మరి ఆ అయకట్టును ఎలా కాపాడుతారు? ఈ మధ్యనే ఒక సజెషన్ ఇరిగేషన్‌వారు తీసుకువచ్చారు గాలేరు ఆ ప్రక్కనే పోతుంది కాబట్టి దానిని డైవర్ట్ చేసినట్లయితే లిఫ్ట్ అవసరం లేకుండా ఈ సిద్ధాపురం చెరువును నీటితో నింపవచ్చునని అక్కడి ప్రజలు ఆశిస్తున్నారు ఇరిగేషన్‌వారు కూడా చెబుతున్నారు కాబట్టి దయచేసి సర్వే చేయించి దానిన్నైనా అంగీకరించండి లేకపోతే లిఫ్ట్ అయినా అంగీకరించండి ఆత్మకూరు ప్రాంతం క్షామానికి గురికాకుండా దయచేసి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు – అధ్యక్షా మొదటి ప్రశ్నకు తావులేదు అయితే గౌరవ సభ్యులు శ్రీ గఫూర్‌గారు చెప్పిన విషయం ఎగ్జామిన్ చేసి సర్వే ఆర్డర్ వేస్తాను

ఎస్ ఎస్ సి విద్యార్థులకు ఇన్‌స్టాంట్ పరీక్షలు

200–4యో

*8498–(ఓ)–సర్వశ్రీ ఎం ఏ గఫూర్ డి రాజగోపాల్, ఎస్ వెంకట వీరయ్య, ఎన్ రాఘవరెడ్డి, జక్కా వెంకయ్య(అల్లూరు) సిహెచ్ రాజిరెడ్డి(జనగామ) ఎన్ నరసింహారెడ్డి(నల్గొండ) పాఠశాల విద్యాశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) ఎస్ ఎస్ సి విద్యార్థులకు ఇన్‌స్టాంట్ పరీక్షలు నిర్వహించుట స్వంత జిల్లాలో కాకుండా ఇతర జిల్లాలలో ఎస్ ఎస్ సి పరీక్షలకు హాజరవడానికి విద్యార్థులను అనుమతించడం మున్నగునటువంటి ఇక్కట్లకు సంబంధించి ప్రభుత్వమునకు ఏవైనా వినతిపత్రములు అందినవా,

(ఆ) వేలాదిమంది విద్యార్థులు ఎదుర్కొంటున్న పై సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి,

(ఇ) లేనిచో, అందుకు గల కారణములేవి?

పాఠశాల విద్యాశాఖమంత్రి (శ్రీ డి వెంకటరమణ) (అ) అవునండీ

(ఆ, & ఇ) ఇన్‌స్టెంట్ పరీక్షలు నిర్వహించాలని ఎస్ ఎస్ సి స్కీములో ఎటువంటి నిబంధన లేదు కొన్ని షరతులను పూర్తిచేసిననే తప్ప విద్యార్థుల సొంత జిల్లాలలో కాకుండా ఇతర జిల్లాలలో ఎస్ ఎస్ సి పరీక్షలకు హాజరు కాదలచుకున్న విద్యార్థులను అనుమతించడమవుతున్నది

శ్రీ ఎం ఎ గఫూర్ – అధ్యక్షా సెవెన్త్‌క్లాస్ ఒక్క సబ్జెక్ట్‌లో తప్పిన విద్యార్థులకు, అలాగే ఇంటర్మీడియట్ ఒక్క సబ్జెక్ట్‌లో తప్పిన విద్యార్థులకు ఇన్‌స్టంట్ ఎగ్జామినేషన్స్ కండక్ట్ చేస్తున్నారు ఒక్క సబ్జెక్ట్‌లో కొన్ని మార్కులతో ఫెయిల్ అయిన వారికి వెంటనే ఇన్‌స్టంట్ ఎగ్జామినేషన్ రాయడానికి వీలు కల్పించి వారు అకడమిక్ ఇయర్ లాస్ కాకుండా చూస్తున్నారు అదేవిధంగా టెన్త్‌క్లాస్ విద్యార్థులకు అటువంటి అవకాశం లేనందువల్ల చాల బాధపడుతున్నారు పోయిన సంవత్సరం మ్యాథ్స్ క్వశ్చన్ పేపర్ మొత్తం తప్పులతడకగా ఉండడంవల్ల ముఖ్యమంత్రిగారు విద్యార్థులకు ఐదు గ్రేస్‌మార్కులు ఇవ్వడంవల్ల 40వేలమంది విద్యార్థులు పాస్ అయ్యారు కాబట్టి ఇన్‌స్టంట్ పరీక్ష కూడా పెడితే లక్షలాది మంది విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుంది దయచేసి మంత్రిగారు ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా తమరిద్వారా కోరుతున్నాను ఎంతోమంది విద్యార్థులు కేవలం ఒక్క సబ్జెక్ట్‌లోనే తప్పుతున్నారు వారికి ఇన్‌స్టంట్ పరీక్షకు అనుమతిస్తారా? అలాగే ఒక జిల్లా విద్యార్థులు ఇంకొక జిల్లాలో టెన్త్‌క్లాస్ పరీక్షలు రాయడానికి అనుమతిలివడం వేరు మధ్యలో ట్రాన్స్‌ఫర్ అయినవారు వారి నేటివ్ జిల్లాలకు వెళ్లి పరీక్షలు రాయడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు ప్రయివేట్ జూనియర్ కాలేజీలను మీ పాలసీగా, ఫిలాసఫీగా పట్టుకున్నారు కాబట్టి ప్రయివేట్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో చదువుకునేవారు క్వాలిటీ ఎడ్యుకేషన్ కోసం ఎక్కడికయినా పోయి చదువుకోవచ్చును అటువంటప్పుడు వారి నేటివ్ జిల్లాలోనే పోయి పరీక్షలు రాయాలంటే ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి దయచేసి నేటివ్ డిస్ట్రిక్ట్ కాకుండా ఏ జిల్లాలో నయినా టెన్త్‌క్లాస్ పరీక్షలు రాయడానికి అనుమతిస్తారా? ప్రయివేట్ స్కూల్స్‌ను ప్రతి సంవత్సరం రికగ్నిషన్ ఇస్తున్నారు దానివల్ల ప్రయివేట్ ఇన్‌స్టిట్యూషన్స్ వారు ప్రతి సంవత్సరం ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ వారి చుట్టూ తిరిగి వారితో చాల ఇబ్బందులు పడుతున్నారు దయచేసి 8, 9, 10 తరగతుల కొరకు ఒకేసారి పర్మనెంట్ రికగ్నిషన్ ఇవ్వండి కండిషన్‌ను వయొలేట్ చేస్తే క్యాన్సిల్ చేయండి కాబట్టి దయచేసి టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఇన్‌స్టంట్ ఎగ్జామినేషనకు అనుమతిస్తారా? అదేవిధంగా నేటివ్ డిస్ట్రిక్ట్ కాకుండా ఇతర జిల్లాలలో పరీక్ష రాయడానికి అనుమతిస్తారా? అదేవిధంగా ప్రయివేట్ ఎన్‌స్టిట్యూషన్స్‌కు పర్మనెంట్ రికగ్నిషన్ ఇస్తారా అని మంత్రిగారిని తమద్వారా అడుగుతున్నాను,

శ్రీ డి వెంకటరమణ అధ్యక్షా, 1998 మార్చిలో ఎస్.ఎస్.సి లో 62 337 మంది విద్యార్థులు రెగ్యులర్‌గాను, 1 09,082 మంది విద్యార్థులు ప్రయివేట్‌గాను, మొత్తం కలిపి 1 71,419 మంది విద్యార్థులు ఫెయిల్ కావడం జరిగింది అదీ కేవలం ఒక్క సబ్జెక్ట్‌లో, ఒక్క సబ్జెక్ట్‌లో ఫెయిల్ అయినవారికి ఇన్‌స్టంట్ పరీక్ష నిర్వహించాలని గౌ సభ్యులు శ్రీ గఫూర్‌గారు కోరడం జరిగింది ఇంటర్మీడియట్‌లో మాదిరి టెన్త్‌క్లాస్‌లో కూడా ఇన్‌స్టంట్ ఎగ్జామ్ పెట్టాలని వారు సూచించారు ఎస్ ఎస్ సి విద్యార్థులకు ఇన్‌స్టంట్ ఎగ్జామ్ పెట్టాలన్న విజ్ఞప్తి గత ఎన్నో సం ల నుండి ప్రతి సంవత్సరం ఎన్నో విజ్ఞప్తులు వస్తూనే వున్నాయి అయితే ఇంటర్మీడియట్‌లో మాదిరి కాకుండా ఎస్ ఎస్ సి లో ప్రతి సంవత్సరం దాదాపు 10 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు అఫియర్ అవుతుంటారు వారిలో కేవలం సుమారు 40 శాతం మంది మాత్రమే పాస్ అవుతుంటారు సుమారు 60 శాతం మంది ఫెయిల్ అవుతుంటారు

ఇన్స్టంట్ ఎగ్జామినేషన్ నిర్వహించాలనుకున్నప్పుడు చాల సమయం ఖర్చుపెట్టవలసిన అవసరముంటుంది ఇన్స్టంట్ పరీక్ష అంటే వెంటనే నిర్వహించవలసి వుంటుంది అలాగే దాని రిజల్ట్స్ కూడా వెంటనే ప్రకటించవలసివుంటుంది అలా చేస్తేనే దాని ఉపయోగం ఉంటుంది అలా కాకుండా ఎక్కువ సమయం తీసుకుంటే దాని ఉపయోగం ఉండదు లక్షలాదిమంది విద్యార్థులకు ఇన్స్టంట్ పరీక్ష నిర్వహించాలంటే ప్రభుత్వ టీచర్లను నియమించవలసి వుంటుంది అలాగే రిజల్ట్సను కూడా ప్రకటించడానికి ప్రభుత్వ టీచర్లతోసే స్పాట్ వాల్యుయేషన్ చేయించవలసివుంటుంది అలా చేయడంవల్ల రెగ్యులర్ క్లాసెస్‌లో సబ్జెక్ట్స్ ప్రిపేర్ అయ్యేవారికి సిలబస్ కంప్లీట్ చేయడానికి అడ్డంకి అవుతుంది. ఒకవేళ మేము నిర్వహించాలనుకున్నా సెప్టెంబర్ వరకు రిజల్ట్స్ ఇచ్చే పరిస్థితి ఉండదు దానివల్ల సెప్టెంబర్‌లో నిర్వహించవలసిన ఎగ్జామినేషన్స్‌కు ఎఫెక్ట్ అయ్యి, అవి డిసెంబర్‌లో నిర్వహించవలసి వస్తుంది కాబట్టి ఇవన్నీ ఆలోచించుకుని టెన్త్‌క్లాస్ విద్యార్థులకు ఇన్స్టంట్ ఎగ్జామినేషన్స నిర్వహించడానికి అవకాశం లేదని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను ఇకపోతే ప్రయివేట్ స్కూల్స్‌కు 7, 8 9, 10 క్లాస్‌లకు రికగ్నిషన్ కొరకు ప్రతి సంవత్సరం కాకుండా ఒకేసారి పర్మనెంట్ రికగ్నిషన్ గురించి గౌ సభ్యులు అడిగారు ఆయా స్కూళ్లలో ఉన్న ఫెసిలిటీస్ ప్లేగ్రౌండ్ మరియు ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు ఇతర నిబంధనలకు లోబడి మాత్రమే రికగ్నిషన్ ఇవ్వడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను

10-40 ఉ- శ్రీ ఎం ఎ గఫూర్ – అధ్యక్ష, గౌరవమంత్రిగారు చెప్పినదాంట్లో పోయిన సంవత్సరం ఒక సబ్జెక్ట్‌లో ఒక లక్ష డెబ్భైవేల మంది మాత్రమే తప్పారని చెప్పారు. 40 శాతం మంది మాత్రమే పాసు అవుతున్నారు 60 శాతం మందికి యిన్స్టంట్ కాండక్ట్ చేయవలసి వస్తోందన్నారు అయితే ఇన్స్టంట్ పరీక్ష ఒక సబ్జెక్ట్‌కు మాత్రమే కాండక్ట్ చేయాలని అంటున్నాం 1 70 లక్షల మందికి ఇన్స్టంట్ జరపలేమా, యింత అడ్మినిస్ట్రేషన్ పెట్టుకొని అడ్మినిస్ట్రేషన్ డిఫికల్ట్స్‌ను దృష్టిలో పెట్టుకొని జరుపం అంటే విద్యార్థులు యిబ్బంది పడతారు ఇన్స్టంట్ పరీక్షల కోసం డిమాండ్ ఉంది అవి అవసరం కూడా కాబట్టి దయచేసి ప్రభుత్వం పున: పరిశీలించాలని కోరుతున్నాను

అదేవిధంగా ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ గురించి ఈ సభలో చర్చించాం మంత్రిగారు సమావేశానికి పిలుస్తామని అన్నారు కాని పిలవలేదు యిది చాలా ముఖ్యమైన విషయం ఎడ్యుకేషన్‌కు సంబంధించిన విషయం సార్ లక్షలాది మంది స్టూడెంట్స్‌కు సంబంధించిన విషయం స్కూల్స్ మేనేజ్‌మెంట్స్‌తో మీటింగు పెట్టి డిస్కస్ చేయండి మీగతా యిష్యూల గురించి చర్చించండి ఇన్స్టంట్ పరీక్ష వ్రాసేవారు 1-50 లక్షల మంది స్టూడెంట్స్ ఉంటారు వాళ్లకు పరీక్షను నిర్వహించడం పెద్ద సమస్యమే కాదు కాబట్టి లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు గురించి మంత్రిగారు తప్పనిసరిగా పున: పరిశీలించాలని మీద్వారా కోరుతున్నాను

శ్రీ డి వెంకటరమణ– అవసరమైతే ఒక షటింగును మళ్లీ ఏర్పాటుచేసి, సభ్యుల అభిప్రాయాలను తీసుకొని, ఉన్నతాధికారులతో వివరంగా చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను

134(4358) జనరల్ ఆసుపత్రులను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులుగా మార్చుట (9 3 1999వ తేదీనుండి వాయిదాపడినది)

శ్రీ పిక్కాల రామచంద్రారావు(తాళ్లరేవు) స్పీకర్ సార్, మంత్రిగారు సమాధానం చెబుతూ, కాకినాడ, విజయవాడ విశాఖపట్నం గవర్నమెంటు జనరల్ హాస్పిటల్స్‌ను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌గా మార్చే ప్రతిపాదన ఏదీ లేదన్నారు హ్యాదరాబాదులో నిమ్స్, తిరుపతిలో స్విమ్స్ అనే రెండు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఉన్నాయి ఆంధ్ర ప్రాంతంలో ఒక్క సూపర్ స్పెషాలిటీ హాస్పిస్పిటల్ లేదు గనుక కాకినాడ పట్టణంలో పెట్టాలని కోరుతున్నాం కనీసం ఆ విధంగా లేకపోయినా, విశాఖపట్నంలో మాదిరిగా, అక్కడ ఏర్పాటు చేసిన సూపర్ స్పెషాలిటీ బ్లాక్ మాదిరిగా, యిక్కడ కూడా ఆటువంటిది పెట్టే ప్రతిపాదన ఏదైనా మంత్రిగారి పరిశీలనలో ఉందా అనే అడుగుతున్నాను

డా ఎన్ జనార్ధన్‌రెడ్డి – అధ్యక్షా, హ్యాదరాబాదులో నిమ్స్, తిరుపతిలో స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఉన్న విషయం వాస్తవమే ఈనాడు వీటిని దృష్టిలో ఉంచుకొని, విశాఖపట్నంలోని కింగ్‌జార్జ్ హాస్పిటల్‌లో పదికోట్ల రూపాయలతో ఒక సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌ను నిర్మించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది దీనికోసం ఒక కోటిరూపాయలు కూడా రిలీజ్ చేయడం జరిగింది ఇదంతా జన్మభూమి కార్యక్రమంలో వేపట్టమని కోరడం జరిగింది దీనికోసం అంచనాలు స్కేపేర్ చేశారు, మెడికల్ అండ్ హెల్త్, మరియు హౌసింగ్ యన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌వారు ఈ ప్లాన్సు డ్రా చేస్తున్నారు ఈ కన్‌స్ట్రక్షన్ పూర్తి అయిన తరువాత, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉండే విధంగా అన్ని వసతులు ఆ బ్లాకులో సమకూర్చడం జరుగుచుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను

శ్రీ కె సుబ్బరాజు – గౌరవ మంత్రివర్యులు, విశాఖపట్నం, తిరుపతి, హ్యాదరాబాదు గురించి చెప్పారు విజయవాడలో కూడా నిమ్స్ స్విమ్స్ లాగే 'విమ్స్' (విజయవాడ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) ఏర్పాటు చేస్తామని గతంలో నిర్ణయం తీసుకున్నారు, అందుకోసం అయిదారు కోట్లు ఖర్చు కూడా పెట్టారు అయితే కేవలం మొండి గోడలు మాత్రమే అక్కడ మిగిలి ఉన్నాయి ఒకప్పటి గవర్నమెంట్ హాస్పిటల్స్‌ను యూనివర్సిటీకి అప్పజెప్పడంలో అక్కడ మందులుఉ లేవు బ్యాండేజీలు లేవు, నరకయాతన అనుభవిస్తున్న పరిస్థితి ఉంది సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కోసం అక్కడ కనీస చర్యలు తీసుకోలేదు గతంలో రెండుసార్లు క్వశ్చన్ వేసిన సందర్భంలో ఎన్ ఆర్ ఐ లకు యిస్తామని చెప్పారు ఎన్ ఆర్ ఐ కి యిస్తారా, ఎవరికి యిస్తారు ఏ రకంగా చేస్తారు విజయవాడలో నిమ్స్‌ను ఎప్పటిలోగా ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటారు?

విజయవాడలో యూనివర్సిటీ జనరల్ హాస్పిటల్స్‌ను గవర్నమెంటుకు హ్యాండోవర్ చేయడం ద్వారా దాని అభివృద్ధికోసం ఏమి చర్యలు తీసుకుంటారో తెలియజేయ వలసిందిగా మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను

డా ఎన్ జనార్ధన్‌రెడ్డి – అధ్యక్షా విజయవాడలో ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను కట్టాలనే ప్రతిపాదన ఉండేది నాలుగైదు కోట్లు ఖర్చుపెట్టడం కూడా జరిగింది ఈనాడు సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్ ఎక్కువైతే ప్రభుత్వానికి భారం ఎక్కువవు

తుందనే ఉద్దేశ్యంతో ప్రైవేటు వ్యక్తులకు యిచ్చాలనే ఆలోచనతో గ్లోబల్ టెండర్స్‌ను పిలవడం జరిగింది అయితే ఎవరూ కూడా ముందుకు రాలేదు దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కాలేజీల్లో వంద నుంచి నూటయాభై సీట్లు పెంచాలని నిర్ణయం తీసుకున్నప్పుడు, అక్కడ యింకొక 350 బెడ్లు యాడ్ చేయవలసి వుంది అసంపూర్తిగా నిలబడివున్న ఆ స్ట్రక్చర్‌ను హాస్పిటల్ ఎక్స్‌టెన్షన్ క్రింద తీసుకొని, ఆధునికమైన పరికరాలను సమకూర్చి ప్రజలకు సరైన వైద్య సదుపాయాలను అందించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది

యూనివర్సిటీ హాస్పిటల్స్‌ను గవర్నమెంట్ టేకప్‌చేయాలని అడిగారు దీన్ని కూడా పరిశీలిస్తున్నారు ఈనాడు ఒక యూనివర్సిటీకి ఖచ్చితంగా ఒక హాస్పిటల్ ఉండాలనే నిబంధనలున్నాయి కాబట్టి ఆ విషయాన్ని పరిశీలించి హాస్పిటల్‌ను గవర్నమెంట్ టేకప్ చేయడానికి అభ్యంతరం ఏమీ లేదు

డాక్టర్ అబ్దుల్ రెహ్మాన్ ఎస్ – అధ్యక్షా విశాఖపట్నంలోని కింగ్‌జార్జ్ హాస్పిటల్ ఒరిస్సాలోని కొన్ని జిల్లాలకు, మధ్యప్రదేశ్‌లోని భాగాలు విజయవాడ శ్రీకాకుళం, అలాగే తమిళ జిల్లాకు ఫీడ్ చేస్తున్న విషయం మనందరికీ తెలుసు అయితే మంత్రి వర్యులు దయతో యిక్కడ సూపర్ స్పెషాలిటీ బ్లాకును ఏర్పాటుచేయడానికి నిర్ణయించారు యిది హర్షదాయకమే అయినప్పటికీ యింప్లిమెంటేషన్‌లో చాలా ఆలస్యం జరుగుతోంది పదికోట్ల రూపాయల ఖర్చుతో కూడుకున్న పనికి ఒక కోటి రూపాయలు రిలీజ్ చేయడం ద్వారా ఆ కన్‌స్ట్రక్షన్ పూర్తిచేయడం ప్రాక్టికల్‌గా సాధ్యమా? కావున రెండు ఫేజులలో తీసుకోవాలి ఈ సంవత్సరం ఫోర్ట్‌ట్రస్ట్‌వారు కోటి రూపాయలను యివ్వడానికి ముందుకువచ్చారు మరు ఒక కోటి రూపాయలు అల్‌రెడీ రిలీజ్ చేశారు మరో మూడు కోట్లు రిలీజ్ చేస్తే ఉత్తర ఆంధ్ర ప్రజలు సంతోషిస్తారని మీద్వారా మంత్రిగార్కి తెలియజేస్తున్నాను

డా ఎన్ జనార్ధన్‌రెడ్డి – గౌరవసభ్యులు డాక్టర్ రెహ్మాన్‌గారు ఒక విషయాన్ని అడిగారు దీన్ని తొందరగా పూర్తి చేయాలని, డ్రాయింగ్ వర్క్స్ పూర్తిచేసి త్వరగా ప్రారంభించాలనుకుంటున్నాం ఒక కోటి రూపాయలు ఫోర్ట్‌ట్రస్ట్‌వాళ్లు యిస్తున్నారని ఆయన చెప్పారు ఖచ్చితంగా ఈ సంవత్సరమే దానికి ఒక రూపాన్నివ్వి ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను

శ్రీ ఎం ఎ గఫూర్ – అధ్యక్షా, గత ప్రభుత్వ కాలంలో, అయిదు సంవత్సరాల క్రితం కర్నూలు జనరల్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ బ్లాకును కడతామని దానికి మంజూరు యివ్వడం జరిగింది వివిధ కార్యక్రమాల క్రింద అరుకోట్ల రూపాయలు ఖర్చు చేశారు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్కెలిటన్‌లాగా అక్కడ గోడలు కట్టారు అది పూర్తిగాకుండా అలాగే నిలబడి ఉంది పూర్తి చేయమని ప్రజానీకం అడుగుతున్నారు గౌరవమంత్రిగారు అక్కడికి వచ్చిన సందర్భంలో కూడా పూర్తిచేయమని కోరారు సూపర్ స్పెషాలిటీ బ్లాకుకు నిర్మాణం పూర్తి అయ్యేలోపల పూర్తిస్థాయి కార్డియాలజీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వ హయాంలో నిర్ణయం తీసుకొని

మంజూరు చేయడం జరిగింది ఎప్పటిలోగా ఈ భవన నిర్మాణం పూర్తి చేస్తారు?

శ్రీ కె రామకృష్ణ – అధ్యక్షా, మంత్రిగారికి మేద్వారా మనవి చేసేదేమంటే, అన్ని జిల్లాల్లో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ విధానమని అన్నారు అదేవిధంగా ప్రపంచబ్యాంకు నిధులతో అన్నిచోట్ల కొత్త భవనాల నిర్మాణాలు చేస్తున్నారు అన్ని జిల్లాల్లోని హెడ్‌క్వార్టర్స్‌లోగల జనరల్ హాస్పిటల్స్‌ను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌గా మార్చే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వ పరిశీలనలో ఉందా? అదేవిధంగా సి టి స్కాన్ సెంటర్‌ను మా అనంతపూర్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను

డా ఎన్ జనార్ధన్‌రెడ్డి – అధ్యక్షా, గౌరవసభ్యులుగ గఫూర్‌గారు కర్నూలులో సూపర్‌స్పెషాలిటీ బ్లాకు గురించి అడిగారు సూపర్ స్పెషాలిటీ అన్నది చాలా ఖర్చుతో కూడుకున్నది పేషెంట్ల దగ్గర నుంచి చాలా డబ్బులు వసూలు చేయవలసి ఉంటుంది దీన్ని దృష్టిలో పెట్టుకొని దాన్ని జనరల్ హాస్పిటల్ క్రిందనే కంప్లీటు చేయడానికి గతంలో నేను అక్కడికి వెళ్ళినపుడు రెండుకోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది బెండర్లు కూడా పిలవడం జరిగింది అయితే అందులో కొన్ని అవకతవకలు జరిగాయి కావున వాటిని రద్దుచేసి, మళ్ళీ ఫ్రెష్‌గా బెండర్లను పిలిచి వెంటనే పనిని పూర్తచేసి ఆ బిల్డింగును ఉపయోగంలోకి తేసుకొస్తామని మనవిచేస్తున్నాను

రామకృష్ణగారు అనంతపూర్ విషయం మాట్లాడారు అన్ని జనరల్ హాస్పిటల్స్‌ను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌గా మార్చడానికి వీలుకాదు జనరల్ హాస్పిటల్స్‌లోనే పేద ప్రజలకు అన్ని సౌకర్యాలు అందేవిధంగా కావలసిన ఆధునిక పరికరాలు సమకూర్చడానికి చర్యలు తీసుకుంటాం

10 50 | డా డి శివరాం(కందుకూరు) –అధ్యక్షా, ఈనాడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం
శు | సి ఎం రిలీఫ్ ఫండ్‌ద్వారాగాని ఇతర రాయితీలద్వారా గాని కోట్లాది రూపాయలు ఇండివిడ్యువల్ పేషెంట్స్‌కు ఇవ్వడం జరుగుతోంది ఇంత డబ్బును సక్రమంగా వాడితే ప్రతి మెడికల్‌కాలేజీ హాస్పిటల్‌ను కూడా సూపర్ స్పెషాలిటీగా డెవలప్ చేసే అవకాశం ఉంది ప్రతి మెడికల్ కాలేజీ హాస్పిటల్‌ని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా కన్వర్ట్ చేయడానికి మీకు వుండే ప్రాబ్లమ్ ఏమిటని మంత్రిగారిని అడుగుతున్నాను ఎందువల్ల అలా చేయడం లేదు చేయదలచుకొంటే ఎప్పటిలోగా చేస్తారని అడుగుతున్నాను

శ్రీ ఎన్ రామ్మోహన్‌రావు(మంగళగిరి) – అధ్యక్షా, మంగళగిరిలో యూనివర్సిటీ జనరల్ హాస్పిటల్స్ రెండు ఉన్నాయి వాటిలో 280 బెడ్స్ ఉన్నాయి అయితే అక్కడ ముగ్గురు పేషెంట్స్ కూడా వుండడంలేదు అక్కడ గ్యాంట్స్ లేవు ఒక్క బిళ్ళ లేదు మందు లేదు

మిస్టర్ స్పీకర్ – ఈ క్వశ్చన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ గురించి మామూలు హాస్పిటల్స్‌గురించి కాదు

శ్రీ ఎన్ రామ్మోహన్‌రావు – దానిని డి ఎం ఇ క్రిందో, వైద్య విధాన పరిషత్ క్రిందో మారిస్తే గ్యాంట్ వస్తుంది ప్రస్తుతం ముగ్గురు పేషెంట్స్ కూడా వుండడం లేదు

మిస్టర్ స్పీకర్ – అది సపరేట్ క్వశ్చన్ మీరు హెల్త్ డిమాండ్‌మీద మాట్లాడే టప్పుడు చెప్పండి

శ్రీ ఎన్ రామ్మోహన్‌రావు – నెలకు 20 లక్షలు జీతాలు ఇస్తున్నారు

శ్రీ ఎన్ రాఘవరెడ్డి – మంత్రిగారు తీరు మాస్తే మింగ మెతుకు లేదు మీసాలకు సంపెంగ నూనె అన్నట్టుంది

మిస్టర్ స్పీకర్ – రాఘవరెడ్డిగారూ, మీకు మీసాలు లేవు మంత్రిగారికి మీసాలు లేవు సంపెంగ నూనె ఎందుకు?

శ్రీ ఎన్ రాఘవరెడ్డి – ఉస్మానియాలో ఎండోస్కోపి చెడిపోయి నెల రోజుల్నైంది. వచ్చిన పేషెంట్స్‌ను వాపస్ పంపుతుంటే మంత్రిగారు సూపర్‌స్పెషాలిటీస్‌ను ఏర్పాటు చేస్తామంటున్నారు ముందు ఉన్న హాస్పిటల్స్‌ను చక్కగా నడిపించేది మాడండి ఆ తరువాత మిగితావి చూడవచ్చు అసలు పెట్టవద్దని కాదు మా కోరిక

డాక్టర్ అబ్దుల్ రహమాన్ పేక్ క్షమించాలి, క్వశ్చన్ డైవర్ట్ అవుతోంది మీరు మా రెస్క్యూకు రావాలి అధ్యక్షా.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి – నేను రహమాన్‌గారికి చెపుతున్నది ఏమిటంటే ముందు ఉన్నవాటిని చక్కగా నడిపించండి అని నేను కోరుతున్నది దానితోపాటు సూపర్‌స్పెషాలిటీస్ కూడా పెడితే సంతోషం ఉన్నవి సక్రమంగా నడపకపోవడంవల్ల పేషెంట్స్ అవస్థలు పడుతున్నారు

మిస్టర్ స్పీకర్ – ఇది సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌కు సంబంధించిన ప్రశ్న జనరల్ హాస్పిటల్స్ గురించి కాదు

శ్రీ ఎన్ రాఘవరెడ్డి – హాస్పిటల్స్‌లో ఉన్న ఎక్విప్‌మెంట్స్ మూలపడుతున్నాయి టీచింగ్ హాస్పిటల్‌లో ఎండోస్కోప్ మూలపడింది ఆ పరిస్థితిని చక్కదిద్దండి అని కోరుతున్నాను

డాక్టర్ ఎన్ జనార్ధనరెడ్డి – ప్రతి టీచింగ్ హాస్పిటల్‌లోనూ స్పెషాలిటీస్‌ను ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయాలని శివచంగారు అడిగారు నిశాఖపట్నంలోని కింగ్‌జార్జ్ హాస్పిటల్‌లో కార్డియాలజీకి దాదాపు రూ 35 లక్షలు అడిగారు స్టేట్ రిలీఫ్ అసిస్టెన్స్ ఫండ్‌నుంచి ఆ ఎమౌంట్ ఇస్తున్నాం వారు 50 మంది పేషెంట్స్‌ను కూడా సెలక్ట్ చేసుకొన్నారు అక్కడ కూడా ఓపెన్‌హార్ట్ సర్జరీ చేసుకొనే అవకాశం ఉంది దానిని కూడా చేసుకొంటామని మనవిచేస్తున్నాను అంతేకాకుండా టీచింగ్ హాస్పిటల్స్‌లో యూరాలజీ, నెఫ్రాలజీ న్యూరాలజీ మొదల్నైనవాటికి సంబంధించి ఎక్విప్‌మెంట్ లేక పేద పేషెంట్స్‌కు సర్జన వైద్యం చేయలేని పరిస్థితి వున్నప్పుడు స్టేట్ రిలీఫ్ అసిస్టెన్స్ ఫండ్‌నుంచి నిధులు సమకూర్చి వాళ్లకు వైద్యం చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటుందని మనవిచేస్తున్నాను ఇక రాఘవరెడ్డిగారు ఉస్మానియా హాస్పిటల్‌గురించి అడిగారు ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో పెను మార్పులు చేశారు అక్కడ ఆర్ ఐ సి యు కూడా ఏర్పాటుచేశాం వారు చెప్పింది ఎండోస్కోపి లేదు అన్నారు దానిని కూడా రిపేర్ చేయడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని మనవిచేస్తున్నాను

స్వల్ప వ్యవధి ప్రశ్నలు

9042-I -Sarvasri T. Bhadraiah, K. Atchan Naidu, B Lakshmana Rao, Gadde Babu Rao and K. Achannaiau:- Will the Honourabel Minister for Health, Medical and Family Welfare be pleased to state·

(a) whether it is a fact that corrupt practices have been resorted to in the purchase of spectacles distributed in Srikakulam District during the 8th round of Janma Bhoomi Programme;

(b) whether it is a fact that an officer of District Medical and Health Office, Srikakulam has conducted an enquiry into the said matter; and

(c) if so, the details thereof?

Dr N Janardhan Reddy:- (a) There have been some allegations regarding purchase and distribution of spectacles in Srikakulam District

(b) The Regional Director, Medical and Health Services, Visakhapatnama, who was appointed as Enquiry Officer, retired from service before completing the enquiry. Before retiring the Regional Director, Medical and Health Services assigned the job to the District T.B. Control Officer for enquiry. Government have subsequently entrusted the enquiry to the Additional Director (C.D) in the O/o Director of Health

(c) Sir, After receipt of Enquiry Report, appropriate action will be taken in the matter

శ్రీ బి. భధ్రయ్య (పాలకొండ) – అధ్యక్ష, ఇవ వీడిత జన్మభూమి కార్యక్రమం సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలోని వృద్ధులకు కళ్ళద్దాలు పంపిణీచేయడం జరగింది అయితే శ్రీకాకుళం జిల్లాలో జన్మభూమి కార్యక్రమం సందర్భంగా కళ్లదాలు పంపిణీ చెసిన విషయంలో సుమారు రూ. 3 లక్షల మెరకు అవకతవకలు జరిగాయి. ఈ విషయం అసెంబ్లీలో చర్చకు వచ్చినందుకు నేను చాలా బాధపడుతున్నాను ఎందుకంటే ప్రతిష్ఠాత్మకమ్మైందిగా ముఖ్యమంత్రిగారు తీసుకొన్న జన్మభూమి కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వయసు మళ్లిన పేదవారికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేయాలన్న మంచి దృక్పథంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపడితే డి ఎం అండ్ హెచ్ ఓ ఆఫీసులో పనిచేస్తున్న వెంకట్రావు. ఎం సి హెచ్ ఓ అదేవిధంగా ఆఫీసులో వున్న కొంతమంది అధికారులు కలిసి పేదలకు కళ్లద్దాల పంపిణీ విషయంలో అవకతవకలు జరిపారని మా జిల్లా మంత్రిగార్నెన తమ్మినేని సీతారాంగారు కూడా ఆ ఎం పి హెచ్ ఓ ను ట్రాన్స్ఫర్ చేయాలని రెండు. మూడు నెలల క్రింత లెటర్ వ్రాసారు జిల్లాలో వున్న పత్రికలు కూడా ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చాయి దూరదృష్టి దోషం ఉన్నవారికి పూర్ క్వాలిటీ ఉన్న కళ్లద్దాలను

పంపిణీ చేసిన ఫలితంగా వాళ్ళ కళ్ళుపోయే పరిస్థితులు ఉన్నాయని పత్రికలు వ్రాసినా ప్రజా ప్రతినిధులు చెప్పినా, అన్ని వర్గాలనుంచి వత్తిడులు వచ్చినా మంత్రిగారు స్వయంగా డి ఓ లెటర్ వ్రాసినా కనీసం ఆ అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయడానికి కూడా ఇంతవరకు చర్య తీసుకోలేదు అతనిని అదే ప్లేస్‌లో ఉంచారు ఇప్పటికి ముగ్గురు అధికారులను విచారణాధికారులుగా ఎపాయింట్ చేసారు కాని ఎంక్వయిరీ మాత్రం పూర్తికాలేదు విచారణాధికారులను తొలగించడం జరుగుతోందే కాని అక్కడ ఉన్న అధికారిని మాత్రం ట్రాన్స్‌ఫర్ చెయలేకపోయారు, ఆయనను ట్రాన్స్‌ఫర్ చెయాలనుకొంటె ముందుగానే ఆ విషయాన్ని తెలుసుకొని బ్రిబ్యునల్‌కు వెళ్ళి స్టే తెచ్చుకొని కంటిన్యు అవుతున్నారు కేవలం ట్రాన్స్‌ఫర్ కూడా చేయలేని పరిస్థితి ఉంది కొంత మంది అధికారులు కూడా అతని వెనుక ఉండి కొమ్ము కాస్తున్నారు అతనిపై ఎంక్వయిరీ రిపోర్టు ఇప్పటికే రాలేదు అంటున్నారు ఇప్పుడు ఎంక్వయిరీ వేస్తామంటున్నారు ఎంతమంది ఎన్ని విధాలుగా లెటర్స్ వ్రాసినా మీరు చర్య తీసుకోలేదు అతని వెనుక వున్న అధికారులను కూడా తక్షణమే సస్పెండ్ చేయాలని ఈ సభద్వారా నేను డిమాండ్ చేస్తున్నాను

డా ఎన్ జనార్ధనరెడ్డి – అధ్యక్షా, ఎం పి హెచ్ ఓ వెంకట్రావుగారిని సస్పెండ్ చేయడం జరిగింది ఆయన బ్రిబ్యునల్‌కు వెళ్ళి స్టే తీసుకొన్నారు విచారణ జరిపిన తరువాత అవసరమనుకొంటే తప్పకుండా చర్య తీసుకొంటాం అదేవిధంగా డి ఎం అండ్ హెచ్ ఓ గారి గురించి కూడా చెప్పారు పేపర్లో కూడా వచ్చాయి అందువల్ల మేము ఎడిషనల్ డైరెక్టర్‌ను (సి డి) హైదరాబాదునుంచి పంపించి త్వరితగతిన ఎంక్వయిరీ చేయించి వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను

శ్రీ జి భద్రయ్య – అధ్యక్షా, కనీసం ఈ రోజున ఎం పి హెచ్ ఓ ను ట్రాన్స్‌ఫర్ చేయలేని పద్ధతిలో మంత్రిగారు సమాధానం చెపుతున్నారు పేపర్లలో ప్రజా ప్రతినిధులు ఇచ్చిన స్టేట్‌మెంట్లను ఒకసారి మీరు చూడండి

(ఈ సందర్భంలో గౌరవసభ్యులు పేపర్ కటింగ్స్‌ను గౌరవ స్పీకర్‌కు అందజేసారు)

మీరు పేపర్లలో వచ్చిన స్టేట్‌మెంట్లను చూసి ప్రభుత్వానికి డైరెక్షన్ ఇవ్వండి ఈ రకంగా గ్రామీణ ప్రాంతాలలోని వారికి సబ్‌స్టాండర్డ్ కళ్ళద్దాలు ఇచ్చినవారిని సస్పెండ్ చేయాలి అంతేకాని చూస్తాం, చేస్తాం అంటే మాత్రం కాదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను

11 00 | శ్రీ కె అచ్చన్నాయుడు (పారిశ్చంద్రాపురం) – పవిత్రమైన జన్మభూమి
ఉ | కార్యక్రమంలో భాగంగా పేదవారికి కళ్ళద్దాల గురించి మా జిల్లాలో నిధులను కేటాయించారు ఆ నిధులు దుర్వినియోగం కావడం దురదృష్టకరంగా భావిస్తున్నాను. మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను దీనిపై బాధ్యులైన అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకుంటారు? రెండవది, ఇది పేపరులో వెలుగులోకి వచ్చిన తరువాత మా జిల్లా మంత్రిగారు కూడా ఒక డి వో లెటర్ కూడా గౌ ఆరోగ్యశాఖ మంత్రిగారికి వ్రాశారు ఇంతవరకు దానిపై ఎటువంటి చర్య తీసుకోలేదు డి వో లెటర్ మీద

ఎటువంటి నిర్ణయం తీసుకున్నరో మంత్రిగారు తెలియచేయాలని కోరుమన్నాను మూడవది, దీనికి సంబంధించిన ఒక అధికారికి ట్రాన్స్‌ఫర్ కూడా చేయడం జరిగింది కాని ఇంతవరకు జిల్లా అధికారి ఆయనను రిలీవ్ చేయలేదు రిలీవ్ చేయకపోవడానికి కారణాలు ఏమిటో తెలియచేయాలని ఆ సందర్భంగా గౌరవ మంత్రిగారిని అడుగు మన్నాను

డా ఎన్ జనార్ధనరెడ్డి – అధ్యక్షా, ఇమ్మీడియెట్‌గా మేము ఏక్షన్ తీసుకుంటాము, వెంటనే బదిలీ చేసి పూర్తిగా, సమగ్రంగా, చేయడానికి ఎడిషనల్ డైరెక్టరును పంపించి ఎంక్వయిరీ చేయించి, తప్పుచేస్తే క్షమించము ఖచ్చితంగా చర్యలు – ఏక్షన్ తీసుకోవడం జరరుగుతుందని మనవిచేస్తున్నాను

శ్రీ కె అప్పన్నాయుడు – చాలామంది అధికారులు ఉన్నారు వెలుగులోకి రావాలి

డా ఎన్ జనార్ధనరెడ్డి – సమగ్రంగా ఎంక్వయిరీ చేసిన తరువాత ఏక్షన్ తీసుకుంటాము డి ఎం హెచ్ వోను ట్రాన్స్‌ఫర్ చేసిన తరువాతనే ఎంక్వయిరీ చేస్తాము అధ్యక్షా,

శ్రీ ఎ అప్పన్నాయుడు – జిల్లా అధికారులను భయపెట్టి, ఆయనకు అనుకూలంగా వ్యాయింపచేసుకుంటున్నారు అధ్యక్షా,

శ్రీ గద్దె బాబూరావు – సార్, ఇది చాలా ముఖ్యమైనది లాస్టు బిమ్ కూడా అసెంబ్లీలో ఆ విషయం ప్రస్తావించడం జరిగింది కాని, ఏరకమైన చర్యలు తీసుకోలేదు దీనిమీద నేను అడిగేది ఏమిటంటే, కళ్లజోళ్లు కుంభకోణం అనేది – బిండర్లుగాని పిలిచారా? కోటేషన్‌గాని పిలిచారా? అసలు ఏది లేకుండా ఒక్క దూరదృష్టి గల అధ్యాలనే తీసుకొచ్చి నా నియోజకవర్గంలో పంచడం జరిగింది పంచిన వారికి మాపు కనిపించడం లేదు ఈ వెంకటేశ్వరరావు, ఎం పి హెచ్ వోను రెండుసార్లు గౌ ఆరోగ్యశాఖ మంత్రిగారికి లెటర్‌వ్రాసినా, ఎంక్వయిరీ చేసి బదిలీచేయాలని డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌నుంచి కూడా డి 2 1 99న వ్రాసినా కాని ఎక్షన్ లేదు శ్రీ తమ్మినేని సీతారామ్‌గారు డి 15 12 98న లెటర్ పెట్టారు అయినా ఏమీ చేయలేదు మంత్రిగారికి పంపించినా కూడా ట్రాన్స్‌ఫర్ చేయలేదు ప్రతిసారి డి వో లెటర్స్ వ్రాస్తున్నారు· మంత్రిగారిని అడిగేది ఏమిటంటే, యీ వెంకటేశ్వరరావు, హెల్తు వర్కరు, దారుణమైన ఘోరాన్ని ఎవరు అయితే చేశారో ఆయనను ఎందుకు చర్య తీసుకోకుండా ఊరుకుంటున్నారు? ఇంకొకటి ఏమిటంటే, 'ఈనాడు' దిన పత్రికలో 13 రోజులు వరుసగా సీరియల్ వచ్చింది అంత అన్యాయమండి? చాలా దారుణంగా పెడ్డింగ్సు ఉన్నాయి 13 రోజుల సిరీసును గమనించండి? ఎందుకు కలెక్టరుగారు వున్నారు? కళ్లద్దాల కుంభకోణాన్ని నివేదిక, కళ్లద్దాల సూత్రధారి అని రకరకాల పెడ్డింగులతో పత్రికలో వచ్చాయి లంచాలతో డి ఎం హెచ్ వో వెంకటేశ్వరరావు అన్ని లాంగ్‌స్టెట్ కళ్లద్దాలను ఇస్తే ఏ చర్య లేకుండా ట్రాన్స్‌ఫర్ చేస్తూ వేరే అతనికి వేస్తే జాయిన్ కాకుండా వున్నాడు డి ఎం హెచ్ వో ను వెంకటేశ్వరరావును వెంటనే సస్పెండు చేయాలి ముందు తరువాత విచారణ జరిపించండి·

డా ఎన్ జనార్ధనరెడ్డి – వెంకటేశ్వరరావుగారిని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది కాని ట్రిబ్యునల్‌కు వెళ్లి స్టే తెచ్చుకున్నారు గతంలో ఆర్ డి గారిని ఎంక్వయిరీ చేయమన్నాము కాని, ఆయన రిక్వెస్ట్ అయ్యారు కాబట్టి, ఎడిషనల్ డైరెక్టరుతో ఎంక్వయిరీ చేయిస్తున్నాము ఖచ్చితంగా డి ఎం హెచ్ వో ను ట్రాన్స్‌ఫర్‌చేసి, ఎంక్వయిరీ చేసి, తప్పుగా ఉంటే, దీన్ని మూడు రోజులలో చర్య తీసుకుంటాము ఒకవేళ తప్పు ఉంటే, సస్పెండు చేయడానికి చర్య తీసుకోవడానికి వెనుకాడము వెంకటేశ్వరరావుగారిమీద ఎవరిమీద అయినా, ఎంక్వయిరీ రిపోర్టు వచ్చిన తరువాత సస్పెండు చేయాలంటే చేస్తాము సమగ్రమైన విచారణ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను

(ఇంటరప్షన్స్)

శ్రీ గద్దె బాబూరావు – ఇప్పటివరకు ఏక్షన్ ఏమి తీసుకున్నారు?

శ్రీ పి జనార్ధనరెడ్డి – జన్మభూమి కార్యక్రమంలో జరిగిన కుంభకోణంపై శ్రీ భద్రయ్యగారుగాని, శ్రీ గద్దె బాబూరావుగారుకాని చాలా ఆవేదనను తెలియజేశారు గద్దె బాబూరావుగారు మాట్లాడుతూ బెండర్లు పిలిచారాయని అన్నారు జన్మభూమి పనుల్లో బెండర్లు పిలుస్తున్నారా సార్? కోట్లాది రూపాయలు పనులకు బెండర్లు పిలువడం లేదు అందుకొరకు అడుగుతున్నాను అసలు,

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ – మీ సప్లిమెంటరీ ఏమిటి?

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి జన్మభూమి పనుల్లో ఎన్నో అవకతవకలు జరిగాయని అన్నారు అన్ని లంచాలు తీసుకుంటున్నారు బెండర్లు పిలువడంలేదని ఆవేదన తెలియచెస్తున్నారు, 'జన్మభూమి| లంచాల భూమి' అని ఎప్పుడో చెప్పడం జరిగింది

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ – యు ఆస్క్ సప్లిమెంటరీ

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – కళ్లద్దాల గురించి బెండర్లు పిలువకుండా చేయకుండా జన్మభూమి కార్యక్రమంలో ఇవ్వడం జరుగుతుందని వారు చెప్పుతున్నారు మంత్రిగారు ఒప్పుకుంటున్నారు అవకతవకలు జరిగాయని ఒప్పుకుంటున్నారు అధికార పార్టీ సభ్యులు ఆందోళన తెలియచేశారు ఏమిటి సార్? ఎందుకు ఇటువంటి కరప్ట్ ఆఫీసర్స్‌ను ఎందుకు మీరు ఎంకరేజ్ చేస్తున్నారు? ట్రాన్స్‌ఫర్ చేస్తే అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు వెళ్లి స్టే ఆర్డర్ తెచ్చుకున్నారని అంటున్నారు మంత్రిగారికి లెటర్ కూడా వ్రాశారు ఇది ఎంతవరకు వాస్తవం?

డా ఎన్ జనార్ధనరెడ్డి – జన్మభూమి అంటే వారికి గిట్టదు అధ్యక్షా,,,

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – ఎంక్వయిరీ ఎవరితో చేయదోతున్నారు? మంత్రిగారు దీనిని సీరియస్ ఇష్యూగా తీసుకోవాలి ఇంత ఆందోళన అధికార సభ్యులు చెందుతున్నారు మేము మాట్లాడితే ఇబ్బంది అవుతోంది ఎందుకు? అర్థం కావడం లేదు

మిస్టర్ స్పీకర్ – మీరు డీవియేట్ కాకుండా వుండాలి.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – కళ్లద్దాల విషయంలో అవకతవకలు జరిగినాయి అని చెప్పడం జరిగింది కోర్టునుంచి స్టే ఆర్డర్ తెచ్చుకున్నారంటే? దీనిమీద మనవి చేసేది ఏమిటంటే, విజిలెన్సు కమీషన్ ఒకటి పెట్టి ఎంక్వయిరీ చేయించమనండి? డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ లాభం లేదు సస్పెండు ఎందుకు చేయలేదు.

డా ఎన్ జనార్ధనరెడ్డి – పచ్చకామెర్లు ఉన్నవారికి అంతా పచ్చగాన్తే కనిపిస్తుంది జన్మభూమిని చూసి వారు భయపడుతున్నారు

11-10
ఉ.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ – అన్సర్ టు ది పాయింట్

డా ఎన్ జనార్ధనరెడ్డి – అయిదుగురు టెండర్స్ ఇచ్చారు రు 70, రు 63, రు, 60 కోట్ చేశారు రు 60 క్వాలిటీ బాగాలేదని, రు 63 ది సెలెక్ట్ చేశాము అవకతవకలు జరిగాయని అన్నారు ఎంక్వయిరీ చేయిస్తామని అన్నాను ఫ్రైమాఫేసీ ఉందని పత్రికలలో వచ్చింది అవినీతిపరులను ఈ ప్రభుత్వం సహించదు ఈ శాసన సభ సమావేశాలు ముగిసేలోగా రిపోర్టు తెప్పించి, గౌరవ సభ్యులకు సర్క్యులేట్ చేస్తాను

శ్రీ గాదె వెంకటరెడ్డి – స్పెక్టకిల్స్ పర్చేజ్ విషయంలో కొటేషన్స్ పిలిచారు వచ్చారు దానిలో అవకతవకలు జరిగిన మాట వాస్తవం అన్నారు ఎంక్వయిరీ ఆఫీసర్‌ని వేశారు ఎవరు రిజెక్టర్ అయినారో వారిమీద వేశారు అతనికి గ్రాట్యుటీ పెన్షన్ ఉంటుంది దానిని ఎందుకు ఆపలేదు? ఎప్పటిలోగా ఎంక్వయిరీ పూర్తి చేస్తారు?

డా ఎన్ జనార్ధనరెడ్డి – అక్కడ అధికారులు అక్కడే ఉంటే సర్వెన్ ఎంక్వయిరీ జరగదని వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయిస్తామన్నారు ఈ నెలాఖరులోగా రిపోర్టు తెప్పిస్తాను అడిషనల్ డైరెక్టర్, ఆర్ డి స్టేట్ లెవెల్‌లో, ఆఫీసర్స్‌ని పంపి, సమగ్రంగా విచారణ జరిపి, తప్పులు ఉంటే శిక్షిస్తాము

శ్రీ గాదె వెంకటరెడ్డి – ఎంక్వయిరీ ఉన్నప్పుడు అతని గ్రాట్యుటీ, పెన్షన్ ఆపాలి కదా?

డా ఎన్ జనార్ధనరెడ్డి – ఆర్ డి మీద ఎలిగేషన్స్ లేవు ఎంక్వయిరీ ఆఫీసర్‌గా అతనిని వేశాము రిజెక్టర్ అయినారు వారిమీద యాక్షన్ ఏమిటి?

శ్రీ గాదె వెంకటరెడ్డి – ఎంక్వయిరీ ఎప్పటికి పూర్తి చేస్తారు?

డా ఎన్ జనార్ధనరెడ్డి – ఈ నెలాఖరుకి చేస్తాము

9038–ఎస్–సర్వశ్రీ వి జనార్ధన్‌రెడ్డి, టి జీవన్‌రెడ్డి, గాదె వెంకటరెడ్డి, ఇ ప్రతాపరెడ్డి, డి ఎస్ రెడ్యానాయక్ – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా :

(అ) కరీంనగరు జిల్లాలో కరీంనగరు నుండి జగిత్యాల వరకు గల రోడ్లు భవనాల శాఖకు చెందిన రోడ్డును 1994–95లో కేంద్రప్రభుత్వం జాతీయ రహదారిగా గుర్తించిందా, దానిని అభివృద్ధి పరచాలని ఉద్దేశిస్తున్నదా,

(ఆ) సదరు రోడ్డులో కొంత భాగం అయిన జగిత్యాల నామిల కొండ రోడ్డును డబుల్‌రోడ్డుగా అభివృద్ధిపరచేందుకు 1996లో అప్పటి జిల్లా మంత్రి గౌరవనీయులైన సుద్దాల దీపయ్యగారు దారూరు, పూడూరు గ్రామ సరిహద్దులపై శంఖుస్థాపన చేసిన విషయం కూడా నిజమేనా,

(ఇ) సదరు రోడ్డును అభివృద్ధి పరచేందుకు శంఖుస్థాపన చేసిన తరువాత 3 సంవత్సరాలు గడచినప్పటికీ, ఇంతవరకు పనులు ప్రారంభించని విషయంకూడా నిజమేనా

(ఈ) ప్రమాద ఉపశమన కార్యక్రమం ద్వారా సదరు రోడ్డునుఅభివృద్ధి పరచేందుకు 1997లో తిరిగి మరోసారి ప్రతిపాదించిన వవిషయం కూడా నిజమెనా,

(ఉ) అయితె, జగిత్యాల నమిలకొండ రోడ్డును డబుల్ లైన్ రొడ్డుగా అభివృద్ధి పరచేందుకు పనులను ఎంత కాలంలో ప్రారంభిస్తారు?

రోడ్లు, భవనాల శాఖమంత్రి శ్రీ బి గోపాలకృష్ణారెడ్డి –(అ) లేదండీ

(ఆ) పైన తెలిపిన పనులను అప్పటి పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ రమణగారు వోడూరు గ్రామంవద్ద శంఖుస్థాపన చేశారు అ సందర్భంగా అప్పటి సహకార శాఖమంత్రి శ్రీ సుద్దాల దేవయ్యగారు ముఖ్య అతిధిగా హాజరయ్యారు

(ఇ, ఈ) నిధులకొరత వలన పనులను చేపట్టడం జరగలేదు ప్రపంచ బ్యాంకు సహాయంతో ఆంధ్రప్రదేశ్ ప్రమాద నివారణ ఉపశమన మరియు అత్యవసర తుఫాను రికవరీ ప్రాజెక్టుల క్రింద చేపట్టాలని ప్రతిపాదించడమయింది

(ఉ) 1999 జూన్ నాటికి పూర్తి చేయడమవుతుంది

శ్రీ టి జీవన్‌రెడ్డి(జగిత్యాల) – అధ్యక్షా, మంత్రిగారి సమాధానం సభను తప్పుదోవ పట్టించేదిగా ఉంది మొదటి ప్రశ్నకు లేదు అని చెప్పారు వివరాలు లేకపోతే తెప్పించుకుంటే బాగుంటుంది 1994–95 ఆర్థిక సంవత్సరంలో వరంగల్ జిల్లాలోని రెండురోడ్స్‌తో పాటు హనుమకొండ నుంచి జగిత్యాల వరకు గల రోడ్డును జాతీయ రహదారిగా గుర్తించి అభివృద్ధి చెయ్యడానికి కేంద్ర ప్రణాళికా సంఘం, మూడు రోడ్లకు కలిపి రు 10 కోట్లు ఇవ్వడానికి ఆదేశాలు ఇచ్చింది వివరాలు లేకపోతే నావద్ద ఉన్నాయి ఆర్ అండ్ బి సెక్రటరీ నుంచి వివరాలు తెప్పించుకోండి అసంపూర్తిగా చెప్పడం భావ్యం కాదు 1996వ సంవత్సరంలో జగిత్యాల శాసనసభా నియోజకవర్గానికి ఉప ఎన్నికలు రాబోతున్నాయని ఆలోచించి అప్పటి జిల్లామంత్రి సుద్దాల దేవయ్యగారు,

అపజీ పార్టమెంట్ సభ్యులు శంఖుస్థాపన చేశారు 1997 బడ్జెట్ సమావేశాలలో ఎస్.వి, సుబ్బారెడ్డిగారు – ఆర్ అండ్ బి మంత్రిగా ఉన్నారు స్వల్ప వ్యవధి ప్రశ్న వేస్తే, వెనువెంటనే రోడ్డు నిర్మాణం పనులు చేపడతామని ఈ సభలోనే హామీ ఇచ్చారు సుద్దాల దేవయ్యగారి పదవి పోయింది సుబ్బారెడ్డిగారి పదవి పోయింది మా రోడ్డు పోతోంది కరీంనగర్ – జగిత్యాల రోడ్డు కేవలం జగిత్యాలకు సంబంధించినదే కాదు రాజీవ్‌గాంధీ నేషనల్ హైవేని లింక్ చేస్తుంది కరీంనగర్ జిల్లా కేంద్రానికి, నిజామాబాద్‌కు లింక్ చేస్తుంది కనుక ప్రధాన రహదారిగా ఉంది సింగిల్ రోడ్డుగా ఉంది ప్రమాదాలు జరుగుతున్నాయి అత్యధిక ప్రాధాన్యతగల రోడ్డుగా దీనిని గుర్తించి, వెంటనే పనులు చేస్తారా? హైజార్డ్ మిటిగేషన్ క్రింద చేస్తామని అన్నారు ఏ స్టేజ్‌లో ఉందో తెలియడం లేదు డి డి ఆర్ సి లో డిస్కస్ చేస్తే, సోషియో ఎకనామిక్ సర్వేచేసి, దాని రిపోర్టు సబ్మిట్ చెయ్యాలని ప్రపంచబ్యాంక్ అడిగారని చెప్పారు నాలుగు సంవత్సరాలు అయిపోయింది ఇద్దరు మంత్రులు వెళ్లిపోయారు మా ప్రభుత్వం పోయింది ఎన్ హెచ్ గా గుర్తించిన మా ప్రభుత్వం పోయింది ఈ ప్రభుత్వం ఎంత కాలం ఉంటుందో తెలియదు ఈ నాలుగు మాసాలలోనే రోడ్డు నిర్మాణం చేస్తే, వీరు ఉండగా చేశారు అనే పేరు దక్కుతుంది

శ్రీ బి గోపాలకృష్ణారెడ్డి – కాంగ్రెస్ క్రింలో రోడ్డు తెప్పించిన మాట వాస్తవమే నా వద్ద సమాచారం ఉంది రు 10 కోట్లు రిలీజ్ చేస్తామని అప్పుడు చెప్పి, కాంగ్రెస్ ప్రభుత్వం రిలీజ్ చెయ్యని మాట వాస్తవం ఈ రాష్ట్ర ప్రభుత్వం రు 1 కోటి 36 లక్షలతో రిపేర్స్‌కు పెట్టి, మొత్తం 49 కి మీ లలో 23 కి మీ చెయ్యడం జరిగింది 26 కి మీ ఇంకా వెడెన్ చెయ్యాలి ఇది చాలదని 26 కి మీ వెడెన్ చెయ్యాలని ప్రపంచ బ్యాంక్ ద్వారా రు 7 కోట్లు 13 లక్షలతో మంజూరు తీసుకున్నాము టెండర్ బిడ్స్‌ను తయారుచేసి ప్రపంచబ్యాంక్‌కు పంపాము వారం, పదిరోజులలో అమోదించి, ఏప్రిల్ నెలలో టెండర్స్‌ను పిలవబోతున్నాము 18నెలల కాలం వ్యవధి అయితే 12 నెలలే ఇచ్చాము మొత్తం జాతీయ రహదారిని కలిపే ముఖ్యమైన రోడ్డు ట్రాఫిక్ ఎక్కువ ఉంటుంది కోర్ ఏరియానెట్ వర్క్‌లో పెట్టి ప్రాముఖ్యతగా తీసుకుంటున్నాము ఎన్ హెచ్ అయితే మనం చేసే అవసరం లేదు అందుకే రాష్ట్రప్రభుత్వం బాధ్యత వహించి మొత్తం రోడ్డును డబుల్ రోడ్డుగా పూర్తిచేసి, ఈ ప్రభుత్వం మంచి పేరును తెచ్చుకుటుందని వారికి చెబుతున్నాము

శ్రీ బి జీవన్‌రెడ్డి – జాతీయ రహదారిగా గుర్తించారా అంటే లేదు అన్నారు రు 10 కోట్లు ఇస్తామని అప్పుడు చెప్పినా డబ్బు రాలేదని అన్నారు తప్పు సవరించుకుని చెప్పారు సంతోషం 1996లో ఫౌండేషన్ వేశారు 3 సంవత్సరాలు అయింది 1997లో అప్పటి ఆర్ అండ్ బి మినిస్టర్ ఎస్ వి సుబ్బారెడ్డిగారు సభలో హామీ ఇచ్చారు వెనువెంటనే రోడ్డు నిర్మిస్తామన్నారు ఆ మంత్రిగారు ఇప్పుడు లేరు హైజార్డ్ మిటిగేషన్ ప్రాజెక్ట్ క్రింద అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ పొంది రెండు సంవత్సరాలు అవుతోంది ఇంతవరకు టెక్నికల్ శాంక్షన పొందలేదు డి డి ఆర్ సి లో జిల్లా కలెక్టర్ స్పెసిఫిక్‌గా చెప్పారు సోషియో ఎకనామిక్ సర్వే జీ జరిపి, రిపోర్టు పంపిన తరువాత టెక్నికల్ శాంక్షన్ మంజూరు చెయ్యడం జరుగుతుందని అన్నారు ప్రపంచ బ్యాంక్ చెప్పిందని కలెక్టర్ చెప్పారు ఆ రిపోర్టు మార్చి నెలాఖరులోగా తెప్పించి, ఏప్రిల్ లోగా టెక్నికల్ శాంక్షన్ పొంది నిర్మాణం పనులను చేపడతాము

11-20 ఉ- | లేకున్నట్లయితే ఈ మంత్రి ఉంటారో పోతారో మాకు తెలియదు కాని మేము రిపోర్టు తయారుచేసుకుంటున్నాము సర్ మా ఇబ్బంది మీ దృష్టికి తీసుకువస్తున్నాము-

శ్రీ బి- గోపాలకృష్ణారెడ్డి:- ఉన్న రోడ్లు మెరుగు పరచడానికి యాజిటీజ్ సింగిల్ లైనేమ ఫునరుద్ధరణ చేయడానికి రు-136 లక్షలతో ఆ రోజు మంజూరు ఇవ్వడం జరిగింది- అయితే ఈ రోడ్ ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న దృష్ట్యా దానిని వెడల్పు చేసి హైవే మెయింటెనెన్సుతో ప్రపంచ బ్యాంక్ నిధులతో ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టేదానికి దానిని రిపేర్ చేయడానికి అప్పుడు వారు చెప్పినట్లు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది- టెక్నికల్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది- ప్రపంచ బ్యాంక్‌వారు వారు చెప్పినట్లు పోషియో ఇంపాక్ట్ సర్వే - ఎందుకంటే ఆ రోడ్ వైడెన్ చేసినప్పుడు అక్కడ ఏవయినా ఎన్‌క్రోచ్‌మెంట్స్ ఉన్నాయో, రిమూవ్ చేస్తారా, ఎవర్నైనా ఏమ్నైనా దెబ్బ తింటారా, ఏమయినా రిహాబిలిటేషన్ స్ట్రాగ్లాం ఉన్నదా ఇవన్నీ కూడ దేనిలో ఉన్నాయి కాబట్టి ప్రపంచ బ్యాంక్ రాసికి ఆమోదం ఇచ్చేదానికి ఆలస్యం అయింది తరువాత ఆమోదం ఇచ్చారు- టెండర్ డాక్యుమెంట్స్ ప్రిపేర్ చేశారు- టెండర్ డాక్యుమెంట్స్ కూడ ప్రపంచ బ్యాంక్‌కు పంపడం జరిగింది- అది మన వేక్‌లో వస్తుందని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము మిడ్నైట్‌లో టెండర్స్ తీస్తాము- పంచత్వరంలోగా కంప్లీట్ చేస్తామని స్పష్టంగా చెబుతున్నాము-

మిస్టర్ స్పీకర్:- లీడ్ అవర్-

శ్రీ జి- జీవన్‌రెడ్డి:- టెక్నికల్ శాంక్షన్ వచ్చిందని చెప్పారు బి వి సుబ్బారెడ్డి గారు అలాగే చెప్పారు- ఇంకో మినిస్టర్‌గారు ఇదే చెప్పారు ఇప్పుడు వీరు అదే చెబుతున్నారు;

మిస్టర్ స్పీకర్:- క్లియర్‌గా చెప్పిన తరువాత కూడా ఇంకా ఏమిటి? పనియర్ లోగా కంప్లీట్ చేస్తామన్నారు- వీరే క్యాబినెట్‌లో ఇట్ హాడ్ బీన్ అన్నర్డ్- ఇంకా ఏమిటి?

శ్రీ పి- జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మొట్టమొదటి ప్రశ్న కరీంనగర్ నుంచి జగిత్యాల నేషనల్ రోడ్డుమ 1994-95లో కేంద్రప్రభుత్వం జాతీయ రహదారిగా గుర్తించిందా? అంటే తేదని అన్నర్ ఇచ్చారు సర్, మీకు నేను మనవి చేసేది కరీంనగర్ నుంచి జగిత్యాల రోడ్ చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉంది- జీవన్‌రెడ్డిగారు మూడు, నాలుగు సార్లు అడిగిన తరువాతనే దీనికి శ్రద్ధ తీసుకుంటున్నారు- అంతకు ముందు ఇర్రయ్, ముగ్గురు మంత్రులు మారారు- ఆ పేరు నేను చెప్పదలచుకోలేదు రామన్నగారు అప్పుడు శంకుస్థాపన చేశారు- మంత్రిగారు 'ఇ' ప్రశ్నకు జవాబు చెబుతూ 1999 జూన్ నాటికి పూర్తి చేయడమవుతుందని అన్నారు 1999 జూన్ నాటికి రోడ్ కంప్లీట్ అవుతుందా మరి మీరేమి చెప్పారు? కావున ఎన్ని రోజులలో పూర్తిచేస్తారు? ఇది చాలా ఇంపార్టెంట్- పెద్ద ట్రాఫిక్ ఉంది- చాలా కష్టం అవుతోంది గతంలో ఇర్రయ్ మంత్రులు ఇలాగే చెప్పారు- ఇది పూర్తి కాలేదు అనుమానం వచ్చే అడగవలసిన అవసరం మన్ని అడుగుతున్నాము- ఎన్ని రోజులలో కంప్లీట్ చేస్తారు?

Sri B. Gopalakrishna Reddy:- The question is, "If so, the time by which the works to develop the Jagtial-Mamila konda road into a double lane road will be started?" ఎప్పుటో స్టార్ట్ చేస్తారు అంటే జూన్ 99 అని చెప్పడం జరిగింది- మీరు క్వశ్చన్ మాడండి- క్వశ్చన్‌తోబాటు ఆన్సర్ మాడాలి అది పూర్తి చేయడానికి ఎన్ని వర్షాలు తీసుకోబోతున్నాము.

మిస్టర్ స్పీకర్:- డబల్ రోడ్ విత్ బి స్టార్టెడ్ అని ఉంది- I will read the question. "If so, the time by which the works to develop the Jagtial-Mamilakonda road into a double lane road will be started?"

శ్రీ బి గోపాలకృష్ణారెడ్డి:- స్టార్టెడ్ అంటే స్టార్ట్ చేయడానికి అన్ని టెక్నికల్ శాంక్షన్, అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ అన్ని అవి-

శ్రీ పి- జనార్ధన్‌రెడ్డి:- మీరు తెలుగులో మాడండి సర్-

మిస్టర్ స్పీకర్:- తెలుగు చదవండి-

శ్రీ బి- గోపాలకృష్ణారెడ్డి:- ఎంత కాలంలో స్టార్ట్ చేస్తారు?

మిస్టర్ స్పీకర్:- యు రీడ్ ఇట్ ది ఆన్సర్-

శ్రీ బి- గోపాలకృష్ణారెడ్డి:- జూన్ నాటికి పూర్తి చేయడమవుతుంది- నేను క్లియర్‌గా చెప్పాను సర్ వోషియో ఇంపాక్ట్ అసెస్‌మెంట్ ఇవన్నీ ఉన్నాయి- అందుకోసం ఆలస్యం అయిన మాట వాస్తవం- ఇది రు- 7 కోట్ల 12 లక్షలతో ఎస్టిమేట్స్ కూడ శాంక్షన్ అయ్యాయి- టెండర్లో వీటికి టెండర్స్ పిలుస్తున్నాము- 18 నెలల కాల వ్యవధి ఎక్కువని చెప్పి 18 నెలలు ఉన్న దానిని 12 నెలలకు కుదించడం జరిగింది కాబట్టి టెండర్‌లో టెండర్స్ పిలిచిన తరువాత ఇంట్రడక్షన్ కాంట్రాక్టర్ టైమింగ్ ప్రపంచబ్యాంక్ నిబంధనల మేరకు కనీసం రెండు, మూడు నెలలు పడుతుంది గ్రౌండ్ చేయాలంటే- తరువాత 12 నెలలు కాలపరిమితి ఇస్తాము- ఈ విధంగా మన్ని ఆ పని 15 నెలల కాలంలో పూర్తి అవుతుందని చెబుతున్నాము-

శ్రీ పి- జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్:- అంత క్లియర్‌గా చెప్పిన తరువాత ఇంకా ఏమిటి? యు నో ది పాయింట్-

శ్రీ పి- జనార్ధన్‌రెడ్డి:- దీనికి జవాబు ఏమి ఉన్నదో మీరు చూడండి- నేను ఎందుకు అడుగుతున్నానంటే టెండర్‌లో టెండర్స్ అన్నారు- జూన్ నెలలో కంప్లీట్ అవుతుంది అన్నారు-

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్‌గారు క్లారిఫై చేశారు-

శ్రీ పి- జనార్ధన్‌రెడ్డి:- మంత్రులు తప్పుదోవ పట్టిస్తున్నారు సర్- అయితే అడుగుతున్నాను-

శ్రీ బి గోపాలకృష్ణారెడ్డి – ఆయన ఎప్పుడూ క్వెశ్చ్ దోవలో ఉండరు సర్ ఎప్పుడూ తప్పుదోవలోనే ఉంటారు ANswer should be read with the question

Mr. Speaker:- O.K. The Minister has clarified. Janardhan Reddy Garu, please take your seat

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – మంత్రులకు ఒక్కసార్నైనా మీరు గట్టిగా చెప్పరా సర్

Mr. Speaker:- O.K. If there is any mistake in the written answer, the Minister will rectify it

Sri B. Gopala Krishna Reddy - There is no mistake. We are conscious in giving replies

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – మీరు చదవండి స్పీకర్ సర్ ఇక్కి జవాబు 1999 జూన్ నాటికి పూర్తి చేయడమవుతుంది

Mr. Speaker:- What is this? The Minister has clarified There should not be any discrepancy between the written answers and the oral answers

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – మేము తప్పుదోవలో ఉన్నామని అంటున్నారు వారు తప్పుదోవలో ఉండి సరిదిద్దుకోవడానికి పేషెన్స్ లేకపోతే ఎలా?

శ్రీ బి గోపాలకృష్ణారెడ్డి – 'ఇ ప్రశ్న అయితే జగిత్యాల నమిలకొండ రోడ్డును డబుల్ లేన్ రోడ్డుగా అభివృద్ధి పరచేందుకు పనులను ఎంత కాలంలో ప్రారంభిస్తారు? అదే దానికి ప్రారంభించే దానికి తీసుకోవలసిన చర్యలు అన్ని జూన్ నాటికి అడ్మినిస్ట్రేటివ్, టెక్నికల్, సోషియో ఇంపాక్ట్ స్టడీ అన్నే

Mr. Speaker - Hereafter, you see that vague answers are not given on the Floor of the House

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – 1999 జూన్‌లో కంప్లీట్ చేస్తారా?

మిస్టర్ స్పీకర్ – నో 12 నెలలవుతుందని చెప్పారు నరదరాజులురెడ్డి జీరో అవర్

జీరో అవర్

11 30 శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి – అధ్యక్షా, ఇది పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన విషయం కడప జిల్లాలో మంచినీటి పథకానికి సంబంధించిన సామాగ్రి కొనుగోలు విషయంలో రు 5 కోట్ల కుంభకోణం జరిగింది సామాగ్రి కొనుగోలు విషయంలో అవసరం లేని నాసిరకం సామానులు కొనడం జరిగింది ఇంజనీర్స్ కేవలం పర్సంటేజ్ కోసం, పేపర్లలో కూడా వచ్చింది తెలుగుదేశం పార్టీ అధినేతలు, జిల్లా మంత్రులకు, శాసనసభ్యులకు కూడా సంబంధం ఉందని పేపర్లలో రావడం జరిగింది ఈ సామానులు ఎలాంటి ఉపయోగం లేకుండా గొడౌన్లలో ఉన్నాయి

కడప జిల్లాలో 14,233 డ్రింకింగ్ బోర్‌వెల్స్ ఉన్నాయి ఈ బోర్‌వెల్స్‌కు నట్స్ బోల్ట్స్ వేయడానికి కూడా డిపార్ట్‌మెంట్‌లో డబ్బు లేదు రు 5 కోట్ల దుర్వినియోగం మాత్రమే కాకుండా రు 60 ఒక్కలు బెజ్జరీ నుండి వోవరీ డ్రాఫ్ట్ కూడా తెచ్చారు జిల్లాలో 524 మంచినీటి పథకాలు అమలుజరుగుతున్నాయి కొన్ని సివిల్ వర్క్స్ కూడా చేశారు, ఆ బిల్లు చెల్లించలేని పరిస్థితిలో డిపార్ట్‌మెంట్ ఉంది సివిల్ వర్క్స్‌కు సంబంధించిన స్కీమ్స్ ఆగిపోయాయి కనీసం కొన్ని సామానులైనా స్కీముకు పనికి వచ్చేవి కొనడం లేదు కొన్ని తయారైన స్కీములకు సంబంధించి ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ కట్టడానికి డిపార్ట్‌మెంట్ దగ్గర డబ్బు లేదని రెండు నెలలుగా కడప జిల్లాలో ఆ స్కీమ్స్‌ను పూర్తిగా పీలిపివేశారు సూపరింటెండింగ్ ఇంజనీర్స్, ఇ ఇ లు కలిసి అవసరం లేని సామానులు కొటేషన్ పద్ధతిలో కొన్నారు కాంట్రాక్టర్లకు యిచ్చి నాసిరకం సామాను కొనుగోలు చేశారు ఆ సామాను జిల్లాలో ఏమాత్రం పనికివచ్చే పరిస్థితి లేదు సివిల్ వర్క్స్ నిలిచిపోయాయి బోర్‌వెల్స్ రిపేర్ వేయాలన్నా క్రొత్త బోర్‌వెల్స్ వేయాలన్నా నట్స్, బోల్ట్స్ బిగించాలన్నా డబ్బు లేదు అధ్యక్షా, తమద్వారా పంచాయతీరాజ్ మంత్రిగారిని అడుగుతున్నాను ఇమీడియేట్‌గా ఎంక్వయిరీ చేయించి సంబంధిత అధికారుల మీద ఏమి యాక్షన్ తీసుకుంటారో, శాసనసభా సమావేశాలు ముగిసేలోపల చెప్పమనండి జీరో అవర్‌లో రెయిజ్ చేస్తే వారం రోజుల్లో సమాధానం వస్తుందని అంటారు ఇది ప్రజలకు సంబంధించిన విషయం సర్ మంచినీటి పథకాలకు సంబంధించిన సామాను కొనుగోలులో ఈ ప్రభుత్వంలో అధికారులు చేసిన నిర్వాకం అది కోట్ల రూపాయల డబ్బు దుర్వినియోగం చేసినా ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదు అనే ఆలోచన ప్రభుత్వాధికారుల్లో రావడం జరిగింది ఏమి చర్య తీసుకుంటారో, మంత్రిగారు సమాధానం చెప్పాలి

డా కోడల శివప్రసాదరావు – అధ్యక్షా వరదరాజులురెడ్డిగారు చెప్పింది నోట్ చేసుకున్నారు రోజూ, ఆరోపణలు చేయడం అనేది వారికి ఒక భాగం అయింది అయినప్పటికీ నోట్ చేసుకున్నాను ఎంక్వయిరీ చేయిస్తానని మనవి చేస్తున్నాను

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ – యం బి చౌహాన్‌గారూ, మాట్లాడండి

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – మేము లేస్తేనే మైక్ కట్ అవుతుంది ఆ ఎలిగేషన్స్ మేము ప్రూవ్‌చేస్తాము సర్

మిస్టర్ స్పీకర్ – జీరో అవర్‌లో యింతకంటే ఆన్సర్ రాదు చౌహాన్‌గారూ, మాట్లాడండి

(కాంగ్రెస్ సభ్యులందరూ లేచి నిలబడి మాట్లాడడానికి ప్రయత్నించారు)

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – రూరల్ వాటర్ స్కీమ్ డబ్బు వేస్ట్ చేస్తున్నారు వీరి మీద కంట్రోల్ లేదు ఏమి చేస్తారు?

Mr. Speaker - I am sorry. This is not correct.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - తమరు మాకు మైక్ కట్ చేస్తున్నారు దయచేసి యివ్వండి

Mr Speaker - This is zero hour What is your point?

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - ఇందాక జన్మభూమి గురించి, కంటి అద్దాల గురించి మాట్లాడుతూఉంటే కూడా మైకు బంద్ చేశారు మేము మంత్రిగారి మీద ఎలిగేషన్స్ పెట్టలేదు అధికారిమీద ఎలిగేషన్స్ చేశాము

మిస్టర్ స్పీకర్ - నోటీసు యివ్వకుండా ఎలిగేషన్స్ ఎలా పెడతారు?

డా డి యల్ రవీంద్రారెడ్డి - వారు నోరు జారారు

మిస్టర్ స్పీకర్ - నోరు జారడం ఏమిటి?

శ్రీ పి జనార్ధనరెడ్డి - మంత్రిగారు నోరు జారారు

Mr Speaker - I will go through the records and verify whether any unparliamentary language is used ప్రతిరోజూ జీరో అవర్‌లో ఎక్కువ సమయం తీసుకుంటే ఎలా?

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - కరప్ట్ ఆఫీసర్స్ డబ్బు తింటున్నారని చెబితే రెస్పాన్స్ లేకపోతే ఎలా?

Mr. Speaker - I am sorry I will verify the records and if any unparliamentary language is used. I will remove those words, from the records

Sri Gade Venkata Reddy - The Hon'ble Minister for Panchayat Raj has passed an unwarranted remark It is a provoking remark You must verify it and ask the Minister to apologise

Mr Speaker - I heard what he spoke I will go through the records I will also show you the records

Sri Gade Venkata Reddy:- This is unfair on the part of the Minister to speak like that This is too much. You please go through the records

Mr. Speaker:- Yes, I will go through the records and I will also show you the records.

శ్రీ గాదె వెంకటరెడ్డి – అధ్యక్షా, నేను సబ్జెక్ట్‌లోకి పోవడం లేదు ఆనరెబుల్ మినిష్టర్‌గారు ఏమి మాట్లాడారో రికార్డు వెరిఫై చేయండి రోజూ యిదే కార్యక్రమం అని వారన్నారు వారు ఇలా మాట్లాడడం మంచిది కాదు Is this the way, the Minister has to reply? This is too much on the part of the Minister. ఆ రకంగా రిమార్క్స్ పాస్ చేయడం మంచిది కాదు అటువంటి రిమార్క్స్ పాస్ చేస్తే ఎలా?

Mr Speaker – Let me go through the records. If any unparliamentary language is used, I will see what best I can do

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – మంత్రిగారిమీద ఎలిగేషన్ చేయలేదు వారు ఇలా అనడం ఏమిటి సర్?

శ్రీ గాదె వెంకటరెడ్డి – అధ్యక్షా, రికార్డులు వెరిఫై చేసి, తీసివేయండి

Mr Speaker – I will go through the records I will also show you the records.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – అధ్యక్షా, వినండి సర్

Mr Speaker – I am sorry I cannot allow like this. క్వశ్చన్ అవర్‌లో అరగంట జీరో అవర్‌లో అరగంట క్లైమ్ ఈ రకంగా పోతోంది

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – వారి నియోజకవర్గంలో అధికార దుర్వినియోగం జరిగిందని చెప్పారు

Mr. Speaker – Answer will be sent to the Member within seven days who raised the point during zero hour Please take your seat క్వశ్చన్ అవర్‌లో అరగంట జీరో అవర్‌లో అరగంట, ప్రతిదానిలో అరగంట క్లైమ్ వేస్తే చేస్తే ఎలా? జీరో అవర్‌లో యితర మెంబర్స్ కూడా మాట్లాడాలి కదా?

శ్రీ ఎన్ వరదరాజులు రెడ్డి – అధ్యక్షా, ఒక్క నిముషం

Mr Speaker – You please send the details. You will get reply within seven days ఏడు రోజుల్లో రిప్లయ్ వస్తుంది రాకపోతే చెప్పండి 12 గంటలకు యిరిగేషన్ డిమాండ్ వెండింగ్ ఇష్ తీసుకుంటాను జీరో అవర్ తరువాత కాల్ అటెన్షన్ కూడా వుంది This type of procedure is not good. I gave ample time.

శ్రీ ఎన్ వరదరాజులురెడ్డి – స్పీకర్ సర్, పేపర్‌లో వచ్చి చాలాకాలం అయింది మంత్రులకు తెలిసినా దాచిపెట్టడం జరుగుతోంది ఫ్యాక్టర్ అథారిటీస్‌కు భాగస్వామ్యం

వుందని జిల్లా ఎడిషన్‌లో వచ్చింది ఇప్పటికే సమాచారం తెప్పించుకోవలసిన అవసరం ఉంది అధికారులను సస్పెండ్ చేయమనండి

డా కోడెల శివప్రసాదరావు – ఆరోపణలు చేస్తున్నారు కాబట్టి, మంచది కాదని చెప్పేను సభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను ఎంక్వయిరీ చేయిస్తానని చెప్పాను

శ్రీ యం బి పౌహాన్(దేవరకొండ) – అధ్యక్షా, తమద్వారా ఈ సభ దృష్టికి మంత్రిగారి దృష్టికి ఒక విషయం తీసుకువస్తున్నాను అదృష్టవశాత్తు ముఖ్యమంత్రిగారు హౌస్‌లోకి వచ్చారు

అధ్యక్షా, అక్టోబర్ 1, 1997 నాడు గౌరవ ముఖ్యమంత్రిగారు, హోం మంత్రిగారు, మా జిల్లా ఎం ఎల్ ఏలు, ఎం పి లు జన్మభూమి ప్రారంభోత్సవం సందర్భంగా దేవరకొండకు వచ్చారు మా దేవరకొండలో ఎప్పుడో ఎ.పి.యస్.ఆర్.టి.సి. ఫిర్కాడిననాడు వచ్చిన బస్సాండ్, బస్‌డిపో చాలా చిన్నవి వున్నాయి దేవరకొండ బస్ డిపో, బస్‌స్టాండ్, మునుగోడు, చలకుర్తి, అచ్చంపేటలో కొంత భాగం, వీటన్నింటికీ సెంటర్ బస్‌డిపో, ముఖ్యమంత్రి మా దేవరకొండలో జన్మభూమి ప్రారంభోత్సవం సందర్భంగా శంఖుస్థాపన చేశారు బస్‌డిపో, బస్‌స్టాండ్ పెద్దవి వస్తాయని మా ప్రజలు సంతోషపడ్డారు ప్రారంభోత్సవం చేసి సంవత్సరం ఆరు నెలలు అయినా

11-40 ఉ యింతవరకు నీధులు కేటాయించబడలేదు

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

పని ప్రారంభించబడలేదు జన్మభూమి ప్రారంభం చేసిన నాడు ముఖ్యమంత్రి వచ్చి ప్రారంభోత్సవం చేశారు ఇది ప్రారంభించకపోతే జన్మభూమిని ఎగతాళి చేసినట్లు, జన్మభూమిని అవమానపర్చినట్లు అవుతుంది బ్యాన్స్‌పోర్టు పద్దు నుంచి పెడతారో, జన్మభూమి ఫండ్‌నుంచి పెడతారో గానీ, ముఖ్యమంత్రిగారు తమ చేతులతో ప్రారంభోత్సవం చేసూ వేసిన రాయి మా ప్రజల నెత్తిన వేసిన రాయిలాగా కాకుండా బస్ డిపో, బస్‌స్టాండ్ తక్షణమే మంజూరు చేసి, పని ప్రారంభించవలసిందిగా తమద్వారా కోరుతున్నాను సంబంధిత మంత్రిగారు హౌస్‌లో లేరు ముఖ్యమంత్రిగారు వున్నారు వారి చేతులతోనే శంఖుస్థాపన చేశారు కాబట్టి ముఖ్యమంత్రిగారిని జవాబు చెప్పవలసిందిగా కోరుతున్నాను ముఖ్యమంత్రిగారూ, మీ చేతులతోనే వేశారు మీరే జవాబు చెప్పాలి

శ్రీ టి దేవేందర్‌గౌడ్ – అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను మంత్రిగారి నోటీస్‌కు తీసుకువస్తాను ముఖ్యమంత్రిగారు ఇక్కడే వుండి పింటున్నారు కనుక న్యాయం చేస్తారు

శ్రీమతి పి భారతి(సత్తెనపల్లి) – అధ్యక్షా, మా గుంటూరు మార్కెట్ యార్డ్‌లో మిర్చియార్డ్ చాలా ప్రసిద్ధిచెందింది రాష్ట్రం మొత్తంమీదనే మిర్చి పంటకు గుంటూరు జిల్లా ప్రసిద్ధిచెందింది మిర్చి పండించిన రైతుల కళ్లల్లో మార్కెట్ కారం కొడుతోంది అనే హెడ్డింగ్‌తోపత్రికల్లో కూడా వచ్చింది, వ్యవసాయశాఖ మంత్రిగారు హౌస్‌లో లేరు ముఖ్యమంత్రిగారు హౌస్‌లో వుండడం చాలా అవసరం వారు ఈ వార్త వినడం అవసరం

రైతులు పండించిన మిర్చిపంట మార్క్‌ఫెడ్, నాఫెడ్‌ద్వారా కొనుగోలు చేస్తారనే సంతృప్తితో నిన్న సోమవారంనాడు ముప్పదివేల క్వింటాల్స్ మిర్చిని మార్కెట్ యార్డ్‌కు తరలించడం జరిగింది కానీ 200 క్వింటాల్స్ మాత్రమే కొనుగోలు చేశారు అక్కడ వుండే వ్యాపారులకు తీసిపోని విధంగా ప్రభుత్వరంగ సంస్థలు కొనుగోలు చేయడం దురదృష్టకరం సర్ నిన్న గరిష్టధర రు 3,300 వుంది రు 3 00కు మాత్రమే 200 క్వింటాల్స్ కొనడం జరిగింది సర్ 1996-97 సంవత్సరంలో మిర్చి ధరపడిపోయినప్పుడు రైతాంగం పెద్దఎత్తున ఆందోళన చేయడం జరిగింది ఆ సందర్భంగా మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి తీసుకురావాలని మేము ప్రభుత్వాన్ని ఒత్తిడిచేయడం జరిగింది ఆ రకంగా మార్క్‌ఫెడ్ రంగంలోకి వచ్చినప్పుడు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటుచేసి కొనుగోళ్లు చేయడం జరిగింది కానీ ఈ సంవత్సరం అక్కడున్నటువంటి కమీషన్ వ్యాపారులు క్రొర్రులు ముట్టా తిరిగి మార్క్‌ఫెడ్ అధికారులు, వారిద్వారా మిర్చి కొనుగోలు చేయడం చాలా దురదృష్టకరం అక్కడున్న కమీషన్ వ్యాపారులు రైతాంగాన్ని దోపిడీ చేస్తున్నారని సరియగు రేటు రావడం లేదని, అంతేకాకుండా రైతులు తీసుకువచ్చిన మిర్చి బస్తాలను కోసి, దానినుండి శాంపిల్ కోసం పెద్దఎత్తున మిర్చిని తీసి దోపిడీ చేస్తున్నారు ఆ విధంగా వున్న దోపిడీని అరికట్టడానికి, గిట్టుబాటు ధర యివ్వడానికి ప్రభుత్వ రంగ సంస్థలద్వారా అయితే రైతులకు న్యాయం జరుగుతుందని మేము గతంలో ఆందోళన చేశాము ఈ సంవత్సరం కూడా న్యాయం జరుగుతుందని రైతులు ఆశించిన సందర్భంలో ఈ రకమైన దోపిడీకి మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా గురియగుచున్నారు ఈ రకమైన పద్ధతి కాకుండా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటుచేసి రైతులనుండి డైరెక్ట్‌గా మార్క్‌ఫెడ్, నాఫెడ మాత్రమే కొనుగోలు చేయాలని తమద్వారా ప్రభుత్వానికి తెలియ జేస్తున్నాను అంతేకాకుండా ఈ సంవత్సరం అధిక వర్షాలవల్ల పత్తికూడా సరిగా పండలేదు అధిక దిగుబడి కోసం రైతులు ఎంతో పెట్టుబడి పెట్టారు నామమాత్రంగా పండిన పంటను మార్కెట్ యార్డుకు చేరుస్తే, అక్కడ జరుగుతున్న దోపిడీని అరికట్టడం కోసం మేము ప్రభుత్వరంగ సంస్థలైన మార్క్‌ఫెడ్, నాఫెడ్ కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని అర్థిస్తే, ప్రభుత్వరంగ సంస్థలు కూడా ఈ రకంగా రైతులను దోపిడీ చేయడం చాలా దురదృష్టకరం

శ్రీ వై ఎల్లారెడ్డి – అధ్యక్షా గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను దానిపైన విచారించి చర్య తీసుకుంటాను

శ్రీమతి పి భారతి – మార్క్‌ఫెడ్, నాఫెడ్ కౌంటర్లను ఏర్పాటుచేసి, రైతులనుండి డైరెక్ట్‌గా కొనుగోలు చేయాలని తమద్వారా కోరుతున్నాను

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – ఎగ్రికల్చర్ డిమాండ్ మీద మాట్లాడినట్లు మాట్లాడితే ఎలా?

శ్రీమతి పి భారతి – అధ్యక్షా, మైక్ ఇవ్వండి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – ఇప్పటికే చాలాసేపు మాట్లాడారు త్వరగా చెప్పండి

శ్రీమతి కె జ్యోతిదేవి – మహిళా శాసనసభ్యురాలిని మాట్లాడనీయండి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – ప్రతి దానికీ మీరు ఎందుకు వస్తారు?

శ్రీమతి పి భారతి – నాఫెడ్, మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి డైరెక్టుగా రైతుల నుండి కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను ప్రైవేటు వ్యక్తులద్వారా ఈ రకంగా మార్క్‌ఫెడ్, నాఫెడ్ కొనడం అన్యాయం ఈ రకంగా దోపిడీ జరుగుతోంది మార్కెట్‌లో మిర్చి రేటు ఈ రోజు రు.3,300 వుంది ఆ రేటును రైతులకు చెల్లించాలి దళారీలు మార్కెట్‌లో ప్రవేశించకుండా డైరెక్టుగా కొంటర్లను ఏర్పాటుచేసి కొనాలని కోరుతున్నాను

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – డిమాండ్ మీద మాట్లాడినట్లు మాట్లాడితే ఎలానమ్మా?

శ్రీమతి పి భారతి – రైతులు చస్తున్నారు సర్ ఈ దోపిడీవల్ల మరింత అన్యాయం జరుగుతోంది మైక్ యివ్వండి సర్

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – ముఖ్యమంత్రి మీరు చెప్పింది వింటున్నారు కదా

శ్రీమతి పి భారతి – వారు వినకుండా మీరు మైక్ కట్ చేస్తున్నారు రెండు నిముషాలు అవకాశం యివ్వండి త్వరగా కంప్లీట్ చేస్తాను

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – జీరో అవర్‌లో రెండు నిముషాలే మాట్లాడాలి మీరు యిప్పటికి పది నిముషాలు మాట్లాడారు త్వరగా కంప్లీట్ చేయండి

శ్రీమతి పి భారతి – అధ్యక్షా, మైక్ ఇవ్వండి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – త్వరగా కంప్లీట్ చేయండి

శ్రీమతి పి భారతి – మార్క్‌ఫెడ్, నాఫెడ్‌ద్వారా మాత్రమే మిర్చి కొనుగోలు చేయాలని, రు 3,300 రేటు యిప్పించాలని, మధ్యదళారీల ప్రమేయం లేకుండా చేయాలని కోరుతున్నాను ముఖ్యమంత్రిగారిని జవాబు చెప్పమనండి

శ్రీ వై ఎల్లారెడ్డి – అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన అన్ని వివరాలు నోట్ చేసుకున్నాను తప్పకుండా విచారించి తగు చర్యలు తీసుకుంటాము ముఖ్యంగా ఈ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడివుంది ఎప్పుడూ అన్యాయం జరగడానికి వీలులేదు తప్పకుండా విచారించి సమాచారం పంపుతాను

(అధికారపార్టీ సభ్యులనుండి చప్పట్లు)

శ్రీ ఎన్ రాఘవరెడ్డి – హైదరాబాదులో మార్కెట్‌యార్డులో రైతులు తమకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా రాస్తారోకో చేస్తే వారిపై లాటీఛార్జ్ జరిగితే మంత్రిగారు, అంతా తప్పు అని వారిని యిచ్చారు ఏమిటి వారు చేస్తున్న న్యాయం రైతులకు? రు 5 కమిషన్ తీసుకుంటే కాదనడం ఎంత అన్యాయం?

శ్రీ ఎన్ నరసింహారెడ్డి – మంత్రిగారు, సభను తప్పుదారి పట్టిస్తున్నారు

11 50 ఉ | శ్రీ బద్దం బాల్‌రెడ్డి – అధ్యక్షా ఇది గౌరవ ముఖ్యమంత్రికి—మరియు హోం సినిమాటోగ్రఫీశాఖల మంత్రికి సంబంధించినది

1998వ సంవత్సరానికి రాష్ట్రప్రభుత్వం నుండి అవార్డులను ప్రకటించింది అయితే అవార్డుల ఎంపికలో అవకతవకలు జరిగాయని బంధుప్రీతి, అశ్రితపక్షపాతం చోటు చేసుకున్న విషయంలో పత్రికల్లో వచ్చింది ఉగాది పర్వదినాన ఆ అవార్డులను అందచేయటోతున్నారు ప్రతి సంవత్సరం నుండి అవార్డులను ఇస్తూనే ఉన్నారు కాని ఎన్నడూ లేనంతగా చిత్ర పరిశ్రమలో ఈనాడు విమర్శలు వస్తున్నాయి ప్రతిభావంతుల్నెన నటులు ఉండవమ్మ వాళ్లకు అవార్డులు దొరికి ఉండవమ్మ కాని, ఇన్ని విమర్శలు ఎప్పుడూ రాలేదు ఎ పి ఎఫ్ డి సి అవార్డులను ఎంపిక చేసిన తరువాత సీల్డ్ కవర్‌లో ముఖ్యమంత్రికి ముందుగా అందచేయాలి కాని ముఖ్యమంత్రికి కవర్ అందచేయకముందే ఒక వార్తా పత్రికలో అవార్డుల ఎంపిక జాబితా వచ్చింది అసలు విజేతలను ముందుగానే ఎంపిక చేసుకొని వారికే ఇచ్చారనే విమర్శలు వస్తున్నాయి దీని విషయంలో గౌ ముఖ్యమంత్రిగాని, హోమ్‌శాఖ మంత్రిగాని ఏమి మాట్లాడకపోవడం చాల శోచనీయం పత్రికల్లో విమర్శలు వచ్చినా దానికి సమాధానం రాలేదు

"అవార్డుల ఎంపిక విషయంలో – టెక్నిక్ అన్నది కుటుంబపరంగా అయిపోయినట్లు కనిపిస్తున్నది ఇలాగే అయితే ప్రతిభను, సృజనాత్మకతను ఏమి ప్రోత్సహిస్తున్నట్లు" అంటూ ప్రముఖ ఛాయాగ్రాహకుడు ఫోటో కె నాయుడు పత్రికా విలేఖరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు ఈ విధంగా ఫోటోగ్రాఫర్స్ విమర్శలు చేశారు అదే విధంగా 'ప్రముఖ దర్శకుడు గుణశేఖర్ శనివారం పత్రికా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి తన దర్శకత్వంలో వచ్చిన "మూడాలని ఉంది' చిత్రానికి గాను గీత రచయిత వేటూరికి ఛాయాగ్రాహకుడు ఫోటో కే నాయుడికి, కళా దర్శకుడు తోట తరణికి నంది అవార్డులు లభించకపోవడం" పట్ల ఆవేదన వ్యక్తం చేశారు ఈ విధంగా దర్శకులు కూడ నంది అవార్డుల ఎంపిక పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు

"బావగారూ బాగున్నారా' చిత్రంలో ప్రాణాలను స్వేతం తెగించి బంగీ జంప్ చేసిన చిరంజీవిని ప్రత్యేక అవార్డుతో గుర్తించకపోవడం పట్ల బాధాకరమైన విషయం' అని ప్రముఖ హీరో సుమన్ అభిప్రాయపడ్డారు

ఈ విధంగా సినిమా రంగంలోని ప్రతి ఒక్కరు ఎంపిక పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు నంది అవార్డుల బహుకరణ అంటే రాష్ట్ర కళా సంపదను గౌరవించడం, కాని కమిటీలో సభ్యుల ఎంపిక నుండి అవార్డులు ప్రకటించే వరకు అనేక ఆరోపణలు కొనసాగుతున్నాయి అంతేకాకుండా, ముఖ్యమంత్రికి కవర్ అందించకుండానే బయటకు పొక్కడం చాల విచారకరం

శ్రీ టి సీతారాం – అధ్యక్షా, గౌరవసభ్యులు ఏదయితే చెప్పారో అది నోట్ చేసుకోవడం జరిగింది తప్పనిసరిగా ఎగ్జామిన్ చేసి we will take action on this

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – మీరు ఏమి చేయబోతున్నారో చెప్పండి రేపు ఉగాది నాడు అవార్డులు ఇస్తున్నారు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – ఇది పబ్లిక్ ఇష్యూ కాదండీ

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – ఇది రాష్ట్ర గౌరవ ప్రతిష్ఠలకు సంబంధించిన ఇష్యూ సార్ ఇష్టం వచ్చిన వారికి నంది అవార్డులు ప్రకటించారు ముందే లీక్ అయింది ప్రశ్నపత్రాలు లీకేజ్ అయితే అధికారులను సస్పెండ్ చేస్తున్నారు గౌరవ ముఖ్యమంత్రి గారిని దయచేసి చెప్పమనండి పత్రికల్లో వచ్చింది

శ్రీ ఎ మాధవరెడ్డి – పత్రికల్లో వచ్చిన దానిని పట్టుకొని ఆరోపణలు చేయడం మంచిది కాదు

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – పత్రికల్లో రావడమే కాదు ఈనాడు సినిమా రంగం అంతా విమర్శిస్తున్నది

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్(చాంద్రాయణగుట్ట) – డెప్యూటీ స్పీకర్ సార్ ఇది స్కూల్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌కు సంబంధించినది ఆయన ఇక్కడ లేనట్లుగా ఉంది ఉర్దూ టీచర్స్ ట్రెయినింగ్ సెంటర్‌ను చంచల్‌గూడ నుండి మార్చి హైదరాబాద్‌కు 40 కి మీ దూరంలో ఉన్న నేరేడ్‌మెట్‌కు షిఫ్ట్ చేశారు పాపం, ట్రెయినింగ్‌కు పోయే టీచర్లకు, గర్ల్స్‌కు చాల ఇబ్బంది అవుతున్నది ఇంతకుముందు చంచల్‌గూడ వద్ద ఒక సెక్షన్ ఉండేది అక్కడి నుండి లేపేశారు దాని గురించి పోయిన అసెంబ్లీ సెషన్‌లోనే చెప్పాను అప్పుడు సెకండరీ ఎడ్యుకేషన్ మినిస్టర్ కె ఇ ప్రభాకర్‌గారు వాగ్దానం ఇచ్చారు ఉర్దూ మీడియం టీచర్స్ ట్రెయినింగ్ సెంటర్‌ను నాంపల్లిలోని జూనియర్ కాలేజ్‌లో పెడతామన్నారు ఇప్పటివరకు అది కాలేదు అసెంబ్లీలో మంత్రిగారు ఇచ్చిన హామీ కూడ ఫుల్‌ఫిల్ కావడం లేదు అదే విధంగా బి టి సి లో ఇంతకుముందు ఇద్దరు లెక్చరర్లు ఉండేవాళ్లు ఇప్పుడు ఒక లెక్చరర్ ట్రాన్స్‌ఫర్ కాగా ప్రస్తుతం ఒక్క లెక్చరరే ఆరు సబ్జెక్ట్‌లు టీచ్ చేస్తున్నారు కాబట్టి నాంపల్లి జూనియర్ కాలేజీలో కాని హుస్సేనిఆలంలోని జూనియర్ కాలేజీలో కాని పెట్టాలనే కోరుతున్నాను ఎవరు నోట్ చేసుకొంటున్నారండీ? రోజూ నోట్ చేసుకోవడమే కాని ఒక్కటికూడ కావడం లేదు ఖచ్చితంగా చేస్తామని చెప్పండి

శ్రీమతి కె ప్రతిభా భారతి – అధ్యక్షా, గౌరవసభ్యులు అమానుల్లాఖాన్‌గారు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది కన్సర్న్డ్ మినిస్టర్‌కు పంపిస్తాను

Sri Asaduddin Owaisi(Charminar) - Mr Deputy Speaker Sir, this pertains to the Minister for Minorities Welfare Sir, as you very well know there is an Edga at Meeralam which is more than hundred years old On my representation the Hon'ble Minister for Minorities Welfare and the Wakf Board Chairman have gone there during the month of Ramzan The ground in that area needs to be levelled so that in the coming months of Bakrid people can pray without any inconvenience. An amount of Rs.8 lakhs is sanctioned by the Wakf Board for

the purpose. When the Wakf Board people went there some land grabbers who have already gone there stopped the work of levelling the ground. I request the Minister of Minorities Welfare through you to see that immediate action is taken and if necessary, the Commissioner of Police can be contacted so that the land grabbers will not go over there. There is one more Edga called Bala Amrai at Secunderabad The cheque has been given by the Wakf Board but they are not able to do the work due to the reason the local rowdies are objecting. I request the Hon'ble Minister for Minorities Welfare to immediately contact the Commissioner of Police to see that the people do not come in between. These Edgas are more than hundred years old. On 29th there will be Bakrid and arrangements have to be made so that the people who go over there can pray peacefully, Sir

Sri A. Madhava Reddy - Sir, let him give me the details so that I will take action.

12 00 మ. | డా ఎస్ ఎ ఖలీల్‌బాషా – అధ్యక్ష, మీరాలం ట్యాంకు ఈద్గాకు రూ 18 లక్షలు ఖర్చుచేసి ప్రహారీగోడ కట్టడం జరిగింది ఇంకా కొంత పని మిగిలి ఉంది వక్ఫ్‌బోర్డు నుండి రూ 7 లక్షలు శాంక్షను చేయించాము

جو بھی لینڈ گرابر کام میں رکاوٹ پیدا کر رہے ہیں ان کے خلاف پولیس ضرور کارروائی کریگی۔ سکندر آباد عیدگاہ کے تعلق سے جنم بھومی پروگرام کے تحت وہاں پر کام شروع کیا گیا اور کام چل رہا ہے۔

شہری اسدالدین اویسی ۔ کام نہیں چل رہا ہے

شہری ایس۔ اے۔ خلیل باشاہ ۔ جو بھی لینڈ گرابر کام میں رکاوٹ پیدا کر رہے ہیں ان کے خلاف کارروائی کریگے۔ اور کام کو جاری رکھیں گے ۔

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి – అధ్యక్ష, మైనారిటీ ఎడ్యుకేషను సంస్థల వారికుండే సమస్యలను ప్రభుత్వ దృష్టికి తేవడం జరిగింది అన్‌ఎయిడెడ్ కాలేజీలకు, విద్యాసంస్థలకు ప్రభుత్వం యిచ్చిన హామీలు నెరవేర్చకపోవడం వల్ల మైనారిటీ విద్యా సంస్థలలో అనేకరకాల యిబ్బందులకు వారు గురవుతున్నారు వారికి గ్రాంట్ను యివ్వనందువల్ల అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 30 సబ్ సెక్షన్ 2 ప్రకారం 10 శాతం కాలేజీలు కొత్తగా యిస్తే 10 శాతం మైనారిటీలకు యివ్వాలని, ఆ విధంగా వెల్ఫేర్ కమిటీ సిఫారసు చెయడం జరిగింది;

ఇటీవల శాసనసభకు చెందిన వెల్ఫేర్ కమిటీ కొన్ని సిఫారసులు చేయడం జరిగింది గవర్నమెంట్ ఒక జీ ఓ- కూడా రిలీజు చేశారు 'సెం 23 జీ ఓ ప్రకారం

విద్యాసంస్థలకు ప్రభుత్వం అందించాల్సిన రాయితీలలో గాని, ద్రవ్యసహాయంలోగాని తగినంత కేటాయించకపోవడంవల్ల ప్రభుత్వం వారికి విజ్ఞప్తి చేస్తున్నాను వెంటనే అన్ ఎయిడెడ్ కాలేజీలకు గ్రాంట్ను యివ్వాలీందిగా వారు కోరుతున్నారు ఈ రాష్ట్రంలో 22 5 శాతం మైనారిటీస్ ఉన్నారు అదేవిధంగా 5 శాతం ఎడ్యుకేటెడ్ పర్సన్సు ఉన్నారు 20 అప్పర్ ప్రైమరీ స్కూల్సు ఉన్నాయి, 22 జూనియర్ కాలేజీలు, 15 హైస్కూల్సు, 12 డిగ్రీ కాలేజీలు, 2 పి జి కాలేజీలు ఉన్నాయి కాని వీరికి గ్రాంట్ ఇన్ రావడం లేదని అంటున్నారు ప్రభుత్వం ఈ కాలెజిలకు కమిటీ సిఫార్సుల మేరకు గ్రాంటు ఇవ్వాలి అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది చాలా మంది చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న మైనారిటీలు లెక్చరర్సుకి జీతాలు లేవని విజ్ఞప్తి చేస్తున్నారు ఉర్దూ మీడియం విద్యార్థులకు ఎంసెట్ నుంచి అన్ని ఎంట్రన్సు ఎగ్జామినేషన్సులోనూ ఉర్దూలోనే ఎగ్జామినేషన్సు జరగాలని కమిటీ సిఫార్సు చేస్తూ ప్రభుత్వానికి పంపితే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉర్దూ సెక్షన్సుకు మంజూరు చేయాలని ఈ కమిటీ సిఫార్సు చేయడం జరిగింది జనవరి 13న మంత్రి ఖలీలాబాషాగారు గ్రాంట్సు వెంటనే యివ్వడానికి ప్రయత్నిస్తానని ప్రకటన చేశారు ప్రకాశంజిల్లా పర్యటనలో ముఖ్యమంత్రిగారు ఎనౌన్సు చేశారక్కడ త్వరగా విద్యాసంస్థలకు యిచ్చే రాయితీలు వెంటనే రిలీజు చేస్తామని రిలీజు చేసిన ఫండ్సు మూస్తే ఒక్క సంస్థకు కూడా న్యాయం జరగలేదని ఈ అన్ఎయిడెడ్ కాలేజీలవారు విజ్ఞప్తి చేస్తున్నారు కమిటీ సిఫారసు చేసినవిధంగా ప్రభుత్వం వెంటనే యివ్వాలని కోరుతున్నాను

డా ఎస్ ఎ ఖలీల్బాషా – గ్రాంట్ ఇన్ ఎయిడ్ యిస్తామని ఎనౌన్సు చేయడం జరగలేదు పరిశీలిస్తాము అని చెప్పడం జరిగింది మైనారిటీలకు ఈ ప్రభుత్వం చేసినంతగా మరి ఏ ప్రభుత్వమూ చేయలేదు తప్పకుండా మైనారిటీలకు మేలు జరిగే విధంగా తగు చర్యలు తీసుకుంటాము

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి – ఎవరూ నోట్ చేసుకోవడం లేదు అధ్యక్షా,

శ్రీమతి కె ప్రతిభా భారతి – గౌరవసభ్యురాలు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది అవసరమైన చర్య తీసుకుంటాము

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి – ఈ కమిటీ సిఫారసు చేశాక, డి ఓ రిలీజు చేశాక ఈ విద్యాసంస్థలకు కేటాయించిన నిధుల విషయంలో ప్రభుత్వం యాక్షను తీసుకోలేదు ఆర్థికంగా వెనుకబడిన మైనారిటీలకు సరైన న్యాయం చేయాలి మరి ఎప్పుడు చేస్తుందీ ప్రభుత్వం? వారు నోట్ చేసుకున్నంత మాత్రాన సరిపోదు దయచేసి యాక్షను ఎప్పుడు తీసుకుంటారు? అన్ఎయిడెడ్ కాలేజీలకు ఎప్పుడు రిలీజు చేస్తారు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ – నోట్ చేసుకున్నారమ్మా, రిప్లయి ఒక వారంలో వస్తుంది,

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – జీరో అవర్లో రైయిజ్ చేసిన దానికి వారం రోజుల్లో రిటెన్ రిప్లయి వస్తుంది ఎన్నిసార్లు చెబుతారు?

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి – కమిటీ సిఫార్సులు ఫాలో కావడం లేదు బి ఎడ్ కాలేజీల్లో కూడా యిదేవిధంగా చేస్తున్నారు

మిస్పీకర్ డెప్యూటీ స్పీకర్ – వారంరోజుల్లో రిప్లయి ఇస్తుందండి

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి.– 3 రోజుల్లో యివ్వమనండి

12 10 మ | శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ – ఎన్నిసార్లు అడిగినా ఇదేమిటండీ? You are insisting him not to give answer. What is this?

మిస్పీకర్ డెప్యూటీ స్పీకర్ – ఒక వారంరోజులలో ఇస్తామని చెబుతున్నారు కదండీ

డా ఎస్ ఎ ఖలీల్‌బాషా – వారం, పది రోజులలో సమాధానం ఇస్తాను

శ్రీ ఎన్ మూలా రెడ్డి (అనపర్తి) – అధ్యక్షా, నేను మాట్లాడే విషయం ఉన్నత విద్యా శాఖ మంత్రిగారికి సంబంధించిన విషయం 1996 సంవత్సరంలో రామచంద్రాపురంలో శ్రీ పేరయ్య పంతులుగారు ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి అక్కడ నేషనల్ హైస్కూలును ఏర్పాటు చేశారు దానికి 100 ఎకరాలు డెల్టా భూమిని అనపర్తి నియోజకవర్గంలోని మహేంద్రవాడలో 47 ఎకరాలు, రామచంద్రాపురం మండల ముమటిల్లిలో 47 ఎకరాలు ఈ ట్రస్ట్‌కు ఇచ్చి వారి అనంతరం ఈ హైస్కూలును అగ్రికల్చరల్ కాలేజిగా తీర్చిదిద్దాలని వారు వీలునామా రాయడం జరిగింది తరువాత ఆ హైస్కూలును 1967లో జూనియర్ కాలేజీగా మార్చారు అప్పటి నుండి ఈ 100 ఎకరాలు భూమిని జడ్పి వారు, ట్రస్ట్‌వారు అనుభవించడం జరుగుతోంది ఎటువంటి అభివృద్ధి కూడ జరుగలేదు ప్రస్తుతం ఇది జూనియర్ కాలేజిగా వున్నందున దీనిని అగ్రికల్చర్ కాలేజీగా గానీ, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీగా గానీ, వారి ఆశయసిద్ధికోసం తీసుకోవలసిందిగా మీద్వారా కోరుతున్నాను ఇంతకు ముందు రామారావుగారి గవర్నమెంట్‌లో కోరినప్పుడు దీనిని పాలిటెక్నిక్ కాలేజీగాచేస్తామని హామీ ఇవ్వడం జరిగింది దానికి అనుగుణంగా ఈరోజు పాలిటెక్నిక్ కాలేజీ చేయాలని మీద్వారా కోరుతున్నాను అక్కడ వున్న హాస్టలు కూడా అవినీతికి గురయి చక్కటి కలప లక్షల రూపాయల విలువ కలది దుర్వినియోగం అయింది పేర్కొను పంతులుగారి భూమి అన్యాక్రాంతమయి, అక్కడ ఇండ్లు కట్టుకొనే ప్రమాదం వుంది ప్రస్తుతం ఇది జడ్పి, ఎండోమెంట్‌వారి తగాదాలలోపడి ఏ రకమయిన అభివృద్ధికి నోచుకోలేదు దీనికి రక్షణ కల్పించి అగ్రికల్చర్ కాలేజీగా గానీ, పాలిటెక్నిక్ కాలేజీగా ఏర్పాటు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను

శ్రీమతి కె ప్రతిభాభారతి – గౌరవసభ్యులు మూలారెడ్డిగారు మొట్టమొదటిసారిగా వారి నియోజకవర్గం గురించి చెప్పడం జరిగింది నోట్ చేసుకోవడం జరిగింది

శ్రీ సిహెచ్ వెంకట కృష్ణారెడ్డి (గుంటూరు II) – అధ్యక్షా, మీద్వారా ప్రభుత్వ దృష్టికి గత 30, 40 సంవత్సరాల సమస్యను తీసుకొని రావడం జరుగుతున్నది గుంటూరు పట్టణంలో నివాసం ఉంటున్న దేవాపురం,కృష్ణానగర్, రవీంద్రనగర్, వంద్యయ్యనగర్, అంబాపురం, పిచికల గుంట తదితర ఏరియాలలో నివాసం ఉంటున్న ప్రజలకు 508 డి ఓ రెగ్యులరైజ్ చేసి వారికి హక్కు కలిగిస్తారా? అని

ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఈ ప్రాంతాలకు సంబంధించిన సమాచారం ప్రభుత్వం వద్ద ఉందా? ఉంటే ఎప్పటిలోగా చర్యలు తీసుకొంటారని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను

శ్రీ పి అశోకగజపతిరాజు – అధ్యక్షా, గుంటూరు పురపాలక సంఘంవారు జి వో 508ను యాక్టివేట్ చేయాలని సలహా ఇచ్చారు అది ఏమిటో తెలుసుకొని తగు చర్యలు తీసుకొంటాము

శ్రీమతి వై అన్నపూర్ణమ్మ(పార్వతీపురం) – అధ్యక్షా, మీద్వారా ముఖ్యమంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే, విజయనగరం జిల్లా నా నియోజకవర్గం క్రొమిరాడలో జంఝావతి ప్రాజెక్టు నిర్మించ తలపెట్టి ఇప్పటికి సుమారు 20 సంవత్సరాలు అయింది ఇంతవరకు పూర్తి కాలేదు మన గవర్నమెంట్‌కు, ఒరిస్సా ప్రభుత్వానికి మధ్య వున్న సరిహద్దు సమస్యవలన నిర్మాణం ఆగిపోయింది దీనివలన వేలాది వర్షాధార భూములు అభివృద్ధి లేక వెనుకబడి వున్నాయని సమస్య పరిష్కారం చేయాలని కోరుతూ, ఆగిపోయిన పనులు పూర్తిచేయడానికి ఈ సంవత్సరం రు 10 కోట్లు మంజూరు చేయాలని కోరుతూ, ఈ ప్రాంత ప్రజల ఆశలను, స్వర్గీయ ఎం ఎల్ ఏ గారు నా భర్తగారి చిరకాల వాంఛను ఆకాంక్షను నెరవేర్చాలని కోరుతూ, వై ఎలక్షన్‌కు నా నియోజక వర్గానికి ముఖ్యమంత్రిగారు వచ్చిన సందర్భంగా అడుగగా వారు మాట ఇవ్వడం జరిగింది అక్కడి రైతులంతా ఎంతో నిరాశకు గురవుతున్నారు ముఖ్యమంత్రిగారికి మనవిచేసేది తప్పకుండా ఈ ప్రాజెక్టుకు రు 10 కోట్లు శాంక్షన్ చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు – గౌరవ సభ్యురాలు అన్నపూర్ణమ్మగారు మొదటిసారిగా ప్రాజెక్టు గురించి అడుగుతున్నారు దానికి కావలసిన పనులు తప్పకుండా చేస్తాము తప్పకుండా ప్రభుత్వంవైపు నుండి నా ప్రయత్నం చేస్తాను

శ్రీ పి పురుషోత్తమరావు(సిరిపూర్) – ఇది లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ మంత్రిగారికి సంబంధించింది ఇ ఎస్ ఐ హాస్పిటల్, కాగజ్‌నగర్ కార్మిక భీమా సంస్థ అధీనంలో ఉంది ఇది 60 పడకల ఆసుపత్రి ఇందులో వైద్యం, మందులు, జనరేటర్, మంచినీరు అంబులెన్స్ లేక అక్కడి 5వేల మంది కార్మిక కుటుంబాల వారు ఇబ్బంది పడుతున్నారు ఆ సంస్థ వారి జీతాలనుండి మినహాయించిన సొమ్ముతో నడుస్తున్నది వారు రోగాలతో అక్కడకు వెళ్ళినపుడు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు 6 సివిల్ అసిస్టెంట్ సర్జను పోస్టులుంటే గత 10 సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నాయి ఆర్థోపెడిక్, పీడియాట్రిక్ మొదలయినవి ఖాళీగా ఉన్నాయి అసిస్టెంట్ సర్జన్లలో కూడా 6 పోస్టులకు 4 ఖాళీగా ఉన్నాయి డెంటల్ డాక్టరు లేరు రేడియోగ్రాఫర్ గత 6 సంవత్సరాల నుండి లేరు మందులు లేకపోవడం రోగులు బయటనుండి కొని తెచ్చుకొంటే బిల్ పాస్ చేస్తామని చెబుతారు 3, 4 సంవత్సరాలయినా చేయరు పవర్‌కట్ వున్నపుడు, జనరేటర్ లేకుండా ఆపరేషన్ చేయడం 12 20 చాలా ఇబ్బందికరంగా వుంటోంది మొన్ననే పేపర్లో కూడా వచ్చింది ఒక మ్- పేషెంట్‌కు ఆపరేషన్ చేస్తుండగా పవర్‌కట్ ఏర్పడి ఆపరేషన్ చేయడం సాధ్యపడక, అరగంటసేపు నరకయాతన పడ్డారు చీకట్లో ఆపరేషన్ చేయలేరు జనరేటర్

లేదు అతను హోహోకారాలు చేసాడు ఆసుపత్రిలో రోగులందరూ తీవ్ర భయాందోళనలకు గురయ్యారు వచ్చిపోతాడా, బ్రతుకుతాడా అనేది తెలియదు

ఇంక అంబులెన్స్ విషయానికి వస్తే, ఒక కిలోమీటరు దూరంలో వుండే పేషెంట్‌ను ఆసుపత్రికి తీసుకువద్దామంటే, 6 నెలల నుంచి అంబులెన్స్ లేదు అటువంటి పరిస్థితులలో ఆసుపత్రి ఉంది కార్మికుల జీతభత్యాలనుంచి డబ్బులు వసూలు చేసి నడుపుతున్న ఆసుపత్రే ఈ విధమైన పరిస్థితులలో వుంటే ఇక వేరే చెప్పవలసిన అవసరం లేదు 6,000 కుటుంబాలు ఈ ఆసుపత్రిమీద ఆధారపడి ఉన్నాయి మాకు సివిల్ ఆసుపత్రి లేదు లక్షమంది జనాభా వున్న మా ప్రాంతం ఆ ఆసుపత్రిమీదనే ఆధారపడి ఉన్నది డాక్టర్ పోస్టులు, మంచినీరు, జనరేటర్, అంబులెన్స్, మందుల సౌకర్యాలను కల్పించ వలసిందిగా మీద్వారా కోరుతున్నాను

శ్రీ ఇ పెద్దిరెడ్డి – అధ్యక్ష గౌరవసభ్యులు పురుషోత్తమరావుగారు వారి నియోజకవర్గంలో వున్న ఇ ఎస్ ఐ ఆసుపత్రిలో వున్న సమస్యల గురించి ప్రస్తావన చేయడం జరిగింది వాటన్నిటిపైనా తగు విధంగా వర్యలు చేపట్టి, వారం రోజులలోపల వారికి సమాధానం అందిస్తామని తెలియజేస్తున్నాను

శ్రీ పి ఇంద్రారెడ్డి (చేవెళ్ల) – స్పీకర్ సర్, నేను రెయిజ్ చేసే ఇష్యూ పవర్, రెవిన్యూ, ఫైనాన్స్ మినిస్టర్లకు సంబంధించింది 1988–89 సంవత్సరంలో హైదరాబాదు నగరంతోపాటు రంగారెడ్డి, మెదక్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలలో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం 9వ 10వ ఫైనాన్స్ కమీషన్లలో రు 1,000 00 కోట్లతో 500 మె వా విద్యుత్‌ను ఉత్పత్తిచేసే సంస్థను రంగారెడ్డిజిల్లా శంకరపల్లి మండల కేంద్రంలో మంజూరు చేయడం జరిగింది 10 సంవత్సరాలు కావస్తున్నా, వెనుకబడ్డ తెలంగాణా ప్రాంతంలో విద్యుత్ కొరత పరిష్కారం కోసం ప్రతిపాదించిన ఈ ప్రాజక్ట్‌ను ముందుకు తీసుకుపోవడం లేదు గతంలో ఎన్ టి రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు రు 2 50 కోట్లను మంజూరుచేయడం జరిగింది పి వి నరసింహారావుగారు ప్రధాన మంత్రిగా వున్నపుడు వెనుకబడ్డ ప్రాంతమైన తెలంగాణా ప్రాంత అభివృద్ధికి 10వ ఫైనాన్స్ కమీషన్‌లో రు 1,000 00 కోట్లను ఇవ్వడానికి ఒప్పుకోవడం జరిగింది ఈ సంవత్సరం పవర్ మినిస్టర్‌గారి, ఫైనాన్స్ మినిస్టర్‌గారి, ముఖ్యమంత్రిగారి ప్రసంగాలలో ఈ పవర్ ప్రాజెక్ట్‌కు వనరులు కేటాయించకపోవడం చాలా బాధాకరం ఈ సంవత్సరం ప్లాన్‌లో కాని, 1998–99 ప్లాన్‌లో కాని, పవర్ డిమాండ్స్‌లో కాని, ఎన్ టి పి సి శంకరపల్లి ప్రాజక్ట్ ప్రస్తావన తీసుకురాలేదు ఈ సమస్యను దృష్టిలో వుంచుకుని ఈ సంవత్సరం అయినా భూ సేకరణ కోసం రు 3 50 కోట్లను విడుదల చేయాలని, శంకరపల్లి మండల కేంద్రంలో ఈ పవర్ ప్రాజక్ట్‌ను కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఎప్పటిలోగా ఈ పవర్ ప్రాజక్ట్‌ను పూర్తిచేస్తుందో ప్రభుత్వం ప్రజలకు చెప్పాలి ఎందుకంటే ఇది అనేక అనుమానాలకు దారితీస్తుంది· ఇప్పటికే 10 సంవత్సరాల కాలయాపన అయింది·

తెలంగాణా ప్రాంతాలలో రైతులు వేసుకున్న పంటలు కళ్ళముందే ఎండిపోయాయి, వేలాదిమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు తెలంగాణా ప్రాంత

ప్రజలు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు 3 50 కోట్లను ల్యాండ్ సేకరణ కోసం కేటాయించి ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని అస్యూరెన్స్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను

శ్రీ కె రామచంద్రరాజు – సర్, గౌరవసభ్యులు వ్యక్తం చేసిన ఆతృతను, ఆందోళనను నేను నోట్ చేసుకున్నాను వారం రోజులలోగా వారికి రిప్లయి పంపిస్తాను

ప్రకటన

ఏజెన్సీ ఏరియాలలో వున్న గిరిజన – గిరిజనేతరుల సమస్యలపై నియమించిన సభాసంఘంలో శ్రీ కుంజా బొజ్జి నియామకం గురించి

Mr Deputy Speaker - I am to announce to the House that I had nominated Sri Kunja Bojji to serve as a Member in the House Committee constituted to enquire into the problems of Tribals and Non-Tribals in Agency Areas.

అర్జీల సమర్పణ

శ్రీ జి దేముడు(చింతపల్లి) – అధ్యక్షా, విశాఖపట్నంజిల్లా గొల్లకొండ మండలానికి చెందిన సి అన్నవరం గ్రామంలో గత 26వ తేదీన అగ్ని ప్రమాదం సంభవించి 17 కుప్పలు కూలిపోయాయి ఇందులో వున్నవారందరూ పేదవారే, కొద్దిగాళ్లు, యాదవులు కంసాళ్లు ఎన్నారు వీరికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను

(పిటిషన్‌ను ఉపసభాపతికి సమర్పించారు)

శ్రీ కె సుబ్బరాజు – విజయవాడ నగరంలోని సింగ్‌నగర్, పాయికాపురం ప్రాంతాలలోని లక్షలాదిమంది ప్రజానీకం పెట్టుకున్న పిటిషన్ ఇది కాలవగట్టునుంచి తరలించిన ప్రాంతం అది ఈ మధ్య అది విస్తృతంగా పెరుగుతోంది అక్కడ వారికి ఎటువంటి విద్యాసంస్థలూ లేవు గవర్నమెంట్ కాలేజీలు లేవు స్పెషల్ కేసుగా తీసుకుని గవర్నమెంట్ కాలేజ్ ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు ప్రభుత్వం ఎన్నో వందల కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తోంది సింగ్‌నగర్‌లో గవర్నమెంట్ కాలేజీని ఏర్పాటుచేయాలని వారు కోరుతున్నారు

(పిటిషన్‌ను గౌ ఉపసభాపతికి సమర్పించారు)

శ్రీ ఎం ఎ గఫూర్ – రాష్ట్రవ్యాప్తంగా హౌజింగ్ కార్పొరేషన్‌లో వుండే వర్క్ ఇన్‌స్పెక్టర్లు నిన్న ధర్నా చేయడం జరిగింది వారు అనేక సమస్యలతో బాధ పడుతున్నారు వారి సమస్యలకు సంబంధించి గవర్నమెంటుకు అనేకసార్లు రిప్రజంట్ చేసారు సర్వీసులు రెగ్యులరైజేషన్ ప్రమోషన్లువంటి ఇతర డిమాండ్లు వున్నాయి ఈ పిటిషన్‌ను పిటిషన్స్ కమిటీకి పంపించమని కోరుతున్నాను

(పిటిషన్‌ను గౌ ఉపసభాపతికి సమర్పించారు)

శ్రీ జె రంగారెడ్డి(మిర్యాలగూడ) – ఎ పి ఎస్ ఐ డి-సి సంస్థలో పనిచేస్తున్న 121 మంది పర్మనెంట్ ఉద్యోగులను సర్వీసునుంచి తొలగిస్తూ వారిని ఈ రోజు బాలా

నష్టపరచడం జరుగుతోంది 1991లో ఇచ్చిన జి ఓ ను ఆధారంగా చేసుకుని వారిని పర్మనెంటు చేయడం జరిగింది 1998లో వారిని హఠాత్తుగా తొలగించడం జరిగింది 121 మంది ఉద్యోగులు చాలా ఇబ్బందులలో ఉన్నారు వారు భార్యాబిడ్డలతో అమరణ నిరాహారదీక్ష చేయాలని ప్రయత్నం చేస్తున్నారు ఆ పరిస్థితి రాకుండా, వారు చావకుండా వారిని బ్రతికించడానికి న్యాయం చేయాలని కోరుతున్నారు

(పిటిషన్‌ను గౌ ఉపసభాపతికి సమర్పించారు)

శ్రీ ఎన్ నరసింహారెడ్డి – ఈ రాష్ట్రంలో అన్–ఎయిడెడ్ లెక్చరర్లు పెట్టుకున్న పిటిషన్ ఇది 1 7 91కు పూర్వం వున్న కాలేజీలకు ఎయిడ్స్ ఇవ్వాలని కోరుతున్నారు 1 7 97 తరువాత వున్న కాలేజీలకు కొన్ని సమస్యలు వున్నాయి ఇవన్నీ పిటిషన్స్ కమిటీకి నివేదిస్తున్నారు

(పిటిషన్‌ను గౌ ఉపసభాపతికి సమర్పించారు)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – సి ఎస్ ఎస్ మూర్తిగారి పేరుమీద పాలిటెక్నిక్ కాలేజ్ వుంది ఇందులో పనిచేసే ఉద్యోగస్థులకు, లెక్చరర్లకు జీతాలు ఇవ్వలేక పోతున్నారు ఇది పెద్ద ఆవరణలో వున్న భవనం ఖమ్మంలో ఇంజనీరింగ్ కాలేజ్ లేదు కాబట్టి దీనిని ఇంజనీరింగ్ కాలేజ్‌కు ఇవ్వడానికి యాజమాన్యం ఒప్పుకుంది ఆ భవనాన్ని స్వాధీనం చేసుకోమంటోంది ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్‌వారు కూడా ప్రభుత్వం దానిని స్వాధీనం చేసుకుని గ్రాంట్–ఇన్–ఎయిడ్ ఇచ్చి పాలిటెక్నిక్ కాలేజీని ఇంజనీరింగ్ కాలేజీగా తెరవడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ పిటిషన్‌ను పంపిస్తున్నారు

(పిటిషన్‌ను గౌ ఉపసభాపతికి సమర్పించారు)

శ్రీ కె చిట్టినాయుడు – సం, విశాఖపట్నం జిల్లాలోని మా గిరిజన ప్రాంతంలో పనిచేస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పనిచేసే పెయిడ్ సెక్రటరీలకు గత 11 నెలలనుంచి ఏ రకమైన ఉపాధి లేదు, వారు తమ సమస్యలపై ఈ పిటిషన్‌ను పెట్టుకున్నారు

(పిటిషన్‌ను గౌ ఉపసభాపతికి సమర్పించారు)

శ్రీ పి కనకసుందరరావు(తాడేపల్లిగూడెం) – అధ్యక్షా, మాధవ వరం, బెజ్జంపాలెం, జగన్నాధపురం గ్రామాల రైతులు ఎర్రకాలువలో సాగుచేసుకునేవారు పొంగువారిగూడెం దగ్గర డ్యామ్ కట్టడంవల్ల కిందివారు రిపేరియన్ రైట్స్ కోల్పోయారు వారు కోర్టుకు వెళ్లారు అప్పటినుండి లింక్ ఛానెల్ త్రవ్వలేదు ఆ నీరు ఒదిలేటట్లు చూడాలి

(పిటిషన్‌ను గౌ ఉపసభాపతికి సమర్పించారు)

1999-2000 సం వకు వార్షిక ఆదాయవ్యయ పట్టిక(బడ్జెట్) గ్రాంట్లకొరకు అభ్యర్థన - పదకొండవ రోజు

అభ్యర్థన నెం XVIII - సాధారణ విద్య, క్రీడలు, కళలు మరియు సంస్కృతి
అభ్యర్థన నెం XIX సాంకేతిక విద్య

శ్రీమతి కె ప్రతిభా భారతి అధ్యక్ష మహాశయా, సాధారణ విద్య, క్రీడలు, సాంస్కృతిక శాఖలకు సంబంధించి 3,435 కోట్ల 39 లక్షల 44,000 రూ లకు మించని మొత్తాన్ని ప్రభుత్వానికి మంజూరు చేయవలసింది" అని డిమాండు XVIIIగల ఈ ఉమ్మడి డిమాండ్‌ను తమరి అనుమతితో సభలో ప్రతిపాదించుచున్నాను

Dr. P.V. Ratnaiah: Sir, with your permission, I beg to move.

"That the Government be granted a sum not exceeding Rs 106,83,71,000/- under Demand No. XIX - Technical Education "

Mr. Deputy Speaker: Demands Moved Cut Motions No. 717 to 834 are deemed to haved been moved.

Sir, I beg to move

To reduce the allotment of Rs. 34,35,44,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

రాష్ట్రంలోని 1200 మంది మ్యూజిక్ ఉపాధ్యాయుల సర్వీసులను క్రమబద్ధీకరించ కుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs 34,35,39,44,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయముల సంస్థ నియంత్రణలో నడుపబడుతున్న పాఠశాలల్లో కళాశాలల్లోని విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు ఉపకార వేతనాలు పెంచనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 34,35,39,44,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

సిఎస్‌సి 1998 కూఫ్ సెలెక్టెడ్ కేవర్స్‌కు సుప్రీంకోర్టు ఉత్తర్వులు-ప్రకారం నియామకాలు జరుపనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 34 35 39,44,000/- for General Education, Sports, Art and Culture by Re. 100/-

కృష్ణాజిల్లాలోని నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ సెంటర్లోని పనిచేస్తున్న సూపర్ వైజర్లకు మరియు ఇన్స్ట్రక్టర్స్‌కు గత 10 మాసాల నుంచి కోతాలు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదానికి నిరసనగా

To reduce the allotment of Rs. 34,35,39,44,000/- for General Education, Sports, Art and Culture by Re. 100/-

ఉస్మానియా యూనివర్సిటీ దినసరివేతన ఉద్యోగులకు సర్వీసులను రెగ్యులరైజ్ చేయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 34,35,39,44,000/- for General Education, Sports, Art and Culture by Re. 100/-

సింగరేణి యాజమాన్యం క్రింద పనిచేసున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉత్తర్వులను అమలు జరుపుటలో తీవ్రజాప్యం చేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 34,35,39,44,000/- for General Education, Sports, Art and Culture by 100/-

ఏజెన్సీ ఏరియాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బ్యాడ్ క్లైమేట్ అలవెన్సును గత మూడు సంవత్సరాల నుండి నిలిపివేసి, కనీసం ఇప్పడ్నైనా యివ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 34,35,39,44,000/- for General Education, Sports, Art and Culture by Re. 100/-

మున్సిపల్ స్కూలులో పని చేస్తున్న ఉపాధ్యాయుల సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తానన్నా ప్రభుత్వం ఇంతవరకు అమలు పర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 34,35,39,44,000/- for General Education, Sports, Art and Culture by Re. 100/-

మున్సిపల్ స్కూల్లులో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బడ్జెటు కంట్రోలు తొలగించమని ఉపాధ్యాయ సంఘాలు అనేక మార్లు ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ, వారి విన్నపాన్ని నిర్లక్ష్యం చేస్తున్నదానికి నిరసనగా

To reduce the allotment of Rs. 34,35,39,44,000/- for General Education, Sports, Art and Culture by Rs. 100/-

ఉపాధ్యాయ సంఘాలు ప్యారా టీచర్ల నియమకాన్ని వ్యతిరేకించినా, వారిని నియమించి, కనీసం వారికి జీతాలు కూడా యివ్వకుండా వున్న దానికి నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-.

రాష్ట్రంలోని 25,400 కేంద్రాలలో పనిచేస్తున్నా 27,000 మంది అనియత విద్యా బోధకులు - సూపర్వైజర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-.

రాష్ట్రంలోని అనియత విద్యాబోధకులు మరియు సూపర్వైజర్లకు గత 6 మాసాలనుండి వేతనం, కంటిన్జెన్సీ బకాయిలు చెల్లించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-.

7వ తరగతి మరియు ఇంటర్ పరీక్షలు మాదిరిగా 10వ తరగతిలో ఒక సబ్జెక్టులో తప్పినవారికి ఇన్స్టంట్ పరీక్షలు నిర్వహించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-.

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉర్దూ మీడియ కళాశాలల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-

మహబూబ్నగర్ జిల్లా, వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (బాలురు) లో ఎకనామిక్స్ పార్ట్టైమ్ లెక్చరర్గా పనిచేస్తున్న శ్రీ యం డి గులామ్ హుస్సేన్ సర్వీసు క్రమబద్ధీకరణకు కావలసిన అన్ని అర్హతలను కలిగివున్నప్పటికీ, వారి సర్వీసును క్రమబద్ధీకరించకుండా కాలయాపన చేస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-

శ్రీకాకుళం జిల్లా పాలకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బందిపై వేధింపు వర్యలకు పాల్పడు తున్న ప్రిన్సిపాల్ శ్రీ బుడిత సత్యంపై కఠిన వర్యలు గైకొనునందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-.

గత రెండున్నర సంవత్సరాలుగా కేవలం రోజుకు రూ.13/-ల వేతనంపై పనిచేస్తున్న 912 మంది స్పెషల్ కేటగిరీ సర్వీసులను క్రమబద్ధీకరించకుండా ప్రభుత్వం మొండి వైఖరి అవలంభిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-.

గిరిజన సంక్షేమశాఖ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సర్వీసులను క్రమబద్ధీకరించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs 100/-.

రాష్ట్రంలోని పాఠశాలలకు గత 6 సంవత్సరాలనుండి మధ్యాహ్నభోజనం, తెల్లకాగితాలు, కంటిజెన్సీ, ఉద్యోగుల జీతాలు యివ్వవలసిన గ్రాంటు విడుదల చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-

రాష్ట్రంలోని 700 పాఠశాలల్లో, అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో 5000 ఖాళీగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-.

రాష్ట్రంలోని పంచాయతీరాజ్ (40,000 మంది కేవర్ పోస్టులు) మున్సిపాలిటీ, ఎయిడెడ్ స్కూల్స్‌లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-.

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు గత సంవత్సరం బకాయిలు వేతనానికి చెల్లించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-.

ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 1998 జనవరి, ఫిబ్రవరి జీతాలు వేటివరకు చెల్లించ నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-

తేదీ 1 3 1985-86 మరియు 1990-91 సంవత్సరాల మధ్యలోప్రారంభించబడిన జూనియర్ మరియు డిగ్రీ అన్-ఎయిడెడ్ కళాశాలకు మరియు ఎయిడెడ్ కళాశాలలోని అన్-ఎయిడెడ్ సెక్షన్లకు గ్రాంటు-ఇన్-ఎయిడ్ యివ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-.

రాష్ట్రములోని ఎయిడెడ్ కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్స్ 5 సంవత్సరాల సర్వీసును/ 600 రోజులను పూర్తిచేసినప్పటికి, వీరి సర్వీసులను రెగ్యులర్మెడ్ చేయ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-.

సిద్ధార్థ మహిళా కళాశాల మరియు శారదకాలేజి ఎయిడెడ్ విజయవాడ నందు 1987 వ సంవత్సరం నుండి అన్ ఎయిడెడ్ సెక్షన్స్‌లలో పనిచేస్తున్న లెక్చరర్స్ సర్వీసులను రెగ్యులర్మెడ్ చేయనందుకు మరియు అన్ ఎయిడెడ్ సెక్షన్స్‌కు గ్రాంటు-ఇన్-ఎయిడ్‌కు అడ్మిట్ చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-.

రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న 5 వేల డ్రాయింగ్ మరియు క్రాఫ్ట్ టీచర్ పోస్టులను భర్తీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-.

ఫ్యారా టీచర్ల నియామకాలలో ఎస్-సి . ఎస్ టి మరియు బి సి-లకు రిజర్వేషన్ విధానం పాటింపబడనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-.

ఆవంచి గ్రామములో శ్మశానికి సంబంధించి రీడింగు రూము భవన నిర్మాణము కొరకు గ్రాంటు మంజూరు చేయమని కోరినను యింతవరకు ఎటువంటి చర్య తీసుకో నందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-.

యలమంచలి మండలము యిలపకుర్రు గ్రామపంచాయతీ నిర్మాణాలు పాడిన పేటలో ప్రాథమిక పాఠశాల నిర్మాణం చేయడానికి గ్రాంటు మంజూరు చేయమని కోరినను యింతవరకు ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs 100/-

యలమంచలి మండలము యిలపకుర్రు గ్రామపంచాయతీ అరుంధతిపేటలో పాఠశాల భవనము నిర్మాణం చేపట్టడానికి గ్రాంటు మంజూరు చేయమని వివిధ పర్యాయములు కోరినను యింతవరకు ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs 100/-

ఆచంట మండలము వల్లూరు గ్రామపంచాయతీ వల్లూరులో తోటలో ప్రాథమిక పాఠశాల భవనము లేక చాలా యిబ్బందులు పడుచున్నందున పాఠశాల భవనము నిర్మాణం చేయమని వివిధ పర్యాయములు కోరినను యింతవరకు ఏ చర్య తీసుకోనందుకు నిరసనగా

Sri N. Narasimha Reddy - Sir, I beg to move.

To reduce the allotment of Rs 34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-.

నల్లగొండ పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలకు శాశ్వత భవనములు లేక విద్య కొనసాగడం కష్టంగా వున్నందున రూ 1 20 కోట్లు అంచనాతో ప్రభుత్వ పాఠశాలల భవనముల నిర్మాణమునకు ప్రతిపాదన పంపినా నేటికి, మంజూరి చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-

నల్లగొండ పట్టణం డిపిఇపి క్రింద ప్రాథమిక పాఠశాలలు 10 మంజూరీ చేసినారు వాటికి భవనములు నిర్మించుటలో అలస్యం జరుచుచున్నదానికి నిరసనగా

To reduce the allotment of Rs 34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs 100/-.

నల్లగొండ పట్టణంలో డిపిఇపి క్రింద అదనంగా 14 పాఠశాలలు అవసరముండగా వాటిని మంజూరి చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs 100/-.

రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు పెన్షన్లద్వారా జీతములు ఇస్తామని ముఖ్యమంత్రిగారు శాసనసభలో ప్రకటించినా నేటికి అమలు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-

నల్లగొండజిల్లాలోని ప్రాథమిక పాఠశాలలకు, మాధ్యమిక పాఠశాలలకు మంచినీటి సౌకర్యం, టాయిలెట్స్‌కు నిధులు మంజూరి అయినా నేటికీ వర్యలు తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs 100/-

నల్లగొండ నియోజకవర్గంలో అనేక పాఠశాలలలో టీచర్లు కొరతవున్నది అవసరమైన టీచర్లను నియమించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs 100/-

నల్లగొండ జిల్లాలో ఖాళీగావున్న ఉర్దూ మీడియం టీచర్ పోస్టులు నియామకము చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-

రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలలు ఎయిడ్స్‌కొరకు దరఖాస్తు పెట్టుకున్నా ఎయిడ్స్ ఇవ్వకుండా ఉన్నదానికి నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-

రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలలకు గుర్తింపు ఇవ్వడంలో ఆలస్యం జరుగుచున్నది మరియు గుర్తింపును 5 సంవత్సరాలు బదులు 10 సంవత్సరాలుగా పెంచాలని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం కోరుచున్నదానిని అమలు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.34,35,39,44,000 for General Education, Sports, Art and Culture by Rs. 100/-

నల్లగొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు అదనపు గదులను నిర్మాణమునకు 15 లక్షలు మంజూరి చేసినారు కాని అబ్బి నిధులు ఇంఫ్రాస్ట్రక్చర్ బోర్డువారు విడుదల చేయనందుకు నిరసనగా

వేశాం కేవలం నాబార్డుద్వారా రు 690 కోట్ల రూపాయలతో 250 ప్రాజెక్టులు తీసుకున్నాం- ఈ జూన్ మాసాంతానికి ఆర్-ఐ-డి ఎఫ్ 1, 2 మరియు 3 పూర్తి చేస్తాం ఇంకా రు-390 కోట్ల నాబార్డు ప్రతిపాదనలున్నాయి వీటిద్వారా ఈ రాష్ట్రంలోని అన్ని చిన్నతరహా మధ్యతరహా ప్రాజెక్టులు ఏఒక్కటి మిగలకుండా పూర్తి చేసే బాధ్యతను ఈ ప్రభుత్వం చేపడుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను కేవలం ఇంటర్ స్టేట్ ఇబ్బంది ఉన్న జంబావతి ప్రాజెక్టు తప్ప తతిమ్మా మీడియం ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసే బాధ్యత తీసుకున్నాం- నిధులు సమకూర్చాం- పనులు జరుగుతున్నాయి ఈ ఒక్క సంవత్సరమే 8 ప్రాజెక్టులు సత్వరం పూర్తిచేసి నీరిచ్చాం ఉత్తరాంధ్రలోని అండ్ర కానీ వెంగళరాయసాగర్ కానీ అదిలాబాదు జిల్లాలోని వట్టివాగు కానీ, పాతనాల కానీ స్వర్ణ కానీ, చెలిమలవాగు కానీ ఈ ప్రాజెక్టులన్నింటినీ ఈ సంవత్సరమే పూర్తిచేస్తాం కడప జిల్లాలోని బుగ్గవంక, కర్నూలు జిల్లాలోని వరదరాజుస్వామి ప్రాజెక్టు ఇంకా మిగిలిపోయిన ప్రాజెక్టులను ఈ సంవత్సరమే పూర్తిచేస్తామని మనవిచేసుకుంటున్నాను

1-20 మ. ఈ రాష్ట్రంలో 1975-76లో ఎప్రాజెక్టులెతే ఫౌండేషన్స్ వేసి వదలేశారో వాటిలో సుమారు 42 ప్రాజెక్టులను రెండు సంత్సరాల్లో పూర్తి చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందే తప్ప మాటలు చెప్పే వాళ్లకు దక్కలేదని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. రాయలసీమ తెలంగాణా ఉత్తరాంధ్ర లో నిర్లక్ష్యం భీయుబడిన ప్రాజెక్టులకు ఎవ్వరూ ఏనాడు పట్టించుకోని ప్రాజెక్టులకు ఈనాడు ఎవ్వరూ ఉహించలేనటువంటి విధంగా వాటికోసం నాబార్డు నుంచి రూ 690 కోట్లు, ఎ.ఐ.డి.పి నుంచి రూ 662 కోట్లు ఎపి-111 క్రింద 1990 కోట్ల రూపాయలను తీసుకొచ్చాం ఈనిధులను కరువు పీడిత ప్రాంతాలలోని ఎస్ ఆర్ ఎస్-పి కు ఎస్ ఆర్ ఎస్ బి లకు కేటాయించాం, ఈరెండు ప్రాజెక్టులు ఒకటి రాయలసీమలో, రెండవది తెలంగాణాలో ఉంది మెట్టప్రాంతాల్లో ఎక్కడ మీడియం యిరిగేషన్ ప్రాజెక్టులు కావాలన్నా చిన్నతరహా ప్రాజెక్టులు కావాలన్నా మూడు సంవత్సరాల్లో పూర్తి చేసి నీళ్లు యిచ్చిన ఘనత ఈప్రభుత్వానికే ఉంది దీన్ని ఆంధ్రప్రదేశ్ రైతాంగం గుర్తించింది ఈప్రాజెక్టులన్నింటినీ సంతృప్తిగా వేసినప్పటికీ, వాటి వల్ల పూర్తి అవసరాలు శేరలేదు ఇంకా మనం ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులను, క్లియరెన్స్ యిచ్చిన ప్రాజెక్టులకు కూడా ఈప్రభుత్వ కాలంలో తీసుకొచ్చాం 1996లో ఆనాడు ఎపుడో పెద్దలందరూ ఫౌండేషన్ వేసి వదలేసిన ప్రాజెక్టులకు ముఖ్యంగా శ్రీరాంసాగర్ సెకండు స్టేజి, ఫ్లడ్‌ఫ్లో కెనాలు, భీమా లిఫ్ట్ యిరిగేషన్, పులిచింతల ప్రాజెక్టు, కృష్ణా డిల్టాలోని ప్రాజెక్టులు తడితర అయిదు ప్రాజెక్టులకు యున్నెబిడ్‌ఫ్లంట్ ప్రభుత్వ కాలంలో క్లియరెన్స్ తీసుకొచ్చాం వీటికి నిధులను సమకూర్చుకోవలసిన అవసరం ఉంది గతంలో ప్రారంబించిన ప్రాజెక్టులకు గత సంవత్సరం నాబార్డు నిధులను ట్రిఅప్ చేశాము ఆవిధంగా మనం ముందుకు

వెళతున్నాం క్లియరెన్స్ వచ్చిన ప్రాజెక్టులకు నిధులను సమకూర్చుకోవలసిన అవసరం ఉంది ఇన్వెస్టిగేషన్‌కోసం, ల్యాండ్ అక్విజిషన్ కోసం ప్రక్రియను మొదలు పెట్టాం, ల్యాండ్ అక్విజిషన్ జరుగుతోంది ఈ సంవత్సరం ఫండ్‌ఫ్లా కెనాల్‌గాని, శ్రీరాంసాగర్ సెకండ్ స్టేజీ భీమా ఎత్తిపోతల పథకంలో భాగమైన సంఘంబీండ రిజర్వాయర్ల పనులను మొదలుపెడతాం ఇవేగాకుండా ఈ సంవత్సరం యింకా కరువు పీడిత ప్రాంతాలన్నో ఉన్నటువంటి వేనుకబడిన జిల్లాల్నైన అదిలాబాదు మహబూబ్‌నగర్, శ్రీకాకుళం నెల్లూరు విజయనగరం జిల్లా, ఈ జిల్లాల్లో కొన్ని క్రొత్త ప్రాజెక్టులకు రూపకల్పన చేశాం అదిలాబాదులోని సుద్దవాగు, ఎర్రవాగు, సూరంపాలెం, నెట్టంపాడు, కల్వకుర్తి, తొటపల్లి, సోమశిల, తారకరామతీర్థసాగరం సోమశిల నుంచి నెల్లూరు, పిత్తూరు జిల్లా మెరకు ప్రాంతాలకు స్వర్ణముఖిపై లిఫ్ట్ కాల్వలకు యిన్వెస్టిగేషన్ ఆర్డర్ చేశాము, ఈ ఎనిమిది ప్రాజెక్టుల ప్రజల అభీష్టం మేరకు, ప్రజాప్రతినిధుల కోరికమేరకు వీటిని కన్సిడరేషన్‌లోకి తీసుకోవడం, వాటికి కావలసిన యిన్వెస్టిగేషన్ ప్రక్రియను పూర్తి చేస్తున్నామని ఈసభ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను ఇంకా ఈరాష్ట్రానికి ప్రధానమైన సమస్యలు కృష్ణా గోదావరి జలాలకు సంబంధించిన విషయం కృష్ణా నది మీద ఉన్న సమస్యలు మీకు తెలుసు దాన్ని గత 20 సంవత్సరాలుగా ఎవరూ పట్టించుకోకపోవడం వల్ల, అటు కేంద్రంలోగాని యిక్కడ పరిపాలన కొనసాగించిన వారు గాని పట్టించుకోలేదు అలమట్టి డ్యాం గురించి అఖరికి రాజకీయపరమైన ప్రయత్నాలు చేసి సుప్రీం కోర్టుకెక్కి దాన్ని నిరోధించాం ఈనాడు కర్ణాటక రాష్ట్రాన్ని గేట్లు ఎత్తును పెంచకుండా ఈకేసు తీరేదాకా ఆపిన ఘనత మాకే దక్కింది ఆరకంగా అలమట్టి డ్యాంను నిరోధించడమేగాకుండా కృష్ణా బేసిన్‌లో ఉన్నటువంటి ఎస్ ఆర్ బీ సి ఎస్ ఆర్ బీ సి ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి ఒకవైపు ఎస్ ఎల్ బీ సి క్లియర్ కాకపోయినా అది నల్గొండ జిల్లాకు అత్యంత ప్రధానమైనది, ఆవిషయం ఆ జిల్లా గౌరవసభ్యులకు తెలుసు రెడ్యానాయక్‌గారు చాలా పెద్దగా మాట్లాడారు నరసింహారెడ్డిగారు, చౌహాన్‌గారు మాట్లాడారు, మీరు ప్రాజెక్టును చూసి ఉండరు గాని, అక్కడ బ్రహ్మాండంగా పని జరుగుతోంది దానికి ఒకేసంవత్సరం రెండు వందల నుంచి మూడువందల కోట్ల నిధులు సమకూర్చుకోవలసిన బాధ్యత ఈప్రభుత్వానికి ఉందని మేము బాధ్యతాయుతంగా చెబుతున్నాం దీనికోసం ఎలక్ట్రిసిటీ బోర్డుకు రూ 66 కోట్లు యివ్వవలసి వుంది యిరిగేషన్ బాండ్స్‌ల డబ్బులోంచి రూ 69 కోట్లు యివ్వడానికి ఈ ప్రభుత్వం అంగీకరించింది మొన్ననే ఈమార్చికి కావలసిన నిధులే గాకుండా, ఎక్స్‌ట్రా నిధులు యివ్వడమేగాకుండా ఎట్టిపరిస్థితుల్లో రేపు వచ్చే సీజన్‌కల్లా లిఫ్ట్ యిరిగేషన్ ప్రారంభించడానికి ఎన్ని యిబ్బందులున్నప్పటికీ నిధులు కేటాయించి దాని మీద చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను ఈరకంగా అసాధ్యమైన ప్రాజెక్టులన్నింటినీ సుసాధ్యం చేసి ఆగిపోయిన ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి పూర్తి అయిన ప్రాజెక్టుల ద్వారా పూర్తి స్థాయిలో నీళ్లు అందించే కార్యక్రమం చేసి, నీటి సంఘాల ద్వారా పోయిన సంవత్సరం రూ 200 కోట్లు ఖర్చు చేశాం డ్రెయిన్లకు కేవలం రు 30,40 కోట్లు ఖర్చు చేశాం, దానివల్ల ఈ సంవత్సరం ఎన్ని వర్షాలు వచ్చినా ఎక్కడ

కూడా ముంపుకు గురికాకుండా రైతులు పంటను పండించుకోగలిగారు వీరి భూములకు కూడా నీళ్లు వెళ్లాయి ఆఖరికి రబీలో కూడా కృష్ణా డెల్టాల్లో, గోదావరి డెల్టాలో వర్షాకాలంలో ఎంత పంట పండించారో, అంటే పంట పండించే అవకాశం కేవలం ఈ నీటి సంఘాలద్వారా కలిగింది గతంలో ఈ బోర్డుల్ అయకట్టుకు నీళ్లు యిచ్చిన సందర్భాలు లేవు మొట్టమొదటిసారిగా 49 లక్షల ఎకరాలలో మీడియం మేజర్ యిరిగేషన్ క్రింద రెండవ పంటను పండించే అవకాశం ఈ నీటిసంఘాల ద్వారా లభ్యమయ్యిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను ఈ రాష్ట్రంలో ఉన్న మైనర్ డ్రెయిన్లను ఈ సంవత్సరాంతానికి పూర్తి చేయడానికి రూ 75కోట్లు యిచ్చాం నీరుడు 30 కోట్లు ఖర్చుపెట్టాం మిగతా డబ్బులను ఖర్చుచేసి డ్రెయిన్లను మరమ్మత్తులు చేయడానికి ఈ ప్రభుత్వం సంకల్పించిందని మనవి చేస్తున్నాను

గోదావరి జలాల మీద ప్రధానమైన చర్చ కొనసాగుతోంది గోదావరి జలాలను వాడుకోవడానికే శ్రీరాంసాగర్ సత్వర పూర్తి ఫ్లడ్‌ఫ్లోగాని ఎస్ ఆర్ ఎస్ పి ।। స్టేజ్‌గాను యిందులోని భాగాలే దీనివల్ల మనకు ఎక్కువ ఆయకట్టు యిరిగేషన్‌లోకి వచ్చే అవకాశం ఉంది గోదావరి బేసిన్‌లో ఉండే మధ్య చిన్నతరహా ప్రాజెక్టులకు ప్రాధాన్యతను యిచ్చాం అందుకే అదిలాబాదు నిజాంబాదు ఖమ్మం ప్రాంతాలలో నదీపరివాహకప్రాంతాలలో గోదావరి నీళ్లు సముద్రంపాలు కాకుండా మైనర్, మీడియం యిరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసినట్లయితే తెలంగాణాలోని ఆయా ప్రాంతాలకు ఉపయోగకరంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో మీడియం, మైనర్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత యివ్వడం జరిగింది నిధులను కూడా యివ్వడం జరిగింది పనులు జరుగుతున్నాయి గోదావరి జలాలపై ప్రతిపక్షాలతో మట్లాడాము వాళ్లు యిచ్చంపల్లి, పోలవరం ప్రాజెక్టులకు సంబంధించి సిర్దిష్టమైన అభిప్రాయాలు చెప్పారు ఇచ్చంపల్లి పోలవరం ప్రాజెక్టుల సాధనే గాకుండా తెలంగాణా ప్రాంతానికి అతిత్వరగా నీళ్లు యివ్వాలంటే లిఫ్ట్ యయిరిగేషన్ తప్ప వేరే మార్గాలు లేవని అన్ని పార్టీలవారు ముక్తకంఠంతో చెప్పడం జరిగింది అయితే ఇందులో ఎమిసెంట్ పర్సన్స్ యొక్క ఆలోచనలు కూడా తీసుకోవడం జరిగింది వాళ్లు కూడా ఒకరికి ఒకరు డిఫేర్ అయినా, గోదావరి నీళ్లు క్రిందకు ప్రవహిస్తాయి తెలంగాణా ప్రాంతం మొత్తం మెరకప్రాంతంలో ఉంది ఎన్ని రిజర్వాయర్లు ఎక్కడ కట్టినా తెలంగాణాకు నీరు వచ్చే అవకాశం లేదు కేవలం లిఫ్ట్ యిరిగేషన్ గురించే ఆలోచించండని గౌరవసభ్యులు అదేవిధంగా ప్రముఖ యింజనీర్లు చెప్పడం జరిగింది దినికోసం ఈ అసెంబ్లీ కాలంలోనే తప్పకుండా ప్రకటన చేయాలని, ఏ ఏ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణాకు నీళ్లు అందించడానికి అవకాశం ఉందో సబ్‌కమిటీ నివేదిక రాగానే తప్పకుండా దాన్ని సభ ముందు పెట్టి సభ ఆమోదం పొందుతామని కూడా తెలియచేసు కొంటున్నాను ఈ రాష్ట్రంలో గతంలో నిర్లక్ష్యం చేయబడిన ప్రాజెక్టులు, పూర్తికాని ప్రాజెక్టులను పూర్తి చేసుకుంటూ, క్లియరెన్స్ కావలసిన వాటికి క్లియరెన్స్ పొందుతూ,

క్రియేటివ్ ప్రాజెక్టులకు నిధులను సమకూర్చుకోవడం ఈ రకంగా పెద్ద ఎత్తున గత రెండు మూడు సంవత్సరాల నుంచి యిరిగేషన్ డిపార్ట్‌మెంట్‌ను పునరుద్ధరించడం, ఆ రకంగా కార్యక్రమాలు చేయడం, ఆంధ్ర రాష్ట్ర రైతాంగానికి వీలైనంతవరకు, శక్తి ఉన్నంతమేరకు నీళ్ళు యిచ్చామని మనవిచేసుకుంటున్నాను ఇక ప్రాజెక్టులకు తగిన

1 30 మ. నిధులను సమకూర్చుకోవడం జరుగుతోంది ఎక్స్‌టర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్టులలో కూడా ఇరిగేషన్‌కు పెద్దపీట వేసాం ఎ ఐ బి పి క్రింద రూ 562 కోట్లు, నాబార్డునుంచి రూ 660 కోట్లు ఓ ఇ సి ఎఫ్, నుంచి రూ 550 కోట్లు బాండ్స్‌ద్వారా రూ 307 కోట్లు, ఎ పి రీకన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టుద్వారా రూ 1298 కోట్లు కేవలం ఇరిగేషన్‌కు కేటాయించామని మీకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను అయితే ఈ నిధులు కూడా సరిపోవు ఇంకా నిధులను సమకూర్చుకోవలసిన అవసరం ఉంది ప్రాజెక్టులను పూర్తి చేసుకోవలసిన అవసరం ఉంది భవిష్యత్తులో కూడా ఏ ప్రాజెక్టులకు టెక్నికల్ ఫీజిబిలిటీ వుంటుందో అలాంటి ప్రాజెక్టుల కోసం కేంద్ర నిధులకోసం ప్రయత్నిస్తాం అలాగే చాండ్స్ రూపంలోగాని ఇతరత్రా వచ్చే సహాయాన్ని ఇతర వ్యవస్థలనుంచి వచ్చే సహాయాన్ని ఉపయోగించుకొని ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయడంతో పాటు కొత్త ప్రాజెక్టులకు కూడా రూపకల్పన చేసి తప్పకుండా గోదావరి జలాలను వాడుకొనేందుకు కూడా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను ఈ పద్దుల క్రింద కేటాయించబడిన గ్రాంట్‌ను ఈ సభ ఆమోదించాలని ఈ సందర్భంగా మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను థ్యాంక్యూ

శ్రీ జె సి దివాకరరెడ్డి (తాడిపత్రి) - అధ్యక్షా,

ఛైర్మన్ - మిగతా మంత్రులను కూడా సమాధానం చెప్పనివ్వండి

శ్రీ జె సి దివాకరరెడ్డి - ప్రతి మినిస్టర్ సమాధానం ఇవ్వగానే మమ్మల్ని అడగనివ్వండి ఎందుకంటే ఒకేసారి అందరూ సమాధానాలు చెప్పాలంటే వారు ఏకసంతా గ్రాహులు కారు ప్రతిసారీ ఈ విధంగా చెసి సమాధానాలు రాకుండా చేస్తున్నారు

శ్రీ పి అశోక్‌గజపతిరాజు - అధ్యక్షా, మనం ఒక పద్ధతి పెట్టుకొన్నాం మాకు నచ్చిందే చేయాలంటే ఇది న్యాయం కాదు మంత్రుల రిప్లయి అయిన తరువాత అడిగితే బాగుంటుంది

ఛైర్మన్ - దివాకరరెడ్డిగారూ, నలుగురు మినిస్టర్లు ఆన్సర్ చేసిన తరువాత మీరు అడిగితే వారు నోట్ చేసుకొని ఆన్సర్ చెపుతారు కదా?

శ్రీ జె సి దివాకరరెడ్డి -ఎక్కడ అధ్యక్షా ఇదీ చేతిభారతం మాదిరిగా చెపుతారు ఒక్కొక్క సబ్జక్ట్ చాలా పెద్దది

ఛైర్మన్ – అందరికీ ఆన్సర్స్ తప్పక వస్తాయి ఇప్పుడు పవర్ మినిస్టర్‌గారు చెపుతారు

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – అధ్యక్ష, మేజర్ ఇరిగేషన్ మినిస్టర్ సమాధానం చెప్పారు తరువాత మైనర్ ఇరిగేషన్ మినిస్టరుగారు సమాధానం చెప్పాలి ఆయన సమాధానం చెప్పిన తరువాత మమ్మల్ని మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారిని ప్రశ్నలు అడగనివ్వండి ఆయన గొప్ప పనులు చేసామని చెప్పారు

ఛైర్మన్ – వీరారెడ్డిగారూ, సమాధానం చెప్పండి

శ్రీ టి వీరారెడ్డి – అధ్యక్ష, గౌరవసభ్యులు చేసిన సూచనలు ఆచరణనీయమైన వాటిని గురించి పరిశీలిస్తాము సాగునీటి రంగంలో నీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటుచేసిన ఏకైక రాష్ట్రం మనది ఇప్పటివరకు సుమారు 7824 నీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటుచేసి 24 లక్షల ఎకరాలు సస్యశ్యామలం అయ్యేవిధంగా చేసాము వినియోగదారులకు చెరువులను కేటాయించి నిర్వహణ పనులకోసం ప్రభుత్వం రూ 27 855 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసి పరిస్థితిని మెరుగుపరచడం జరిగింది అట్లాగే రాష్ట్రంలో చిన్న నీటి వనరులకు సంబంధించి తెగిపోయిన కట్టలను బాగుచేయడానికి, గండ్లను పూడ్చడానికి రూ 55 కోట్ల 35 లక్షలు సమకూర్చడమైనది ఈ పనులలో కూడా నీటి వినియోగదారులు నిమగ్నమై ఉన్నారు దీనివల్ల ఖరీఫ్ సీజన్‌లో తిరిగి 5 లక్షల ఎకరాల ఆయకట్టు సాగులోకి తీసుకురాబడేందుకు వీలు అవుతుంది మన రాష్ట్రంలో ఏర్పాటుచేసిన సాగునీటి సంఘాల ప్రగతి దేశంలోని మిగతా రాష్ట్రాలకు మార్గదర్శకమైనది వారంతా మన మాదిరి చట్టాన్ని తీసుకువచ్చి వినియోగదారుల సంఘాలను ఏర్పాటుచేయాలని ఉవ్విళ్ళూరుతూ ఉన్నారు ఇప్పటికే చాలా రాష్ట్రాల మంత్రులు, ప్రజా ప్రతినిధులు మన రాష్ట్రాన్ని సందర్శించారు ఈ సంవత్సరం కూడా చెరువుల సత్వర పనులక్కై వినియోగదారుల సంఘాలకు రూ 49 కోట్లు ఇవ్వడం జరుగుతుంది దీనివల్ల 10 లక్షల ఎకరాలకు లబ్ధి కలుగుతుంది ఇక నాబార్డు, ఇతర ప్లాన్ పనులక్కై రూ 100కోట్లు కేటాయింపులు చేయడమైంది దీనివల్ల కొత్తగా సుమారు 40వేల ఎకరాలు సాగుబడిలోకి తేబడుతుంది ఈ రంగం బలోపేతం కానున్నది డిమాండ్ నెం 38 క్రింద అంటే చిన్నతరహా సాగునీటి పారుదల డిమాండ్ క్రింద రూ 230 32,05,000/-లు మంజూరు చేయాలని కోరుతున్నాను

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – అధ్యక్ష, మమ్మల్ని అడగనివ్వండి

ఛైర్మన్ – మిగతా మంత్రులు కూడా సమాధానం చెప్పిన తరువాత మీరు క్లారిఫికేషన్స్ అడగండి తప్పకుండా అందరికీ ఆన్సర్ వస్తుంది

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు – తుమ్మల నాగేశ్వరరావుగారి దగ్గర బలం ఎక్కువ ఉంది ఆయన జవాబు ఇవ్వగలుగుతారు మమ్మల్ని అడగనివ్వండి

శ్రీ కె రామచంద్రరాజు – అధ్యక్షా, విద్యుచ్ఛక్తి డిమాండ్‌మీద గౌరవ సభ్యులు గాదె వెంకటరెడ్డిగారు, వీతల్‌రెడ్డిగారు, నరసింహారెడ్డిగారు బద్దం బాల్‌రెడ్డిగారు, లక్ష్మీపార్వతిగారు, కేశవ్‌గారు, శీతంసెట్టి వెంకటేశ్వరరావుగారు, రాంభూపాల్‌రెడ్డిగారు, బుచ్చి మహేశ్వరరావుగారు, రామకృష్ణగారు, నాగార్జునరెడ్డిగారు, రెడ్యానాయక్‌గారు మాట్లాడడం జరిగింది ఈ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యుచ్ఛక్తి రంగంలో ఎంతో అభివృద్ధి సాధించడం జరిగింది అనాడు ఎన్ టి రామారావుగారు వచ్చిన తరువాత హార్స్‌పవర్‌కు 50 రూ ల చొప్పున విద్యుచ్ఛక్తిని అందించి తెలంగాణా, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలోని మెట్ట ప్రాంతాలలో కూడా భూములన్ని సస్యశ్యామలం చేయడం జరిగింది ఇక మన ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత గత రెండు సంవత్సరాలనుంచి రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా 9 గంటలు కరెంటు సప్లయి చేయడం జరుగుతోంది

శ్రీ జె సి దివాకరరెడ్డి – సర్ అబద్దం అధ్యక్షా ఇది ఎవరమూ ఒప్పుకోం

శ్రీ కె రామచంద్రరాజు – దివాకరరెడ్డిగారు ఎప్పుడూ పొలం వెళ్లరు ఎంత కరెంట్ వచ్చేదీ ఆయనకు తెలియదు గత సంవత్సరంలో 128 మిలియన్ యూనిట్లు విద్యుచ్ఛక్తిని సరఫరాచేస్తే ఈ సంవత్సరం అధికవర్షాల మూలంగా మెట్ట ప్రాంతాలలో భూగర్భ జలాలు పెరిగివస్తే ఈనాడు సుమారు 141 మిలియన్ యూనిట్లు కరెంట్ సప్లయి చేస్తున్నాం ఇంకా విద్యుచ్ఛక్తి అవసరమైతే తూర్పు రాష్ట్రాలనుంచి కూడా కొనుగోలు చేసి ఈ సంవత్సరం పంట నష్టపోకుండా రైతులను ఆదుకొనేందుకు కృషిచేస్తున్నాం ఈ సంవత్సరం రాష్ట్రంలో రైతులకు 50 వేల ఎగ్రికల్చరల్ కనెక్షన్స్ ఇస్తామని ప్రభుత్వం చెప్పడం జరిగింది దానికి అనుగుణంగా ఈ రోజు 26 వేల పంపుసెట్లకు కనెక్షన్లు ఇవ్వడం జరిగింది

(వప్పుట్లు)

అదేవిధంగా రెడ్యానాయక్‌గారు అసలు ఒక్క కనెక్షన్ కూడా ఇవ్వలేదు అన్నారు

శ్రీ డి ఎస్ రెడ్యానాయక్.– ఇవ్వలేదు

శ్రీ కె రామచంద్రరాజు – ఏ ఊర్లో ఏ రైతుకు కనెక్షన్లు ఇచ్చామో పేర్లతో సహా వివరాలు మీముందు పెడతాను

ఛైర్మన్ – రెడ్యానాయక్‌గారూ, సమాధానం పూర్తి అయిన తరువాత అడగండి దయచేసి కూర్చోండి డిస్టర్బ్ చేయవద్దు

1.40 మ | శ్రీ కె రామచంద్రరాజు – అధ్యక్షా నేను పేర్లతోసహా మీకు ఇస్తానని చెప్పాను తుఫాను రావడంవల్ల 50 వేల కనెక్షన్లు ఇవ్వడానికి జాప్యం జరిగింది ఈ నెలాఖరు వరకు ఇవ్వాలని కలెక్టరుకు ఆదేశాలు యివ్వడం జరిగింది కావలసిన మెటీరియల్ పంపుతున్నాను 50,300 కనెక్షన్లు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాను

రాష్ట్రి అవసరాలు తీర్చడానికి ఎఫెక్టివ్‌గా వారికి కరెంటు ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారు గత శాసనసభలో, పోయిన ఏడాది శాసనసభ సమావేశంలో విద్యుత్ సంస్కరణలు బిల్లును పాసుచేయడం జరిగింది తరువాత, దీనిని 'జంకో' ట్రాన్స్‌కో' గా చేయడం జరిగింది ఎఫెక్టివ్‌గా పని చేయడానికి ప్రపంచబ్యాంకు నుంచి 4,250 కోట్ల రుణాన్ని తీసుకు రావడం జరిగింది రెడ్యానాయక్‌గారు మాట్లాడుతూ, ఏమన్నారంటే, లక్షా 69 వేల పంపుసెట్లను రెగ్యులరైజ్ చేశారు కానీ వాటికి పోల్స్‌గాని, కండక్టర్స్‌గాని, ఏ మెటీరియల్ ఇవ్వలేదన్నారు లక్షా 69 వేల కనెక్షన్లకు సుమారు 600 కోట్ల ఖర్చు అవుతుంది దీని ట్రాన్సమిషన్, డిస్ట్రిబ్యూషన్ పెంచాలి రెండు సంవత్సరాలలో మెరుగుపరచడానికి సుమారు 600 కోట్ల ఖర్చుచేయడం జరుగుతుంది ఈ లక్షా 69వేల పంపుసెట్లువారు, కరెంటు తీసుకుంటున్నారు ఏవిధంగా ఇబ్బంది లేదు ఇంకా అవసరమైన మెటీరియల్ కూడా తొందరలో ఇస్తాము ప్రపంచబ్యాంకు లోన్ కూడా 900 కోట్ల రిలీజ్ చేయడం జరిగింది మొన్ననే, మార్చి 5వ తారీఖున శాంక్షన్ చేశారు దీనికి తొమ్మిది వందల కోట్ల రూపాయలు కూడా యీ సంవత్సరం డిస్ట్రిబ్యూషన్ మెరుగుపరచడానికి, ట్రాన్సమిషన్‌ను మెరుగుపరచడానికి దానిని ఖర్చు చేస్తున్నాను 200 కె వి సబ్‌స్టేషన్లు, 132 కె వి 33 కె వి సబ్‌స్టేషన్ల తయారుకు ఖర్చు చేస్తున్నాము తెలంగాణా, రాయలసీమలో, ఎక్కువ ఖర్చుచేసి, యీ ప్రాంతంలోని రైతులను ఆదుకోవడానికి యీ కార్యక్రమం చేపడుతున్నామని మనవి చేస్తున్నాను యీ సంవత్సరం 70 మె వా ఉత్పత్తి చేయడం జరిగింది ఇంకా 50 మె వా తొందరలో రావచ్చు రెండు సంవత్సరాలలో దేశంలో ఎక్కడా లేనివిధంగా 1739 మె వా యీ రాష్ట్రంలో ఉత్పత్తి చేసిన ఘనత ఆంధ్రప్రదేశ్‌కు దక్కుతుందని మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను వచ్చే సంవత్సరం కూడా సుమారు 1100 మె వా తీసుకురావాలని ప్లాను చేశాము చర్యలు తీసుకుంటున్నామని మనవి చేస్తున్నాను రాష్ట్రంలో, గతంలో ఎన్నడూ లేనివిధంగా, ప్రప్రథమంగా 400 కె వి లైను వేయడానికి జపాన్ సంస్థ నుంచి రుణం తీసుకున్నాము ఒ ఇ సి ఎఫ్ ,ఆర్ ఇ సి నుంచి తీసుకుని ఒక లైను వేయడానికి చర్యలు తీసుకున్నాము పనులు ప్రారంభించాము రాష్ట్రంలో శ్రీశైలం ప్రాజెక్టు మునిగినా కెటిపిఎస్ దెబ్బతిన్నా కూడా ఎక్కడ కూడా ఇంటరప్షన్ లేకుండా, కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఎక్కడ కూడా గృహావసరాలకు కట్ చేయలేదని మనవిచేస్తున్నాను మన రాష్ట్రంలో దేశంలో కంటే, విద్యుత్ కేంద్రాలు బాగా పనిచేస్తున్నాయి ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా యీ విద్యుత్ సంస్థను బాగుచేయడానికి సంస్కరణలు తీసుకురావడం జరిగింది దానికి అనుగుణంగానే ప్రపంచబ్యాంకు నుంచి ఇతర సంస్థల నుంచి రుణాలు తీసుకువచ్చి రాష్ట్రంలో బాగా కరెంటును అభివృద్ధి చేస్తున్నాము ఈనాడు, మహబూబ్‌నగర్, మెదక్, వరంగల్లు, నిజామాబాదు, నల్లగొండ, తెలంగాణా జిల్లాలలో ఎన్నడూ లేని విధంగా, 400కోట్ల ఖర్చుచేసి డిస్ట్రిబ్యూషన్, పవర్ ట్రాన్సమిషన్స్ పోయినా కూడా వెంటనే యిచ్చి పంటలను ఆదుకొంటున్నామని మనవిచేస్తున్నాను అయినా, రెడ్యానాయక్‌గారు ఒప్పుకోరు అసలు,మీరు ఏమీ చేయడం లేదంటారు అధ్యక్షా,

ఆయన మంచి సూచన చెప్పారు హరిజన, గిరిజన తండాలలో కరెంటు ఇవ్వలేదని చెప్పారు —మేము శాంక్షన్ చేశాము మార్చి తరువాత, హరిజన, గిరిజనుల ప్రాంతాలలో, బలహీన వర్గాలకు కూడా కరెంటు వస్తుందని మనవిచేస్తున్నాను వెల్ఫ్ గురించి చెప్పారు ఈనాడు 50 వేలలో 8 వేల హరిజనులకు యివ్వడం జరిగింది 4వేల గిరిజనులకు యిచ్చాము జీవనాధార క్రింద, వెల్ఫ్ త్రివ్వినవారందరికీ తప్పనిసరిగా మార్చి తరువాత రైతులను ఆదుకోవడానికి కరెంటు కనెక్షన్లు ఇస్తామని మనవి చేస్తున్నాను పెద్దలు, గాదె వెంకటరెడ్డిగారు ప్రస్తావిస్తూ ఎపిఎస్ఇబికి విపరీతమైన నష్టాలు వచ్చాయి దీనిని ఏ రకంగా రక్షించడానికి ఏ రకమైన చర్యలు తీసుకున్నారు? అవసరమైతే జుడిషియల్ ఎంక్వయిరీ వేసి, కమీషన్‌ను వేసి, చర్యలు తీసుకోవాలన్నారు రైతులకు సబ్సిడీ క్రింద 1500 కోట్ల రూపాయలు రాష్ట్రంలో ఇస్తున్నాము విద్యుత్ అవసరాలకు, పేదవారికి 50 నుంచి 100 యూనిట్లు ఖర్చు చేసేవారికి కూడా యీనాడు సబ్సిడీ యిస్తున్నాము అది మొత్తం 360-400 కోట్ల అవుతుంది క్లోటల్‌గా 2 వేల కోట్ల యీ రాష్ట్రంలో రైతులకు గాని, పేదవారికి గాని సబ్సిడీ యిస్తున్నామని మనవి చేస్తున్నాను అలాగే, శ్రీశైలం ప్రాజెక్టును ముంచారన్నారు ఎన్నడూ లేనివిధంగా ముంపు వస్తే ప్రకృతి వల్ల మునిగిపోతే, రెండు నెలల్లో ఎంక్వయిరీ రిపోర్టు వచ్చింది కూలంకషంగా పూర్తి రిపోర్టు యివ్వాలని కోరాము నిజంగా తప్పు చేస్తే చర్యలు తీసుకుంటామని తమకు మనవిచేస్తున్నాను కొత్తగూడెం పవర్‌సేషన్ కాలి పోయింది దాని గురించి కూడా అడిగారు దానిని కూడా ఐ ఎ ఎస్ అధికారిచేత ఎంక్వయిరీ చేయించడం జరుగుతున్నది ఆ రిపోర్టు వచ్చిన తరువాత అవసరమైన చర్యలు తీసుకుంటాము లక్షా 69వేల పంపు కనెక్షన్లలో 50 వేలు వసూలు చేశాము ఇంకా 30 కోట్ల రావలసి వుంది అయినా కూడా వారిని ఇబ్బంది పెట్టకుండా పనులు చేయడానికి ముందుకు వెళ్తున్నామని మనవిచేస్తున్నాను తరువాత, గాదె వెంకటరెడ్డిగారు, రెడ్యానాయక్‌గారు కాగ్ రిపోర్టు గురించి అడిగారు వారు అనుకున్న విధంగా మూడు రూపాయలు చెల్లిస్తున్నాము స్వెక్ట్రమ్ ప్రాజెక్టుకు మన కేంద్రప్రభుత్వం యీ పవర్ ఎగ్రిమెంటు కుదిర్చినప్పటికి కొన్ని మార్గదర్శక సూత్రాలు అమలుచేశారు మెటీరియల్ కాస్టు 2116 నుంచి 3200 కోట్లు పెరిగింది మొట్టమొదట ప్లాంటు ప్రారంభోత్సవం అయిన తరువాత, వేస్టు అవుతుందనే ఉద్దేశ్యంతో రేటు ఎక్కువ ఇచ్చారు పూర్తిగా వచ్చిన తరువాత మూడు మాసాల క్లెమ్ ఇస్తారు స్వెక్ట్రమ్ వీరు కూడా పోయిన స్వెకిల్‌కు రేటు ఫిక్సుచేయాలి కంబైన్డ్ స్వెకిల్ రెండువేల సంవత్సరం వచ్చిన తరువాత రేటు ఫిక్సు చేశాము 1 50 ఈ స్కీం వచ్చిన తరువాత పూయిల్ ఖర్చు కాదు కంబియన్డ్ స్వెకిల్ వచ్చిన మ తరువాత రేటు తగ్గించామని అన్నారు ప్రాజెక్టు పెట్టినప్పుడు మూడు మాసాలు వారికి ఇబ్బంది ఉంటుందని ఆ రేటు ఇవ్వడం జరిగింది పి ఎల్ ఎఫ్ పూర్తిగా కేటాయించలేదని మనవిచేస్తున్నాను మనకు ఎప్పుడయితే ఈ స్కీం తక్కువ రేటుకు పడుతుందో అప్పటినుండి స్వెక్ట్రంవారు రు 2 17 పైసలు చెల్లిస్తున్నారు మూడు రూపాయలు చెల్లించడం లేదు లక్ష్మీపార్వతిగారు చెప్పారు ఏదో ఒక కంపెనీకి ట్రాన్స్‌ఫార్మర్లు ఆర్డరు ఇస్తున్నామని అది వారి బాగుకోసమే చేస్తున్నామని అన్నారు

గౌరవసభ్యులు జనార్ధనరెడ్డిగారు కూడా ఈ విషయాన్ని ప్రస్తావించినపుడు చెప్పడం జరిగింది ఎవరి సమయంలో ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్లు సప్లయి చేశారు అనేది చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది ఆ కంపెనీ బాగుకోసం ఆ రకంగా చేయడంలేదు అందులో ఫ్యాక్ట్స్ ఉన్నాయి బోర్డుకు నష్టం వస్తున్నదని చెప్పారు బోర్డు సుమారు రెండు వేల కోట్ల రూపాయల సబ్సిడీ ఇవ్వడం జరిగింది రైతులకు, బలహీనవర్గాలకు, పేద వర్గాలకు ఇస్తున్నాము అది నష్టం క్రిందకు రాదు రైతుల అవసరాలకు సరిపడా ఏ పరిస్థితి వచ్చినా, ఎటువంటి ఇబ్బంది లేకుండా కరెంటు సప్లయి చేయడానికి సుమారు రెండు వేల కోట్ల రూపాయలు తెలంగాణా కోస్తా, రాయలసీమ ప్రాంతాలకు అవుతున్నది ఎన్ని అనాధర్నెజ్డ్ కనెక్షన్లు వున్నా పంటలను కాపాడడానికి రైతును ఇబ్బంది పెట్టవద్దనే, వాటిని తరువాత రెగ్యులర్నెజ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేస్తున్నాము సింగిల్ ఫేజు ట్రాన్స్‌ఫార్మర్లు ఎక్కడికక్కడ కాలిపోతున్నాయని అన్నారు అదే కావాలని రైతులు ముందుకు వస్తున్నారు త్రీ ఫేజ్ కాకుండా సింగిల్ ఫేజ్ ఎఫెక్టివ్‌గా వుందని వారు ముందుకు వస్తున్నారు రైతులకు కూడా ట్రాన్స్‌ఫార్మర్లు ఎప్పటికప్పుడు సప్లయి చేస్తున్నాము ఓవ్నెటీ ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చారు వాటికి కావలసిన మెటీరియల్ ఇవ్వలేదని అన్నారు ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఫిక్స్ చేయడానికి 1 లక్ష 48 వేల నుంచి 1 లక్ష 50 వేలు అవుతుంది రైతుకు సబ్సిడీ ఇస్తున్నాము ఒక రైతుకు కనెక్షన్ ఇవ్వాలంటే ముప్పయివేలు అవుతుంది తరువాత రైతుకు కరెంటుకు 10వేల నుండి 15వేల వరకు ప్రతి కనెక్షన్ మీద కరెంటు కాలుతుంది అని మనవి చేస్తున్నాను ఇవన్నీ బోర్డ భరించవలసి వస్తుంది అందువలన దీనికి లాస్ వస్తున్నది మెట్ట ప్రాంతాల గురించి చెప్పాలంటే మహబూబ్‌నగర్ జిల్లా ఉంది మట్టా కృష్ణవేణి తిరుగుతూ వుంటుంది త్యాగడానికి మంచినీరు ఉండదు ఈ ప్రభుత్వం అసమర్థ ప్రభుత్వం ఏమి చేస్తున్నది అన్నారు 40 సంవత్సరాలు పరిపాలించిన వారు మహబూబ్‌నగర్‌కు ఏమి చేశారో చెప్పమనండి డెల్టా ఏరియాలలో రైతులకు కరంటు సప్లయి చేసి ఆదుకొంటున్నాము మెట్ట ప్రాంతాలలో కాలువలు లేనిచోట, ఒక చిన్న మక్కనీరు దొరకని చోట భూగర్భ జలాలను వెలికితెచ్చి తెలుగుదేశం ప్రభుత్వం ఖరీఫ్‌లో 70 లక్షల ఎకరాలను సాగు చేయిస్తున్నది.మన తుమ్మల నాగేశ్వరరావుగారు ప్రాజెక్టు కట్టి ఎకరానికి నీరు ఇవ్వాలంటే నలభై నుంచి 50 వేలు అవుతుంది రబీలో 45 లక్షల ఎకరాలు ప్రస్తుతం సాగు చేస్తున్నారని మనవిచేస్తున్నాను అన్ని విషయాలు మాట్లాడారు గానీ ఫిల్‌ఫరేజ్ గురించి ఎవరూ ప్రస్తావించలేదు ఇది జరగకుండా అందరూ సహకరించాలి దీనివలన డబ్బుకట్టే కన్జ్యూమర్‌కు గానీ, రైతులకు గానీ చాలా ఇబ్బంది కలుగుతున్నది అందుచేత దీనిపై ఖచ్చితంగా ఇప్పటికే చాలా చర్యలు తీసుకొన్నాము సంవత్సరానికి 15 20 వేల కేసులు పట్టుకొని సుమారు 40, 50 కోట్లు వసూలు చేస్తున్నాము దీనిని అరికట్టాలంటే అందరూ సహకరించవలసి ఉంటుందని తమద్వారా సభ్యులకు మనవిచేస్తున్నాను భవిష్యత్తులో రైతులకు 15, 16 గంటలు కట్‌లేకుండా కరెంటు ఇవ్వాలన్నా ఇండస్ట్రియలిస్ట్‌లకు గానీ, డొమెస్టిక్‌గా గానే కరెంటు ఇవ్వాలంటే ఇంకా 8 వేల ఎంవీ ఉత్పత్తి చేసుకోవాలి అది కావాలంటే ట్రాన్స్‌ఫార్మర్స్ డిస్ట్రిబ్యూషన్‌కు

రు 50 వేల కోట్లు అవుతుంది అది మన ప్రభుత్వం ప్రస్తుతం చేసే పరిస్థితిలో లేదు ప్పెవేట్పెజేషన్ చేసినప్పుడు ఎవరయితే ముందుకు వస్తున్నారో వారికి ల్పెసెన్సులు ఇవ్వడం జరుగుతున్నది తప్ప ముడుపులు తీసుకొనో మరొకటి తీసుకొనో కాదు కరెంటు ఎంత ముఖ్యమయినదో అందరికీ తెలుసు ఆక్సిజెన్ కంటే కరెంటు చాలా ముఖ్యం మన ముఖ్యమంత్రిగారు ఎంతో కష్టపడి విద్యుత్ను తీసుకొని వచ్చి పరిశ్రమలు అన్ని రంగాలకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో సంస్కరణలు తెచ్చి లోన్లు తెచ్చి చేస్తున్నారు తప్ప గత రెండు సంవత్సరాలలో ఈ ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత ఎంత అభివృద్ధి చెందింది తెలుసుకోవాలని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ అందరి సహకారంతో ఇంకా ఎఫెక్టివ్గా రాష్ట్రంలో కరంటు సప్లయి చేసి అదుకొంటామనవి మనవిచేస్తున్నాను

*శ్రీ కె ఇ ప్రభాకర్ - మానవ మనుగడకు పర్యావరణం ఎంతో అవసరమయింది ఈ పర్యావరణం గురించి చాలా కొద్దిమంది సభ్యులు మాట్లాడడం జరిగింది దీనిపై బుచ్చి మహేశ్వరరావు, ఎన్ నరసింహారెడ్డి కె రామకృష్ణ రెడ్యానాయక్గార్లు మాట్లాడారు అందరూ కూడా చెట్లు పెంచాలనే సూచన ఇవ్వడం జరిగింది ఈ పర్యావరణను పరిరక్షించడానికి రాష్ట్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానమండలి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ విజ్ఞాన కేంద్రం, కాలుష్య నియంత్రణ మండలి పరిసరాల పరిరక్షణ పరిశోధన శిక్షణ సంస్థ అనే 4 రకాల సంస్థలద్వారా కాలుష్యాన్ని నివారించే చర్యలు తీసుకొంటుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను ఈ రోజు దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ రాష్ట్రప్రభుత్వం ఉమ్మడి పదార్థాలను శుద్ధిచేసే ఫ్యాక్టరీని మన రాష్ట్రప్రభుత్వం నెలకొల్పుతుందని తెలియజేస్తున్నాను· ఈ విధంగా యు ఎస్ ఏ స్వీడన్ ప్రభుత్వ విధానాలను ఆధారం చేసుకొని మూడు ఉమ్మడి వ్యర్థపదార్థాలు శుద్ధిచేసే ప్లాంట్లను రంగారెడ్డిజిల్లా మెదక్లలోని జీడిమెట్ల బొల్లారం, పటాన్చెరువు ప్రాంతాలలో నెలకొల్పడం జరిగిందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను ఈ ప్రాజెక్టు క్రింద రాష్ట్రప్రభుత్వం 25 శాతం, కేంద్రప్రభుత్వం 25 శాతం భరించగా ఆయా ప్లాంట్ల యజమానులు 50 శాతం ఇందులో డబ్బు ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది ఇది కాకుండా డిఎస్డిఎఫ్ ప్రాజెక్టుద్వారా ఇతర దేశాల సహాయం పొందుతూ ప్రమాదకరమయిన వ్యర్థ పదార్థాల ప్లాంటును ఏర్పాటు చేస్తున్నాము ఇది కాకుండా రంగారెడ్డి జిల్లాలోని దిండిగల్, పరిసర ప్రాంతాలలో ఈ ప్రాజెక్టుద్వారా సుమారు 40 పరిశ్రమల అవసరాలను గుర్తించి వ్యర్థపదార్థాలను శుద్ధి చేయడానికి తగు ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను

2-00 ము: అనేక రకాలుగా పర్యావరణను రక్షించవలసిన అవసరం ఉంది అదే విధంగా పొల్యూషన్ బయో మెడికల్ వ్యర్థ పదార్థాల వల్ల అవుతోందని దీనిని ఏ విధంగా నియంత్రించాలి అన్న కార్యక్రమానికి వస్తే ఈ ఇండస్ట్రీస్ ఏ విధంగా చేయాలి అని ఒకసారి మననం చేసుకుంటే కనుక ఇప్పటికే మన రాష్ట్రం మొత్తంమీద

*Asteric mark indicates conformation of speech by the Hon'ble Minister

1998-99 సంవత్సరానికిగాను 35 పరిశ్రమలను మూసివేయడం జరిగింది అదేవిధంగా 119 పరిశ్రమలకు కాలుష్య నివారణ సూచనలు చేయడం అయిందని తమరిద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను అంతేకాకుండా 5 జోనల్ ఆఫీసులను కొత్తగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని గౌరవసభ్యులకు తెలియజేసుకుంటున్నాను విశాఖపట్నం, విజయవాడ, కర్నూలు, హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల్లో జోనల్ ఆఫీసులను తెరవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను కట్‌మోషన్స్ విషయంలోకి వస్తే ఒకే ఒక సభ్యుడు కట్‌మోషన్ ఇచ్చారు కె సుబ్బరాజుగారు విజయవాడ నగరంలోని గాంధి హిల్స్ ప్రాంతంలో సైన్స్ మ్యూజియం, భవానిపురం వద్ద ఒక సైన్స్ సెంటర్‌ను స్థాపించాలని ప్రతిపాదన చేయడం జరిగింది కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఆ స్థలాన్ని కేటాయించడంలో జాప్యం జరిగింది అయితే ప్రస్తుతం గాంధీ ఫౌండేషన్ వారు ఇప్పుడున్న మ్యూజియాన్ని పునర్నిర్మించడానికి కార్యక్రమం చేపట్టారు అదేవిధంగా భవానిపురం వద్ద ప్రతిపాదించిన సైన్స్ సెంటర్‌ని స్థాపించడానికి తగు చర్యలు తీసుకోబడుతున్నాయి అదేవిధంగా పరిశ్రమలవల్ల చెరువులు నాశనం అవుతున్నాయని వాటిని ఏ విధంగా బాగుచేయాలనే ఆలోచన వచ్చినప్పుడు దాదాపు రాష్ట్రం మొత్తంమీద 15 చెరువులను పరిశ్రమల కాలుష్యం నుంచి రక్షించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది మొదటి దిశగా అందులో 6 చెరువులు పరిశీలించబడుతున్నాయి అందులో 4 చెరువులు నూర్ మహ్మద్ కుంట కబేదాన్ చెరువు, భూజీపల్లి ఆసానికుంట కృష్ణారెడ్డిపేట చెరువులతో నీటిని శుద్ధిచేసే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపట్టిందని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను ఈ రోజు క్లీన్ అండ్ గ్రీన్ హైదరాబాద్ వల్లనే ఈ కాలుష్య నివారణ కొంత అరికట్టగలిగామని చెప్పడానికి ఎటువంటి సందేహం లేదు అంతేకాకుండా మొట్టమొదటిగా మన మెట్రోపాలిటన్ నగరాలకు సంబంధించి మన దేశంలోనే దాదాపు ఎయిర్ పొల్యూషన్ విషయంలో నెంబర్ 1 స్థానంగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్‌వారు నియంత్రించిన నిబంధనల మేరకు మన నగరమే మొదటిదిగా ఉంది దానివల్లనే బిజినెస్ స్కూల్ రావడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేసుకుంటున్నాను దయచేసి వారిచ్చిన కట్‌మోషన్‌ను విత్‌డ్రా చేసుకుని దయతో ఈ డిమాండ్ రు 7 కోట్ల 56 లక్షల 51 వేలకు ఆమోదించవలసిందిగా నేను కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ జె సి దివాకరరెడ్డి - అధ్యక్షా, మీ ద్వారా మేజర్ ఇరిగేషన్ మంత్రిగారిని వివరణ కోరుతున్నాను బచావత్ అవార్డ్ 2000 ఎ డి కి అయిపోతుంది దానిని రెవ్యూ చేసేటప్పుడు మరిన్ని మిగులు జలాలను తీసుకురావడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? కేవలం ఒక సంవత్సరం మాత్రం ఉంది అలాగే 1996-97, 1997-98 1998-99 సంవత్సరాలలో హంద్రీ, నీవా కు, గాలేరు నగరికి ఎలాట్‌మెంట్ ఎంత చేశారు? వీటిలో ఎంత ఖర్చుపెట్టారు? హంద్రీ నీవా ఒరిజినల్‌గా ఎంత కెపాసిటీతో ప్లాన్ చేశారు? ఇవ్వాళ ఏ రకంగా ఎంత వాటర్ ఇస్తున్నారు? ఆనాడు త్రాగునీరు, సాగునీరు అన్నారు ఇవ్వాళ ఏమంటున్నారు? దానిని తెలియజేయవలసిన అవసరం కూడ ఉందని మనవిచేస్తున్నాను.

అలాగే నీటిసంఘాల గురించి కూడ మంత్రిగారు చాలా గొప్పగా చెబుతున్నారు దీనిలో మాకు కావలసిన వివరణ ఏమంటే నీటిసంఘాల అధ్యక్షులు డిపార్ట్‌మెంట్ వారికి ఫలానా వర్క్ మేము చేయదలచుకున్నామని చెబుతూవే 40 శాతం ఇస్తున్నారా? పని మొదలుపెడితే 40 శాతం ఇస్తామని చెబుతున్నారా? అంటే ఎస్టిమేషన్‌లో 80 శాతం అధికారుల పర్యవేక్షణ లేకుండా కేవలం అధికారులు ఉత్తరం వ్రాస్తానే వెంటనే ఇస్తున్న మాట వాస్తవమేనా? ఎస్టిమేట్స్ కాని, లెక్క వేసేప్పుడు వర్క్‌ను ఎంత వాల్యూ చేస్తున్నారన్న దానిని తరువాత మాస్టారని తెలుస్తున్నది 80 శాతం డ్రా చేసి అంతటితో పని వదిలిపెట్టేస్తున్న మాట కూడ వాస్తవమేనా? కంప్లయింట్స్ వస్తున్న విషయం వాస్తవమా?

శ్రీ జక్కా వెంకయ్య – అధ్యక్షా. ఇరిగేషన్ శాఖామాత్యులు గారికి మీ ద్వారా విన్నవించుకుంటున్నాను వెలిగొండ రిజర్వాయర్‌లో భాగం సీతారాంపురం రిజర్వాయర్‌కు నోటిఫికేషన్ ఇవ్వమని చాలాకాలం నుంచి అడుగుతున్నాము గౌరవ ముఖ్యమంత్రిగారిని అడిగాము వారు ఆమోదించారు సీతారాంపురం రిజర్వాయర్ వెలుగొండ ప్రాజెక్ట్‌లో భాగంగా చేరుస్తూ నోటిఫికేషన్ ఎప్పుడిస్తున్నారు? నా నియోజకవర్గంలో డి ఎన్ ఛానల్‌లో రు 60 లక్షలకు జన్మభూమి కార్యక్రమంలో పూడిక తీయడం జరిగింది ఆ డీప్ కట్‌లోకూడా లైనింగ్ కావాలని కోరాము వాటిని శాంక్షన్ చేయమని మీద్వారా కోరుతున్నాను పాజిటివ్‌గా మంత్రిగారు రెస్పాండ్ అయ్యి రెండు పనులు చేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ వంకా సత్యనారాయణ(పెనుగొండ) – అధ్యక్షా. మంత్రి నాగేశ్వరరావుగారు రిప్లయ్ చెబుతూ బడ్జెట్‌లో కాని లేక గతంలో కాని ఎల్ ఎన్ డి పేట దగ్గర కొవ్వాడ కెనాల్‌కి ప్రాజెక్టు రిజర్వాయర్ కట్టాలని గత 30, 40 సంవత్సరాలుగా డిమాండ్ ఉంది కాంగ్రెస్‌పార్టీ ముఖ్యమంత్రిగారు అప్పుడు శంఖుస్థాపన చేశారు కాని ఆ రాయి మాత్రం అలాగే ఉంది ఎన్ టి రామారావుగారు వచ్చిన తరువాత ఆ ప్రాజెక్టు కడతామని ప్రామిస్‌చేశారు మీరు వచ్చిన తరువాత కూడ ఆ ప్రాజెక్టు విషయంలో బహిరంగ సభలో ఏలూరులో ముఖ్యమంత్రిగారే డెఫినెట్‌గా ఎల్ ఎన్ డి పేట దగ్గర కొవ్వాడ-కెనాల్ రిజర్వాయర్ కడతామని చెప్పారు కాని బడ్జెట్‌లో రిజర్వాయరు ఎగిరిపోయింది రిజర్వాయర్ బదులు కెనాల్ తవ్వకం అది రేపు డిస్కషన్‌లో వస్తుంది కాబట్టి దాని జోలికిపోవడం లేదు ఏమయినప్పటికీ అక్కడ క్లైబల్ ఏరియాలో పదివేల ఎకరాల భూమి సాగులోకి వచ్చే అవకాశం ఉంది ఈరిజర్వాయర్‌కట్టకపోవడంవల్ల వచ్చే ప్రమాదం ఎక్కువ

పోలవరం కొవ్వూరు నియోజకవర్గాలే కాకుండా తణుకు, పెనుగొండ నియోజక వర్గం, అత్తిలి, నర్సాపురం, భీమవరం, పాలకొల్లు 8 నియోజకవర్గాలలో ఉన్న మొత్తం ల్యాండ్ అంతా కూడ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఆ ప్రాజెక్టు కట్టకపోవడంవల్ల సారవంతమైన భూమి మునిగిపోయి ప్రజలు అష్టకష్టాలు పాలవుతున్నారు ఆ ప్రాజెక్టుకు ఈనాడు బడ్జెట్‌లో కేటాయింపు లేదు- కాని ప్రామిస్‌లు

ఉన్నాయి అందుచేత ఇప్పుడైనా దీనికి అదనంగా బడ్జెటులో ఇస్తారా? ఎల్ ఎన్ డి దగ్గర ప్రాజెక్టు కట్టడంకోసం మేరు ప్రయత్నం చేస్తే చాలా ల్యాండ్ సాగవుతుందని మనవిచేస్తున్నాను ఉన్న డెల్టా ఏరియాలోనైనా ప్రధాన ఏరియా అంతా ప్రతి రెండు, మూడు సంవత్సరాలకు మునిగిపోతోంది- దీనివల్ల కోట్లాది రూపాయలు నష్టం వస్తున్నది పంట కోల్పోతున్నారు- ఎపెన్సియల్ ప్రాజెక్టుగా దీనిని ట్రీట్‌చేసి బడ్జెటు ఎలాట్‌మెంట్ ఇస్తారా? లేదా? వాగ్దానాలున్నాయి అక్కడ రాయి మీనహాయిస్తే ఏ చర్యా తీసుకోవడం లేదు జడ్-పి-లో తీర్మానం చేశారు అన్ని పార్టీలు తీర్మానం చేశాయి అందరూ ఆమోదిస్తున్నారు అయినప్పటికీ దీనికి దిక్కూ మొక్కూ లేకుండా పోయింది ఎల్-ఎన్ డి పేట దగ్గర కొవ్వాడ కెనాల్‌కు మీరు రిజర్వాయర్ కడతారా, లేదా? ఆ ప్రాజెక్టు టేకప్ చేస్తారా, లేదా?

2 10 మ- | శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, మేము చెప్పిన దానిలో మంత్రిగారి నుంచి ఏ సమాధానం రాలేదు- పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేస్తామని అన్నారు మేము మంత్రిగారినే పదే, పదే అడుగుతున్నాము- ఇవాళ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తికావాలన్నా లేకపోతే 2000 ఎ డి లో మనం ప్రాజెక్టులు పూర్తి చేసుకోకపోతే బచావత్ అవార్డుకు అన్యాయం చేసిన వాళ్ళం అవుతాము అయితే గోదావరి జలాలను సద్వినియోగపరచుకోడానికి ఇచ్చంపల్లి కానీ, ఎల్లంపల్లి కానీ, దొమ్మలగూడెం కానీ, పోలవరం ప్రాజెక్టును కానే పూర్తిచేయడానికి గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్‌వద్ద అథారిటీ నిర్మాణం చేయమన్నాము ఇది చేస్తారా, లేదా? అదే విధంగా కృష్ణా బేసిన్‌లో ఎక్కడయితే అప్‌ల్యాండ్స్ వున్నాయో అక్కడ కూడా అథారిటీ నిర్మాణం చేయమన్నాము కృష్ణా, గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ అథారిటీ కృష్ణాబేసిన్ అథారిటీ వేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందా? ఈ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయడానికి, అదేవిధంగా వెలిగొండ ప్రాజెక్టుకు గత సంవత్సరం రు 25 కోట్లు ఇచ్చారు ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు- మొన్న అక్కడ అమరణనిరాహార దీక్ష చేస్తే ఆ జిల్లా మంత్రివర్యులు వెళ్లి రు 137 కోట్లు ఇచ్చారు- కి ఒ తెచ్చామని చెప్పారు మరి ఈ బడ్జెట్‌లో చూపించలేదు- అది నిజమా, కాదా? మూడవది అంతర్ రాష్ట్ర వివాదం లేకుండా లోయర్ పెనగంగ శాంక్షన్ అయిపోయింది అది ఎప్పుడు ప్రారంభిస్తుంది దానికి ఎంత కేటాయించారు? అదేరకంగా మాజీ భారత ప్రధానమంత్రి పి వి నరసింహా రావుగారు వరద కాలువల విషయంలో శంఖుస్థాపన చేశారు- ప్రభుత్వం ఇప్పటికయినా ఆ పనిని ప్రారంభించడానికి ఏమయినా బడ్జెట్ కేటాయించిందా? అదేవిధంగా పాలమూర్ జిల్లా అయిన మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టు పని నిధానంగా జరుగుతున్నది భీమా ప్రాజెక్టును గత 50 సంవత్సరాల నుంచి ప్రారంభించలేక పోయాము ఆ భీమా ప్రాజెక్టును ప్రారంభించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? బడ్జెట్ ఎంత కేటాయించారు? మేము పదే పదే చెబుతున్నాము- మరి ప్రభుత్వ దృష్టికి వచ్చిందా, లేదా? అదిలాబాద్ జిల్లాలోని తమ్మి మండలంలో అర్లి–టి గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద ప్రాజెక్టు పూర్తి అయిపోయింది 500 ఎకరాలు- పండించుకోడానికి పైప్ లైనులు వేయడానికి అక్కడున్న కాలువలు త్రవ్వుతున్నారు ఎలక్ట్రిసిటీ పనులు

అయిపోయినవి అది 12 సంవత్సరాల మంచే నిరుపయోగంగా ఉన్నది- దానిని వెంటనే బేకప్ చేయడానికి, ఆ నీరు అందించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి – అధ్యక్షా, నీటిపారుదల శాఖ మంత్రిగారు వాల విషయాలు చెప్పారు- కాని అస్సెంబ్లీలో నాకు ప్రత్యక్షంగా కనిపిస్తున్నది ఒకటే . మాత్రం క్లియర్ చేస్తాను అది ఉత్తర ఆంధ్రలో లింక్ ఛానల్‌కు సంబంధించిన ప్రభుత్వం నిధులు కేటాయించడం, దానిని యుద్ధప్రాతిపదిక మీద పూర్తి చేస్తున్నారు- అందుకు అభినందనలు- వంశధార రెండవ దశ సి-డబ్ల్యు సి-లో ప్లానెట్‌లో ఉన్నది- దానిని ప్రభుత్వం ఎప్పుడు మంజూరు చేయిస్తుంది? ఎందుకంటే దాని క్రింద 1 లక్ష 20వేల ఎకరాలు సాగుబడిలోకి వస్తుంది కాని ఎంత త్వరగా మనం అనుమతి తీసుకుంటే అంత త్వరగా ఉత్తర ఆంధ్రను బాగు చేయడానికి అవకాశం వుంటుంది అదేవిధంగా తెల్లేరు కెనాల్ క్రింద 1 లక్ష 45 వేల ఎకరాలు సాగుబడిలోకి వస్తుంది కానీ అక్కడ ఎడమ కాలువకు సంబంధించి కూడా ప్రభుత్వం త్వరగా చేయాలి- వంశధార ఎప్పుడు పూర్తి అవుతుంది? గోరుకల్లు రిజర్వాయర్‌కు మొన్నటి రు 2 కోట్లు శాంక్షన్ చేశారని రైతులు సమాచ్యవారు చెప్పారు మరి ఆ రు 2 కోట్లు దేనికి సరిపోతుందో వాకయితే అర్థం కాలేదు దానికి ఎక్కువ శాతం నిధులు కేటాయించవలసిన అవసరం ఉన్నది రిజర్వాయర్ కంటే కూడా ముందు తెలుగుగంగ ప్రాజెక్ట్ నీటిని వెలుతులోకి తరలిస్తే అక్కడ రాయలసీమ ఏరియా ముఖ్యంగా కర్నూల్ జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు సంబంధించి దాదాపు మూడు లక్షల ఎకరాలు సాగుబడిలోకి తీసుకురావడానికి, నష్టాలలో వున్న రైతులకు ఒక పరిష్కార మార్గం చూపించడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దానిమీద ప్రభుత్వం ఏమయినా నిర్ణయం చేస్తుందా? నారాయణవలస ఎత్తిపోతల పథకం కూడా పోయినసారి వారికి వివరాలు ఇచ్చాను 12 ఎత్తిపోతల పథకాలకు ఎన్ టి-రామారావుగారి హయాంలో శంఖుస్థాపన చేయడం జరిగింది కానీ ఒకే ఒకటి పూర్తి చేయడం జరిగింది మిగిలిన 11 ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం చేస్తుందా? గోదావరి జలాల విషయంలో టెక్నికల్ ప్రాబ్లం వల్ల కష్టం అవుతుందని మొన్న మీటింగ్‌లో చెప్పడం జరిగింది అయితే కొన్ని సూచనలు కూడా అన్ని పార్టీలవారు యివ్వడం జరిగింది మా పార్టీ తరపునుంచి కూడా నేను ఒక్కటే చెప్తాను ఈ పోవంపాడు రిజర్వాయర్‌లో వుండే పూడిక తీయించగలిగితే ఆ వాటర్ ఎక్కువగా ఇంకా అదనంగా ఒక 10 టి ఎం సి ల వాటర్ వాడుకోడానికి అవకాశం వస్తుంది కానీ ఆ పథకాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందా, లేదా?

శ్రీ డి వానుమంతరావు(లక్కిడ్డివేట)– అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలో శ్రీరాంసాగర్ రెండవ దశ క్రింద మందికినే రెండవ పయనం అని చెప్పారు దానికి శంఖుస్థాపన నందమూరి తారకరామారావుగారు ముఖ్యమంత్రిగా తమ్మిడిపు చేయడం జరిగింది దీని విషయంలో ఈ ప్రభుత్వం ఏమయినా ఆలోచిస్తుందా? అదేవిధంగా ఈ గోదావరి నదీ జలాల విషయంలో ఎల్లంపల్లి ఆనకట్టను పూర్తిచేయుటకు ప్రభుత్వం ఏమయినా చర్యలు తీసుకుందా? రెండవది ఆదిలాబాద్ జిల్లా మరియు కరీంనగర్ జిల్లాను కలుపుతూ ఆర్ అండ్ బి వాళ్ళు బాదమకుర్తి దగ్గర ఒక బ్రిడ్జి ఉన్నది- దానిని

ట్రిడ్జ్ కం బ్యారేజ్‌గా చేస్తే బాగుంటుంది కడెం క్రింద వున్న గ్యాప్ ఆయకట్టును పూర్తిచేస్తే అన్ని హంగులు మనకు తక్కువ ఖర్చుతో చేసుకోగలుగుతాము అని ఇంజనీర్లు చెబుతున్నారు దాని విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తే బాగుంటుందని మనవిచేస్తూ కడెం మెయిన్ కెనాల్ లైనింగ్ విషయంలో ఇదివరకు ప్రభుత్వానికి విన్నపం చేయడం జరిగింది ఆ కడెం మెయిన్ కెనాల్ పని ఈ సంవత్సరం చేపడతారా?

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి) - అధ్యక్షా గౌరవ మంత్రిగారు వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికోసం ప్రత్యేకంగా కొన్ని ప్రాజెక్టులు చేపడతామని తెలియజేయడం జరిగింది మహబూబ్‌నగర్ వెనుకబడిన జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలు అయిన కొల్లాపూర్, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి ప్రాంతాలతోబాటుగా కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నల్గొండజిల్లాలో దేవరకొండ ప్రాంతానికి నీటిపారుదల సౌకర్యం కలిగే అవకాశం ఉన్నది గత 4, 5 సంవత్సరాలుగా తెలుగుదేశ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ చేపడతానని కల్వకుర్తిలో జరిగిన బహిరంగ సమావేశంలో తెలియజేయడం జరిగింది గౌరవ మంత్రిగారిని నేను అడుగుతున్నాను కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఈ బడ్జెట్‌లో రు 15 కోట్లు కేటాయించడం జరిగింది సర్వే కూడా నత్తనడక నడుస్తున్నది చాలామంది ఏమనుకుంటున్నారంటే రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇవాళ రూ 15 కోట్లు కేటాయించారనే అనుమానాలు వస్తున్నాయి కాబట్టి ఆ అనుమానాన్ని నివృత్తి చేయడం కోసం గౌరవ మంత్రిగారు నిధులు పెంచి వెంటనే కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు శంఖుస్థాపన సాగునీటి, త్రాగునీటి సౌకర్యం కల్పించడానికి ప్రయత్నం చేయాలని, ఆ విధంగా చేస్తారా అని వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాము

శ్రీ కె రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం) - అధ్యక్షా, ఎస్ ఆర్-బి-సి-లో గోరుకల్లు రిజర్వాయర్ లేకపోతే మనం కొన్నివేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన ఈ ఎస్ ఆర్ బి-సి- కెనాల్ వేస్ట్ అవుతుంది అందువలన ఆ గోరుకల్లు రిజర్వాయర్‌కు బి ఎస్ ఐ రిపోర్టు తెప్పించడానికి ప్రయత్నం చేయండి మొన్న రు 2 కోట్లు ఇస్తామని చెప్పారు దానిని రిలీజ్ చేయండి ఎస్ ఆర్ బి-సి కెనాల్ క్రింద వున్న రైతుల భూములమ తీసుకోవడం జరిగింది దగ్గర, దగ్గర ఆరు సంవత్సరాల నుంచీ రైతులకు నష్టపరిహారం కూడా యివ్వడంలేదు అదేవిధంగా ఎస్-ఆర్-బి సి- ఆయకట్టు రోడ్డులో కూడా రైతుల భూములు తీసుకోవడం జరిగింది నష్టపరిహారం ఇప్పించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము మెనార్ ఇరిగేషన్ స్కీమ్స్, అదేవిధంగా చెక్‌డ్యాంలు త్వరగా

2 20 మ- పూర్తి చేయండి వోల్టబ్యాంక్స్, కెనాల్స్, ఫీల్డ్ ఛానల్స్ యింప్రూవ్ చేయవలసిన అవసరం రిపెయిరు చేయవలసిన అవసరం ఉంది- రిపెయిర్స్ చేయవలసిందిగా కోరుతున్నాను

శ్రీ కె- రామకృష్ణ:- అధ్యక్ష, ఈ రోజు మన రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కావాలంటే కొన్నివేల కోట్ల రూపాయలు అవసరం ఈ ప్రాజెక్టులు

పూర్తిచేయడం చాలా కష్టం అధ్యక్ష పెన్న అహోబిలానికి సంబంధించి యిప్పటికి రు 230 క్రోట్లు ఖర్చయింది మరొక రు 25 కోట్లు ఖర్చు చేస్తే మొత్తం కెనాల్స్ కంప్లీట్ కావడానికి అవకాశం ఉంటుంది ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? అనంతపురం టౌన్‌కు, ఇతర గ్రామాలకు గ్రావిటేషన్ పద్ధతిలో త్రాగునీరు యిచ్చే విధానం పూర్తి చేయాలి ఎప్పటిలోగా పూర్తిచేసి వాటర్ వదులుతారు? వందే సేవా ప్రాజెక్టులు యన్ టి రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా ప్రకటన చేశారు ఆ రోజు 40 టి యం సి కి అంగీకరించి, ప్రకటించినారు దాన్ని కుదించడానికి ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తోంది అందువల్ల క్లారిఫై చేయాలి తుంగభద్ర డ్యాంలో పూడిక వల్ల తగినంత నీటిని వినియోగించుకోలేకపోతున్నాము పెచ్ ఎల్ సి ద్వారా తక్కువ వాటర్ వస్తోంది ఫ్లడ్ ఫ్లో కెనాల్ ఏర్పాటు చేయడానికి కర్నాటక, ఆంధ్ర ప్రభుత్వం ముందుకు వస్తే బళ్ళారి, అనంతపురం జిల్లాలను ఆదుకోవడానికి వీలవుతుంది మంత్రిగారు సమాధానం చెప్పాలి

శ్రీమతి ఇ సీతారామమ్మ – అధ్యక్ష, నీటి వినియోగదారుల సంఘాల ద్వారా మన రాష్ట్రంలో డ్రైనేజ్, ఇరిగేషన్ కాల్వలు, త్రవ్వడంవల్ల ప్రజానీకానికి చాలా ఉపయోగపడ్డాయి కానీ త్రవ్వినటువంటి ఇరిగేషన్ ఛానల్స్ వల్ల రైతాంగం కొంత యిబ్బంది కూడా పడుతోంది అక్కడ కల్వర్ట్స్ లేవు ఫుట్ బ్రిడ్జెస్ లేవు రైతులు కాల్వలు త్రవ్వారే తప్ప స్లూయిస్‌లు, కల్వర్ట్స్, ఫుట్ బ్రిడ్జెస్ లేక రైతాంగం యిబ్బంది పడుతున్నారు ప్రభుత్వం అనేకచోట్ల బ్రిడ్జిలు కల్వర్ట్స్ కడుతోంది డ్యామ్స్ కూడా కడుతున్నారు రైతులకు ఫుట్ బ్రిడ్జెస్, స్లూయిస్‌లు లేకపోవడంవల్ల యిరిగేషన్ వాటర్, డ్రైనేజ్ వాటర్ ఒకే డ్రెయిన్‌మీద పోతున్నాయి డ్రైనేజ్ సమస్య తీర ప్రాంతంలో ఎక్కువగా ఉంది స్లూయిస్ కావాలని తమద్వారా కోరుతున్నాను

శ్రీ రావి శోభనాద్రి చౌదరి(గుడివాడ) – అధ్యక్ష, నాకు సమాధానం రాలేదు పులివింతల ప్రాజెక్టు ఎప్పుడు మొదలుపెడతారు? ఎప్పటికి పూర్తి అవుతుంది? నీరు వృధాగా సముద్రంపాలవుతోంది నిన్న, ఈ రోజు కూడా నాకు సమాధానం రాలేదు దయచేసి సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను

శ్రీ కె ఆర్ సురేష్‌రెడ్డి – అధ్యక్ష, ఇది ఎన్విరాన్‌మెంట్ మంత్రిగారికి సంబంధించింది సుప్రీంకోర్టు ఒక తీర్పు యిచ్చింది న్యూ ఢిల్లీలో 15 సంవత్సరాలకు మించి వున్న పాత వెహికల్స్‌ను రోడ్ వర్థినెస్ క్రింద తొలివేయాలనేది ఆ తీర్పు· పొల్యూషన్ కంట్రోల్ బోర్డువారు కొన్ని కండిషన్స్ పెట్టారు ఈ రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలలో కూడా న్యూఢిల్లీ తరహాలో నిబంధనలు విధించే ఆలోచన ఏదయినా వుందా?

పవర్ మినిష్టర్‌గారికి సంబంధించి అడుగుతున్నాను మొన్ననే సి ఎ జి తన రిపోర్టులో పవర్ పర్‌ఫేజ్ ఎగ్రిమెంట్ పైన కొన్ని స్ట్రిక్చర్స్ పాస్ చేసింది దాన్ని బేస్‌గా చేసుకొని పవర్ పర్‌ఫేజ్ ఎగ్రిమెంట్ క్యాన్సిల్ చేస్తారా?

ఇరిగేషన్‌కు సంబంధించి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవ దశకు కేవలం రు 20 కోట్లు కేటాయించారు నల్గొండలో చంద్రబాబునాయుడుగారు, అదిలాబాద్‌లో యన్ టి రామారావుగారు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవ దశకు రెండుసార్లు శంఖుస్థాపన కార్యక్రమాలు జరిపారు రు 20 కోట్లతో ఆ కార్యక్రమం పూర్తి కాదు కాబట్టి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండవ దశకోసం ఎక్స్‌టర్నల్ ఏజన్సీలో లింకప్ చేసి చేస్తారా? తుంగతుర్తి ప్రాంతంలో ఆందోళన కూడా జరిగింది దానిపైన ఏమయినా చర్యలు తీసుకుంటారా? ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు సంబంధించి కేటాయింపులు జరిగాయి కాని ఫండింగ్, ఏజన్సీలో లింకప్ కాలేదు అందువల్ల లింకప్ చేసే విషయం ఆలోచిస్తారా? ఈ రోజు జంబనగరాలకు సింగూరు జలాలను తరలిస్తున్నారు కాబట్టి నిజాంసాగర్ ప్రాజెక్టు క్రింద వున్న ఆయకట్టు దెబ్బతింటోంది అందువల్ల దీనికి ఆల్టర్‌నేటివ్‌గా గుత్పా ఎత్తిపోతల పధకం టేకప్ చేస్తారా?

శ్రీ బి జీవన్‌రెడ్డి - అధ్యక్షా, ఇది పవర్ మినిస్టర్‌గారికి సంబంధించింది విద్యుచ్ఛక్తి దురుపయోగానికి సంబంధించింది విద్యుత్తుకు సంబంధించి నాన్ టెలిస్కోపిక్ విధానం వుంటే దాన్ని టెలిస్కోపిక్ విధానంగా చేయడంవల్ల వినియోగదారుల పైన అధికభారం పడుతోంది ప్రభుత్వం పరిశీలించి మరలా నాన్‌టెలిస్కోపిక్ విధానానికి మార్చాలని కోరుతున్నాను నాన్‌టెలిస్కోపిక్ విధానానికి మార్చే ప్రయత్నం చేస్తామని ప్రకటన చేశారు కానీ అటువంటి చర్యలేవీ చేపట్టలేదు పెంటనే నాన్‌టెలిస్కోపిక్ విధానాన్ని అమలులోకి తెచ్చి వినియోగదారుల బాధలు తగ్గించడానికి చర్యలు చేపడతారా?

బి సి యస్ సి కార్పొరేషన్స్ ద్వారా దళితులను, బలహీనవర్గాలకు ఆదుకోవడానికి ప్రభుత్వం సహకరిస్తూ బావులను త్రవ్వినిస్తోంది కరెంట్ మోటర్స్ కూడా యిస్తోంది కానీ విద్యుచ్ఛక్తి కనెక్షన్ యివ్వకపోవడంవల్ల అవి నిరుపయోగం అవుతున్నాయి కనీసం దళితులకు, బలహీనవర్గాలకు విధిగా బావి త్రవ్వి మోటర్ యివ్వగానే విద్యుచ్ఛక్తి కనెక్షన్ యివ్వడానికి చర్యలు తీసుకుంటారా?

మేజర్ ఇరిగేషన్ శాఖామాత్యులకు సంబంధించిన విషయం అడుగుతున్నాను వరద నీటి కాల్వకు సంబంధించి 1997-98 సంవత్సరంలో రు 20 కోట్లు కేటాయించారు 1998-99 సంవత్సరంలో రు 20 కోట్లు కేటాయించారు 1999-2000 సంవత్సరంలో కూడా 20 కోట్ల రూపాయలే కేటాయించారు పైన కూడ ఖర్చు చేయలేదు ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే భూసేకరణను లోక్ అదాలత్‌ద్వారా చేపట్టండి లోక్ అదాలత్ ద్వారా చేపడితేనే మీరు ప్రాజెక్టును అమలుచేయగలుగుతారు అంతే తప్ప కేవలం అమలుచేస్తామని కాలయాపన చేస్తే సరిపోదు అధ్యక్షా, తమకు తెలియంది కాదు తెలంగాణా పెనుకబడిన ప్రాంతం ఆ ప్రాంతం సశ్యశ్యామలం కావడానికి కావలసిన సాగునీటి సౌకర్యం కల్పించడానికి గోదావరి నదీజలాలు వున్నాయి గోదావరి నదీ జలాల విషయంలో గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్లక్ష్యంతో కాలయాపన చేయడం జరిగింది ఎన్నికలు సమీపిస్తున్నాయి కనుక మీరు సబ్‌కమిటీ వేశారు

సబ్ కమిటీ ఏమీ రిపోర్టు యిచ్చినప్పటికీ ప్రాజెక్టు అమలుచేయాలంటే బడ్జెట్ కేటాయింపులు చేయాలి కదా బడ్జెట్ కేటాయింపులు చేయకుండా వుంటే సభకమిటీ మాత్రం ఏమీ చేస్తుంది? ఈ ప్రభుత్వానికి తెలంగాణా ప్రాంతానికి ప్రాజెక్టులను అమలు చేయడం కోసం చిత్తశుద్ధి కావాలి అధ్యక్షా- గోదావరి నదీ జలాల వినియోగం విషయంలో శాసనసభలో ప్రత్యేక చర్చ పెట్టండి మాకు ఎస్యూరెన్సు యివ్వండి వెనుకబడిన తెలంగాణా విషయంలో సభ్యులు ఆందోళన వ్యక్తం చేయడం మాత్రమే కాకుండా ప్రజానీకం కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఎన్నికలు నవంబర్ లేదా డిసెంబర్ నెలలో వస్తున్నాయి మీరు ఇప్పుడు సబ్ కమిటీ వేశారు ఏవిధంగా అమలుచేస్తారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు - అధ్యక్షా, దివాకరరెడ్డిగారు కృష్ణా వాటర్స్ విషయంలో తమయొక్క సందేహం, ఆదుర్దా వెలిబుచ్చారు రెండు వేల సంవత్సరం నాటికి ప్రభుత్వం ఏమి జాగ్రత్తలు తీసుకున్నది అని వారు అడిగారు అనాడు ప్రపోజ్ చేసి, క్లియరెన్సు వచ్చినటువంటి ప్రాజెక్టులను పూర్తిచేయడం ద్వారా పూర్తిగా నీరు వాడుకోవడం ద్వారా, రిమెయినింగ్ వాటర్స్ విషయంలో తలపెట్టిన ప్రాజెక్టులు

శ్రీ జె సి దివాకరరెడ్డి - అధ్యక్షా, అధ్యక్షా,

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు - రిమెయినింగ్ వాటర్స్ విషయంలో తలపెట్టిన ప్రాజెక్టులు, యస్ యల్ బిసి, యస్ ఆర్ బి సి కి సంబంధించి నిధులు సమకూర్చి చేయడం జరుగుతుంది నాగార్జునసాగర్ కట్ట 36 ఏళ్లు అయింది ఇంకా 2 లక్షల 2 30 ఎకరాలకు నీరు పెట్టాలి దివాకర్‌రెడ్డిగారు దయచేసి కూర్చోండి ప్రాజెక్టులు మ మొదలుపెట్టడం ద్వారా మన హక్కుల్ని సాధించుకోవడం కోసం, వదిలివేయబడినటువంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం ఏదయితే రిమేయినింగ్ వాటర్స్ మీద ఏవయితే మొదలుపెట్టామో, వాటి హక్కుల్ని సాధించుకోవడం కోసం పనులు మొదలుపెట్టాం పెండ్ ఎస్ ఎస్ ఎస్ ఏదో కుదించాం అని అంటున్నారు కుదించడం జరగలేదు దానిని ఏక్ ఇట్ ఈక్‌గా 40 టి ఎం సి ల నీటిని తీసుకోవడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది మన హక్కుల్ని మనం సాధించుకోవాలి కాబట్టి ముందుగా ఫస్ట్ ఫేజ్‌లో 5 5 టి ఎం సి ల నీటికి క్లియరెన్స్ ఇచ్చాం ఆ రకంగా దానికి భవిష్యత్‌లో వాడుకోవడానికి ఉపయోగపడుతుందే తప్ప, దానిని రాజకీయం చేయడానికి కాదు అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను

దివాకర్‌రెడ్డిగారూ, వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ గురించి అనుమానం వ్యక్తం చేశారు 10.292 మందిలో ఎక్కడైనా ఒకరిద్దరు మనలోకి వాళ్లు తప్పు చేస్తే చేసి ఉండవచ్చును కాని, 200 కోట్ల రూ వీలువ చేసి ఆంధ్రరాష్ట్ర రైతాంగం ఆనందపడేటట్లు పనులు చేశారు వారిని అనుమానించడం భావ్యం కాదు ఏక్కడైనా తప్పులు జరిగినట్లయితే మా దృష్టికి తీసుకొని రండి, తప్పకుండా యాక్షన్ తీసుకొంటామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను

జక్కా వెంకయ్యగారు వెలిగొండ గురించి బాధ వెలిబుచ్చారు వెలిగొండ, ప్రకాశం నెల్లూరు జిల్లాల్లోని కరువు పీడిత ప్రాంతాలకు నీటి సౌకర్యం కొరకు ఉద్దేశించబడింది రాయలసీమ తెలంగాణ ప్రాంతాల్లోని కరువు పీడిత ప్రాంతాల కంటె బాగా కరువు పీడిత ప్రాంతం ఒక్కడ ఉంది అందులో అంతర్భాగమైన గొట్టివడియ, సుంకేశులకు అడ్జస్టిమెంట్ క్రియేటివ్ క్లియరెన్స్ ఇచ్చాం ఈ సంవత్సరమే టెండర్స్ కాల్ఫర్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం డి ఎం ఛానల్‌కు లైనింగ్ గురించి అడిగారు నేను కూడ ఆ కెనాల్ మూశాను చాల డిఫికట్ వెళ్ళింది కాబట్టి దానికి లైనింగ్ కన్నా, టెన్నెల్ ప్రపోజ్ చేస్తే బాగుంటుందని చెప్పాం అవసరమయితే దానిని టేకప్ చేయడానికి తప్పకుండా చర్యలు తీసుకొంటాం

బద్దం బాల్‌రెడ్డిగారూ జాతీయ స్థాయిలోని ప్రశ్నలన్నీ అడిగారు ప్రాణహిత, పెనుగంగ దిండి ప్రాజెక్టుల గురించి చెప్పారు గోదావరి జలాల మీద మీ అమూల్యమైన సలహాలు తీసుకొన్నాం దాని మీద మీ సహకారం తీసుకోవాలనుకొంటున్నాం రేపో, మాపో సట్-కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత సభ ఆమోదం పొందిన తరువాత, కేంద్రం నుండి కావలసిన సహాయం తీసుకోవడంలో దయచేసి మీరు కూడ సహకరించి, తెలంగాణ ప్రాంతాన్ని ఆదుకోవడానికి మీ వంతు కృషి చేయమని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను ప్రాణహిత సమస్య గురించి డిస్కస్ చేశాం మహారాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడాం అయితే రిహాబిలిటేషన్‌కు సంబంధించి వారు ఏమన్నారంటే మన రాష్ట్రంలో వారికి భూములు ఇచ్చి అక్కడ ఉన్నటువంటి ప్రజలను మద దగ్గర రిహాబిలిటేడ్ చేయమని అడిగారు అది సాధ్యం కాదు ఇప్పుడు ఉన్నటువంటి ఆర్ అండ్ ఆర్ పాలసీ ప్రకారం డబ్బులు పే చేయడం జరుగుతుంది కాని భూములు ఇచ్చే అవకాశం లేదు దానిని కూడ మేము డిస్కస్ చేయడం జరుగుతున్నది అయితే ఆ ప్రాజెక్టుకు ఈ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన ఏ మాత్రం అడ్డంకులు లేవని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను

వంకా సత్యనారాయణ కొవ్వాడ రిజర్వాయర్ గురించి అడిగారు ఆ ప్రాంతం అంతా గిరిజన ప్రాంతం ఒక్కడ రిజర్వాయరు కడితే, ఇప్పుడు ఏదయితే ఫ్లడ్స్ వచ్చి, పంటలు నాశనం అవుతున్నాయో, దానిని రక్షించడమే కాకుండా, గిరిజన ప్రాంతంలో కూడ ఈ ప్రాజెక్టు అవసరం ఉందని ప్రభుత్వ దృష్టికి వచ్చింది, ఆ రకంగా దీనిని డిబేట్ ఇన్‌వెస్టిగేషన్ కొరకు ఆర్డర్ వేశాం సి డబ్యూ సి కి పంపించాం కేంద్రప్రభుత్వ అనుమతి లభించడానికి తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకోవడం జరిగింది అయితే ఇందులో అటవీ భూమి కూడ ముంపుకు గురవుతుంది దానికి గాను ఆల్టర్‌నేటివ్ ల్యాండ్స్ రికగ్నైజ్ చేశాం ఫారెస్టు డిపార్టుమెంట్‌తో నెగోషియన్స్ చేస్తున్నాం దానికి కూడ ఇబ్బంది లేదు దీనికి సెంట్రల్ క్లియరెన్స్ తీసుకోవడం, అదే రకంగా డిబేట్ ఇన్‌వెస్టిగేషన్ చేసి, ఫస్ట్ ఫేజ్ క్లియరెన్స్ ఇవ్వడం కోసం ప్రభుత్వం ఆమోదం

తెలిపిందని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను వారాన్ని కు పంపిన్న కొత్త ప్రాజెక్టు కాబట్టి దానికి ఫారెస్టు క్లియరెన్స్ ఇవ్వ తప్పు లోన్ రాదు- కాబట్టి దీనికి నిధులను డ్రా-అప్ చేసుకొని కొన్నాడ కాలువకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి తీసుకోవలసిన అవసరం ఉంది దానికి వర్యలు తీసుకొంటున్నామని కూడా మనవి చేస్తున్నాను- అదే విధంగా లక్ష్మిపార్వతిగారు లింక్ ఛానల్ యొక్క పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని అభివందించారు- సంతోషం ఆమెకు కూడ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను- అదే విధంగా వంశధార– సెకండ్ స్టేజ్ గురించి చెప్పారు- ఒరిస్సా రాష్ట్రంలో నెగోషియేస్స్‌లో ఉన్నాం అది కూడ త్వరలోనే మన్ను మనలయిన్నాయి లింక్ కెనాల్ ద్వారా 20 వేల ఎకరాలకు నీరు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వారాన్ని ఆమ్లెన్సుతో ఉన్నటువంటి లింక్ ఛానల్ పనులు జరుగుతున్నాయి- ఈ సంవత్సరం మిగిలి వరకు పనులు పూర్తి చేసి, ఆ లెఫ్ట్ మేయిన్ కెనాల్ పనులు కూడ పూర్తి చేస్తాం-

గోరకల్లు రిజర్వాయర్ గురించి జి-ఎస్-ఐ- రిపోర్టుకోసం, ఇన్వెస్టిగేషన్ కొరకు 2 కోట్ల రూ లు కావాలన్నారు- దానిని కూడ శాంక్షన్ చేశాం- జి-ఎస్-ఐ- రిపోర్టు రాగానే గోరకల్లు రిజర్వాయర్ నిర్మాణాన్ని కూడ ఈ ప్రభుత్వమే కేటాయ్ చేస్తుందని తెలియచేస్తున్నాను-

అదే రకంగా నారాయణపల్ల లిఫ్ట్ ఇరిగేషన్ గురించి అడిగారు- దానికని పెండింగ్ కేటాయ్ చేయడానికి ప్రయత్నం చేస్తాం గోదావరి జలాల వినియోగంలో ఆమె కూడ మీటింగ్‌కు వచ్చి సలహా ఇచ్చారు- రేపు ఆ సలహాలకు అనుగుణంగా గౌరవ సభ అమోదం కోసం రిపోర్టును పెడతామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాము- తెలుగుగంగ నీళ్ళను చెరువులు నింపడానికి వర్యలు తీసుకోమని అడిగారు- ఇప్పుడు ఉన్న ఆయకట్టును కాదని, కొత్త చెరువులకు ఇచ్చే ప్రతిక్ష లేదు- అయితే దానిని కూడ పరిశీలించి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకొంటాం-

ఎల్లంపల్లి రిజర్వాయర్ గురించి హామమంతురావుగారు అడిగారు- ప్రభావ పరిశీలన్నలన్నీ చెప్పాయి దాని క్లియరెన్స్ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి- డ్రిప్ట్–కమ్–బ్యారేజ్ క్రింది మార్చమని ఆర్-అండ్-ఆర్-వాళ్ళకు వారాం మొన్నటే ఆ ప్రాజెక్టు ప్రపోజల్ ఉంటేమటుకు దానిని బ్యారేజ్‌గా మార్చడానికి ఏ రకమైన వర్యలు తీసుకోవాలో ఆ రకంగా తీసుకొంటాం- కడియం కెనాల్ లైనింగ్ తీసుకోవాలన్నారు- ఆలోచిస్తున్నాం ఏ ప్రకారంగా నిధులు ఇవ్వాలో ఆలోచించి కోరాయిస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను

శ్రీ ఎన్ వరదరాజులురెడ్డి – మసాల ఈరన్న తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడు. వారి పార్టీ వారు కాబట్టి కేసు విత్‌డ్రా చేశారు. మేము చెప్పటం కాదు, కేంద్ర హోంమంత్రిగారే స్వయంగా చెప్పారు ఆయన లోక్‌సభలో మాట్లాడిన మాటలే సర్ ఇవి, బీహార్ కంటే ఆంధ్రప్రదేశ్‌లోనే దళితులు, మహిళలపై కేసులు ఎక్కువ పెట్టారని చెప్పటం జరిగింది. ఆ విషయాన్ని నేను ప్రస్తావిస్తున్నాను.

శ్రీ ఎమ్ శివాజీ:– అధ్యక్షా, మీ ద్వారా ఒక విషయం మనవిచేయదలచుకున్నాను. నేను కూడా వారిజన శాసనసభ్యుడనే. నా కొడుకు ఒక చిన్న గొడవ చేస్తే నా కొడుకుని తీసుకెళ్ళారు, మసాల ఈరన్న కొడుకుని తీసుకెళ్ళలేదు ఇదేమిటి అధ్యక్షా? నా కొడుకు కేసు కూడా మాఫ్ చేయండి.

మిస్టర్ స్పీకర్ – మీరు ఒక అప్లికేషన్ పెట్టండి

శ్రీ ఎన్ వరదరాజులురెడ్డి:– కేంద్ర హోంమంత్రిగారు మన రాష్ట్రంలో దళితులు, మహిళలపై కేసులు ఎక్కువగా ఉన్నాయని ప్రకటించారు కేవలం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ఎమ్ ఎల్-ఎ-లు, వారి ఐడి-పి-టి-పి-లు, వారి ఎమ్ పి టి సి లపై ఉన్న కేసులు మాత్రమే ఉపసంహరించారు. కాంగ్రెస్ పార్టీ వారిపై కేసులు పెట్టకుండా ఉంటే చాలు, ఉపసంహరించే మాట ప్రక్కనుంచండి క్రొత్తగా కేసులు పెట్టి మమ్మల్ని ఇబ్బందులపాలు చేయకుండా ఉంటే చాలు సార్. మమ్మల్ని ఏదో ఒకవిధంగా ఇబ్బందులుపెట్టి తద్వారా వారి పార్టీని స్ట్రాంగ్‌గా చేసుకోవాలనే దురుద్దేశంతో చేసే పని ఇది. ఈ రాష్ట్రంలో పోలీసులు ప్రవర్తన చాలా బాధాకరంగా ఉన్నది పోలీస్ స్టేషన్‌కు కంప్లైంట్ ఇవ్వటానికి ఎవరైనా వెళితే అమర్యాదగా

మున్నుర్ని పోలీస్ స్టేషన్‌కు కంప్లెంట్ ఇవ్వటానికి మెవర్నైనా వెళితె అమర్యాదగా మాట్లాడటం, నేరంగా మాట్లాడటం, గౌరవప్రదంగా ప్రవర్తించలేకపోవటం ఈ రాష్ట్రంలో జరుగుతున్నది- సామాన్య ప్రజానీకం పోలీస్ స్టేషన్లకు పోవాలంటేనే పోలేని పరిస్థితుల్లో ఉన్నారు పోలీసులు బాష మారాలి- కాంగ్రెస్ పార్టీ వారిపై కేసులను పెడుతున్న పోలీసు స్టేషన్లు అన్నీ తెలుగుదేశం వారి మయమ్మైపోయాయి, పనుప చొక్కాల మయిం అయిపోయాయి- వారికి కావలసిన అధికారులను పోస్టు చేసుకున్నారు, వారి చెప్పుచేతల్లో ఉండేవారిని చేసుకుంటున్నారు పోలీసుల దగ్గరకు పోవాలన్నా, పోలీసు స్టేషన్‌కు పోయి కంప్లెంట్ ఇవ్వాలన్నా ఈనాడు సామాన్య ప్రజానీకం ఎంతో భయపడే పరిస్థితులు ఉన్నాయి వారి భాషగాని, వారు మాట్లాడే పద్ధతిగాని చూస్తే మామూలు మనిషిపోయి వారివద్ద మాట్లాడాలంటే సాధ్యంకాని విధంగా ఉన్నది పోలీసుల పరిస్థితుల్లో మార్పు తీసుకురావలసిన అవసరం ఉన్నది మా రాయలసీమ జిల్లాలో ఎవర్నైనా న్యాయం కొరకు పోలీసులవద్దకు పోతే వారు నానా అసభ్యపదజాలం వాడి వారిని ఇబ్బందులుపెడుతున్నారు ముద్దాయిలను ఇంకా అసభ్య పదజాలంతో తిడుతున్నారు కెల్లయిమీ చేసిన ముద్దాయిలు పోతే లాకప్‌లో వేసి చావదాదుతున్నారు వేలాది రూపాయలు డబ్బులు వసూలు చేస్తున్నారు లంచగొండితనం విపరీతంగా ఈ పోలీస్ స్టేషన్లలో పెరిగిపోయింది ఎవర్నైతే నేరం చేస్తారో ఆ నేరం చేసిన నేరస్థులను పట్టుకోవటం పోలీసుల బాధ్యత పోలీసులు ఆ నేరస్థులను పట్టుకోలేక వారి తండ్రిని, భార్యను, తల్లిని పట్టుకెళ్లటం జరుగుతోంది ఇది న్యాయసమ్మతమైన అంశం కాదు పోలీసు వ్యవస్థలోనే మార్పులు తీసుకురావలసిన అవసరం ఉన్నది ఏదైనా కేసులో నేరం చేసినవారు కోర్టుకు పోయి బెయిల్ తెచ్చుకుంటే పోలీసులు ఒప్పుకారు పోలీస్ స్టేషన్‌లోని సరెండర్ కావాలి కోర్టుకు పోయి బెయిల్ తెచ్చుకుంటే ఒప్పుకోము అనే విధానం చాలాచోట్ల జరుగుతున్నది నేరపరిశోధనలో కూడా చాలా అన్యాయాలు జరుగుతున్నాయి ఎక్కడైనా ఎవరిదైనా జీపులవంటి వాహనాలు పోతే, ఏదైనా దొంగతనం జరిగితే జీపులు మొదలైన వాహనాలు వచ్చినప్పుడు వాటిని వారం పది రోజులు వాడుకుని ఖర్చులు కూడా వారిచేతనే పెట్టిస్తున్నారు ఈవిధంగా పోలీసులు ప్రజలకు భారం అవుతున్నారు పోలీసులు చాలా సివిల్ కేసులలో కూడా తలదూరుస్తున్నారు సివిల్ మటర్స్ అయిన ఆస్థి పంపకాలు, భూమి తగాదాలు మొదలైన వాటిలో తలదూర్చి సెటిల్‌చేస్తామంటూ క్రింది స్థాయి ఉద్యోగులందరూ డబ్బు సంపాయించుకుంటున్నారు సివిల్ వ్యవహారాల్లో ప్రభుత్వ జోక్యం ఉండకూడదని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను పోలీస్ స్టేషన్ నిర్మాణంలోగాని, క్వార్టర్ల నిర్మాణంలోగాని చాలా లోపాలు ఉంటున్నాయి నా కాన్‌స్టిట్యుయెన్సీలోని రాజుపాలెం మండలంలో ఒక పోలీస్ స్టేషన్ మరియు పోలీస్ క్వార్టర్లు కట్టి ఇంకా 8 సంవత్సరాలు కాలేదు ఇప్పటికే అన్నీ కూలిపోయాయి తక్కువ ఖరీదులో ఏవైనా బిల్డింగ్స్ కడితే అవి తక్కువ కాలంలోనే కూలిపోతున్నాయి ప్రభుత్వమునకు దీనవల్ల నష్టం వస్తుంది శాశ్వతంగా ఎక్కువ కాలం నిలిచి ఉండేలా

పోలీస్ స్టేషన్లు, క్వార్టర్లు మొదల్నైన బిల్డింగ్స్ నిర్మించాలి 8 సంవత్సరాలలోనే బిల్డింగ్స్—కూలిపోతే ఎట్లా సర్? మాధవరెడ్డిగారూ, దీని మీద విచారణ జరపండి ఎక్కువ ఖరీదైనప్పటికే నాణ్యమైన బిల్డింగ్స్ నిర్మిస్తే బాగుంటుంది

(గౌ ఉపసభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

కర్నూలు జిల్లాలోని డోన్‌లో మురళి అనే డి ఎస్ పి కి అడిషనల్ ఎస్ పి గా ప్రమోషన్ ఇచ్చి అక్కడే పెట్టారని తెలిసింది ఏమిటి సార్, రాష్ట్రంలో ఇంకెవరూ పోలీసు అధికారులు లేరా? తమకు కొమ్ముకాస్తున్న అధికారులను అక్కడే పెట్టుకుంటున్నారు సార్ ఇది ఏమాత్రం క్షమించరాని నేరం ప్రభుత్వం ఇటువంటి వాటి విషయంలో తగిన చర్యలు తీసుకోవాలి పోలీసుల ప్రమోషన్స్ విషయంలో రాయలసీమకు ఒక పద్ధతి ఉన్నది, తెలంగాణాకు మరొక పద్ధతి ఉన్నది రాయలసీమలో ఎస్ ఐ గా ఉంటున్నవారితోపాటు వారు తెలంగాణాలో డి ఎస్ పి లుగా ఉంటున్నారు ఆంధ్రరాష్ట్రం మొత్తంలో ఒకే పోలీసు వ్యవస్థ ఉన్నప్పుడు ప్రమోషన్స్ కూడా ఈక్వల్‌గా ఉండాలి ప్రభుత్వానికి ఎందుకు ఈ వివక్ష ఉందో అర్థం కావటం లేదు అందరినీ ఈక్వల్‌గా చేయమనండి పోలీసులకు కావలసిన సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది పోలీసులకు జీతాలు చాలా తక్కువగా ఉన్నాయి ఈ మధ్యన రిక్రూట్ అయిన టీచర్స్‌కు రూ 4000 దాకా ఒక్కొక్కరికి జీతాలు ఇస్తున్నారు వీరికి మాత్రం రూ 2000 చిల్లర వరకు మాత్రమే ఇస్తున్నారు వీరు 24 గంటలూ కష్టపడి పనిచేయాలి, వారు 8 గంటలు మాత్రమే పనిచేస్తారు ఇప్పుడు వారికి ఉన్న జీతాలను 100 శాతం పెంచినప్పటికే తక్కువ పెంచినట్టె,వెంటనే పోలీసులకు జీతాలు పెంచే ఏర్పాట్లు చేయాలి ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏమాత్రం లేవు మామూలుగా తెలుగుదేశం ప్రభుత్వంలో చెప్పేవారు, ఒక మహిళ ఇరవై తులాల బంగారం పెట్టుకుని అర్ధ రాత్రిపూట బయటకు పోతే ఇబ్బందులు ఉండవని చెప్పేవారు, ఇప్పుడు అర్ధరాత్రి కాదు, పట్టపగలే బయటకు పోలేని పరిస్థితులు ఉన్నాయి ఈ రాష్ట్రంలో పోలీస్ ప్రభుత్వం ఉంది, లక్ష్మీపార్వతిగారు దానికి సాక్ష్యం, ఈవిధమైన పరిస్థితి నెలకొని ఉంది లా అండ్ ఆర్డర్ ఏమాత్రం లేదు, నేరాలు విపరీతంగా పెరిగిపోయాయి దళితులు, మహిళల మీద అత్యాచారాలు విపరీతంగా జరిగిపోతున్నాయి తెలుగుదేశం పార్టీకి చెందినవారు ఎటువంటి హత్యలు, మానభంగాలు చేసినప్పటికే ఈ ప్రభుత్వం వారి మీద చర్యలు తీసుకోవటంలేదు తెలుగుదేశం ప్రభుత్వంలో రౌడీలు, క్రిమినల్స్ వంటివారికి ఒక్కొక్కరికి ఇద్దరు, ముగ్గురు గన్‌మేన్స్‌ను ఇవ్వటం జరిగింది మా కాంగ్రెస్ పార్టీకి-సంబంధించిన వారు 10 మంది కోర్టుకు పోయి కోర్టు నుండి ఆర్డర్ తెప్పించుకున్నప్పటికే ఇప్పటికీ ఒక్క గన్‌మేన్‌ను కూడా విత్‌డ్రా చేయలేదు ఈ రాష్ట్రప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, నాయకులను అణచివేయాలనే దురుద్దేశంతో కేసులు పెట్టటం జరుగుతోంది తెలుగుదేశం ప్రభుత్వం 500 కేసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మీద, నాయకుల మీద పెట్టటం జరిగింది తెలుగుదేశం పార్టీవారి మీద ఉన్న 500 కేసులను ఎత్తివేయడం

5 40 సా

జరిగింది ఈ పరిస్థితుల్లో నడుస్తున్నది ఈ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ అద్వానీ గారు చెప్పినట్లు ఈ రాష్ట్రంలో వెంటనే రాష్ట్రపతి పాలన పెట్టవలసిన అవసరం ఉంది మీరు కూడా కేంద్రానికి సిఫారసు చేయమని కోరుతున్నాను

(అంతరాయం)

జైళ్ల నుండి ఖైదీలు పారిపోతున్నా ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదు ఎన్నో రకాలైన మానభంగాలు, హత్యలు దళితులపై జరుగుతున్నాయి 32 మంది ఖైదీలు జైలునుండి పారిపోయినా ఏమాత్రం బద్రలు తీసుకోలేదు శాంతిభద్రతలకు, దళితులకు, మహిళలకు ఏలాంటి రక్షణ లేదు ఇక్కడ బీహార్ కంటే ఎక్కువ నేరాలు జరుగుతున్నాయని చెప్పడం జరిగింది వెంటనే రాష్ట్రపతి పాలన పెట్టవలసిన అవసరముంది దానికి మీరు సిఫారసు చేయాలని కోరుతున్నాను

(అంతరాయం)

స్పీకర్ సర్, హోం మినిస్టర్ గారికి ఒక్క హోం శాఖ మాత్రమే ఉంటే బాగుండేది అయన సినిమాటోగ్రఫీ మినిస్టర్‌గా కూడా ఉన్నారు కాబట్టి ఎప్పుడూ కొత్త సినిమాలకు క్లాప్ కొట్టడంతోనే సరిపోతున్నది వీరు కేంద్రంలో సపోర్ట్ చేస్తున్న బి జె పి పార్టీలోనే రెండవ వ్యక్తిగావున్న శ్రీ అద్వానీ గారే చెప్పారు ఇక్కడ బీహార్ కంటే ఎక్కువ నేరాలు జరుగుతున్నాయని కాబట్టి ఇక్కడ వెంటనే రాష్ట్రపతి పాలన పెట్టాలని హోంమినిస్టర్ గారు రాజీనామా చెయ్యాలని కోరుతున్నాను

శ్రీ బండిపుల్లయ్య (మహబూబ్‌నగర్) - అధ్యక్షా, ముఖ్యంగా ఈ న్యాయశాఖ విషయానికి వచ్చినప్పుడు

(అంతరాయం)

న్యాయశాఖ విషయానికి వచ్చినప్పుడు కాలం చెల్లిన చట్టాలనే ఇంకా న్యాయస్థానాలలో అవలంభిస్తున్నారు ఆనాటి బ్రిటీష్ కాలంనాటి చట్టాలనే ఇప్పుడూ ఆచరణలో అమలుజరుగుతున్నాయని తేలుతుంది అంతేకాకుండా న్యాయస్థానాలకు వచ్చిన ఏ కేసు అయినా తీర్పుల విషయంలో ఎంతో జాప్యం జరిగి ఎన్నో రోజులు గడిచిన తరువాతనే తీర్పులివ్వడం జరుగుతున్నది ఈ విషయంలో ఒక సామెత ఉంది 'Justice delayed is justice denied' అన్నట్లు ఎక్కడయితే తీర్పు అనేది జాప్యం జరుగుతుందో అక్కడ

Sri R Chandra Shaker Reddy - 'Justice hurried is justice buried'— అని కూడా ఉంది

శ్రీ బండి పుల్లయ్య - ఇటువంటి సందర్భంలో న్యాయస్థానం ఇచ్చిన తీర్పులో జాప్యం జరిగింది కాబట్టి నిరాకరించబడిన న్యాయం అని గుర్తించవలసివుంటుంది ఇప్పటికీ ఈ న్యాయస్థానాల సంఖ్యను పెంచవలసిన అవశ్యకత ఎంతో ఉంది అలాగే జడ్జీల సంఖ్యను కూడా చాలా పెద్దయెత్తున పెంచాలని పదే పదే మీకు మనవిచేస్తున్నాము జడ్జీలకున్న అధికారాలను కూడా రెవ్యూ చేసి పునరాలోచించి అదనపు అధికారాలను ఇచ్చి వారి పరిధిని పెంచవలసిన అవసరం ఈ రాష్ట్రంలో ఉందని నేను భావిస్తున్నాను ఇప్పటికే మన హైకోర్టులో దాదాపు ఒక లక్ష నుండి రెండు లక్షల వరకు కేసులు పెండింగులో ఉండడం జరుగుతోంది దానికి కారణం సరియైన పద్ధతులలో కోర్టుల సంఖ్య లేకపోవడమే, జడ్జీల నియమకాలు కూడా సక్రమంగా చేయకపోవడం జరుగుతోంది లోక్ అదాలత్ సిస్టంను కేవలం ప్రయోగాత్మకంగా నడిపిస్తున్నారు దానిని పటిష్టవంతం చేస్తే కేసులు త్వరితగతిన తీర్పుకు నోచుకునే అవకాశముంటుంది అలాగే పబ్లిక్ ప్రాసిక్యూటర్లు గవర్నమెంటు ప్లీడర్ల నియామకానికి వచ్చినప్పుడు అందులో రాజకీయాలు ముడివడి ఉంటున్నాయి ఎవరి ప్రభుత్వం వస్తే వారిని పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగాను, గవర్నమెంటు ప్లీడర్లుగానూ ఎంపిక చేసే పరిస్థితి కనబడుతున్నది జడ్జీల తీర్పులోన్ని కూడా కొంత పక్షపాతం కనబడుతోంది బంధుప్రీతి కనబడుతోంది అధికార దర్పం కనబడుతోంది ఈ రాష్ట్రంలో అన్యాయాలకు, అక్రమాలకు ప్రజలు ఈ చట్టాల వలన గురికాబడే పరిస్థితి కనబడుతోంది ప్రజలు సామాజికంగా భూముల విషయంలోనో, సమాజంలోవున్న సమస్యల మీదనో పోరాటం చేస్తూ కొన్ని కార్యక్రమాలు తీసుకుంటే ఆ చట్టాలకు కనీస మానవత్వ దృక్పథం కనబడడం లేదు ఎందుకంటే ఒక భూసమస్య మీదనో, లేకపోతే గుడిసెవాసులకు సంబంధించిన సమస్య మీదనో దానిమీద ఇమ్మీడియట్‌గా రిట్ పిటిషన్ వేస్తే కొన్ని సంవత్సరాల తరబడి వాయిదాలు వేయడం జరుగుతోంది ప్రజలకు సంబంధించిన సమస్యలకు చాలా దూరి కలిగే పరిస్థితి ఉంది కాబట్టి ఇటువంటి చట్టాల విషయంలో జాప్యం జరక్కుండా చూడాలి భూసంక్రమణ చట్టంలో అలా వాయిదాలు వేసుకుంటూ భూములు ఎవరు దున్నుకుంటున్నారో వారికి అవకాశం దాటవేసిన పరిస్థితి కనబడుతుందని మీ ద్వారా వారికి గుర్తు చేస్తున్నాను ముఖ్యంగా ఈ జుడీషియర్ కాకుండా కొన్ని సివిల్ మ్యాటర్స్‌కు సంబంధించి రెవిన్యూ అధికారులకు కొన్ని హక్కులు కల్పించారు వారికి రెగ్యులర్ డ్యూటీస్తే కాకుండా అదనంగా ఈ డ్యూటీస్ కూడా ఉండడం వల్ల ఏళ్లతరబడి అంటే దాదాపు 8 నుండి 10 సంవత్సరాల వరకు ఒక్కొక్క కేసుకు తీర్పు ఇవ్వలేని పరిస్థితి, వాయిదాలతో ముందుకు తీసుకుపోయే పరిస్థితి కనబడుతుంది కాబట్టి ఈ రెవిన్యూ అధికారులకు ఖచ్చితంగా రెవిన్యూ కోర్టులను పెట్టి రెవిన్యూ అధికారులకు కూడా స్పష్టమైన అధికారాలిచ్చి వీటిని పూర్తి చేస్తే మొత్తం ఉన్న కేసుల్లో

పూర్తిగా తీర్పులు వచ్చే అవకాశముంటుంది. వారికి న్యాయం జరిగే పరిస్థితి ఉంటుంది ముఖ్యంగా హైకోర్టు విషయానికి వస్తినప్పుడు హైకోర్టు జడ్జుల మీద స్పష్టమైన నిఘా ఉండవలసిన అవసరముంది కోర్టుల సంఖ్యను పెంచడమే కాకుండా సొంత భవనాల నిర్మాణం కూడా అవసరం పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, గవర్నమెంట్ ప్లీడర్లను పెంచినే భర్తీ చేయవలసిన అవసరముంది

శ్రీ సి కృష్ణయాదవ్ - హైకోర్టు జడ్జుల మీద ప్రభుత్వ నిఘా ఎలా ఉంటుంది సార్

(అంతరాయం)

మిస్టర్ డెప్యుటీ స్పీకర్ - పుల్లయ్య గారూ, తెలుసుకొని మాట్లాడండి

శ్రీ బండి పుల్లయ్య - అగ్యక్షా ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలను అణచివేయడానికి రూపొందించిన చట్టాలు, ఆనాటి నిజంకు వ్యతిరేకంగా భూస్వాములపై తెలంగాణ తిరగబడి గెరిల్లా పోరాటాలు చేసిన ప్రజలకు వ్యతిరేకంగా రూపొందించిన చట్టాలు ఇప్పటికీ అదే పద్ధతిలో నడుస్తున్నాయి. నైజాం కాలంలో ప్రజలను అరాచకులుగా, బానిసలుగా, వలస ప్రజలుగా చూసేవారు. యిదెపద్ధతి, సంస్కృతి, అవే 50 చట్టాలు ఈ రోజు కూడా కొనసాగిస్తున్నారు పోలీసు విషయానికి వస్తే, సా పోలీసు చట్టాలను ఆధునీకరించాలని కేంద్రప్రభుత్వం రెండు మూడుసార్లు మన రాష్ట్ర విషయానికి వచ్చినపుడు

శ్రీ కె రామకృష్ణ - ఈరోజు అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్, ప్రొజెక్ట్, అకౌంట్స్ అండ్ అదర్ ఫిస్కల్ సర్వీసెస్, పోలీసు అడ్మినిస్ట్రేషన్, జైల్ అడ్మినిస్ట్రేషన్, స్టేషనరీ అండ్ ప్రింటింగ్‌లకు సంబంధించిన డిమాండ్స్‌పై చర్చ జరుగుతోంది. మంత్రులందరూ ఉన్నారా, స్టేషనరీ అండ్ ప్రింటింగ్ మంత్రిగారున్నారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - అశోక్‌గజపతిరాజుగారు నోట్ చేసుకుంటున్నారు

శ్రీ కె రామకృష్ణ - వాళ్లకు సంబంధించిన డిమాండ్స్‌పై చర్చ జరిగే సమయంలో కూడా మంత్రులు లేకుంటే ఎలా, ఇంతకంటె అన్యాయం మరొకటి ఉందా? ఇక్కడ హోంమినిష్టర్‌గారున్నారు, సంతోషం అందరూ మంత్రులుండాలి, ఎవరికోసం సార్ ఈ గంటలకొద్ది ఉపన్యాసం, రేపు మాకు ఎవరు సమాధానం చెబుతారు? దీన్ని కూడా జీరో అవర్‌లా చేస్తున్నారా, డిమాండ్స్‌పై చర్చ జరిగే సమయంలో సంబంధిత మంత్రులంతా ఉండాలి

శ్రీ ఎం టి చౌహాన్.- సార్, ఘా గౌరవసభ్యులు అడిగిన దానికి ఎవరు సమాధానం చెబుతారు? అశోక్‌గారు వారి శాఖ గురించే సెగటివ్‌గా మాట్లాడుతారు, యితర శాఖల గురించి ఏమి చెబుతారు సార్

శ్రీ బండి పుల్లయ్య:- చట్టాలను ఆధునీకరించాలనే ఉద్దేశ్యంతో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రెండు, మూడు కమిషన్లను వేయడం జరిగింది కనీస సంస్కరణలకు కూడా నోచుకోని పరిస్థితుల్లో ఈపోలీసు చట్టాలున్నాయి దాన్ని గమనించవలసిన అవసరం వున్నది మన మాజీ డిజిపి అయిన విజయరామారావుగారు కూడా పోలీసు చట్టాలను సంస్కరించాలనే ఉద్దేశ్యంతో కమిషన్‌ను వేయడం జరిగింది- ఈవందల్‌బాబునాయుడుగారు వచ్చిన తర్వాత కూడా మొన్న 15, 20 రోజుల క్రితం ఈపోలీసు చట్టాలను కొంతమేరకు సంస్కరించాలనే కార్యక్రమాన్ని తీసుకోరలచాము ఈహౌస్‌లోనే, ఈసెషన్‌లో చెప్పడం జరిగింది కాని సెంట్రల్ గవర్నమెంటుకు గాని, స్టేట్ గవర్నమెంటుకు గాని ఏ మాత్రం పోలీసు చట్టాలను సంస్కరించాలనే చిత్తశుద్ధి కనిపించడం లేదు

ఇక ఉగ్రవాదం విషయం మాస్టర్, నీలం సంజీవరెడ్డిగారి దగ్గర నుంచి యివుడున్నటువంటి చంద్రబాబునాయుడు వరకు, ఈ హోంమినిష్టర్‌వరకు కూడా పదేపదే చెబుతున్నారు, ఈ ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో నలగద్రొక్కి రూపుమాపుతామని అంటున్నారు, గత 30 సంవత్సరాల నుంచి కూడా అదే స్లోగన్ చెబుతున్నారు ఇప్పటికే పదికోట్ల నుంచి వేల కోట్లను ఖర్చు వేసినా ఉగ్రవాదాన్ని అణచలేని పరిస్థితులుండే ఆది ఏవిధంగా ఉందో మనం అర్థం చేసుకోవాలి పోలీసు వ్యవస్థ ఏవిధంగా ఉందంటే గ్రామాల్లో ఉగ్రవాదులను పట్టుకోవడానికి వెళ్ళినపుడు, పోలీసులు వారి రుశ్వర్యాలతో వందల కొద్ది ఉగ్రవాదులను గ్రామగ్రామాన తయారుచేస్తున్నారు తెలంగాణాలో నిజాం పాలనలో, నిజాములు చెప్పేవారు, ఎవరైనా గ్రామంలో తప్పుచేస్తే, లేదా ఏదైనా ఒక కుటుంబం తప్పు చేస్తే, ఆ గ్రామానికి వెందిన వేలము నష్టం వేయడం, వారందరినీ ఎండదెబ్బడం అనే పద్ధతి ఉండేది గ్రామంలో ఒక ఉగ్రవాదిని పట్టుకోవడానికి వెళ్ళి వంద మంది ఉగ్రవాదులను తయారుచేస్తున్నారు ఈ పోలీసులు దీన్ని గమనించవలసిన అవసరం ఉంది అయితే గ్రామాలలో, తెలంగాణాలోని వరంగల్, అదిలాబాదు, నిజాంబాదు, కరీంనగర్ ప్రాంతాలలో ప్రాక్టికల్‌గా ఏమి జరుగుతుందో గమనించండి ఏగ్రామంలోనైనా సరే, పేదవాడు పోలీసురాగాలతో పోలీసు వద్దకెళ్ళి తమ కష్టాలను చెప్పుకునే పరిస్థితి లేదు పేదవాళ్ళకు కష్టాలు, సమస్యలు వచ్చినపుడు చట్టానికి గాని, ప్రభుత్వానికిగాని చెప్పుకోవడం లేదు వాళ్ళు నక్సల్బైట్లకు చెప్పుకుంటున్నారు- ఈపోలీసుల దగ్గరకు, గవర్నమెంట్ దగ్గరకు రావడం లేదు పోలీసులపట్ల ప్రజలు

ఘనంగా భయాందోళనలు కలిగయున్నారో గమనించవలసిన అవసరం ఎంతైనా ఉంది నేను ఒక ఉదాహరణ చెబుతాను రయచేని హోంమినిష్టర్‌గారు తప్పకుండా వినాలి- మాజిల్లాలో ఘెరేడవానికైనా, మధ్య తరగతి రైతుకైనా, వ్యాపారస్తునికైనా పోలీసులు చేసిన సహాయంగాని పని గాని ఏమీ లేదు చివరకి ఒక ఎం ఎల్ ఎ కూడా పెద్ద వాయకుడు ఒకరు తీసుకున్న రూ- 50 వేల అప్పును తిరిగి యివ్వడం లేదని పోలీసులతోగాకుండా వక్తల్తోటిలో మొరపెట్టుకున్నారు, ఆ విధంగా వుంది పోలీసు వ్యవస్థ పేదవారు తమ బాధను చెప్పుకోవడానికి వెళితే మీకు చెప్పడానికి యిక ఏమీ లేవా అని వారిని పోలీసులు యిబ్బందులు పెడుతున్నారు మా తెలంగాణా ప్రాంతంలో ఏఒక్క పోలీసు స్టేషనులో కూడా ప్రెసులు లేకుండా పని జరుగదు, ఎస్ ఐ దగ్గర నుంచి పోలీసు కానిస్టేబుల్ వరకు ఎవరినైనా ఆదర్శంగా మాపించండి? ఐ పి ఎస్ ఆఫీసర్స్ జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో మాత్రమే స్ట్రిక్ట్‌గా అమలు చేస్తున్నారుగాని క్రింది స్థాయిలో మాత్రం, ఏఒక్కరికీ న్యాయం చేసిన పరిస్థితి కనబడే పరిస్థితి లేదు ఇంత బలహీనమైన పరిస్థితి ఎప్పుడూ చూడలేదు కాంగ్రెస్ పాలనలో వాళ్ళు పోలీసులను యిండ్లకు పిలిపించుకొని, లంచాలు యిచ్చో, లేక ఏదో చేసి, పనులు చేసుకుంటే, ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత నేరుగా పోలీసులతో కుమ్మక్కై వాళ్లకు కూడా కొంత భాగస్వామ్యం ఏర్పాటుచేసి, న్యాయానికి వ్యతిరేకంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు, ఎస్సై సి ఐ లోస్థును భర్తీ చేయాలన్నా, ట్రాన్స్‌ఫర్ కావాలన్నా రూ 50 వేల నుంచి లక్షరూపాయల వరకు ప్రజాప్రతినిధులకు యివ్వకుంటే పోలీసులు వచ్చే పరిస్థితే లేదు- పోలీసులు తమ పదువుల్లోకి రాగానే వారు కూడా యిలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు-

ఇంకొక కొత్త పద్ధతి నడుస్తోంది, ఉగ్రవాదుల పేరుమీద, కావాలని కొంతమంది పోలీసులు అధికారులు ఎవ్‌కౌంటర్లు రూపేణా దొరికిన వాళ్లను దొరికినట్లుగా కాల్చేస్తున్నారు ప్రజాప్రతినిధులు మీరు ఏమి చేస్తున్నారు మేము తెగించి పోరాడుతున్నాం అని కొంతమంది పోలీసు అధికారులు అడుగుతున్నారు- నిన్న, 6 00 ఎస్ ఐలు చెప్పుతున్నారు- కావాలని ఎన్‌కౌంటర్లు, దమన కాండను ఏర్పాటు పా చేస్తున్నారు యివిషెసి మరోవైపు బెర్రరైజ్ చేసి వారి కేసుల్లో లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు; ఈ కేసులను ప్రక్కకు పెట్టి కొంతమంది పోలీసులు డబ్బులు, లంచాలు తీసుకునే పరిస్థితి వున్నది- కొత్తగా ప్రజాప్రతినిధులతో కలిసి ఇలాంటి- లంచగొండితనాన్ని పెంచుతున్నారు- పదేపదే మా దృష్టికి వచ్చాయి ఇలాగ వుంది పరిస్థితి- కాబట్టి వీటి అన్నిటిని కూడా అంతం చేయాలని కోరుచున్నాను ఈ సమస్యను పరిష్కారంచేయాలి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు సైతిక్ గవర్నమెంటు అంటున్నారు; గ్రూపులైజేషన్ చేస్తున్నామని, సర్వతోముఖ వ్యవస్థంగా ఒకే కడెన్సే వస్తుందని అంటున్నారు- మన వనరులను ఉపయోగించుకునే శక్తి మనకు వుండాలి కనిపిస్తున్నారు సైతిక్ అని జనాన్ని చైతన్యవంతం చేస్తున్నారు జన్మభూమి, ప్రజల చెంతకు పాలన పెట్టారు- జనాన్ని చైతన్యవంతం చేసే పద్ధతిలో కార్యక్రమాలు

తీసుకుంటున్నారని చెప్పుతున్నారు. కాబట్టి పోలీసు సంస్కరణలు గవర్నమెంటు ఆలోచనకు వచ్చినప్పుడు ఇవాళ నీతిపంక్తిమీద పోలీసు ఆలోచనా సరళిని మార్చే పద్ధతిలో కనిపించడం లేదు ప్రతి మీన్నదాంట్లో దుగా కనిపిస్తున్నది ఎట్లా నివారించాలో సంస్కరణలు తీసుకువచ్చి. మంచి పద్ధతిలో. వాతావరణం నిర్మాణం చేయాలని నేను పదేపదే కోరుకుంటున్నాను. ఇవాళ. మీడ. ఎస్-ఐ,ని సీలకు సంబంధించి బదుగు వర్గాలకు చెందినవారు ఎప్పుడు అయితే వచ్చేండు అయ్యారో తిరిగి రియాన్స్మెంట్ కావాలంటి. వారికి ఛిక్షన్ తీసుకునే పరిస్థితి లేదు పెద్ద కులాలవారికి సంబంధించిన కేసులో వారు ఎక్కడ అయినా వచ్చేండు అయ్యారు ఆమకుంటి. లేదా ప్రమోషన్ కావాలంటి. వారికి ప్రథమ స్థానంలో పెట్టిడం, పరిష్కరించడం జరుగుతున్నది ప్రమోషన్లకు ఉన్నతస్థానాలకు తీసుకెళ్తున్నారు; రియాన్స్మెంట్మెస్తున్నారు; పేదవాళ్ళు వచ్చేండు అయితే చెప్పుతున్నది ఏమీటంటి. వారికి ఏమీ చేయడం లేదు ఎంతమంది బలహీనవర్గాలు, దళితులు యీ రాష్ట్రంలో వచ్చేండు అయ్యారు? ధనిక వర్గాలకు సంబంధించిన అగ్రవర్ణాలవారిని ఎంత మందిని వచ్చేండు అయినవారిని రియాన్స్మెంట్ చేశారు మీరు లెక్క ప్రకారంగా మాకు తెలియపర్చాలి? కొందరు అడవుల్లో పనిచేయాల్సిన పరిస్థితి వుంది అక్కడ వేదవారిని వేస్తున్నారు టౌన్ పరిసర ప్రాంతాలలో ధనిక వర్గాలకు సంబంధించిన వారిని వేస్తున్నారు. ఇలాంటి దానివల్ల శాంతిభద్రతలకు అఘాతం ఏర్పడే పరిస్థితి వుంటుంది మీరు వెంటనే పరిష్కారం చేయాలి ఎంత మంది ఏ పద్ధతిలో వచ్చేండు అవుతున్నారో, రియాన్స్మెంట్ అవుతున్నారో, ఎంత మంది ప్రమోషన్లకు పోతున్నారో దేనా యిచ్చవలసిన అవసరం వున్నది అలాగే, పోలీసు కానిస్టేబుల్కు కిందిస్థాయి సిబ్బందికి సంబంధించి చాలా తక్కువ జీతాలు ఉన్నాయి జీతాలు పెంచవలసిన అవసరం వుంటుంది. మిలటరి వారికి ఏ పద్ధతిలో అయితే స్కూళ్ళను ప్రొవైడ్ చేస్తున్నారో అదే పద్ధతిలో పోలీసు కానిస్టేబుళ్ళ పిల్లలకు జిల్లా హెడ్ క్వార్టర్స్లో పోలీసు సెక్షన్లకు ఉపయోగపడే పద్ధతిలో వారికి కొంత సహాయం అందుతుంది కూరగాయలకు సంబంధించి, పావర్టీలైన్ కింద వున్న పేదలకు ఆ పద్ధతిలో సప్లయి చేస్తున్నారు పోలీసు సిబ్బందికి జిల్లా హెడ్క్వార్టర్స్లో. తాలూకా హెడ్క్వార్టర్స్ నుంచి సరఫరా చేయవలసిన అవసరం వుండవి వేను మనవి చేస్తున్నాను పోలీసు గురించి ఇవాళ ప్రభుత్వం ఎంతో ఖర్చుచేస్తున్నది: కాబట్టి పోలీసు సెక్షన్స్కు వచ్చినపుడు జైళ్ళకు సంబంధించి శాంతిభద్రతలకు సంబంధించి, దాని మీద ఆలోచనా సరళి మారాలి. అది శాంతిభద్రతల సమస్య కాదు, అది సామాజిక సమస్యగా గుర్తించాలి ఆది సమాజంలో ప్రజల సమస్యలు తీర్చే సమస్యగా భావించాలి. ప్రజలను వ్యతిరేకించి ప్రజలను ప్రక్కదారి పట్టించే విధంగా తయారు చేస్తున్నారు. ఉగ్రవాదం వైపు పోతున్నారు. ఆ సమస్యను గవర్నమెంటు గుర్తించాలి. వాగలిక సమాజంలో కూడా జైళ్ళు నరకకూపాలుగా తయారు అవుతున్నాయి బాగా అభివృద్ధి చేశారు మీరు లెక్క ప్రకారంగా మాకు తెలియపర్చాలి? కొందరు అడవుల్లో పనిచేయాల్సిన పరిస్థితి వుంది అక్కడ వేదవారిని వేస్తున్నారు టౌన్ పరిసర ప్రాంతాలలో ధనిక వర్గాలకు సంబంధించిన వారిని వేస్తున్నారు. ఇలాంటి దానివల్ల శాంతిభద్రతలకు అఘాతం ఏర్పడే పరిస్థితి వుంటుంది మీరు వెంటనే పరిష్కారం చేయాలి ఎంత మంది ఏ పద్ధతిలో వచ్చేండు అవుతున్నారో, రియాన్స్మెంట్ అవుతున్నారో, ఎంత మంది ప్రమోషన్లకు పోతున్నారో దేనా యిచ్చవలసిన అవసరం వున్నది అలాగే, పోలీసు కానిస్టేబుల్కు కిందిస్థాయి సిబ్బందికి సంబంధించి చాలా తక్కువ జీతాలు ఉన్నాయి జీతాలు పెంచవలసిన అవసరం వుంటుంది. మిలటరి వారికి ఏ పద్ధతిలో అయితే స్కూళ్ళను ప్రొవైడ్ చేస్తున్నారో అదే పద్ధతిలో పోలీసు కానిస్టేబుళ్ళ పిల్లలకు జిల్లా హెడ్ క్వార్టర్స్లో పోలీసు సెక్షన్లకు ఉపయోగపడే పద్ధతిలో వారికి కొంత సహాయం అందుతుంది కూరగాయలకు సంబంధించి, పావర్టీలైన్ కింద వున్న పేదలకు ఆ పద్ధతిలో సప్లయి చేస్తున్నారు పోలీసు సిబ్బందికి జిల్లా హెడ్క్వార్టర్స్లో. తాలూకా హెడ్క్వార్టర్స్ నుంచి సరఫరా చేయవలసిన అవసరం వుండవి వేను మనవి చేస్తున్నాను పోలీసు గురించి ఇవాళ ప్రభుత్వం ఎంతో ఖర్చుచేస్తున్నారు: కాబట్టి పోలీసు సెక్షన్స్కు వచ్చినపుడు జైళ్ళకు సంబంధించి శాంతిభద్రతలకు సంబంధించి, దాని మీద ఆలోచనా సరళి మారాలి. అది శాంతిభద్రతల సమస్య కాదు, అది సామాజిక సమస్యగా గుర్తించాలి ఆది సమాజంలో ప్రజల సమస్యలు తీర్చే సమస్యగా భావించాలి. ప్రజలను వ్యతిరేకించి ప్రజలను ప్రక్కదారి పట్టించే విధంగా తయారు చేస్తున్నారు. ఉగ్రవాదం వైపు పోతున్నారు. ఆ సమస్యను గవర్నమెంటు గుర్తించాలి. వాగలిక సమాజంలో కూడా జైళ్ళు నరకకూపాలుగా తయారు అవుతున్నాయి బాగా అభివృద్ధి చేశారు. వారిని శిక్షించడమే కాకుండా, ఎప్పటికీ మానవీకంగా ప్రవర్తన తీసుకురావడానికి ఆచరణలో ఆధునికరణలో పదేపదే మనవి చేస్తున్నాము. మీరు మా వరంగల్లు పెంట్రల్

జైలును ఉదాహరణగా తీసుకుంటె సరిపోతుంది దాదాపుగా దానికి మౌళిక సదుపాయాలు సరిగా లేవు 650 మెంబర్సుకు కావలసిన ఎకామడేషన్, భవనాలు మాత్రమే ఉన్నాయి. ఆ జైలులో 1625 మంది వున్నారు 650 మందికి వుంచే స్థలంలో 1625 మంది ఖైదీలను పెడుతున్నారు ఒక రూములో ఏడుగురు వుండాల్సిన చోట 350 మందిని కుక్కుతున్నారు సర్మైన వసతులు లేవు వార్డెన్లకు సంబంధించి. 145 పోస్టులకు 60 మంది వార్డెన్ల పోస్టులు ఖాళీగా వున్నాయి ఇది ఆచరణలో ఆధునికరించే పరిస్థితి వక్పుల్మెట్లు కూడా కొంతమంది కావాలని, జన జీవన స్రవంతిలోకి వస్తున్నారు మేము మానసికంగా పరివర్తన చెంది, పాపపు కూపంలో ఉన్నవారు నాకు పడేపడే లెటర్సు వ్రాస్తున్నారు మార్పువచ్చి వృద్ధాప్యపు తల్లిదండ్రులను చూసుకునే పరిస్థితి లేదు మూడు నెలలకు ఒకసారి కేసు పెడుతూ, 10 నుంచి 20 కేసులు పెట్టి ఒకేసారి బాధ పెడుతున్నారు. మా కుటుంబాలను చూసుకోలేకపోతున్నామని లెటర్సు వ్రాస్తున్నారు వారికి, ఒకేసారి ఎన్ని కేసులు ఉన్నా, ఒకేసారెట్టి దాన్ని పూర్తి చేయవలసిన అవసరం వుంటుందని చెపుతున్నాను యువతరం రాజకీయాల్లోకి రావడానికి శ్రీ ఎన్ బి రామారావుగారు ఘననీయంగా దక్కించి కాబట్టి, ఎన్ బి ఆర్ వర్ధంతి సందర్భంగా అది మనకు రావాలి. మాకు ఏడ్నెనా రెమిషన్ ఇవ్వాలని కోరుతున్నారు 5 నుంచి 7 సంవత్సరాలు జైళ్ళలో వున్నవారికి జీవో ఇచ్చి, ఖైదీలు బయటకు పంపుతారని అందరు లెటర్సు వ్రాయడం జరిగింది అట్ కూడా మేరు గమనించాలి ఇవాళ ముఖ్యమంత్రిగారికి, ప్రతి చిన్న విషయం కూడా తెలుసు హోం మినిష్టరుగారు అంతా కలిసి, 7 సంవత్సరాలుగాని, 5 సంవత్సరాలుగాని వున్నవారికి జీవో ఇచ్చి వారికి ఊరట కలిగే పద్ధతిలో తల్లిదండ్రులను చూసుకునే అవకాశం కోరకు ఎదురుచూస్తున్నారు ఎంతో మంది ఎన్నో పద్ధతుల్లో ఆశ పడుతున్నారు కాబట్టి వారిని బయటకు తీసుకు వస్తారని మేము పడేపడే మీద్వారా వారికి విన్నవించుకుంటున్నాను. అలాగే 65 6 10 సంవత్సరాలు పైబడిన వృద్ధులు యిప్పటికే జైళ్ళలోనే ఉన్నారు, ఈవయసులో సా వారు బయటకెళ్ళి నేరం చేసేదేమీ లేదు, వారిని జైళ్ళ లోంచి బయటకు పంపడానికి ఒక జి ఓ జారీ చేయండి 65 సంవత్సరాల తర్వాత కూడా మా శేషజీవితాన్ని యిక్కడే గడపాలా అని వారు ఆవేదన చెందుతున్నారు, ఈవిషయాన్ని గమనించి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను జైళ్ళలో మీరు యిచ్చే బియ్యంలో మెరికలు వస్తున్నాయి అక్కడ ఫ్యాన్లు లేవు, లెట్రిన్ సౌకర్యములు కూడా సరిగా లేవు, వసతి సౌకర్యాలు వరకకూపాలుగా ఉన్నాయి, జీవచ్ఛాలుగా బ్రతుకుతున్నామని వారు వాపోతున్నారు.

న్యాయశాఖ, పోలీసు శాఖ అదేవిధంగా జైళ్ళ శాఖ విషయాన్ని చూసినపుడు, ఈ మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా ఆధునీకరించాలని మంచి పద్ధతుల్లో ఈరాష్ట్రాన్ని తీర్చి దిద్దాలనే ఆలోచనతో మేము చెబుతూ, మాకు ఈ అవకాశాన్నిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి - అధ్యక్షా, నాలుగు డిమాండ్స్ ఉన్నాయి, అందులో లా అండ్ ఆర్డర్ ప్రధానమైనది రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎంత బాగా ఉంటే, ప్రజలకు పనిచేసుకోవడానికి, అదేవిధంగా ప్రశాంత జీవనాన్ని గడపడానికి ఎక్కువ అస్కారం ఉంటుంది మాటలు చాలా చెబుతున్నారు కాని చేతల్లోకి వచ్చేసరికి ఏదీ అదుపులోకి వచ్చినట్లు కనబడడం లేదు నేరాలు తగ్గాయంటే, అవి పెరిగాయి మీరు కూడా అంగీకరిస్తున్నారు, మీరు యిచ్చిన రిపోర్టులోనే ఉంది మహిళల మీద, దళితుల మీద అత్యాచారాలు, అదేవిధంగా జనరల్ క్రైమ్ రేటు పెరిగింది మత కలహాలు పెరిగాయి, మురా కక్షలు తగ్గాయంటే అవి కూడా ఎక్కువగానే ఉన్నాయి రాయలసీమ ప్రాంతంలో మురాకక్షలను అణచివేస్తామని, ప్రత్యేక పోలీసులను, అధికారులను పెట్టామని అన్నారు, మరి ఆ అధికారులు ఏమయ్యారో, పోలీసులు ఏమయ్యారో తెలియదు అదేవిధంగా ఈనాడు మహిళలపైన రేప్‌లేకాదు, సామూహిక రేప్‌లు జరుగుతున్నాయి ప్రతిరోజు పేపర్ చూస్తే కనీసం రెండు మూడు కనబడతాయి దీనికి పోలీసులే చేస్తున్నట్లుగా కనబడుతోంది ఎక్కడ కూడా శాంతిభద్రతలు సక్రమంగా ఉన్నాయని చెప్పే పరిస్థితి కనిపించడం లేదు మీరు యిచ్చిన లెక్కల ప్రకారమే మాట్లాడుతున్నాను 1997లో విచారణకు యోగ్యమైన కేసులు 102620 గా నమోదు అయ్యాయి, 1998లో 109185 కేసులు నమోదు అయ్యాయి ఒక సంవత్సరంలో దాదాపు ఏడు వేల కేసులు పెరిగాయి అదేవిధంగా శారీరక నేరాలు 1997లో 28,675 ఉంటే, 1998లో 30,087 అయ్యాయి, ఆస్తులకుసంబంధించిన నేరాలు 22363 ఉంటే, అవి 23585 అయ్యాయి ఆస్తులు పోయిన లెక్కలు చూస్తే 1998లో రూ 36 39, 22,362, 1997లో రూ 33,41,07,452 ఉన్నది దాదాపు మూడు కోట్లకు పెరిగింది మీరు రాబట్టింది చూస్తే రూ 36కోట్ల 39లక్షలు పోతే, రూ 16 72కోట్ల వరకు రాబట్టామని చెప్పారు 1997లో రూ 15కోట్ల 3 లక్షలు రాబట్టారు అదేవిధంగా మతపరమైన కేసులు లేవు, అసలు మత కొట్లాటలు జరుగకుండా చక్కగా అదుపు చేస్తున్నామని అంటున్నారు, యిది వాస్తవామా? 224 కేసులు మతపరమైనవి నమోదు అయ్యాయి పది మంది ప్రాణాలు పోయాయి 111 మందికి గాయాలు అయ్యాయి, 36లక్షల 37వేల ఆస్తుల నష్టపోయాయని లెక్కల్లో చెబుతున్నారు కులానికి సంబంధించినవి 675కేసుల నమోదు అయ్యాయి బస్సు దోపిడీలు యధావిధిగా జరుగుతున్నాయి, ఏమీ అరికట్టబడలేదు, అలాగే బాలికల అపహరణ జరుగుతోంది, అమ్మాయిలను వేలం వేయడం జరుగుతోంది ఏదీ అదుపు లోకి వచ్చినట్లు కనిపించడం లేదు

అవినీతి గురించి చెప్పడానికి అలవేకాదు అసలు పోలీసులు ప్రజాస్వామ్యంలో ఏనాడైనా మారుతారేమోనని గత 50 సంవత్సరాల నుంచి ప్రజలు ఎదురు చూస్తున్నారు, వాళ్లు అసలు మారలేదు, ప్రజలకు పోలీసులకు మధ్య ఏ సంబంధం లేదు ఒక్కొక్కసారి ఏమనిపిస్తుందంటే, అసలు ఈ పోలీసు వ్యవస్థనే లేకపోతేనే ప్రశాంతంగా ఉంటుందనిపిస్తుంది పెద్దలు కుంజాబొజ్జగారు అంటున్నారు, వీళ్లకంటే అడవిలో ఉండే పెద్ద పులే మేలు, దానికి ఆకలిగా లేనపుడు ఎవరి జోలికి వెళ్లదు, వీళ్లు అలాకాదు,

ఆకలి ఉన్నపుడు ఒకటే, లేనపుడు ఒకటే మధ్యనిషేధం వచ్చిన తర్వాత పోలీసు స్టేషన్లలో మామూల్లు వసూలు చేసుకునే కార్యక్రమం తప్ప వేరే పనిలేదు. పద్ధతి లేదు ఎవర్నైనా పోలీసు స్టేషన్‌కు వస్తే, చిల్లరగాడివి వచ్చావు పో అనే పద్ధతి ఉండేగాని, మందలించే పద్ధతి మాత్రం లేదు యిది ఈరోజు ప్రధానంగా గ్రామాల్లో కనబడుతున్న లా అండ్ ఆర్డర్ గ్రామాల్లో కొట్లాటలు జరిగితే, నేరాలు జరిగితే, సామాన్యుడు పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడానికి భయపడే పరిస్థితి ఉంది అక్కడ ఫిర్యాదు యిచ్చిన వారినే మొదలు కొడుతున్నారు అంతోయింతోయిస్తేగాని నేరం చేసిన వాన్ని పట్టుకోరు. కాస్త ఎక్కువ యిస్తే తప్పు చేసినోన్ని వదిలిపెట్టి, ఫిర్యాదు యిచ్చిన వాన్ని పట్టుకుంటారు అధ్యక్ష, నేను అంటున్నది అతిశయోక్తికాదు ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. మాగ్రామంలో జరిగింది ఇద్దరి యాదవులు మేకలు పోయాయి ఫిర్యాదు యిచ్చారు, సి ఐ స్వయంగా వెళ్లి దొంగతనం చేసిన వాన్ని సంతలో పట్టుకొని మేకలను తీసుకొచ్చారు 4, 5 మేకలు వాడిదగ్గర దొరికాయి కోర్టులో కేసును పెట్టి జైలుకు పంపించారు ఫిర్యాదు యిచ్చిన వాడిదగ్గర నుంచి పైసలు తీసుకున్నారు మిగతా మేకల గురించి దొంగతనం చేసిన వాన్ని అడిగితే, ఫలానా వాళ్లకు అమ్మానని చెప్పాడు వాళ్ల దగ్గరకు వెళ్లి ఒక్కొక్క మేకకు రెండు మేకల పైసలు వసూలు చేశారు అయితే యిక్కడ మేకలు దొంగతనం చేసిన వాడి తండ్రికి గొర్రెలున్నాయి, వాడి దగ్గరకు వెళ్లి, నీకొడుకు తప్పు చేశాడు, మేకలను దొంగలించాడు అని పోలీసులు చెప్పి పైసలు అడిగారు అపుడు నాకు ఆవిషయం తెలియదు, యిది ఎక్కడి పాపమండీ నాకేమీ తెలియదని గోల పెడితే వాడి గొర్రెలను బలవంతంగా లారీలో తీసుకొచ్చారు ఈమేకలను పైసలు యిచ్చిన వాడికి ముట్టజెపారు ఇది హోంమినిష్టర్‌గారి జిల్లాల్లో, నానియోజకవర్గంలో జరిగింది ఈ విషయం గురించి పెద్దవాళ్లందరికీ చెప్పాను, ఎస్ పి కు చెప్పాను డి ఎస్ పి-కు చెప్పాను, ఎక్కడ చెప్పినా ఏమీ జరుగకపోతే, కోర్టులో దావా వేశాం, అపుడు కోర్టు పోస్టీడ్ అయింది దేవుడా అంటూ గొర్రెల పైసలు యిచ్చారు, యిది పరిస్థితి, యిలాంటి కేసులు ఎన్ని చెప్పమంటే అన్ని చెబుతాను ఈరోజు విచిత్రమైన పరిణామాలు జరుగుతున్నాయి అదుపుకంటే పరిస్థితి అధ్వాన్నంగా ఉంది నేరాలు ఏవిధంగా జరుగుతున్నాయో చెబుతాను ప్రజాస్వామ్యమని చెబుతున్నారు ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజాస్వామ్యాన్ని సంపూర్ణంగా గౌరవిస్తున్నామని మంత్రిగారు, యితర మంత్రులు కూడా చెబుతుంటారు, నిజమేనా? అయితే ప్రజాస్వామ్యంలో ఊరేగింపులు, ధర్నాలు చేసే హక్కు లేదా? ప్రజలు నిరసన తెలుపడానికి వారికి హక్కులు లేవా? ధర్నాలు చేసిన వారిమీద ఐ పి సి 307 క్రింద కేసులు పెట్టిన సందర్భాలున్నాయి వరంగల్ జిల్లాలో ఈ విధంగా వందమంది మీద కేసులు పెట్టారు ఇళ్ల స్థలాల కోసం ధర్నాలు చేస్తే లక్ష్మీరాజ్యం అనే ఎస్ ఐ కొట్టిన దెబ్బలకు నక్కెల మైసయ్య అనే దళితుడు చనిపోయాడండి ఈవిషయం గురించి అసెంబ్లీలో రెయిజ్ చేస్తే విచారణ చేస్తాం, చర్యలు తీసుకుంటామన్నారు, విచారణ ఎక్కడికి పోయిందో, మీ చర్యలు ఎక్కడికి పోయాయో, మీరు యిచ్చిన వాగ్దానానికి దిక్కే లేదు

6 20 సా | అదేవిధంగా భద్రాచలం నియోజకవర్గం చర్ల పోలీసు స్టేషన్ ధాల్వాయిపేట అనే గ్రామంలో మల్లం రామయ్య అనే గిరిజనుడు తన కొడుకును స్టేషన్‌కు తీసుకుపోయి కొడుతున్నారని వెళితే ఎంత బ్రతిమిలాడినా విడవడం లేదని తన కొడుకు ఆ దెబ్బలకు చనిపోయేట్లుగా ఉన్నాడని ముందే విషం తాగి చచ్చిపోయాడు ఈ విషయం మీ దృష్టికి తీసుకురావడం జరిగింది ఎవరూ దానిని పట్టించుకోలేదు

అదేవిధంగా స్టేషన్ ఘనాపూర్‌లో ఇళ్లస్థలాలు ఇవ్వమని ఊరేగింపు చేస్తూ రాస్తా రోకో చేస్తే వంద మందిమీద 307 కేసు పెట్టారు అటెంప్టివ్ మర్డర్ కేస్ పెట్టారు అలాగే ప్రకాశం జిల్లాలో అధిక ధరలకు రాస్తా రోకో చేస్తే 300 మంది మీద ఆఖరికి ఎం ఎల్ ఎ చెంచయ్యగారిమీద కూడా కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు ఇది ప్రజాస్వామ్య విధానంలో అమలు జరుగుతున్న తీరు

ఇంకో ఉదాహరణ కూడా చెబుతాను మూడు నాలుగుర రోజుల క్రిందట వార్త వచ్చింది సూర్యాపేటలో ఒక రైతు చేను దగ్గరకు పోయి వస్తుంటే పీకటి అయింది పోలీసు తాగి స్కూటరుమీద వస్తూ రైతుకు గుద్దాడు ఇదెక్కడి న్యాయం అంటే అసలు అయననే పట్టుకుపోయి స్టేషన్‌లో పెట్టి చితక గొట్టారు కమ్యూనిస్ట్‌ని కనుక అలవాటుగా అంటున్నాడని అనుకోవచ్చు మీ సుదర్శన్‌గారే ఖండించారు పత్రికలు తీసుకుని చూడండి మీ తెలుగుదేశం వారంతా ఖండించారు ఇదీ పరిస్థితి ఒకాయనను కొడుతుంటే నంద్యాల నరసింహారెడ్డి కొడుకు అక్కడ చదువుతున్నాడు అతను తన బంధువని తెలుసుకుని అక్కడకు వెళితే ఆ పిలగాడిని పట్టుకుని చితకగొట్టారు ఈ పద్ధతులల్లో ఉంది మరొక ఉదాహరణ ఎస్ ఐ ఎంత తింటే అతను అక్కడ అన్ని సంవత్సరాలు ఉంటాడు తిప్పర్తి ఎస్ ఐ మూడు సంవత్సరాలుగా అక్కడే ఉంటున్నాడు హోం మినిస్టర్‌గారికి, ముఖ్యమంత్రిగారికి, స్పీకర్‌గారికి, డి ఐ జి గారికి, డి జి పి గారికి ప్రతి ఒక్కరికి జనం అంతా అప్లికేషన్స్ అతనిని ట్రాన్స్‌ఫర్ చేయమని అతను ఇంత తింటున్నాడు చాలా బాధిస్తున్నాడని పెడితే మూడు సంవత్సరాలు వెళ్లి నాలుగవ సంవత్సరం నడుస్తున్నది అతనిని రెండుసార్లు ట్రాన్స్‌ఫర్ చేసినా మళ్లీ అతనిని అక్కడే ఉంచారు ఇలాంటి ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి

ఎవర్నైనా చచ్చిపోతే పోస్టుమార్టమ్ చేయాలంటే ఆ పేనుగను అతని బంధువులే తీసుకుపోవాలి పోస్టుమార్టం అయిన తరువాత ఇంటికి వారి వెహికల్‌లోనే తెచ్చుకోవాలి ట్రాన్స్‌పోర్ట్ బిల్స్ మాత్రం పోలీసులు తీసుకుంటారు జిల్లాల్లో మీరు చూడండి ఎన్ని జరుగుతున్నాయో మీకు తెలుస్తుంది నల్గొండ జిల్లాలో చూడండి ఎన్ని జరుగుతున్నాయో. తతిమ్మా జిల్లాలు పక్కన పెట్టండి మీకే తెలుస్తుంది పోలీసులే తీసుకుంటున్నారు ఎవరు నేరస్థులు అంటే వారి చేతిలోకర్ర ఉంది కనుక వారే లైసెన్సింగ్ నేరస్థుల క్రింద ఉన్నారు

వొద్దున లేస్తే ఈ నేరాలకు అంతూ వొంతూ లెకుండా పోతోంది ఇటీవల పత్రికలలో చూసే ఉంటారు మెదక్ జిల్లాలో ఒకమ్మాయి కూలికి వచ్చి పోతుంటే ఇద్దరు కానిస్టేబుల్స్ తప్పతాగి ఆ అమ్మాయిని చెరిచారు మహబూబ్‌నగర్ జిల్లాలో అచ్చంపెటలో గిరిజన అమ్మాయి పైన జరిగింది అదేవిధంగా లింగాల స్టేషన్ పరిధిలో లింగాల గ్రామానికి

చెందిన పల్లె లింగయ్య అనే దళితుడు స్థానిక మెడికల్ షాపు ఓనర్ చెప్పులకు పాలిష్ చేయ లేదని పోలీసు స్టేషన్‌కి పిలిపించి చిత్రహింసలు పెట్టారు అతనికి ఇష్టం అయితే చేస్తాడు లేకపోతే లేదు పాలిష్ చేయకపోతే లాక్కువెళ్లి కొట్టవలసిన అవసరం ఎందుకు? ఆ అవమానాన్ని భరించలేక అతను కిరోసిన్ పోసి అంటించుకుని ఆ దెబ్బలకు భరించలేక చచ్చిపోయాడు నల్గొండజిల్లా మర్యాలగూడెంలో గాయత్రి అనే అమ్మాయి 25 సంవత్సరాలు ఉంటాయి ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు రేప్ చేశారు శ్రీమతి రాజేశ్వరి అనే అమ్మాయిని విజయవాడ రైల్వే క్వార్టర్సు వద్ద సామూహిక అత్యాచారం చేశారు ఫిబ్రవరి ఒకటవ తేదీ ఇది జరిగింది అదేవిధంగా ఖమ్మంజిల్లా చింతూరు మండలం నర్సింగపేట వద్ద ఇద్దరు గిరిజన బాలికలపైన పదిమంది సామూహిక అత్యాచారం చేశారు అలాగే గుంటూరు రైల్వే పోలీస్ ఆఫీసర్ ఒక మహిళా కానిస్టేబుల్ పైన ఫిబ్రవరి 2వ తేదీన బలాత్కారం చేయడానికి పూనుకున్నాడని పత్రికలలో రావడం మీకూ మేమూ నెల్లూరు అనంతసాగరం మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన ఇళ్ల రాజమ్మ 15 సంవత్సరాల గిరిజన బాలిక చంద్రపాడు గ్రామంలో బంధువుల ఇంటికి వచ్చి పశువులను మేపడానికి వెళితే ముగ్గురు వ్యక్తులు ఆమెను చెరచి కత్తితో పొడిచి పోయారు మహబూబ్‌నగర్ జిల్లా ధన్వాడ మండలం పాలేరు గ్రామంలో సినిమా చూడడానికి వెళ్లిన గోపాల్ అనే దళితుడు అదే గ్రామానికి చెందిన అగ్రకులాల వారు కూడ సినిమాకు వెళితే దళితుడు బయటకు వెళ్లేప్పుడు లుంగీ తగిలిందని నాకు లుంగీ తగిలిస్తావా అని నేరం మోపి పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లి కొట్టారు బలహీనవర్గాలు కాని, దళితులు కానీ, ఆడవారు కానీ లేక పేదవారు కాని ఎవరయినా కాని పోలీసు స్టేషన్‌కు వెళ్లినప్పుడు మర్యాదగా అప్లికేషన్ స్వీకరించే పద్ధతి ఎప్పటికి నేర్పుతారు? స్వతంత్రం వచ్చి 52 సంవత్సరాలైంది ఈ 52 సంవత్సరాలలో నేర్పని పని ఇంకా ఎన్ని సంవత్సరాలలో నేర్పుతారు? కనీసం అతడు ఒక మనిషి అనే ఆలోచన లేకుండా చేస్తున్నారు ఈ రాజ్యాంగంలో అందరికీ సౌర వాక్కులున్నాయి ధనవంతుడు కాని పేదవారు కాని అందరికీ సమాన వాక్కులున్నాయి ఈ విషయం ఎన్నడు గుర్తింపుకు వస్తుంది? ఎన్నటికైనా ఇది జరుగుతుందా? ఇది మనం మూడగలమా? నట్టడవి రాతి అడమనిషి అని కాదు కనీసం కొట్టారు, తిట్టారు అయ్యో మా మీద ఇది జరిగింది అని చెప్పుకోవడానికి పోయిన వారిమీద మర్యాద లేకుండా మన్నన లేకుండా తన్ని వెళ్లగొట్టే పద్ధతి ఉంది

ఇక నేరాలు కనుక్కునే పద్ధతి మీరు చేసే పద్ధతులు ఇక్ష్వాకుల కాలం నాటివి ఇప్పటికి కూడా రోకలి బండతోకొట్టి తొక్కడమే ఇక కొత్త పద్ధతి లేదా? శాస్త్రీయ పద్ధతులు ఎందుకు కనుక్కోరు? కంప్యూటర్స్ ఇవన్ని ఉండి ఎందుకు? నేరాలు కనుక్కోవ డానికి శాస్త్రీయ పద్ధతులు ఎందుకు అనుసరించడం లేదు? ఎందుకు తాతల నాటి పద్ధతులే పట్టుకుని వ్రేలాడుతున్నారు? అది మార్చాము ఇది మార్చాము అంటే జనంలో సానుభూమి కలుగుతుందా? అందుకే తీవ్రమైన విషయంగా దీనిని తీసుకోవలసిన అవసరం ఉంది

అదేవిధంగా ఇప్పుడు భూ సంబంధమైన కేసులున్నాయి రెవిన్యూ వారే చేయాలి కాని పోలీసువారు జోక్యం చేసుకోకూడదు చట్టప్రకారం ఎంతవరకు చేయాలో అంతవరకు

చేస్తారు కాని ఈ సివిల్ వర్తించదు ఎక్కడికి పోయి మూడండి పాపం కోర్టు ఇర్రరు ఉన్నా లెక్క చేయకుండా తన్నే పద్ధతి ఉంటుంది అయ్యా పేదవారికి రక్షణ ఇవ్వమంటే నీకు ఎందుకు పొమ్మంటాడు ఇదంతా నీకు అనవసరం అని పొమ్మంటాడు అసలు పోలీసు వ్యవహరిస్తున్న పద్ధతి ఎప్పటికైనా మారుతుందా నేను ఇంకో విషయం కూడ సవినయంగా చెప్పదలచుకున్నాను అయ్యా కాంగ్రెస్ వాటికంటే షెడ్యూలు యంత్రాంగంలో మీ డొక్కం పెరిగింది దీనిని యదార్థంగా నా జీవితానుభవంతో మాసింది చెబుతున్నాను మీ డొక్కంతో మీరు బలపడుతున్నారని అనుకుంటున్నారు కాని, వారు చేసే ప్రతి తప్పు మీ మెడకు చుట్టుకుంటోంది వారు చేసిన ప్రతి తప్పు మీరు చేసినట్లుగా ప్రజలు భావిస్తున్నారు మీ అనుగ్రహంతో ఉన్నాడు వారు తప్పు చేయడానికి కారణం ఫలానా వారు అనే పరిస్థితి జనంలో కనపడుతోంది దీనిని తక్కువ అంచనా వేయనక్కరలేదు పోలీసు వారి రక్షణ ఉంటే, పోలీసువారి ఆర్గనైజేషన్ ఉపయోగపడుతుంది అనుకుంటే వారు చెడిపోరు వారికంటే మీరు ఎక్కువగా డొక్కం చేసుకుని మీరు చెడిపోతారను దానిని

6 30 సా గురుతు చెసుకోండని మీకు మనవి చెయదలచుకున్నాను. ఈ షడ్యంత్రులు పద్దు కాంగ్రెస్ కాలంలో వారి డొక్కం తక్కువగా వుండెది ఒక కాంగ్రెస్ గౌరవసభ్యుడు నెము అధికారంలో ఉన్నప్పుడు ఇవన్ని నెవు

శ్రీ ఎన్ రాఘవరెడ్డి - అసలు లేవంటే నేము అంగీకరించను ఆ డొక్కం అనేది కాంగ్రెస్ కాలం నుంచే మొదలయింది అది ఇప్పుడు ముదిరి మొత్తం వాళ్ళ కార్యక్రమాలే అనుకునేదశలో పడ్డారు అది చేస్తున్న పరిస్థితి మనం వున్నది వున్నట్లు అనుకుందాము దానికి అభ్యంతరం లేదు అదేవిధంగా కనీస వేతనాలు అమలుచేయాలని నవంబర్ 19వ తేదీన వ్యవసాయ కార్మికులు, వాళ్ళ సమస్యలు చెప్పుకోడానికి సెక్రటేరియట్‌కు వస్తే మా పార్టీ కార్యకర్తను మరియు నంద్యాల నరసింహారెడ్డిగారితో సహా మెత్తగా కొట్టారు దానికి మన హోమ్‌మినిస్టర్‌గారు సంతోషపడి మన ముఖ్యమంత్రిగారికి చెబుతున్నారు రెండుసార్లు ఈ నరసింహారెడ్డిగారిని కొట్టించాను, ఇంకొకసారి కొట్టియ్య వలసి వున్నదని చెప్పారు ఇది తప్పని చెప్పగలిగిన పరిస్థితులలో వారు లేకపోతే ఎలా వుంటామో చెప్పండి? అందుకని ఈ పరిస్థితిని మార్చవలసిన అవసరం ఉన్నది అప్పుడు మాత్రమే పోలీసు డిపార్ట్‌మెంట్ మారుతుందని మాత్రమే నేను చెబుతున్నాను

(అంతరాయం)

ఎం ఎల్ ఎ లను కొడితే రివార్డు వస్తుందో ఏమో నాకు తెలియదు కానీ ఆ తరువాత రేపు ప్రొద్దున ఇంకొకరి వేతులలోకి రాజ్యం పోయినప్పుడు వారినే కొట్టిడానికి వెనుకాడరు అది మరచిపోవద్దు ఎందుకని అంటే 'మన కుక్క మందిని కరుస్తున్నది గదా అని సంతోషపడితే ఇంకొకనాడు ఇంటివాడినే కరుస్తుంది. అది విడవి పెట్టిదు'. అందుకని దానికి తప్పు నేర్పవద్దు. దానివలన ప్రభుత్వ యంత్రాంగం వీలువ కూడా పలుచగా అవుతుందనే సంగతి మరువవద్దు. మన డొక్కం ఎంత వుంటే అంత ప్రభుత్వం అప్రతిష్ట పాలవుతుంది ప్రభుత్వ యంత్రాంగం వీలువలేకపోతే సమాజంలో అశాంతి తప్ప శాంతి

రాదు శాంతిని వారు ఏర్పరచలేరు అనే విషయాన్ని కూడా గమనించవలసిన అవసరం ఉన్నది అందుకని ప్రభుత్వాలు వున్నందుకు సామాజిక విలువలనే సూత్రాలకు కట్టుబడి నడవాలి కాని మరల వేరే జోక్యం చేసుకునే పద్ధతులలో అయితే అది మొత్తంగానే సమాజాన్ని నాశనం చేయడానికి దారి తీస్తుందనేది గుర్తుంచుకోవలసి ఉందని నేను మనవిచేస్తున్నాను రెండవవైపు కోర్టులలో కేసులు ఎన్ని సంవత్సరాలు పెండింగ్‌లో వుంటాయి? ఆఖరుకు మర్డర్ కేసు కూడా మూడు సంవత్సరాలు లేదా నాలుగు సంవత్సరాలు నడిచేదగ్గరకు వచ్చింది డెకాయిట్ కేసులు అలాగే- ఏ కేసు అయినా నాలుగు సంవత్సరాల తరువాత సాక్ష్యం కొరకు పిలిస్తే ఒక పోలీసు చెప్పింది ఆయన చెప్పాలి ఉదాహరణకు అమీన్‌సాబ్ ఎస్ ఐ ప్రభుత్వ లాయరు ఫలానా శిక్షగడ్డిపాలని కోర్టుకు వెళ్లిన తరువాత నువ్వు ఏ దేవుడిని కొలుస్తావు ఆ దేవుడి మీద ప్రమాణం చేసి నిజం చెప్పాలని అంటే నిజం చెప్పనా లేక ఇందాక మీరు చెప్పింది చెప్పనా అన్నాడట' అలాగ ఉంటుంది అందుకని ఆ పరిస్థితి మూడు యేళ్ల తరువాత అవి గాకుండా ఆరువెలలలో లేక ఒక సంవత్సరానికో విచారణ జరిగే విధంగా అవసరమైన మేజిస్ట్రేట్ల సంఖ్యను పెంచండి కోర్టులను పెంచండి అదేవిధంగా కోర్టులకు పోకుండా వున్న సివిల్ కేసులు అయితే లేక్కలేనన్ని, ముసలోడు అయ్యే పరిస్థితి వాటిమీద ఆశ వదలుకునే పరిస్థితి అందుకని చెబుతున్నాను చట్టం అందరికి సమానంగా పనిచేస్తున్నదని చెబుతున్నారు- ఎక్కడ పని చేస్తున్నది? పేదవాడు తిరగలేక ఆ భూమి పోతే పోయింది దీని అమ్మకడుపు కాలా అని విడిపెట్టిపోయే పరిస్థితిలో ఉన్నాడు తప్ప వాడి తరపున న్యాయం వస్తుందని విశ్వసించే పరిస్థితిలో వున్నాడా, చెప్పండి ఒకవేళ క్కింది కోర్టుల్లో వాడి పేర పరిష్కారం అయినా పై కోర్టుకు పోయేసరికి చేయలేక, తిరగలేక వదులుకునే పరిస్థితి తప్ప బలవంతునిపేర బలహీనుడు నేసే పరిస్థితి ఎక్కడ వున్నదనేది ప్రశ్న

(బెల్)

క్షమ కాలేదు సర్- అప్పుడే బెల్ కొడుతున్నారు తమరు ముందు వచ్చిన వాడికి ముంత కోటి వడ్డించి వెనుక వచ్చిన వాడికి గరిటెతో వడ్డిస్తే ఎలా'? ఇక అగ్నిమాపక కేంద్రాలు నియోజకవర్గానికి ఒకటి అయినా పెట్టండి ఆ స్టెర్ సర్వేసు బిల్ చర్చకు వచ్చినప్పటి నుంచే మొత్తుకుంటున్నాను ఆ కేంద్ర ఎక్కడో నియోజకవర్గానికి 70 కిలోమీటర్ల దూరంలో వుంటే మంటలు మొదలయిన వెంటనే అంత దూరం వెళ్లి చెప్పి ఆ బండి వచ్చేసరికి ఏమీ మిగలదు- ఆ పర్మతిలో ఉంటే ఎలా? కనీసం 4, లేదా 5 మిషన్లు అయినా తీసి అక్కడొకటి, ఇక్కడొకటి పెట్టించండి ఆ పని అయినా చేయండి సర్, అంటే అది కూడా సిద్ధం కాలేదు- మనం అంతా చేసినామంటే ఆస్తులు ధ్వంసం అయ్యేది మాన్పలేము లంచం తీసుకునేది తగ్గించలేము మరి ఎలా ఏమీ చేయగలుగుతాము అనేది ఇక్కడ ప్రశ్న అందుకని కనీసం ఆ పని అయినా చేయండి మూడవది జైళ్లు జైళ్లలో ఆసలు నేను రెండు, మూడుసార్లు వున్నాను ఎమెర్జెన్సీలో సంవత్సరమున్నర, అంతకు పూర్వం సంవత్సరమున్నర వున్నాను ఆ విధంగా రెండు, మూడుసార్లు వున్నాను ఎందుకని అంటే కొసకు మేము అనుకున్నాము రాజకీయ ఖైదీల గురించి నిన్ననే చెప్పారు ఆ జైళ్లలో ఇప్పుడు వారు మాస్తే ఆ గౌడ్‌గారికి ఇవ్వే మర్యాదకు, మా మర్యాదకు పోలికే లేదు

ఆయన అరెస్ట్ అయిన తీరు, ఆయన జైలుకు వెళ్లిన తీరు, జైలుకు పోయిన తరువాత ఆయన బయటకు పోవడానికి వచ్చిన స్వేచ్ఛ అసలు కానిస్టెంట్‌తో సహా రెండు గంటలు మాయం అయ్యే పద్ధతి, ఇది మేము ఎరుగము మాకు తర్వాత తెలిసిందల్లా మేము రాజకీయ ఖైదీలము మాత్రమే ఏ నేరం చేసి జైలుకు పోలేదు. కానీ భార్యా భర్తలం మాట్లాడుకుంటూ వుంటే మధ్యలో వచ్చి చేయడానికి వున్నారు ఆఖరుకు ఒకసారి అమ్మం డాక్టర్ రాధాకృష్ణమూర్తి, రాజ్యసభ మెంబర్ జైలులో వున్నప్పుడు ఆయన భార్య సున్నుండలు పంపితే పోలీసు అన్నీ విప్పిచూస్తున్నాడు. అప్పుడు ఆయనకు కోపం వచ్చి అన్నాడు గదా 'నేవు ఇంటిలో కూడా ఇలాగే అనుమానపడతావా, అన్నీ విప్పుతున్నావు ఏమిటయ్యా ఒక్కడి విప్పుతే తెలియదా, కాకపోతే ఇంత తినే మూడు అన్నాడు' అంత జాగ్రత్తగా వున్నవాళ్లు ఇక్కడ ఎందుకు అలా వ్యవహరించరు? ఈ పద్ధతి వారికి ఇష్టం అయిన పద్ధతి తెలంగాణా పోరాటం 1969వ సంవత్సరంలో జరిగింది అప్పుడు చెన్నారెడ్డిగారు ఇదే పద్ధతి అవలంభించారు తెల్లవారి ఇంజికి వెళ్లి పిల్లనొళ్లను చూసి రావడం మహారాజాగా హోటల్‌కు వెళ్లిరావడం, ఇలాంటి పద్ధతులన్నీ ఇవాళ చూస్తున్నాము బూర్గుల రామకృష్ణారావుగారు, కొండా వెంకటరంగారెడ్డిగారు వుండగా నేను విశాలాంధ్ర ఉద్యమంలో పాల్గొన్నాను ఇవాళ ఇక్కడున్న సి నారాయణరెడ్డి ఉన్నారు అయన అప్పుడు చదువుతూ ఉన్నారు ఆయన మేమంతా కలిసి ఉద్యమం చేశాము. తరువాత 1969లో బాల్‌రెడ్డిగారు, ఈ వెంకట్‌రెడ్డిగారు, ఇక్కడ కాని యువకులు మేమంతా విశాలాంధ్ర కొరకు మీగతావాళ్లు ఏమో సెపరేట్ తెలంగాణా కొరకు ఉద్యమం చేశాము అప్పుడు క్రూసిన బూతులు, తిట్టిన తిట్లూ ఎన్ని వేసినా అప్పటి మంత్రులను చూస్తే ఆనందంగావుండేది బి వి రావుగారు తిడుతూ వుంటే ఒరేయ్ పెద్దవాళ్లు దగ్గర ప్యాంటు రెండు జేబులలో చేతులు పెట్టుకుని వచ్చినావా, అన్ని ఇంచుమించు వేసుకుని పోతున్నాడు అని నవ్వేవారు అప్పుడు బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నారు ఒకనాడు మా పి ఎ ను పిలిచి బాగా సీరియస్‌గా మాట్లాడుతూ బ్రహ్మానందరెడ్డిగారు అన్నారు గదా 'ఏదో మీ రెడ్డిగారు, మీ రెడ్డిగారు అంటే ఏమిటి, మీరు ఎక్కడున్నా మంచి డ్రామాలలో పని చేశారా, చక్కగా ఆక్ట్ చేస్తున్నారు' అని అంటే కోపము పోయి నవ్వారు శాసనసభా పద్ధతి అప్పుడు అలా వుండేది అసలు తిట్టిపోయే ఆయనను తిట్టనియ్యకుండా వేయగలిగేది అలా వుండేది కానీ ఇది రాను,రాను ఎలా వచ్చిందంటే వీడు తిట్టకున్నా అక్కడి నుంచి రెచ్చగొట్టి తిట్టించుకునే పద్ధతి వచ్చింది. ఇది క్రొత్త సమాజ పద్ధతి అన్నమాట ప్రజాస్వామ్యమే వుల్టా అవుతున్నది అందుకనే అమ్మిటివ్ కూడా వరిహరించి ఒక పద్ధతిలో మనం మాట్లాడుకున్నప్పుడు ఈ శాసనసభను కొన్ని విషయాలలో మనం ప్రజలయొక్క సమస్యలను ప్రతిబింబించేదిగా చేసుకోగలిగినప్పుడే సార్థకత వుంటుంది మేము కట్ మోషన్స్ ఇస్తే రాక, రాక ఆఖరుకు కట్‌మోషన్స్ అందులోకి రావడానికి కూడా స్పీకర్‌గారు పదివితే ఫలానా మోషన్ ఆమోదించబడ్డది. ఆ సభ్యుడు లేకపోతే ఆమోదించబడలేదు తరువాత ఇవన్నీ వీగిపోయాయని చెప్పది అవి వీగిపోయినా వారికి ముప్పతి వచ్చేసి. అసలు రాను, రాను ఎలా వున్నదంటే మనకు అన్ని సాంప్రదాయాలు పోతున్నాయి. 'నిన్నోటివోయే మొన్నోటివోయే, వున్నంనాడు పోయేది పోయే అన్నట్లు మన కథ

వున్నది అందుకని ఈ పద్ధతులు ధ్రయిసెసి పునరుద్ధరించండి అదేవిధంగా శాంతి భద్రతలకు చాలా ప్రాధాన్యత వున్నది రాష్ట్ర ప్రశాంతత కాదు రాష్ట్రంలో వుండే ప్రజల యొక్క జీవన విధానానికి. వాళ్ళయొక్క కనీస బ్రతుకుతెరువు చేసుకోడానికి రాజ్యాంగం ఇచ్చిన హక్కులను గౌరవించడానికి ఇది చాలా అవసరం నేరాలు ఇప్పుడు నా దగ్గరర రాష్ట్రాలవారీగా ఉన్నాయి చెప్పాలంటే ఫెబితాను; అన్నివిధాల వారు చెప్పినారు మరల ఎందుకు బీహారుకంటే మనకు ఎక్కువ వున్నాయి అసలు బీహారు కంటే దళితులమీద దౌర్జన్యాలు. మహిళలమీద అత్యాచారాలు ఎక్కువ ఉన్నాయి బీహార్‌కంటే నేరాలు ఎక్కువ వున్నాయి. అలాంటి సందర్భంలో మనం ఎలా తయారు అయినామంటే రాష్ట్రంలో గత సంవత్సరం కంటే ఎక్కువ వున్నాయి కానీ బీహార్‌కంటే బాగున్నాయి యు పి కంటే బాగున్నాయి బొంబాయి కంటే బాగున్నాయి అని చెప్పుకుని పోయేకాడికి వున్నాము అసలు ఆ పరిస్థితి కాదు వుండవలసింది అసలు గత సంవత్సరంతో పోల్చుకున్న తగ్గినవా, పెరిగినవా అని చూసుకోవలసిన అవసరం ఉన్నది వారు చిత్తశుద్ధితో వ్యవహరిస్తే రాయలసీమలో ముఠాకక్షలను అరికట్టగలుగుతారు కానీ నిజాయితీగల ఆఫీసర్లను అందరిని వుండనియ్యడం లేదని నేను చెప్పగలను నిజాయితీ కలిగిన పోలీసు ఆఫీసర్లను వుండనియ్యకుండా మన చెప్పుచేతులలో వుండే ఆఫీసర్లను పెట్టడంవలన అతడు వారికి లొంగడమే కాకుండా ఆ లోపల డబ్బులు చేసుకునే కార్యక్రమంలో పడి నేరం పోయే పరిస్థితి వస్తున్నది దానివలన ఏమవుతుందంటే ఒక శాసనసభ్యుడు చెబుతున్నాడు రు 10 వేలు ఇస్తే 307 వస్తుంది రు 10వేలు ఇస్తే 307 పోతుంది ఇవాళ వున్న పరిస్థితి ఇది ఈ పరిస్థితి వుండకుండా దయచేసి చూడాలని నేను హోమ్ మినిస్టర్‌గారిని కోరుతున్నాను శాంతిభద్రతల పరిస్థితి విషయంలో డిల్లాస్థాయిలో లేదా రాష్ట్రస్థాయిలో ఒక ముగ్గురు పోలీసు అధికారులను పర్మెన వాళ్లను. నిజాయితీ గల వాళ్లను పెట్టండి వారెవ్వరు కొక్యం చేసుకోకుండా ట్రాన్స్‌ఫర్స్ చేసే అధికారం ఆ అధికారులకు ఇవ్వండి అప్పుడు శాంతిభద్రతలు చక్కగా ఉంటాయి వారు చూసుకోవడం వలన వారే డైరెక్ట్‌గా ఆర్డర్ ఇస్తే వాళ్ళు ఏమీ చేయలేని పరిస్థితికి వచ్చారు వాళ్ల దగ్గరకు పోయి మాట్లాడితే వాళ్ళు అంటున్నారు గదా, ఏమి చేయమంటావయ్యా, డైరెక్ట్‌గా మంత్రిగారు వేస్తున్నారు, డైరెక్ట్‌గా వై వాళ్ళు వేస్తున్నారు- మేము చేసేది ఏమీ వున్నది ఆ ఎస్ ఐ మమ్ములను లెక్కచేసే పరిస్థితా? సి ఐ-సి- మేము అదుపులో పెట్టే పరిస్థితా? ఏమిటి? వాళ్ళు మా ముందు తలవంచుకుపోయి ఎప్పటిలాగా చేస్తున్నారు అందుకని అడ్మినిస్ట్రేషన్ కంట్రోల్ పోతున్నదనేది వాళ్ళు చెబుతున్నటువంటిది అడ్మినిస్ట్రేషన్ కంట్రోల్ అనేది పోకుండా చూడండి- వాళ్ల దగ్గరకుపోయి అతను చేసిన తప్పు ఏమిటో వాళ్ళు ముందు పెట్టమనండి అప్పుడు దానివలన కొంత అయినా అదుపు వస్తుంది ఆ అదుపు రావడంవలనే ఏదయినా కంట్రోల్ అవుతుందని నేను చెబుతూ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను

6 40 పి | శ్రీ బద్దం బాల్‌రెడ్డి.- అధ్యక్షా, ఈ రోజు పోలీసు డిపార్ట్‌మెంట్, అదే విధంగా జైళ్ల డిపార్ట్‌మెంట్, కోర్టులు ఈ డిమాండ్స్ అన్నీ చర్చించే అవకాశం వచ్చింది ప్రతిరోజూ వాయిదా తీర్మానాలు రావడం జరుగుతున్నది మనరాష్ట్రంలో ఎక్కడనో ఒక దగ్గర రోజుకు రెండు, మూడూడు మానభంగాలు, అత్యాచారాలు,

దోపిడీలు, హత్యలు జరుగుతున్నాయి అనే విషయం పైన రోజు వాయిదా తీర్మానాలు రావడం జరుగుతున్నది అయితే ఏ ఒక్క రోజు కూడా వాయిదా తీర్మానాలు ముఖ్యంగా అంతర్జాతీయ దినోత్సవం జరుపుకున్న రోజు కూడా మహిళలను సంరక్షించే దానికి వర్పిస్తామంటే కూడా అవకాశం యివ్వలేదు ఆ రోజు కూడా మన రాష్ట్రంలో మూడుచోట్ల మానభంగాలు అత్యాచారాలు జరిగాయి అయితే ఇవన్నీ కూడా పోలీసు డిపార్ట్మెంట్ ఇచ్చిన పట్టిక ఆధారంగా తమ దృష్టికి తెస్తున్నాను 1990వ సంవత్సరం నుంచే 1999వ సంవత్సరం వరకు ఇచ్చారు కానీ గౌరవనీయ చంద్రబాబునాయుడుగారు, గౌరవనీయ హోమ్‌శాఖ మాత్యులు మాధవరెడ్డిగారు వున్న పీరియడ్ మాత్రమే తమ దృష్టికి తెస్తున్నాను ఆ వివరాలు చూసినట్లయితే మన రాష్ట్రంలో ఏ రకంగా రోజు, రోజుకు మర్డర్స్, రేప్స్, కిడ్నాప్స్, తెఫ్ట్స్ కానీ రాబరీస్ కానీ, డెకాయిట్స్ ఫైటింగ్స్, హౌట్స్ రెమ్డింగ్స్ మరియు ఫైరింగ్స్ కానీ, డారీ డెత్స్ కానీ, హారాస్‌మెంట్ కానీ, ఇవన్నీ తమ దృష్టికి తెస్తున్నాను మర్డర్స్ విషయం చూసినట్లయితే 1994వ సంవత్సరంలో 2318, 1995వ సంవత్సరంలో 2384, 1996వ సంవత్సరంలో 2396, 1997వ సంవత్సరంలో 2692, 1998వ సంవత్సరంలో 2745, అదేరకంగా రేప్స్ విషయంలో 1994వ సంవత్సరంలో 852, 1995వ సంవత్సరంలో 820, 1996వ సంవత్సరంలో 766, 1997వ సంవత్సరంలో 882, 1998వ సంవత్సరంలో 1103, కిడ్నాపింగ్స్ విషయంలో 1994వ సంవత్సరంలో 871, 1995వ సంవత్సరంలో 943, 1996వ సంవత్సరంలో 725, 1997వ సంవత్సరంలో 865, 1998వ సంవత్సరంలో 1095 ఇక తెఫ్ట్స్ విషయంలో 1994వ సంవత్సరంలో 16,501, 1995వ సంవత్సరంలో 14,565, 1996వ సంవత్సరంలో 13,068, 1997వ సంవత్సరంలో 13,705, 1998వ సంవత్సరంలో 14,871, రాబరీస్ విషయానికి వచ్చినప్పుడు 1994వ సంవత్సరంలో 961, 1995వ సంవత్సరంలో 871, 1996వ సంవత్సరంలో 757, 1997వ సంవత్సరంలో 864, 1998వ సంవత్సరంలో 871, 1996వ సంవత్సరంలో 757, 1997వ సంవత్సరంలో 864, 1998వ సంవత్సరంలో 836 , డెకాయిట్స్ విషయంలో 1994వ సంవత్సరంలో 961, 1995వ సంవత్సరంలో 871, 1996వ సంవత్సరంలో 757, 1997వ సంవత్సరంలో 864, 1998వ సంవత్సరంలో 836, అదేరకంగా ఫైటింగ్స్ 1994వ సంవత్సరంలో 2288, 1995వ సంవత్సరంలో 2232, 1996వ సంవత్సరంలో 2374, 1997వ సంవత్సరంలో 2834, 1998వ సంవత్సరంలో 3671 ఇక రెమ్డింగ్స్ విషయంలో 1994వ సంవత్సరంలో 3275, 1995వ సంవత్సరంలో 4551, 1996వ సంవత్సరంలో 3808, 1997వ సంవత్సరంలో 3350, 1998వ సంవత్సరంలో 4187 ఈ రకంగా మన రాష్ట్రంలో శాంతిభద్రతలు కొనసాగుతున్నాయి కానీ మనరాష్ట్రంలో శాంతిభద్రతలు బాగా చక్కగా వున్నాయని, అందరినీ రక్షిస్తున్నామని గౌరవనీయ హోమ్ శాఖామాత్యులు మాధవరెడ్డిగారు చెబుతున్నారు కాని కొంతమంది పోలీసువాళ్లు భక్షకులుగా తయారు అవుతున్నారు కొంతమంది పోలీసులు లూటీలు చేస్తున్నారు కొంతమంది పోలీసులు పోలీసు స్టేషన్లలోనే మహిళలపైన అత్యాచారాలు, మానభంగాలు చేస్తున్నారు ఈ రకంగా కొంతమంది పోలీసువాళ్లు చేయడం వలన పోలీసు డిపార్ట్మెంట్ అంతా

తలవంచుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది వారికి కూడా చాలా బాధ కలుగుతూ ఉండవచ్చు ఆ బాధతోని ముఖ్యమంత్రిగారు కూడా పదే, పదే డి జి పి గారికి చెప్పడం జరుగుతోంది వాళ్లపైన చర్య తీసుకో, వాళ్లను సస్పెండ్ చెయ్యి, వాళ్లను ఉద్యోగం నుంచి తీసివెయ్యి అనే పద్ధతిలో మాట్లాడవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది వారు కూడా చాలావరకు యాక్షన్ తీసుకున్నారు తీసుకోలేదని అనడం లేదు వారు కూడా కొన్ని సందర్భాలలో సస్పెండ్ చేస్తున్నారు డిస్మిస్ చేస్తున్నారు మరి ఈ రకంగా జరగడానికి కారణం ఏమిటి? మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయింది ఈ దేశంలో శాంతిభద్రతలు చక్కగా ఉండాలి ప్రజలచేత ఎన్నుకోబడిన వాళ్లం ఈ ప్రభుత్వాలను నడుపుతున్నాము మన ప్రభుత్వాన్ని ఏనాడో ఆంగ్లేయులు పరిపాలించిన రోజులలో వాళ్లు ఒక రాక్షసత్వంతోని పరిపాలించారు కానీ ఈనాడు మన స్వతంత్ర భారతదేశంలో ఆంగ్లేయులు లేరు మనమే వున్నాము అయినా పోలీసు డిపార్ట్‌మెంట్ రాక్షసత్వంతోని పని చేస్తున్నదంటే మరి దీనికి ప్రభుత్వం ఏదయినా మార్పు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందా అని నేను అడుగుతున్నాను పోలీసు డిపార్ట్‌మెంటులో రిఫార్మ్స్ తీసుకురావడానికి డి జి పి లెవెల్‌లో మాట్లాడుతారా? హోమ్ మినిస్టర్ మాట్లాడుతారా, లేక ముఖ్యమంత్రి మాట్లాడుతారా? ఆ రిఫార్మ్స్ మాత్రం ఎక్కడ ఉంటాయో మనకు తెలియదు గతంలో మాజీ ఐ జి అయిన రామచంద్రారెడ్డిగారు ఇచ్చిన పోలీసు యొక్క నివేదికను వారు ఏమయినా అమలుపరచడానికి ప్రయత్నం చేశారా? ఆ రిపోర్ట్‌ను ఎక్కడ తుంగలో త్రొక్కినారో అర్థం కాలేదు ఇప్పుడు మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు, హోమ్ మంత్రి మాధవరెడ్డిగారు కానీ రిటైర్డ్ సి బి ఐ డైరెక్టర్ అయిన విజయరామారావుగారు ఇచ్చిన ఏకసభ్య రిపోర్ట్‌ను ఏమయినా అమలుపరచడానికి ప్రయత్నం చేశారా? కేవలం రిపోర్ట్ తెప్పించుకోవడం ఎక్కడనో పారవేయడం జరుగుతున్నదనేది నాకు అనుమానం ఎందుకంటే గతంలో పాతపట్నంలోపొందు ముస్లిం మత సంఘర్షణలు, జరిగినప్పుడు దానిమీద ఏకసభ్య కమీషన్‌ను వేశారు కె.వి రమణాచారి చేత విచారణ జరిపించారు ఆయన ఇచ్చిన రిపోర్ట్ కూడా ఇవాళటివరకు అమలుజరగలేదు మరి వారిమీద విశ్వాసం వుంటుందా? నిన్నటిదాక రామచంద్రారెడ్డిగారు ఇచ్చిన రిపోర్ట్ అమలుపరచరు రమణాచారిగారి రిపోర్ట్ అమలుపరచడానికి ప్రయత్నం చేయలేదు పాతపట్నంలో ఈనాటికి కూడా ఐ ఎస్ ఐ కుట్రదారులు స్థావరాన్ని పెంచుకున్నారు మరి వాళ్లను కట్టుదిట్టంగా శిక్షించమని చెబుతూవుంటే గోరంతలు, కొండంతలు చేసి చెబుతున్నారని అంటున్నారే తప్ప ఎలాంటి చర్య లేదు ఐ ఎస్ ఐ ఏజెంట్స్ చేత అడిషనల్ ఎస్ పి కృష్ణప్రసాద్‌ను టోలీచౌకీలో హతమార్చబడలేదా? కానిస్టేబుళ్ళి హతమార్చబడలేదా? పాతపట్నంలో ఘర్షణలు జరిగినప్పుడు కానిస్టేబుల్‌ను, అక్కడున్న డి ఎస్ పి సి, ఎ సి పి, సత్యయ్యను పొడిచి పెట్టుకోలేదా? మా కార్యకర్త పాపయ్యగౌడును కానీ, అలాగే నందరాణిగౌడును కానీ, ఐ ఎస్ ఐ ఏజెంట్లు కాల్చి చంపారు శ్రీనివాస్ యాదవ్‌ను కాల్చి చంపారు ఇలాంటి కరుడుకట్టిన ఐ ఎస్ ఐ కుట్రదారులు నల్గొండలో వారి డిల్లాలోనే మా మొసయ్యపైన హత్యాప్రయత్నం చేస్తే ఇవాళ గన్‌మెన్‌ను ఇవ్వడం జరిగింది ఇవాళ మా కార్యకర్తలను ఐ ఎస్ ఐ ఏజెంట్లు పొడిచి పెట్టుకుంటున్నారు ఐ ఎస్ ఐ ఏజెంట్ల స్థావరాలను ఛేదించడానికి ఈ ప్రభుత్వం ఏమి చర్య తీసుకుందంటే ఇంటిలిజెన్స్ మాత్రం కొన్ని సందర్భాలలో ఫెయిల్యూర్ అయింది -

6 50 సా.

సెంట్రల్ ఇంటెలిజెన్స్ మీకు పదే పదే చెపుతున్నది కాని వారి సూచనల్ని మీరు పట్టించుకోవడం లేదు మేము ఐ ఎస్ ఐ· టీజెంట్లను పట్టుకొన్నామని పేపర్లో వస్తున్నాయి మీరేమో మాట్లాడలేకపోతున్నారు సి బి ఐ ఇచ్చిన రిపోర్టు ప్రకారం ఇక్కడ ఉన్నటువంటి ఇంటిలిజెన్స్ పనిచేస్తున్నదా? ఇక్కడి ఇంటిలిజెన్స్ డిపార్టుమెంట్ ఫెయిల్ అయిపోయిన సందర్భాలు చాల ఉన్నాయి ఈవేళ దానిని మనం పట్టించుకోవడం లేదు మీ యొక్క ఇంటిలిజెన్స్ డిపార్టుమెంట్ యొక్క సిబ్బందిని పెంచవలసిన అవసరం ఉంది వారు చాల యాక్టివ్‌గా పనిచేయవలసిన అవసరం ఉంది అందుకు వారికి తగిన ట్రైనింగ్ ఇప్పించవలసిన అవసరం ఉంది సంఘవిద్రోహ శక్తులు, దేశద్రోహులను శిక్షించడంలో ఈనాడు వారికి కల్పిస్తున్న అవకాశాలేమిటి అని అడుగుతున్నాను ఈనాడు సిటీ పోలీసు కమీషనర్ అధ్వర్యంలో పనిచేస్తున్న యాంటిగూండా స్క్వాడ్స్ మాదిరిగానే, ఐ ఎస్ ఐ లను అణిచివేసేందుకు యాంటీ ఐ ఎస్ ఐ స్క్వాడ్‌ను ఏర్పాటు చేయమని చెప్పాం ఇంతవరకు చేయలేదు అదేవిధంగా నక్సల్బేట్స్ అణిచివేత సందర్భంగా శాంతిభద్రతలు కాపాడటానికి ఈనాడు కేంద్రం నుండి బడ్జెట్ వస్తున్నది దాదాపు 10 కోట్ల రూ లు వస్తున్నది అదేవిధంగా ఐ ఎస్ ఐ· టీజెంట్లను అణిచివేయడానికి మీరు కేంద్రాన్ని 100 కోట్ల రూ లను డిమాండ్ చేయండి కేంద్రంలో హోమ్ మినిస్టర్ మీకు సహాయ సహకారాలు అందిస్తున్నాడు· మీరు కూడ స్వయంగా వెళ్లి మాట్లాడారు ముఖ్యమంత్రిగారు కూడ వెళ్లి మాట్లాడారు· రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటం కోసం మీరు ఎందుకు ఈ అవకాశాల్ని ఉపయోగించుకోలేకపోతున్నారు? కేంద్రం యొక్క సహాయాన్ని మీరు అందుకోలేకపోతున్నారు

హైదరాబాద్ పట్టణం విషయానికి వచ్చినపుడు గత 10, 15 సంవత్సరాలుగా ఐ ఎస్ ఐ ఫెజెంట్లు దొంగ పాస్‌పోర్టులతో నగరంలో చెలామణి అవుతున్నారు ప్రతి దినం కొందరు ఐ ఎస్ ఐ ఏజెంట్లు మసీదులలో తలదాచుకొని, ఇమామ్‌ల పేరుతో, ముస్లిం యువకులను రెచ్చగొట్టి, దేశభద్రతకు భంగం కల్పిస్తున్నా, ఆ విషయాలన్నీ తెలిసినప్పటికీ, మీరు ఏ మాత్రం చర్య తీసుకోకపోవడంతో ఈనాడు వాళ్లు యథేచ్ఛగా స్వైర విహారం చేస్తున్నా మీరు అర్థం చేసుకోలేకపోతున్నారు· మీరు ఎంత తొందరగా రియాక్ట్ అయితే అంత మంచిది దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడాలన్నా, దేశ సౌభాగ్యాన్ని తీర్చిదిద్దాలన్నా లా అండ్ ఆర్డర్ చాల ముఖ్యం

ఈవేళ పోలీసు డిపార్టుమెంట్ అంటే ప్రతి ఒక్కరూ విమర్శించుకొనే పరిస్థితి ఉంది నిజంగా వారు చేసే త్యాగం వారు చేసే పనులకు విలువ లేకుండా, బూడిదలో పోసిన పన్నీరులాగా అవుతున్నది కొంతమంది చేసే దేవ్టలు, వారి యొక్క స్వార్థం, అవినీతి వల్ల, వారు చేసే అత్యాచారాల వల్ల ఈనాడు పోలీసు డిపార్టుమెంట్ తలవంచుకోవలసి వస్తున్నది ఒక్కొక్క అమ్మాయిని ఆరుగురేసి గ్యాంగ్ రేప్ చేస్తుంటే వారు ఏమి చేస్తున్నారు? పోలీసు స్టేషన్స్‌లోనే పోలీసు కానిస్టేబుల్స్, ఎస్ ఐలు కొంతమంది సామూహికంగా రేప్‌చేశారు వారిని ఏమి చేశారు? కేవలం సస్పెండ్ చేస్తున్నారు ఈ మధ్యనే ప్రధానమంత్రి వాట్‌పేయిగారు చెప్పారు మహిళలపై అత్యాచారాలు, మానభంగాలు చేసే వారికి ఉరిశిక్ష విధించాలని ఆ విధంగా చట్టం తీసుకొని వస్తామని చెప్పారు మన

ముఖ్యమంత్రిగారు కూడ మొన్ననే బాధతో మాట్లాడారు అటువంటి చట్టాన్ని ఈవేళ మన హోమ్ డిపార్ట్‌మెంట్ ఎందుకు తీసుకొనిరాదని నేను అడుగుతున్నాను వెంటనే అటువంటి చట్టాన్ని మన రాష్ట్రంలో కూడ రూపొందిస్తారా?

డౌరీ మర్డర్స్ 1994 నుండి మన రాష్ట్రంలో ఈ క్రింది విధంగా కేసులు నమోదు అయ్యాయి 1994లో 57, 1995లో 83, 1996లో 70, 1997లో 77, 1998లో 88 జరిగాయి.

అట్లాగే డౌరీ డెత్స్, 1994లో 340, 1995లో 418, 1996లో 418, 1997లో 463, 1998లో 487

అదేరకంగా వారంతట వారు ఆత్మహత్యలు చేసుకొన్న కేసులు అంటే వాళ్లంతట వాళ్లు ఆత్మహత్య చేసుకొనే విధంగా పాంసించబడిన కేసులు, 1994లో 625, 1995లో 688, 1996లో 783, 1997లో 833, 1998లో 844

హెరాస్‌మెంట్ కేసుల విషయానికి వస్తే, 1994లో 2533, 1995లో 2772, 1996లో 3443, 1997లో 3579, 1998లో 4365

మర్డర్స్ విషయానికి వస్తే, 1994లో 441, 1995లో 461, 1996లో 582, 1997లో 617, 1998లో 707

డి పి యాక్ట్ క్రింద 1994లో 75, 1995లో 169, 1996లో 178, 1997లో 166, 1998లో 283 కేసులు నమోదు అయ్యాయి

రేప్స్ విషయానికి వస్తే 1994లో 794, 1995లో 784, 1996లో 822, 1997లో 877 1998లో 848

కిడ్నాపింగ్స్ విషయానికి వస్తే 1994లో 592, 1995లో 655, 1996లో 726, 1997లో 864, 1998లో 781

అధ్యక్షా, ఈనాడు మనం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నామని చెపుతున్నా మరోవైపు మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయి పోలీసు డిపార్ట్‌మెంట్ వాళ్లను రక్షించలేకపోతున్నదని అర్థం అయిపోతున్నది మహిళలపై అత్యాచారాలు, మానభంగాల్ని అరికట్టడంలో ముందుగా పోలీసులు మంచి క్రమశిక్షణ నేర్చుకోవాలి అది ఎట్లా ఉండాలంటే, మహిళలపట్ల మంచి ప్రవర్తన కలిగి ఉండటం, మంచిగా మాట్లాడటం నేర్చుకోవాలి "అసలు వాళ్లు నోళ్లు తెరిస్తే"లుచ్చా, లఫంగే, దొంగ అమ్మని, అక్కని తిట్టడం" మొదలుపెడతారు ఆ డ్రెస్ తీయగానే శివం ఎత్తిన పోతురాజుల్లాగా అయిపోతారు ఇదేమి న్యాయం?

శ్రీ టి దేవేందర్‌గౌడ్:- బాల్‌రెడ్డిగారు పోలీసు స్టేషన్స్‌కు పోయి, పోయి అట్లా తయారయిపోయారు భాష కూడ మారిపోయింది

శ్రీ బద్దం బాల్‌రెడ్డి -ఒకసారి జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి ఇంటికివెళ్లి రిప్రజంటేషన్ ఇద్దామని స్టేట్ లెవెల్ లీడర్సు పోతే అక్కడ ఉన్న ఎస్ ఐ , సి ఐ లు

మా వాళ్లని అమ్మని, అక్కని తిట్టి కేసులు పెట్టారు- ఆ సి-ఐ- మీద ఇంతవరకు యాక్షన్ తీసుకోలేదు వాళ్లంతా దళితులు, స్టేట్ యువమోర్చా వెక్కటరీ, జనరల్ సెక్రటరీ, దళిత యువమోర్చా వైస్ ప్రెసిడెంట్ నేలం సుభాష్, వర్కింగ్‌రాత, రాములు – ఇటువంటి నాయకులను కొట్టి వారిమీద తప్పుడు కేసులు పెట్టి, అమ్మని, అక్కని తిట్టి ఇంకనుకు మా పార్టీ పేరు పెట్టి తిట్టారు ఎట్లా సహిస్తాం?

కడప జిల్లా బద్వేల్ పట్టణంలో మా కార్యకర్త ఒకరు ఘోర వ్యభిచారం జరుగుతున్నదని కంప్లయింట్ ఇస్తే, అక్కడ ఉన్న ఎస్ ఐ వ్యభిచారితో 100 వెట్టు దెబ్బలు కొట్టించాడు అటువంటి వారిని డిస్‌మిస్ చేయమంటే సస్పెండ్ చేశామంటున్నారు

శ్రీ ఎ మాధవరెడ్డి – బాల్‌రెడ్డిగారు చెప్పిన అన్ని కేసుల్లోనూ చర్యలు తీసుకొన్నాం సస్పెండ్ చేశాం వెంటనే ఉరిశిక్ష వేస్తామా? డిస్‌మిస్ చేయడానికి ప్రొసీజర్ ఉంటుంది మీరు చెప్పిన అన్నిటిలోనూ చర్యలు తీసుకొన్నాం ఎవరినీ వదిలిపెట్టలేదు-

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – అధ్యక్షా, కరీంనగర్ జిల్లా దొప్పదండి ఫుండలాధ్యక్షుని బాలకాలుతో తన్నితే అయన కన్ను పోయింది- అందులో ఏమి చర్య తీసుకొన్నారు ఈ రోజు రాష్ట్రంలో హత్యా రాజకీయాలు వాల జరుగుతున్నాయి నెల్లూరు పట్టణంలో మా కార్యకర్త అయిన రామకృష్ణారెడ్డిని అక్కడి స్థానిక పి-పి-ఎం అంటే వారికి కోపం వస్తుంది పని కట్టుకొని, అతను రాజకీయంగా ఎదుగుతున్నాడనే కోపంతో మర్డర్ చేశారు ఇంతవరకు ఏమి చర్య తీసుకోలేదు- ఈవేళ ఏ పార్టీ లీడర్స్ అయినా కాంగ్రెస్ వాళ్లు అయినా, బి జె పి కమ్యూనిస్టులు అయినా ఈ రకంగా హత్యా రాజకీయాలు కావించినట్లయితే ఈ ప్రజాస్వామ్యం ఎక్కడికి పోతుంది?

7 00 రా రాష్ట్రంలో నలుగురు గన్‌మెన్ అవసరం వస్తోంది- ప్రతి ఎమ్మెల్యేకి, రాజకీయ ప్రజాప్రతినిధులు, గన్‌మెన్ లేకుండా తిరగలేని పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడింది హత్యారాజకీయాలు, వక్షవెట్టు, సంఘవిద్రోహులు, భూ ఆక్రమణదారులు, దొంగనోట్లదారులు, విచ్చలవిడికరశక్తులతో రక్షణ కరువై పోయింది ప్రతి ఎమ్మెల్యేకి నలుగురు నుంచి 8 మంది దాకా పోలీసు బలగాలు కీపులో అవసరం అవుతున్నాయి వాటిని ఎప్పుడు సవరిస్తాం? వీటిని మనం గొప్పగా చెప్పలేం- పోలీసులు లేకుండా స్వేచ్ఛగా తిరిగే విధానం ఎప్పుడొస్తుంది రాష్ట్రంలో?

అధ్యక్షా, నేను కొన్ని సూచనలు చేస్తున్నాను- పెద్దగా ఉపన్యాసం యివ్వను మాజీ సి బి ఐ డైరెక్టరు విజయరామారావుగారు యిచ్చిన వివేదికలోని రిపోర్టును అమలుచేయాలి గతంలో రామచంద్రారెడ్డి గారివ్వని వివేదిక ని మూల ఉందో గాని బయటకు తీసి అమలుచేయాలి ఈ రెండు రిపోర్టును చేయాలి- పాతపట్నంలో మతసామరస్యం కాపాడటానికి మేము కొన్ని సూచనలు చేశాము- పాతపట్నంలో ప్రభుత్వ ఆఫీసులు పెట్టండి ఫలక్‌నామా పేలసును గవర్నరు పేలసుగా మార్చాలి- వందల ఎకరాలు అక్కడ భూఆక్రమణదారులు అమ్ముకుంటున్నారు రెండు దశాబ్దాలుగా

అమ్మకుంటున్నా పట్టించుకోవడం లేదు ప్రభుత్వాలు ఆ ఫలక్‌నామా పేలసును రక్షించుకోవాలి ఎవరో తాకిడిచేసిడేస్తే అనే ప్రివేటు వోలలు వారికి దానిని యిచ్చినట్లు తెలుస్తోంది అది ప్రభుత్వ ప్రాపర్టీ. ఏ రకంగా యిస్తారు? పురాతన భవనాలు కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది ఆ సుందర భవనాన్ని కాపాడుకోవాలి గవర్నరు పేలసుగా మార్చి మతసామరస్యాన్ని కాపాడండి కె వి రమణాచారి రిపోర్ట్, అమలు చేయడానికి ప్రయత్నం చేయాల్సి

పోలీసు స్టేషను భవనాలు ఈనాడు క్షీణదశలో ఉన్నాయి వర్షాలవల్ల పెచ్చు పాడ్డిపోతున్నాయి. పోలీసులకు కూడా చాలా బాధలున్నాయి మేము తిడతాం గానీ పాపం వారికి కూడా చాలా బాధలున్నాయి కొన్నిచోట్ల పోలీసుస్టేషన్లు ఉండవు ఏ రౌడీయో, భూకబ్జాదారో వస్తే వారి నుంచి వందరూపాయలు తీసుకుని స్టేషనరీ తెప్పించుకోవాలి స్టేషనరీ ఉండదు కుర్చీలు, అల్మారా, టి పి ఫ్యాన్లు తెప్పించుకోవాలి. ఇదేమి న్యాయం? సంఘవిద్రోహులు, దొంగలతో చేతులు కలిపితే వాళ్లు చెప్పిన మాట వింటారా? ఈ పరిస్థితిని మార్చాలి మంచి బిల్డింగ్సు కట్టాలి నేను గత 10 సంవత్సరాల నుంచి చెబుతున్నాను. టాప్సావబుతాల్లో పోలీసు స్టేషను కట్టాలని, ముఖ్యమంత్రిగారికి, మాధవరెడ్డిగారికి తెలుసు. వెయ్యి గజాలిచ్చారు

శ్రీ ఎ. మాధవరెడ్డి – గౌరవసభ్యులకు చెప్పాను ల్యాండు రెండు మూడు చోట్ల యిస్తేచండి వెంటనే మంజూరు చేస్తాను ల్యాండు యిస్తే వెంటనే పోలీసు స్టేషను కట్టేస్తాము

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – అంబేద్కర్ నొస్సెటీ ల్యాండును అక్కడున్న దళితులైన ఆఫీసర్సు వెయ్యి గజాలు యిస్తే ఎవడో బినామీ దొంగ డాక్యుమెంట్సు సృష్టించి పోలీసు స్టేషను కట్టకూడదని సుప్రీంకోర్టు పెడితే అక్కడ గెలిచాము పోలీసు స్టేషనుకు స్థలాలు యివ్వమని అంటున్నారు షంషేర్‌గంజ్‌లో స్థలం యిస్తే ప్రార్థనా మందిరం కట్టారు అక్కడ మీ పోలీసుస్టేషను ఎక్కడ ఉంది? పోలీసు క్వార్టరులో ఉంది అలాపాటినగర్‌లో వెయ్యి గజాల స్థలం యిచ్చాం అక్కడా ప్రార్థనామందిరం కట్టారు ఎక్కడా పోలీసు స్టేషను కట్టలేదు ఏమంటే బి జె పి వాళ్లు పోలీసుస్టేషన్లు కట్టమన్నారంటారు కాబట్టి కొత్త పోలీసు స్టేషన్సు కట్టాలి

తర్వాత ఇప్పుడున్న జనాభాకు తగిన నిష్పత్తిలో పోలీసు రిక్రూట్‌మెంటు ఉందా? 500 మందికి ఒక పోలీసు ఉండాల్సింది రెండు వేలకు కూడా ఒక పోలీసు లేడు మరి ఎందుకు రిక్రూట్ చేయడం లేదు. ఇట్లా అయితే లా అండ్ ఆర్డర్ వివిధంగా నిర్వహించేస్తారు? దయచేసి రేషియో ప్రకారం పోలీసులను భర్తీ చేయాలని కోరుతున్నాను

కానిస్టేబుల్సు హైదరాబాదులో వెయ్యి రెండు వేలూ అద్దె చెల్లించలేని స్థితిలో ఉన్నారు. అందువల్లనే కరప్షను చేసేవారితో, దొంగలతో అతడు చేతులు కలుపుతున్నాడు మరి హౌసింగు కార్పొరేషను చూస్తే కోట్లరూపాయలు అక్కడున్న అధికారులు దిగమింగుతున్నాడు. మరి పోలీసు సంక్షేమ భవనాలను ఎందుకు కట్టలేకపోతున్నారు? మా ఎమ్మెల్యేలకు [illegible] సుమారు 20 వేలు జీతం వస్తుంది మాకు క్వార్టర్సు

యిస్తున్నారు మరి పోలీసులకు క్వార్టర్సు ఎందుకు యివ్వరు? అందరికీ సౌకర్యాలు లేకపోవడం వల్ల వారు దొంగలతో చేతులు కలిపి శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారు హోంగార్డులున్నారు వారితో వెట్టిచాకిరీ చేయిస్తూ 24 గంటలూ పనిచేయించుకుని 50 రూపాయలిస్తున్నారు 100 రూ లు ఎందుకివ్వరు? వారు బ్రతకడానికి ఒక కుటుంబానికి రోజుకు 100 రూ లు అవసరం అది యివ్వకపోతే అతడు ఎంతలకు ట్రాఫిక్‌లో నిలబడి డబ్బు వసూళ్లకు అలవాటు పడతాడు గుడుంబా, కల్లు త్రాగే వాళ్లతో కలిసి, దుకాణాలవద్ద డబ్బు వసూలు చేస్తాడు మనం సర్వేసు జేసభత్యాలు యిస్తే యివి రూపుమాపగలము

పోలీసులకు వెహికిల్సు యిచ్చారు పెట్రోలింగు చేసే జీపు 20–30 సంవత్సరాల నుంచి తిరుగుతున్నాయి వాటికి లీటరు పెట్రోలు ఒక కిలోమీటరుకు రండు కాగితీ డీసిల్ బండ్లు యివ్వండి కొత్త వెహికల్సు యివ్వండి డీ సి ఎం-బు జీప్సులు వచ్చాయి? అవి యివ్వండి అవి యివ్వకుండా యిష్టం వచ్చినట్లు తిరగమంటే ఎట్లా తిరుగుతారు? కనీస సౌకర్యాలు వారికి కల్పించండి

జైళ్ల విషయానికొస్తే అవి నిండిపోతున్నాయి అందుచేత కొత్తజైళ్లు నిర్మించాలి దేశంలో ఎక్కడా లేని మంచి జైళ్లను నిర్మిస్తున్నామని మంత్రిగారంటున్నారు చేయండి మాకు అభ్యంతరం లేదు మరి ఖైదీలకు సౌకర్యాలు కల్పించండి ఖైదీలకు అనుపత్రులలో సర్వేన మందులు లేకుండా ఉన్నాయి ఖైదీలపై థర్డ్ డిగ్రీ మెథడ్స్ చేస్తున్నారు మానవతాదృక్పథంతో చూడాలి గతంలో వారు పిటిషన్లు పెట్టుకున్నారు కాంగ్రెసు గాని, తెలుగుదేశం గాని ప్రభుత్వంలో ఉన్నపుడు 5 – 6 సంవత్సరాల శిక్ష అనుభవించిన వారిని బయటకు వదలేలా మానవతా దృక్పథం ఉండేది రేపు ఉగాది వస్తోంది ఈ హోం డిపార్టుమెంటు చాలా అప్రమత్తం కలిగింది ఎందుకంటే ఈ వర్ష ఉగాదికంటే ముందు వస్తుందని నెనుకోలేదు కాబట్టి ఈ ఉగాదికి ఖైదీలను విడుదల చేస్తారా? 5 సంవత్సరాలు పూర్తి చేసిన ఖైదీలకు రెమిషన్ యిచ్చి విడుదల చేయాలని కోరుతున్నాను

కోర్టులు చాలా తక్కువ ఉన్నాయి వాటి సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది కోర్టులలో కేసులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి మంచిర్యాలకు పోయాను మొన్న లక్సెట్టిపేట తాలూకా కేంద్రము మంచిర్యాల కొనుకు మునిసిపాలిటీ ఉంది అక్కడ నుంచి లక్సెట్టిపేటకు పోవాలంటే వాళ్ల వెహికల్స్‌కు చాలా ఖర్చు అవుతోంది ఎక్కడైతే మునిసిపాలిటీలు ఏర్పడ్డాయో అక్కడ పట్టణాలలో తప్పకుండా మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులను నియమించాలి చాలావరకు కోర్టులను పెంచడానికి ప్రయత్నం చేయాలి

పబ్లిక్ ప్రాసిక్యూటర్సు మంచివాళ్లు ఉంటే త్వరగా కేసులలో శిక్షలు పడతాయని మాధవరెడ్డిగారు అన్నారు మరి మంచి ప్రాసిక్యూటర్సును, నీతి నిజాయితీ ఉన్నవారిని నియమించండి ఎడ్వకేట్సును ఫిలప్ చేస్తారని కూడా మీద్వారా కోరుతున్నాను.

కోర్టులలో కూడా అవినీతి చోటుచేసుకుంటోంది ఎలా అంటే 1970 నుంచి యిప్పటివరకూ దాదాపు 29 కేసులకు సంబంధించి రూ 46,100 విలువైన కోర్టు స్టాంపులను తేసుకుని గబ్బనతు చేశారు· కోర్టులలో కూడా స్టాంపులమ్ముకునే దుస్థితి వస్తే న్యాయస్థానాలు ఎట్లా పనిచేస్తాయి? ఎంతో విలువ నిస్తున్నాము కోర్టులను పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాను మంచిర్యాల పట్టణంలో మున్సిఫ్ కోర్టును ఏర్పాటు చేయాలి· వాళ్లు స్థలం యిచ్చారు·

7-10 రా· అదిలాబాదు జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు కార్యాలయ నిమిత్తం అక్కడ స్థలం కూడా ఇచ్చారు హైకోర్టు వారు అక్కడ కోర్టు పెట్టడానికి అనుమతి ఇచ్చారు· కలెక్టర్‌గారు ఒప్పుకొని, హైకోర్టు వారు ఒప్పుకొనినప్పటికీ ప్రభుత్వం ఒప్పుకోలేకపోతున్నది అక్కడ న్యాయవాదులు అమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు కాబట్టి దాని గురించి ఒక్కసారి ఆలోచించమని కోరుతున్నాను· ప్రభుత్వం తరపున కోర్టులో కేసులను సమర్థవంతంగా వాదించి, గెలిపించేందుకు ప్రభుత్వం పబ్లిక్ ప్రాసిక్యూటర్ల వ్యవస్థను మార్పుచేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని మొన్న ఒక సభలో హోంమంత్రిగారు చెప్పారు కాబట్టి ఇకముందు సమర్థవంతులైన న్యాయవాదులను పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా నియమిస్తారా అని మీద్వారా కోరుతున్నాను ముఖ్యంగా చంద్రబాబునాయుడుగారు ఈ విషయంలో ఒక సబ్ కమిటీని వేశారు ప్రతిదానికి ఒక పట్‌కమిటీ వేస్తున్నారు గోదావరి–కృష్ణా జిలాలకు ఒక క్యాబినెట్ సబ్‌కమిటీ, కోర్టులోని పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించడానికి కూడా ఒక క్యాబినెట్ సబ్‌కమిటీ ఇలా సబ్‌కమిటీల వల్ల కాపయం జరుగుతుంది తప్ప పనులు త్వరగా జరగవు హోంమంత్రి గారో లేకపోతే న్యాయశాఖ వారో చేసుకోలేరా? ఏదిచేసినా కాపయం జరుగుతున్నది· మీరు చేస్తున్న ప్రకటనలు మాత్రం ప్రజలు హృదయాలకు హత్తుకుంటున్నాయి కాని మీరు చేసే పనులు మాత్రం ప్రజలు శోకించేలా ఉన్నాయి పోలీసుల ప్రవర్తనమీద, అధికారుల ప్రవర్తన మీద ప్రజలు శోకించేవిధంగా ఉండకుండా మీడవలసిన అవసరముంది బెయిళ్ల విషయంలో కూడా కుంభకోణాలు జరిగాయి అలా జరిగిన రెండు న్యాయస్థానాల మీద చర్య తీసుకోమని చెబితే వారు అలాంటిది ఏమీ చేయలేదని రిపోర్టు ఇస్తే ఇక న్యాయస్థానాల మీద విరకమైన అభిప్రాయం ఉంటుందో ఆలోచించాలని కోరుతున్నాను న్యాయస్థానాలలో సామాన్యప్రజలకు న్యాయం జరుగుతుందని, ధర్మదేవత ఉందన్న నమ్మకం కలిగించేవిధంగా మంచి ప్రవర్తనతో, నీతి నిజాయితీతో న్యాయశాఖ పనిచేస్తే ప్రజలకు మేలుచేసిన వారవుతారు అగ్నిమాపకదళ కేంద్రాలు ప్రతి మండలంలో ఒకటి చొప్పున ఏర్పాటు చేయడం మీ ఉద్దేశమని చెప్పారు కాని అన్నిచోట్లా అవి లేవు· అగ్నిమాపక యంత్రాలు, సిబ్బంది సకాలంలో స్పందించి పనిచేయాలంటే వారికి తగినన్ని వాహనాలుండాలి కాబట్టి వారికి తగిన వాహనాలు ఏర్పాటు చేయవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను న్యాయవ్యవస్థ, పోలీసు డిపార్టుమెంటు సక్రమంగా పనిచేసినట్లయితే శాంతిభద్రతలను మనం కాపాడగలుగుతాము మహిళలను రక్షించగలుగుతాము· ఆస్తిపాస్తులను కాపాడగలుగుతాము మతసామరస్యాన్ని నెలకొల్పగలుగుతాము కేంద్రప్రభుత్వం ఇచ్చిన సహాయాన్ని తీసుకొని శాంతిభద్రతలు

కాపాడడానికి చర్యలు తీసుకోండి సంఘ విద్రోహులపట్ల, దేశ విద్రోహులపట్ల, నక్సలీజంపట్ల మీరు కఠినంగా వ్యవహరించి శాంతిభద్రతలను కాపాడడంలో మీరు ముందుండాలని కోరుతూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవుతీసుకుంటున్నాను

శ్రీమతి ఎస్ లక్ష్మీపార్వతి – అధ్యక్షా, ఈ న్యాయపరిపాలనా డిమాండ్సు రు 127 39 కోట్ల బడ్జెట్ ప్రతిపాదనకోసం ఈ సభ ముందుకు తీసుకురావడం జరిగింది దీనిలో హైకోర్టు, డిల్లాకోర్టులు, స్పెషల్ కోర్టులు, ఫ్యామిలీ కోర్టులు, న్యాయసలహాలు, సలహాదారులు వాటన్నింటికి సంబంధించిన ఖర్చులన్నింటినీ దీనిలో ప్రతిపాదించడం జరిగింది న్యాయవ్యవస్థ గురించి మాట్లాడుకునేముందు తప్పనిసరిగా సమాజంలో శాంతిభద్రతలను రక్షించడంకోసం, ప్రజలకు జరిగే అన్యాయాలను నివారించడంకోసం, కుటుంబంలో ఒక మహిళమీద జరిగే వేధింపుల నుండి బయట జరిగే అత్యాచారాల నుండి, అదేవిధంగా ఆత్మహత్యలు, హత్యల నుండి అనేక కేసులు ఈ పరిధిలోకి రావడం, ఆస్థులను సంబంధించిన లావాదేవీలు వీటన్నింటికి సంబంధించి ఒక శాఖను ఏర్పాటుచేయడం జరిగింది దానికోసం జైళ్లు కానివ్వండి· కోర్టులు కానివ్వండి పోలీసు వ్యవస్థ కానివ్వండి, వారిని పరిపాలించే మైా అధికారులు కానివ్వండి ఆ మైన ప్రభుత్వాలు కానివ్వండి ఇవన్నీ ఎందుకంటే సమాజంలో శాంతిభద్రతలను రక్షించి ప్రజలకు న్యాయం చేయాలనే దృక్పథంతో క్రొన్నికోట్ల రూపాయలను ఖర్చుపెట్టి ఈ విభాగాన్ని మనం నిర్మించుకున్నాము అయితే ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మన భారతదేశ రాజ్యాంగంలో ఉన్న చట్టాల్లోని లొసుగులు పెద్దపెద్ద నేరగాళ్లకు చుట్టాలుగా మారిపోయాయని ఛార్లెస్ శోభారాజు నిరూపించాడు ఇంటర్నేషనల్ క్రిమినల్ అయిన ఆయన ఎంత చక్కగా ఈ చట్టాల నుండి తప్పించుకోవచ్చు ప్రూవ్‌చేయడం జరిగింది అదేబాటలో అనేకమంది ప్రయాణం చేస్తున్నారు పట్టుబడ్డ వాడే దొంగ పట్టుబడనివాడు దొర అనే సిద్ధాంతం మీద ఈ రోజు జైళ్లలో ఉండేవారు చిన్న చిన్న నేరగాళ్లు, చిన్న చిన్న దొంగలు· కాని సమాజంలో చట్టాల లొసుగుల్లో రాజకీయ ముసుగుల్లో వేలాది, లక్షలాది మంది దొంగలు, హంతకులు బయట తిరుగుతూనేవున్నారు వీరివల్లే ఎక్కువ ప్రమాదం సమాజానికి వస్తుందనే విషయాన్ని గమనించాలి ఈ లొసుగులను సవరించుకొని, చట్టాలను మార్చుకొని న్యాయవ్యవస్థను సరిగా నిర్వహించుకోడానికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవలసిన అవసరముంది అది లేనప్పుడు మీరు బడ్జెట్‌లో ఎన్ని వందల కోట్లు కేటాయించినా సామాన్యుడికి న్యాయం అందుబాటులోకి రానప్పుడు అత్యాచారాలు జరిగినా కూడా మహిళలకు సరియైన న్యాయం ఇవ్వలేనప్పుడు ఇవన్నీ కూడా ఎవరినో పోషించుకోవడం కోసం తప్ప నిజమైన న్యాయవ్యవస్థకు న్యాయం కలిగించినవారం కాదనే విషయాన్ని ప్రభుత్వం గమనించవలసిన అవసరముంది ఒకప్పుడు గ్రామాల్లో చెట్టుక్రింద కూర్చొని న్యాయం చెప్పుకునేవారు గ్రామస్థులు కాని ఈ రోజు లీగల్ కోర్టులు, డిల్లా కోర్టులు, అదేవిధంగా హైకోర్టు, సుప్రీంకోర్టులు ఉన్నాయి చిన్న కోర్టుల్లో చిన్న న్యాయం జరిగితే పెద్ద కోర్టుల్లో పెద్ద న్యాయం జరుగుతుందనే పరిస్థితులను పెంచుకుంటూ వస్తున్నాము క్రింది కోర్టులో చెప్పిన న్యాయమే మళ్లీ సుప్రీంకోర్టులో రావడం

జరుగుతుంది. ఫ్లాకోర్టులో మధ్యాహ్న తీర్పు రావడం జరుగుతుంది. దీనివల్ల వ్యవస్థలో జీవించే వ్యక్తులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారే తప్ప సరియైన న్యాయం మాత్రం పొందలేకపోతున్నారనే మాట వాస్తవం. మనిషిలో నేరప్రవృత్తి పెరిగే క్రోడీకరించి అది ముఖ్యంగా రాజకీయాలనుండి వచ్చేక్రొత్త సమాజాన ఎంత మరమత్తులు చేయాలనుకున్నా ఎవరికి సాధ్యముకాదనే విషయాన్ని గమనించవలసిన అవసరముంది మనం చేసే నేరాల్ని, వాటిని రక్షించడానికి వెనక ఉండే గూండాల్ని పోషించుకోవడం, వారు చేసిన నేరాల్ని క్షమింపుచ్చుకోవడం కోసం ఈ రాజకీయనాయకులే అనుక్షణం వారికి ప్రొటెక్షన్‌గా ఉంటూ నేరగాళ్లనుండి ఈ సమాజాన్ని కాపాడుతామనే మాట భ్రమ. అందువల్ల ఆమాయకులు మాత్రమే పెద్ద కోర్టుల్లో పెద్ద న్యాయం జరుగుతుందని ఒకన్నెన్ని భ్రమల్లో పడుతున్నారు. మనిషి తను నిర్మించుకున్న సమాజం, ఈ న్యాయవ్యవస్థ మనిషికే ఒక జైలుగోడలానో, లేకపోతే న్యాయాన్ని అందించలేని అన్యాయవ్యవస్థగానో మారినప్పుడు ఇది చాల దురదృష్టకరమైన విషయం. ఇక్కడ వర్డ్స్‌వర్త్ చెప్పిన మాటలు గుర్తుకు తెచ్చుకోవలసిన అవసరముంది 'Man can by high in the air, dive deep into the waters but, he is unable to live on the earth.' తను పుట్టిన ఈ భూమి మీద మాత్రం మనిషి స్థిరమైన జీవితం గడపలేకపోతున్నాడు తను నిర్మించుకున్న వ్యవస్థలో తన వ్యవస్థను అతనే కృత్రిమంగా సృష్టించుకొని తనే ఒక ప్రమాదకారిగా ఈ సమాజానికి మారినప్పుడు తనను రక్షించవలసిన న్యాయవ్యవస్థ, జైలు అదేవిధంగా పోలీసువ్యవస్థ ఆ మైన ప్రభుత్వ అధికార వ్యవస్థ ఇవన్నీ కూడా నిస్సహాయంగా చూస్తూ, ఉండిపోవడం తప్ప వీటి చేయలేని పరిస్థితి వచ్చిందన్నది అంగీకరించవలసిన సత్యం లా అండ్ ఆర్డర్ విషయానికి వచ్చినప్పుడు వా దగ్గరున్న సమాచారం ప్రకారం 1994 నుండి 1998కి వచ్చేసరికి క్రైమ్ రేటు కొంత తగ్గింది 1994-95లో 159.4 శాతం క్రైమ్ రేటు ఉంటే అది 1998లో కొంతవరకు తగ్గిన మాట వాస్తవం కాని జరుగుతున్న ఈ అన్యాయాల మీద ప్రభుత్వం స్పందించవలసిన తీరులో మాత్రం స్పందించడంలేదనే మాట వాస్తవం ఎందుకంటే అత్యాచారాలు చేస్తున్నారు తప్పించుకు పోతున్నారు

7-20 పా- వారిని రక్షించడంకోసం మళ్లీ అధికారుల్లో, లేక రాజకీయ నాయకుల వత్తిళ్లో రికమండేషన్లో ఇవన్నీ ఉపయోగపడుతుంటే నేరం చేసేవారు ఎప్పుడూ యధేచ్ఛగా సమాజంలో తిరుగుతూనే వుంటారు. మరికొంతమంది వారికి బెల్లెచోతూ వుంటారు అనేక సంఘటనలు ఈ మధ్య జరిగాయి. అవి ప్రభుత్వం దృష్టికి వచ్చాయి వాటిని ఈ సభలో ప్రస్తావించడం జరిగింది కూడా. వాటిలో ముఖ్యమైనవి మహిళలమీద జరుగుతున్న అత్యాచారాలు. దానిమీద రామచంద్ర రెడ్డిగారు చెప్పారు కాని కొన్ని సంఘటనలను మీ దృష్టికి తీసుకుపోతాను

నెల్లూరు జిల్లా, అనంతసాగరం మండలంలోని సోమశిల సమీపంలో రాజుపాలెం గ్రామానికి చెందిన ఇండ్ల రాజమ్మ అనే ఒక 15 ఏళ్ల చిన్న అమ్మాయి మీద అత్యాచారం జరిగింది. మామూలుగా కాదు, మధ్యం మత్తులో మునిగిపోయి చేసారు. ఎందుకంటే మేరు ప్రొహిబిషన్ లిక్ష్ చేసారు. ఎమ్-బి-ఆర్- గారు సమాజ శ్రేయస్సు కోసం,

కుటుంబ శ్రేయస్సు కోసం, ముఖ్యంగా మహిళా మనశ్శాంతి కోసం, క్లేమ రేటు తగ్గించాలనే ఉద్దేశ్యంతో అయన మద్యనిషేధాన్ని తీసుకువస్తే మీరు ఆర్థిక వ్యవస్థను ఒక కారణంగా చూపించి ఈ రోజు దానిని సడలించడం జరిగింది దానివల్ల మహిళలమీద జరుగుతున్న అత్యాచారాలు మామూలుగా లేవు ఇవి బయటకు కనిపించేవి కాని ఇళ్లలో జరిగే ఘోరాలను చూసినట్లయితే, త్యాగివచ్చె భర్తలు వారిని భేధించే భేధింపులు మామూలుగా లేవు అవి కూడా ఆలోచించినట్లయితే ఈ లెక్కలను అందని ఎక్కువ సంఖ్యంలో భేధింపులకు గురవుతున్నారు

అదే విధంగా పెద్ద పెద్ద అధికారులు త్యాగి ఫంక్షన్ చేసుకుంటారు ఈ సమాజానికి ఒక రక్షణ కవచంలా వుండవలసిన పోలీసు వ్యవస్థలో, పోలీసులు డ్యూటీలో త్యాగి మహిళల మీద అత్యాచారాలు చేయడం, లేకపోతే దొంగ కేసులను బనాయించడం నేరగాళ్లకు ఆటపట్టు ఏమిటంటే, మద్యపానం అనే విషయాన్ని ప్రభుత్వం గమనించనట్లయితే ఎన్ టి ఆర్ లాగ మద్యనిషేధాన్ని సక్రమంగా అమలు జరిపి వుండేది కాని ఈ ప్రభుత్వం అమ్ముడుపోయి మద్య నిషేధాన్ని సడలించడం జరిగింది దాని ఫలితం ఈ రోజు రాష్ట్రంలో మనం చూడడం జరుగుతోంది

ఒక్కసారి గ్రామాలకు వెళ్లండి ఆ మహిళల కన్నీళ్లు, కష్టాలు తెలుసుకోండి, చెబుతారు ప్రతి ఇంటిలోనూ మహిళ బాధపడుతోంది ఈ మద్యనిషేధాన్ని సడలించిన తరువాత మా బ్రతుకులు బజారున పడ్డాయని, మెడలో తాళిబొట్లు అమ్ముకునే పరిస్థితులు వచ్చాయని వారు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు ఎన్నో అత్యాచారాలు జరుగుతున్నాయి ఇతర దేశాలలోగ ఇక్కడ కూడా వారిని శిక్షించే పద్ధతి వుండాలి మన భారత రాజ్యాంగం, మన దరిద్రపు చట్టాలు, వాటికి సరియైన శిక్షాస్మృతులు చేసుకోకపోవడంవల్ల వారు తప్పించుకుపోతున్నారు మళ్లీ వాళ్లు వెళ్లి నేరం చేస్తున్నారు ఇటువంటి నేరగాళ్ల విషయంలో ప్రభుత్వం స్పందించే కఠిన శిక్షను అమలు చేయగలిగితే సమాజం బాగుపడుతుంది

ఇంకొక సంఘటనను మనవి చేస్తాను హోం మినిస్టర్ గారు వినాలి ఇది కరీంనగర్‌లో జరిగిందనుకుంటాను, మధ్యం మత్తులో మునిగిపోయి గిరిజన మానభంగాలు చేస్తున్నారు మనం రోజూ పేపర్లలో చూస్తున్నాము ఇటువంటివి చాలా వస్తున్నాయి త్యాగిన మెకంలో ఈ విధంగా చేస్తున్నారు· కరీంనగర్ జిల్లాలో జరిగిన ఒక సంఘటనను మీ దృష్టికి తీసుకువస్తాను ఒకే ఊర్లో 2, 3 సార్లు అత్యాచార సంఘటనలు జరిగాయి ఆ గ్రామంలో ఎవర్నైనా అత్యాచారం చేస్తే, వారికి గ్రామ పెద్దలు శిక్షను విధించడం జరుగుతుంది జరిమానా వేస్తారు రు 5,000 కాని, రు 10,000 కాని వేస్తారు ఆమొత్తాన్ని గ్రామాభివృద్ధికి కేటాయించమని అడుగుతారు కాని అన్యాయం చేయబడ్డ యువతికి కోర్టు యొక్క రక్షణ కాని, పోలీసుల రక్షణ కాని లేని పరిస్థితులలో చాలా గ్రామాలున్నాయి ఆ యువకుడు 5,000 జరిమానా కడతాడు, మళ్లీ ఇంకొక రు 5 000 సమకూర్చుకుని అదే నేరం చేస్తాడు ఇటువంటి గ్రామాలు అనేకం వున్నాయి

ఇటువంటి వాటిని దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం స్పందించవలసిన అవసరం వుంది. ఇక డౌరీ కేసుల విషయానికి వస్తే వరకట్న దురాచారానికి బలైపోయే కుటుంబాలు కొన్ని లక్షల కుటుంబాలున్నాయి ఇవి బయటకు రానివి అనాడు ఎన్.టి ఆర్ గారి టైమ్‌లో మహిళా కోర్టులను ప్రత్యేకించి ఏర్పాటు చేయడం జరిగింది ఈ మహిళా కోర్టుల విషయంలో ఈ ప్రభుత్వ పని విధానం ఎలా వుందంటే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుందన్నట్లుగా మహిళలకు మాత్రం న్యాయం జరగడంలేదు

అందువల్ల ఈ వరకట్న దురాచారాలకు సంబంధించిన కేసులు ప్రభుత్వం ముందుకు వచ్చినపుడు దానికి తీసుకుంటున్న జాగ్రత్తలు ఏమిటి? ఆ నేరగాళ్లకు ఎటువంటి శిక్షలు విధిస్తున్నారు? అత్యాచారం చేసి పట్టుబడ్డ యువకులకు ఏవిధమైన శిక్షలు విధిస్తున్నారు, జీవిత ఖైదీలు విధిస్తున్నారా అనేది ప్రభుత్వం పరిశీలించి సభముందుకు తీసుకురావలసిన అవసరం వుంది ఇది ఒక భాగం

మహిళలమీద సమాజంలో జరిగే అత్యాచారాలు ఒక భాగమైతే ఫిటింగ్ కేసులు మరొక భాగం ఈ మధ్య ఆల్ ఫూల్ కేసును మనం చూసాము అటువంటి నేరగాళ్లను ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ ఏ విధంగా గౌరవిస్తున్నారో మనం చూసాము అమాయకులను బలిపెట్టి కోట్లాది రూపాయలను దోచుకుంటున్న కేసులలోనూ, మొన్ననే పట్టుబడ్డ రామకృష్ణ గౌడ్ - నకిలీ నోట్ల తయారీ కేసులోనూ వారికి జరుగుతున్న మర్యాదలు చూస్తుంటే ప్రజలకు న్యాయవ్యవస్థ మీద నమ్మకం పోయే పరిస్థితి వస్తుంది కనుక ఇటువంటి విషయాలలో ప్రభుత్వం జాగ్రత్త పడాల్సిన అవసరం వుంది

ఒక్క కేసును మీముందుకు తీసుకువస్తాను రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలో రుద్రారం గ్రామానికి సంబంధించిన షేక్ మజీర్ అనే వ్యక్తిని గురించి ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని హోం మినిస్టర్ గారిని అడిగాను వారు ఇస్తానని అన్నారు కాని ఇవ్వలేదు. ఇదే వ్యక్తి గతంలో 28-10-92లో 10 సం"ల మైనర్ బాలిక మీద అత్యాచారం చేసి అరెస్టు అయి, 1995లో కోర్టు చేత జీవిత ఖైదు విధించబడడం జరిగింది 3 ఏళ్ళు గడిచింది 1995లో జీవిత ఖైదు, రు 10,000 జరిమానా విధించారు జీవిత ఖైదు అంటే 14 సంవత్సరాలా, 7 సంవత్సరాలా అనేది చెప్పాలి ఈ కోర్టువారు 7 సంవత్సరాలు శిక్ష విధించారు 1995 నుంచి 7 సంవత్సరాలు ఎప్పుడు పూర్తయిందో తెలియదు, అయన బయటకు ఎట్లా వచ్చారో తెలియదు బయటకు వచ్చి, ఇద్దరు పసిపిల్లలను పొట్టన పెట్టుకున్నాడు చట్టంలో వున్న లోపాలను ప్రభుత్వం గమనించవలసిన అవసరం వుంది జీవిత ఖైదు విధించబడిన వ్యక్తి లంచాలు ఇచ్చో, అధికారులలో కుమ్మక్కయ్యో, బయటకు రావడానికి అవకాశం వచ్చిందనే విషయాన్ని ప్రభుత్వం దృష్టిలోకి వస్తే, అటువంటి వారిని కఠినంగా శిక్షించి వున్నట్లయితే ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా వుండేవి మచ్చుకు కొన్ని సంఘటనలను మీ దృష్టికి తీసుకువస్తాను

కోర్టులలో కేసులు పేరుకుపోయి వాటిని పరిష్కరించలేని పరిస్థితి నెలకొంది మన ముఖ్యమంత్రిగారు ఫ్రెండ్స్ వారోత్సవాలు పెడుతున్నారు అదే విధంగా కేసులకు సంబంధించి వారోత్సవాలు నిర్వహించినట్లయితే బాగుంటుంది ఎందుకంటే అనేక మంది

విరేశలింగంగారు, వారి గ్రామంలో అయనకు ఎదిగిన సంఘటనను చెబుతారు. గాలివానకు ఒక తాటిచెట్టు పగం విరిగి ప్రక్కవాళ్ల ఇంట్లో పడుతుంది దాని మీద వారిద్దరూ ఈ తాటిచెట్టు నాదంటే నాదని కోర్టుకెక్కుతారు కోర్టు వారిని 6 నెలలపాటు తిప్పితే, ఆర ఎకరం పొలం అమ్మేసుకుంటారు ఇళ్లు అమ్మేసుకుంటారు. కేసు తేలి కోర్టు చెరసగం తీసుకోమని చెబుతుంది వారు ఇంటికి వచ్చేసరికి చెట్టు వుండదు. నీళ్లలో కుళ్లిపోయి అడ్రసు లేకుండా పోయింది వారు చివరకు అర ఎకరం పొలం, వున్న ఇళ్లు పోగొట్టు కున్నారు ఆ తాటిచెట్టు కోసం సామాన్యుడికి న్యాయం అందుబాటులో లేదని వినవస్తున్న పరిస్థితులలో న్యాయాన్ని సామాన్యుల ముందుకు అందుబాటులోకి తీసుకురావడంకోసం మొబైల్ కోర్టులను ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది

మధ్య తరగతి, సామాన్య వర్గాల వారు కోర్టుల చుట్టూ తిరగలేరు వారికి న్యాయం కావాలి దీనిని ప్రభుత్వం ఒక బాధ్యతగా తీసుకుని వారికి న్యాయాన్ని అందించవలసిన బాధ్యత వుంది కాబట్టి వారానికి ఒకసారో, వెలకు ఒకసారో మొబైల్ కోర్టు నిర్వహించి వారి దగ్గరకు వెళ్లి వివారించే పరిస్థితి వస్తే, ప్రజలకు మంచి చేసినవారవుతారు అదే విధంగా ఈ న్యాయస్థానాలు లిటిగెంట్స్‌కు ప్రాధాన్యత కల్పిస్తూ అవసరమైన సమయాలలో సరియైన న్యాయాన్ని కల్పించడంలో మాత్రం పూర్తిగా విఫలం అయిపోతున్నాయి అదే విధంగా ఈ న్యాయ వ్యవస్థను పటిష్టం చేసి, ప్రజా వ్యవస్థ మీద విశ్వాసం కలిగేలా మాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. సరియైన న్యాయ మూర్తులు, సరియైన న్యాయవాదులు కోర్టులో వుండేలా చూడవలసిన బాధ్యత వుంది

7 30 | రా | అదే విధంగా న్యాయవ్యవస్థను పటిష్టము చేసి చిన్న చిన్న దొంగలను కాదు అరెస్టు చేయడం పెద్ద పెద్ద దొంగలకు కఠినమైన శిక్షలు పడేటు చూడాల్సిన అవసరం ఉంది అదే విధంగా రాష్ట్రములో సుప్రీమ్ కోర్టు బెంచ్ ఏర్పాటయ్యేటు ప్రభుత్వం ప్రయత్నం చేయాలని నేను మీ ద్వారా కోరుతున్నాను. హై కోర్టులో ప్రస్తుతం ఉన్న పెండెన్సీని రెక్టిఫై చేయాల్సిన అవసరం ఉంది ప్రతి మండల కేంద్రములో ఒక సబ్-కోర్టుని ఏర్పాటు చేయాలి 10 ఖండలాలకి ఒక అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు చేసి నేరాలను తగ్గించాల్సిన అవసరం ఉంది రాష్ట్రములో హై కోర్టు బెంచీలను వివిధ ప్రాంతాలలో విస్తృత పరచి న్యాయాన్ని తీసుకురావాల్సిన పరిస్థితి అవసరముంది మహిళలపై జరుగుతున్న లైంగిక వేదింపులు అత్యాచారాలు వాటికి సంబంధించిన ప్రత్యేకమైన మహిళా కోర్టులు ఇప్పటికే ఉన్నాయి వాటిని పటిష్టపరచి సక్రమంగా నడిచే విధంగా చర్యలు చేపట్టాలి. కల్తీ ఎరువులు, విత్తనాలు అమ్మే వ్యాపారస్థులను శిక్షించడానికి గాను ప్రత్యేకమైన కోర్టుని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది న్యాయ వ్యవస్థని కాపాడడానికి పోలీసులు రక్షణ కవచం లాంటి వారు నిజమైన దోషులను న్యాయస్థానం ముందు నిలబెట్టే వారు చేసిన నేరాలను విరూపించి వారికి శిక్ష పడేలా చేయాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థపై ఉంది.

ఇంతకు ముందు శివారు ప్రాంతాలలో దోపిడి దొంగలు స్వైర విహారం చేస్తూ ఉండేవారు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకొందో ఏమో వారు జైళ్ళ లోకి నేడు పారిపోయారు- పోమ, మంగళ, బుధ వారాల్లో వారు ఎక్స్‌ప్రెస్ రైళ్ళని దోచుకున్నారు- ఆ కేసులు ప్రభుత్వం దృష్టికి వచ్చిందో రాలేదో తెలియదు శివారు ప్రాంతములో బందిపోటు ముఠాని అరికట్టడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలి

జైళ్ళ నిర్వహణాధికారులను ముఖ్యంగా సంస్కరించాల్సిన అవసరం ఉంది జైళ్ళకి అనేకానేక నేరాలు చేసిన వారు వస్తుంటారు- నేరము చేశాడు కదా అని చిన్న మాట చూసి చురుగుల కంటే హీనముగా అతనిని చూసి చిత్రహింసలు కల్పించడంలో విఫలమయితే అతని నేర ప్రవృత్తి పెరిగి సమాజమునకు ఒక వ్యతిరేక భావము పెంపుకొనే అవకాశం ఉంటుంది- నేరస్థుని సంస్కరించే విధంగా జైళ్ళ నిర్వహణ ఉండాలి గాని, వెలుతురు, తదితర సౌకర్యాలు కూడా జైళ్ళలో ఉండడం లేదని అనేక సర్వేల ద్వారా తెలుస్తోంది వీరికి చెప్పరానటువంటి వ్యాధులు అంటున్నాయి- భయంకరమైన ఎయిడ్స్ వ్యాధి కూడా జైళ్ళలో వీరికి రావడం జరిగింది- జైళ్ళ నిర్వహణకై సరైన బాధ్యత వహించాలి జైళ్ళ అధికారులు, నేరస్థులు మిలాఖత్ అయి నేరగాళ్ళను తప్పించే పరిస్థితి వస్తోంది నేరగాళ్ళకంటే ఎక్కువ నేర చరిత్ర కలిగిన వారుగా జైలర్ అధికారులు తయారౌతున్న పరిస్థితి మండి జైళ్ళని కాపాడాల్సిన బాధ్యత ఉంది-

అధ్యక్షా, గతంలో శ్రీ ఎన్-టి-రామారావు గారు 5 సంవత్సరాలు జైలులో గడిపిన ఖైదీలకు క్షమా భిక్ష పెట్టి విడుదల చేశారు- రేపు ఉగాది పండుగ రాబోతోంది ఆ రోజున 5 సంవత్సరాలు పూర్తి చేసిన ఖైదీలను విడుదల చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను-

పోలీసు శాఖలో కష్టాలు, లాభాలు ఉన్నాయి నీతివంతమైన అధికారులు ఉన్నారు- న్యాయాన్ని భజ్జాన్ని అడ్డము పెట్టుకొని పూర్తిగా సమాజాన్ని లూటీ చేసే వారు ఉన్నారు- వీరి వల్ల వ్యవస్థ మొత్తంకి చెడ్డ పేరు వస్తోంది- అనేక కేసులలో పోలీసులు హాతులైన సంఘటనలు ఉన్నాయి- పోలీసు కుటుంబాలకు మీరు తాత్కాలికంగా ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఊరుకొంటున్నారు- వీరి కుటుంబానికి శాశ్వత పరిష్కారం చూపించాలి- ఈ దశలో ప్రభుత్వం ఆలోచించడం లేదు మందుపాతరలకు బలైపోయిన పోలీసు కుటుంబాలకు పూర్తిగా న్యాయం చేయాలి- కుటుంబం పైకి వచ్చే వరకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి-

ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ పోలీసు శాఖలో ఉంది గతంలో తేజ్ దీప్ ప్రకిహాస్ అనే ఎస్-పి-ఉండే వారు- ఆమె వరకట్నం కేసులు, మహిళలకు సంబంధించిన కేసులు చూసే వారు ఆమె క్రింద ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుల్స్ మహిళలే ఉండేవారు- ప్రస్తుతం ఆ ఎస్-పి-ని ట్రాన్స్‌ఫర్ చేశారు- ప్రస్తుతం ఆ పోస్టు ఖాళీగా ఉంది ఈ లేడీస్ పోలీసులను పురుషులు చేసే విధానానికి బదిలీ చేస్తున్నారు- మహిళలకు సంబంధించిన సమస్యలు చాలా ఎక్కువగా ఉన్నాయి- ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ మహిళా ఎస్ పి ఆధ్వర్యములో నిర్వహించేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము-

ప్రింటింగ్‌కి సంబంధించి రెండు అంశాలు చెపుతాను- రాష్ట్రములో పాఠశాలలకు కావాల్సిన పుస్తకాల్లో ముద్రణ --

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ రోజు ప్రింటింగ్, స్టేషనరీ వస్తువులకు సంబంధించిన డిమాండ్స్ ఉన్నాయి- టెక్స్‌టీ బుక్స్‌కి సంబంధము లేదు- స్టేషనరీకి సంబంధించి మాట్లాడండి-

శ్రీమతి ఎస్-లక్ష్మీపార్వతి:– సరే- సమాజంలో పూర్తిగా శాంతిభద్రతలను రక్షించడానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి- దానికి తగిన విధంగా న్యాయ వ్యవస్థ, జైళ్ళు, పోలీసు వ్యవస్థని సంస్కరించాలి- ప్రభుత్వం ఇప్పుడే చర్యలు తీసుకువస్తోంది న్యాయ వ్యవస్థను మరింత సమర్థవంతముగా సామాన్య ప్రజలకు అందుబాట్లో ఉండేట్లు తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను-

శ్రీ వి అశోకగజపతిరాజు – అధ్యక్షా, సభ్యులు సమయాన్ని పాటించకపోతే ఇబ్బంది వస్తుంది

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రతి సభ్యుడు 10 ని-లు మాట్లాడండి-

శ్రీ ఎం కోదండరెడ్డి:– అధ్యక్షా, మేము ఉదయం 8-30 ని-లకు వచ్చాము- రెండు గంటలకు వాయిదా పడాల్సిన సభ 3 గంటలకు వాయిదా పడింది- మీరు 8 గంటల వరకు ఎవరు మట్లాడగలిగే వారినే మాట్లాడించి 8 గంటలకు వాయిదా వేయండి- మీగతా వారు రేపు మాట్లాడతారు

(అంతరాయం)

శ్రీ వి అశోకగజపతిరాజు:– ఇది గమ్మత్తుగా ఉంది- ఫండమెంటల్ డ్యూటీస్ ఆఫ్ ది లెజిస్లేచర్ మనం చెయ్యాలా? మనం డెమోక్రసీలో ఉన్నామా? డెమోక్రసీక్ ప్రాక్టీసెస్ పాటించాలా? మేము అన్ని ఉల్లంఘిస్తాము సమయాన్ని పాటించము అంతే ఎట్లా? ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్టీ స్క్రిప్ట్ ప్రకారంగా సమయం కేటాయింపు జరగాలంటే మేము దబాయింపు సెక్షన్ వినియోగించుకొని జరగనివ్వము- మీరు క్లైసిఫైయింగ్ మెంబర్ మేము టాకింగ్ మెంబర్స్ ఇది ఫిఫ్టీ పర్సంట్ అధ్యక్షా, సహనం లేకుండా ఉండి నిధులు పెట్టడమే మనకి చేతనైతే ఇది ప్రజాస్వామ్యం కాదు-

(అంతరాయం)

7 40 రా *శ్రీ ఎం. కోదండరెడ్డి:–అధ్యక్షా, మా మాటలు మీకు అర్థం కాను- కాపు సభ వ్యవహారాల మంత్రిగారికి మధ్యాహ్నం దాకివే తరువాత అదుపులో వుండరు- ఏమి మాట్లాడుతారో తెలియదు- శాసనసభా కార్యక్రమాలలో ప్రతిపక్షపార్టీలకు వివిధంగా సమయం యివ్వాలి- వివిధంగా పాల్గొనాలన్న విషయంలో మాకు బాధ్యత వుంది- మాకు ఆ విషయాలు బాగా తెలుసు- వారు గుర్తుచేయవలసిన అవసరంలేదని మనవి చేస్తున్నాను- మా వైపు రిమార్కులు చేయడం, మామూలుగా విడో

*An Asterk mark indicate conformation of Speech by the Hon'ble Minister.

మాట్లాడిన చెబుకులు విసరడం, విందించడం మంచిది కాదు. బి-ఎ సి లో ఒకసారి సీర్యం తీసుకున్నాము అందులో ఈవినింగ్ సెషన్స్ లేవు బిల్స్ గురించి మేము ఒప్పుకున్నాము. నిన్న వ్యవహారం ఎలా వుంది? అందువల్ల ఈరోజు పొద్దున 8 30 గంటలనుంచి ఇప్పుడు ఈ టైము అవుతోంది. మేము తమతో రిక్వెస్టు చేస్తున్నాము 8 గంటలకు పూర్తి చేయండి కావాలంటే ఇంకో రెండు మూడు రోజులు శాసనసభను పెట్టుకుందాము. వీటిన్నా విషయాలు వుంటే తప్పకుండా మాట్లాడుకుందాము

(అంతరాయం)

శ్రీ పి అశోక్‌గజపతిరాజు – అధ్యక్షా, నాపైన కోదండ రెడ్డిగారు, ఓనార్థనరెడ్డిగారు అంటే బాధపడను గౌరవనీయులు కోదండ రెడ్డిగారు నేను సాయంకాలంకాగానే కంట్రోలులో, అదుపులో వుండనని అన్నారు ఇది ఏమిటండీ ఇంత పెద్ద అభాండము వేయడం న్యాయమాండీ? నేను చెప్పింది పార్లమెంటరీ ప్రాక్టీసెస్ గురించి క్లాక్ అండ్ షగ్దర్ పేజీ. On page-60 it was stated that the time as far as possible would be divided in between the Party in Power and the opposition in proportion of their strength in the House. ఇది పార్లమెంటరీ ప్రాక్టీసండీ, కోదండరెడ్డి శాసనం, లక్ష్మి పార్వతి శాసనం, బద్దం బాల్‌రెడ్డి శాసనం కాదు. వారందరూ నేషనల్ పార్టీలట. నేను రీజనల్ పార్టీనటి దయచేసి మీరు అందరూ పాటిస్తున్నారా లేదా? మీరు పాటించకపోతే నాపైన నింద వేస్తే, ఇది న్యాయమా?

(అంతరాయం)

శ్రీ కె రామకృష్ణ – లా అండ్ అర్డరు గురించి మీరు ఈరోజు అబ్జర్వ్ చేస్తున్నారు అడ్జోర్న్‌మెంట్ మోషన్ దీని పైన నిన్న యివ్వడం జరిగింది ఇప్పుడు రిప్లయ్ అంటున్నారు సార్ ఈ రాష్ట్ర మంత్రిగారిని కోదండ రెడ్డిగారు మధ్యాహ్నం మంచి సరిగా వుండరని అంటున్నారు సాయంత్రం సరిగా వుండరని అంటున్నారు కానీ ఆయన పొద్దున నుంచే సరిగా వుండరని నేనంటున్నాను

(అంతరాయం)

Sri Asaduddin Owaisi:- Sir, first of all I want to speak on administration of justice.....

శ్రీ పి అశోక గజపతి రాజు - అధ్యక్షా, ఇది న్యాయమా? రామకృష్ణ చెప్పింది న్యాయమా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - ఒకరి మీద ఒకరు రిమార్క్స్ చేయడం మంచిది కాదు

శ్రీ పి అశోక గజపతి రాజు - ప్రతి ఒక్క గౌరవ సభ్యులు దీనిని గుర్తించాలి లేకపోతే మనం ఎక్కడికి పోతున్నామో చూడండి రామ కృష్ణ యిలా మాట్లాడటం మంచిదా? ఇదేం పద్ధతండీ Sir, I am condemning it.

(అంతరాయం)

(శ్రీ బషీరుద్దీన్ బాబూ ఖాన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

Sri Asaduddin Owaisi:- Mr. Speaker Sir, I sincerely thank you for giving me this opportunity. First of all, I would like to speak on Administration of justice

Sir, in the Twin Cities of Hyderabad and Secunderabad. We have City Civil Courts It is most unfortunate that these buildings are in a totally dilapidated condition and are ready to collapse any moment of time. You can know this fact by simply looking at them The Hyderabad City Civil Court which is presently located at Sattar Bazaar and the Secunderabad Civil Court are functioning for the last 15 to 20 years and in the same buildings and it is most unfortunate that so far no repair or renovation taken place for these buildings They do not have even proper electricity supply But we expect these Houses of justice to decide cases worth crores of rupees, which come there for adjudication. Sir, not only that, in a Criminal Court a Magistrate who was sitting on a bench suddenly receives a requisition for a dying declaration, which makes him naturally to abandon the work on hand and to proceed to the concerned hospital. Because of this the regular work is suffering. When these Magistrates receive FIRs, mostly in the middle of the night, they do not have proper chamber facility to engage these cases at their homes. Sir, I personally know that there are many homes of Magistrates wherein even the telephone connection is not being provided.

Sir, many a time I was myself a victim of the Government action Many a time I was arrested on false charges and in the middle of the night I was produced before the Magistrates in their houses and it is really pathetic to observe that the above-said judicial Officers are not being provided with chamber facility at their homes to deal with cases of similar nature. Sir, therefore. I request through you the Government to kindly look into this matter. The Government should also strongly think of appointing a Special Magistrates to deal with Sec- 164 CRPC and for conducting identification parades so that the regular work would not get affected

Sir, in cases of cheque Bouncing, when the sec-138 of Negotiable Instruments Act had not come into force, the practice was that the concerned creditor has to file a civil suit by paying substantial sum as Court Fees Now, after the coming into force of sec-138, such cases were being filed after making a criminal complaint and by merely paying Rs 2/- as court fees As a result of this, the Government are losing lot of revenue in the form of court fees. I, therefore, request the Government to suitably amend the Andhra Pradesh Court Fees and Suits Valuation Act to this effect, so that the Government will not lose considerable revenue.

Sir, in the Session and Criminal Courts. the Magistrates are not being provided with latest GOs and Ordinances Even the Sessions Courts are not equipped with latest publications of important enactments I, therefore, request the Government to kindly look into the matter, Sir, another point is that the Anti-Corruption Court is situated by the side of Nampally Criminal Court I request that the Anti-Corruption Court may kindly be shifted near to City Civil Court, situated at Sattar Bazaar The reason is that in most of the anit-corruption cases there are two cases being filed, one is of civil nature and other relates to ACB, with the

result, the respondent has to go to the Civil Court situated at Sattar Bazaar and again he has to rush to Anti-Corruption Court. Situated at Criminal Court Nampally. I,therefore, request the Government to kindly avoid such unnecessary inconvenience.

Sir, regarding jail administration, the statement which has been given to us says that the authorised accommodation at central prison Hyderabad is 712 and at Secunderabad 513. But I can say categorically that more than the requisite accommodation strength of undertrial prisoners was being accommodated in these jails. Sir, last year I happend to be at Secunderabad Prison due to the high handedness of the Government. Even though 513 accommodations were available More than 800 undertrial prisoners were there and the facilities offered to them were not upto the mark. Sir, in this statement we have also been told that moral and religious classes are periodically conducted so that the prisoners will slowly change and adopt moral values Sir, through you, I request the Government that both in Hyderabad and Secunderabad Central Jails many requisitions have been made on behalf of the voluntary organisations to send one Islamic Scholar Unfortunately, there happens to be Muslim Undertrials over there who also need religious instructors for imparting religious knowledge, so that the undertrial prisoners may also adopt moral values and leave the life of sin Sir, I request the Government through you to kindly fulfil this need

Sir, regarding vocational training programme in jails, which was being carried out under various rehabilitation schemes, nearly fifteen trades were mentioned, sir, carpentary, weaving, printing, dying, tooth powder manufacturing, Steel manufacturing Tunga Weaving, Jute weaving, Tailoring, Book-Binding, Aluminium utincils etc , were mentioned under this programme Sir, were are they? Are they really existing? In Secunderabad and Hyderabad Central Jails. the prisoners do not have these trades at all Can the Government show me that

these things are really happening? Let all the Floor leaders go to these Jails and observe whether these things are really happening or not?

Sir, regarding escort force of police, I want to say a few words. We all know that there are huge backlog of cases in Criminal Courts, the only reason being that the jail authorities are not in a position to provide escort to the prisoners. Sir, this Government talks very vociforously about the File Clearance week but what about the cases which are piling day in and day out in Criminal Courts. What programme we have chalked out for that? Sir, if the escort facility is provided, which being the only solution, these cases would come down considerably. But the unfortunate thing is, that is not being provided with. Sir, there are many prisoners lying years together and suffering silently in Jails due to non-availability of escort facility. The Government has to realise this fact. Sir, one of the pages in the statement deals with jail reforms. I want to know from the Government through you regarding the reforms that are taking place in jails. Is there any teaching programming going on over there? I know that some Urdu Classes were being conducted by siyasat Newspaper and there used to be some Urdu examinations Apart from this, what is the reform that is going on there? Sir, the main idea behind such reform programmes is that the prisoner when get reformed and comes out of the jail, would not become a liability on the society In turn what we know at present is that when these people after coming out of the jails, they are coming out mentally stronger to commit offences, perhaps in more sophisticated ways. That has to be stopped and it is the responsibility of the jail authorities not only to see that the prisoners should be treated according to the offences committed by them but also get reformed.

Next Sir, when I had been to jail, I have the occasion to see the weapons used by the security people over there. Majority of them are 303 rifles. It is only the centry on post who has a SLR. with these weapons how can we expect the security staff to stop a prisoner escaping from jail? They have that old muskets and whenever they fire, the bullet get struck and they can not reload it within the appropriate time. So, I request the Government through you to provide the security people working in jails with sophisticated weapons.

Sir, next I will come to Police Administration. Sir, in the city of Hyderabad we got a police force by the name Task Force. Sir, I want to know what is real work of this task force? What work they are doing and for which purpose it was established. Sir, here I would like to quote a judgement given by a Division Bench of A.P. High Court, a copy which I am also sending through you to the Hon'ble Home Minister, Sir, in that justice Sir Mishra and justice Sri Sadatullah Hussaini have given a judgement in connection with a case in between Sir A.Omkar Vs Commissioner of Police, W.P. No.7752 of 1996 i.e. Andhra Pradesh Legal Decisions. CRPC 851. The Hon'ble judges have stated that the Task Force has no jurisdiction to entertain a complaint from inspector to conduct an enquiry even without registering the same. I want to know how far the judgement of the High Court has been followed? Sir, the Task Force People have become a law unto themselves. They can do anything that they want. Sir, because of Task Force many gambling dens are coming up... mutka centres are coming up. Rowdies are being protected by this task force. Let the Home Minister follow this judgement of the High Court which was given on the 1st of August 1996.

Sir we have local police station house officer, SIT, CCS and Task Force. Inspite of having all these forces, there is no decrease in the crime rate. I would request the Government to disband SIT and Task Force, because they do not really require them. They have already got CID, they have already go CCS, the detective department and the local police. Which are more than good enough to tackle the problems. Let the Hon'ble Home Minister make a surprise visit to SIT and Task Force offices. He can see the Inspectors and ACPs there reading newspapers and chitchating. Except harrassing common man, they are not doing anything at all, so, I request the Hon'ble Minister through you to immediately disband these forces.

8.00 P.M. Sir, regarding preparation of rowdy sheets, I want to telly a few things. If they are wrong, let the Hon'ble Minister for Home feel free to deny the same in his reply. He can very well say whether my comments are right or wrong Sir, as per the Andhra Pradesh Police Standing orders of 734, a rowdy sheet will be opened at the time of convictions for persons convicted for the follwing and shall be retained for two years after release from jail—Persons released from prison for life, under chapters 12 and 17 of IPC once, as convicted under Indian Penal Code 392 to 394 or liable to be convicted under Sec. 75 of Indian Penal Code twice, or one has to involve in theft for two times. These are the requirements for opening a rowdy sheet. Sir, I ask the Government through you as to whether they are following these instructions before opening a rowdy sheet? Not only this Sir, I would also like to know rules prescribed under A.P. State Police Standing Orders. Sir, under these orders a persons may be classified as a rowdy or a rowdy-sheeter and from-88 only after obtaining orders from Superintendent of Police or a

రిపోర్టు ఇవ్వండి షాడో పార్టీలను పర్మనెంట్‌గా పెడితే, కొంతవరకు క్రిమినల్ కంట్రోల్ అయ్యే పరిస్థితి వస్తుంది ఇక్కడ మీకు ఒక ఉదాహరణ చెపుతాను ఒక నియోజకవర్గంలో దాదాపు 10 సంవత్సరాల క్రితం ఒక పునిటివ్ సెషన్ పెట్టారు దాదాపు ఒక్కొక్కరు 5 లక్షల రూ ల వరకు మూడు సంవత్సరాలు వడ్డీతోబాటుగా కట్టే పరిస్థితి వచ్చింది అప్పుడు వాళ్లంతా మేము కట్టలేము అని చెప్పి ఇరువర్గాలవారు మా తండ్రిగార్నెన శేషశయనరెడ్డిగారి దగ్గరకు, అప్పుడు వారు ఎం ఎల్ ఎ గా ఉన్నారు మేము రాజీపడతాం, మీరు ముఖ్యమంత్రితోనూ, హోమ్ మినిస్టర్‌తోనూ మాట్లాడి ఈ పునిటివ్ ట్యాక్స్‌ను తీసివేయమని చెప్పండి మా యొక్క ఆస్తిపాస్తుల్ని అమ్మినా కూడా 3 డబ్బులు కట్టలేము మేము పూర్తిగా ఫ్యాక్షనిజం మానుకొంటాం అని చెప్పి, అంతా కలిసి వచ్చి చీఫ్ మినిస్టర్‌ను, హోమ్ మినిస్టర్‌ను కలిసి, అప్పీల్ చేసుకొంటే, పునిటివ్ ట్యాక్స్‌లో వాళ్లకు రాయితీలివ్వడం జరిగింది నేను ముఖ్యంగా మీ దృష్టికి తీసుకొనివచ్చేది - చాల చోట స్థాయిలో ఉన్న ఒక నాయకుడు ఎవరిమీదనో అలిగేషన్స్ చేసి కొంత మొత్తాన్ని సంపాదించుకున్నాడు సంపాదించుకున్న తరువాత, అతనికి ఇద్దరి గన్‌మెన్ ఇవ్వడం జరిగింది ఆ తరువాత అతను కర్నూలు మకాం వేసి, ఫలానా, ఫలానా నాయకులపేర్లు చెప్పి, డబ్బులు వసూలు చేసుకొని, రకరకాల్నెనటు వంటి పద్ధతుల్లో జీవనం సాగిస్తూ ఉంటే, ఆ డబ్బు ఆ ఆదాయం చాలక, హైదరాబాద్ పట్టణం చేరి, అక్కడ ల్యాండ్ డిస్‌ప్యూట్స్‌లో తలదూర్చి ఆ ఇద్దరి గన్‌మ్యాన్లను రెండువైపులా పెట్టుకొని, నాది రాయలసీమ, నేను ఒక పెద్ద ఫ్యాక్షనిస్టుని అని చెప్పి ఆ ల్యాండ్ డిస్‌ప్యూట్ సెటిల్ చేసుకొని లక్షలాది రూపాయలు సంపాదించుకున్నాడు ఈ విధంగా కర్నూలు నుండి హైదరాబాద్ వరకు ఫ్యాక్షనిజం వచ్చే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ విధంగా గన్‌మ్యాన్లను మిస్‌యూజ్ చేయడం జరుగుతున్నది దయచేసి దానిని గుర్తించండి కనీసం దానిమీద చర్య అయినా తీసుకోండి పునకషి ట్యాక్స్ బాగా హెవీగా ఉంటే ఖచ్చితంగా ఫ్యాక్షనిస్టులు ప్రభుత్వంతో కాళ్లబేరానికి రాకతప్పదు అదేవిధంగా ఎవరయితే ఈ నాయకులు మట్టా తిరిగే యూత్ ఉందో వారికి జీవనభృతి లేకపోతే, ఏ దిక్కు లేని వారిని జీవనోపాధి చూపించి, వారందరినీ రిహాబిలిటేట్ చేయండి ఇళ్ల కాలనీలను ఏర్పాటుచేయండి ఎప్పుడయితే ఆ కార్యక్రమాలు ఆగిపోతాయో, ఎప్పుడయితే ఒంటరివాడు అవుతాడో ఖచ్చితంగా అప్పుడు ఫ్యాక్షనిజం లేకుండా పోతుంది మా ప్రాంతం అంతా అభివృద్ధి చెందుతుంది. నేను పర్సనల్‌గా చూశాను నా ప్రాంతంలో 92 పంచాయతీల ఎన్నికలను ఏకగ్రీవంగా ఇండియాలోనే ఎక్కడా జరగని విధంగా జరిపించాం ఆదే విధంగా 52 ఎం.పి.టి సి లకు గాను 52 ఎం పి టి సి లను ఏకగ్రీవంగా ఎన్నికలు జరిపించాం 19 సింగిల్ వాండ్ సొసైటీలుంటే, 19 కూడ ఏకగ్రీవంగా ఎన్నికలు జరిపించాం. అదెలా సాధ్యమయిందంటే పగం పార్టీ ఒక గ్రూపుకు, ఇంకొక పగం పార్టీ ఇంకొక గ్రూపుకు కేటాయించడం వల్ల సాధ్యమయింది తరతరాల నుండి వస్తున్న ఫ్యాక్షనిస్టులకు ఆ విధంగా నచ్చచెప్పి, మీకే దీనివల్ల నష్టం జరుగుతుందని వారికి చెప్పడంవల్ల అందరూ కూడ ఒక కాంప్రమైజుకు వచ్చారు శాంతియుతమైన వాతావరణాన్ని నెలకొల్పారు ఈ విధంగా రాజీ జరిగిన ప్రాంతాల్లోని పోలీసు స్టేషన్స్‌కు ఆదాయం లేకపోవడంతో తిరిగి

కొన్ని గ్రామాల్లో ఫ్యాక్షనిజాన్ని ప్రోత్సహించి. తిరిగి అక్కడ మర్డర్స్ జరిగే పరిస్థితికి తీసుకొనివచ్చారంటే ఇది ఎంత దారుణమో చూడండి కాబట్టి ఇందులో కఠినమ్మన చర్యలు హోమ్ మినిస్టర్‌గారు తీసుకోవాలి

నా ప్రాంతంలో కొల్లంభావపురం పోలీసు స్టేషన్‌ను బ్రాహ్మణకొట్కూరుకు తరలించమని చెప్పారు చెప్పి రెండు సంవత్సరాలయింది అక్కడ ఉన్న డి ఐ జీ , ఎస్ పి కి చెప్పి, అక్కడ ఉన్న ఎస్ పి డి ఎస్ పి కి చెప్పి, అక్కడ ఉన్న డి-ఎస్ పి, సి ఐ కి చెప్పి, సి ఐ ఎస్ ఐ కి చెప్పి ఈ విధంగా చేసి రెండు సంవత్సరాలయింది బ్రాహ్మణ కొట్కూరులో క్రైమ్‌రేటు ఎక్కువగా ఉంది వేరే ప్రాంతం వారు వచ్చి అక్కడ తిష్ఠ వేసుకొని, ఎవరెవరినో హ్యార్ చేసుకొని చంపుతామని బెదిరిస్తున్న సంఘటనలను మీ దృష్టికి తీసుకొని రావడం జరిగింది అయినా పోలీసు స్టేషన్‌ను షిఫ్ట్ చేయడానికి అవకాశం లేకుండా పోయింది దీంట్లో కఠినమ్మైన చర్యలు తీసుకోవాలి ముఖ్యంగా బాంబులు ఎక్కడ తయారవుతున్నాయో, ఎక్కడ మర్డర్స్ జరుగుతున్నాయో అక్కడ కఠినమ్మైన చర్యలు తీసుకోవాలి నేను ఒక రహస్యం చెపుతాను వాస్తవానికి మా జిల్లాలో ఉన్నటువంటి గ్రామాల్లో ఎక్కడ, ఫ్యాక్షనిజం జరుగుతుంది, ఎక్కడ మర్డర్స్ జరుగుతాయో, ఎక్కడయితే ఎఫ్ ఐ-ఆర్ ను బుక్‌చేస్తారో ఎక్కడయితే కేసు రిజిస్టర్ చేసిన తరువాత అక్యూజ్‌లు తయారవుతారో, వారంతా మా జిల్లాలోని ఒక ఊరిలో, ఆ ఊరి పేరు చెప్పను, ఒక బడా నాయకుని ఇంట్లో స్వర్ణదేవాలయం ఒకటి ఉంది ఎవరన్నైనా చంపాలన్నా, ఆ స్వర్ణదేవాలయం నుండి మనుష్యులను పంపించి, బాంబులను పంపించి, జీపులు పంపించి చంపుతారు అక్కడి నుండే మొత్తం ప్లాన్ తయారుకావడం జరుగుతుంది దీని గురించి ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. హోమ్ మినిస్టర్ దృష్టికి తీసుకొని రావడం జరిగింది 'అటువంటి స్వర్ణదేవాలయాన్ని పూర్తిగా నిర్మూలించినపుడే తిట్ట్ నోళ్ళు మూతపడతాయి వాస్తవంగా అటువంటి స్థావరాలమీద

9 30 రైడ్ చేయమనండి రైడ్‌చేసి సీజ్ చేయమనండి బాంబులు, కెమికల్సు
ర్రా. ఎక్కడెక్కడ నుంచి వచ్చి ఎవరెవరు తయారుచేస్తున్నారో గుర్తించమనండి అంతేగాని వీడియోలలో, పేపర్లలో ఫొటోలతో వచ్చే వాటివి చూపించి స్వార్థబుద్ధితో డిబేట్‌లో పాల్గొనకూడదు చిత్తశుద్ధితో చేయమనండి ఒక్క నెల వాలు 5 జిల్లాలలో ఫ్యాక్షన్నును చూసి ఆవేదనతో చెబుతున్నాను నాకి అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – జీవన్‌రెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ కె సుబ్బరాజు – అధ్యక్ష, ఇంకా చాలామంది మాట్లాడాలి సార్

శ్రీ టి జీవన్‌రెడ్డి – వైండింగ్ అప్సా సార్?

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు – వైండింగ్‌అప్ అయితే రిప్లయి స్టార్ట్ చేద్దాం సార్

శ్రీ టి జీవన్‌రెడ్డి – సార్, తొమ్మిదిన్నర దాటింది రేపు మాట్లాడతాను సార్.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి – మేము మాట్లాడేది ప్రజలకు తెలియాలి కదాసార్ వెళ్తున్నవారు ఓటు వేసి పెట్టండి సార్

శ్రీ కె. రామకృష్ణ – రేపు పెట్టండి సార్

(అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju – We are ready to give reply, Sir.

శ్రీ ఎ. మాధవరెడ్డి – చెప్పనివ్వండి సార్ వారి వారి అనుభవాలు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – సుబ్బరాజుగారూ మీరు మాట్లాడండి

శ్రీ కె. సుబ్బరాజు – గౌరవసభ్యులందరూ చెప్పాలి అయిపోయిందికదా అంటున్నారు సార్ ఎలాగూ వాయిదా వేస్తారు కాబట్టి రేపు మాట్లాడతాను

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు – అధ్యక్షా, చాలామంది గౌరవసభ్యులు రిప్లయి కోసం ఎదురు చూస్తున్నారు వారిని డిజప్పాయింటు చేయడం కూడా అప్రజాస్వామికం మీరు కూడా చూసుకుని ఎవరికి ఎంత శ్రమ వస్తోందో, గ్రహించితే గొడవరాదు అని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇబ్బంది అందరకూ సమానంగా ఉంటుంది ప్రజా స్వామ్యంలో డ్యూటీ అనేది చెప్పిమరీ ధర్మమని మనవిచేస్తున్నాను

(అంతరాయం)

శ్రీ కె సుబ్బరాజు – రిప్లయి స్పెషల్‌గా చెప్పాలి కదా సార్ రేపు పెట్టండి

5.40 pm

(అంతరాయం)

శ్రీ కె సుబ్బరాజు – రిప్లై రేపు అయినప్పుడు ఇప్పుడు హౌస్ వాయిదా వెయడమే మంచిది దయచేసి కొంచెం అర్థంచేసుకోండి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – సుబ్బరాజుగారూ, మాట్లాడతారా, లేదా?

శ్రీ కె సుబ్బరాజు – నేను మాట్లాడటానికి రెడీగా ఉన్నాను ఎటూ రిప్లై రేపే బెటర్ వాయిదావేయడమే మంచిది

శ్రీ ఎమ్.ఎ గఫూర్ –స్టాఫ్ కూడా ఇబ్బందిపడుతున్నారు సర్.

శ్రీ ఎస్. వెంకటవీరయ్య – సర్, ఇది అన్యాయం?

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు – రిప్లై స్టార్ట్ చేయమంటారా సర్

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – సుబ్బరాజుగారూ, మాట్లాడాలి

శ్రీ బద్దం భాస్కర్‌రెడ్డి – మొండిపట్టు పడితే ఎట్లా? డిమాండ్స్ పాస్ చేయాలని ఉందా, లేదా చెప్పండి

శ్రీ కె సుబ్బరాజు - గౌరవసభ్యులు చాలామంది రేపటికి వాయిదా వేయమంటున్నారు కాబట్టి ఆ విధంగా చేస్తే మంచిది

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - జీవన్‌రెడ్డిగారు కూడా మాట్లాడిన తరువాత రిప్లై రేపు ఇప్పిస్తాము

శ్రీ ఎస్ వెంకట వీరయ్య - అదంతా అయ్యేప్పటికి వొద్దుపోతుంది సర్ పన్నెండు లేక ఒంటిగంట అవుతుంది సర్ ఆ బ్లిమ్‌కు హోటల్ కూడా బంద్ అవుతాయి మధ్యాహ్నం భోజనం కూడా చేయలేదు సర్

శ్రీ కె రామకృష్ణ - మీరు ఇంత పట్టుదలకు పోతే ఎట్లా సర్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - నాకేమీ పట్టుదల లేదు

శ్రీ పి అశోక్‌గజపతిరాజు - ఆయన మాట్లాడకుంటే రిప్లై స్టార్ట్ చేసుకోవచ్చు తమరు అవకాశం ఇచ్చారు వారు ఆ అవకాశాలను సద్వినియోగపరచుకోలేకపోతే మనం రిప్లై స్టార్ట్ చేసుకోవచ్చు

/

శ్రీ సిపెచ్ రాజిరెడ్డి - ఇది పద్ధతా సర్, మీకొక పద్ధతి ఉండాలి సర్

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - సుబ్బరాజుగారూ మాట్లాడండి

శ్రీ కె సుబ్బరాజు - ఎంతోమంది చెబుతున్నారు కదా సర్ వాయిదా వేయండి హౌస్ కూడా ఆర్డర్‌లో లేదుసర్ గౌరవసభ్యులు చాలామంది భోజనం చేయటానికి కూడా అవకాశం లేకుండా ఉంది హోటల్స్ కూడా క్లోజ్ చేయవచ్చు కొంచెం ఇబ్బందికర పరిస్థితి ఉందిసర్ వేరే ఏమీ కాదు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - సుబ్బరాజుగారు ముందు మీరు మాట్లాడండి

శ్రీ కె రామకృష్ణ - సుబ్బరాజు లాస్ట్ స్పీకర్‌నా చెప్పండి సర్
మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - ముందు వారిని మాట్లాడనీయండి

(అంతరాయం)

శ్రీ ఎమ్ ఎ గఫూర్ - ఛైర్ అంత నిస్సహాయంగా ఉంటే ఎట్లా సర్, ఛైర్ ఒక డెసిషన్ తీసుకోవాలి, మీరు మమ్మల్ని కాపాడాలి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - నేనేమీ నిస్సహాయంగాలేను

శ్రీ పి అశోక్‌గజపతిరాజు - 45 మినిషాలనుండి తమరు సుబ్బరాజుగారి పేరు పిలుస్తున్నారు ఆరు మాట్లాడకపోతే రెండవ స్పీకర్ పేరు పిలవండి వారు కూడా మాట్లాడకపోతే మేము ప్రజాస్వామిక పద్ధతిలో రిప్లై చెబుతాము This is holding

the House to ransom. This is undemocratic. అందరికీ ప్రజాస్వామ్యంలో కొన్ని ఇబ్బందులు ఉంటాయి. దయవేసి ఈ సభ్యాన్ని మీరు గమనించాలి పార్టీలు మీమీ నిష్పత్తి ప్రకారం సమయాన్ని వినియోగించుకోండి సంతోషం

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.- సుబ్బరాజుగారూ మాట్లాడండి

శ్రీ బి జీవన్‌రెడ్డి.- సుబ్బరాజుగారు భోజనం కూడా తినలేదుసర్

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - మీరు కూర్చోండి నేను చెబుతాను

(అంతరాయం)

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి - మీరు అంత నిస్సహాయంగా ఉండవద్దు సర్

శ్రీ బి. జీవన్‌రెడ్డి.- ఇదంతా ఎందుకు గిలెటిన్ చేయండి సర్

శ్రీ వై ఎస్ వివేకానందరెడ్డి(పులివెందుల) - ఇంత నీయంతృత్వం ఏమిటి సర్

శ్రీ ఎస్ వరదరాజులురెడ్డి.- ఇది మీకు న్యాయంగా ఉందా సర్

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.- సుబ్బరాజుగారూ మాట్లాడండి

శ్రీ కె రామకృష్ణ - రేపు మాట్లాడతారు సర్

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.- మాట్లాడనంటే మీరు మాట్లాడమంటారేమిటి సర్

(అంతరాయం)

శ్రీ కె రామకృష్ణ.- హోంమంత్రిగారు అసెంబ్లీలో ఏదైనా వివరంగా చెబుతారు ఫైనల్‌గా చెప్పరు మాట్లాడటం రాని మంత్రి అయితే ఇప్పుడే తీసుకోవచ్చు ఆయన మాట్లాడటం వచ్చిన మంత్రి. రేపు తీసుకోవచ్చు

శ్రీ పి అశోక్‌గజపతిరాజు - అధ్యక్షా, సుబ్బరాజుగారు మాట్లాడటం లేదు మీరే జీవన్‌రెడ్డిగారిని పిలవండి వారు కూడా మాట్లాడకపోతే నేను రిప్లై స్టార్ట్ చేస్తాను

(అంతరాయం)

9.50 ర్ా. శ్రీ పాటూరురామయ్య:- సర్, మధ్యాహ్నం కూడా 3 00 గంటల వరకు పెట్టారు హోటల్స్‌లో భోజనం చేసేవారున్నారు హోటల్స్ మూసివేస్తున్నారు మధ్యాహ్నం హోటల్స్ లేవు. ఈ రకంగా ఇబ్బందులు పడుతున్నారు. నేను శాసన సభా వ్యవహారాల మంత్రిగారికి మనవిచేస్తున్నాను హౌజ్‌ను వారు ఇరపకూడదని కారు ముందు చెబితే పనులను చూసుకుని రాత్రి 2 00 గంటలవరకూ అయినా

కూర్చుంటాము 9 00 గంటలకు అయిపోతుంచని అనుకున్నాము ఇది అసంబద్ధంగా వుండకూడదు తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లనే పద్ధతిలో శాసనసభా వ్యవహారాల శాఖామంత్రిగారు వుండడం పద్ధతిగా లేదు

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – సర్, ఈ రోజు ఉదయం 9 00 గంటలనుంచి 3 30 గంటల వరకు ఇక్కడే ఉన్నాము మళ్లీ 5 00 గంటలకు కూర్చున్నాము ఇప్పుడు 10 00 గంటలు అయ్యింది మా బాధ ఏమిటంటే, మీరు ఆ ఛెయిర్‌లో కూర్చున్నపుడు న్యాయంగా ఆలోచించాలి మీరు వారేమనుకుంటారో, వీరేమనుకుంటారో అనుకోకుండా న్యాయమైన నిర్ణయం తీసుకోండి ఇప్పుడు హోటల్స్‌కు వెళ్లాలంటే హోటల్స్ మూసేస్తారు తినడానికి కష్టమవుతుంది ఇవాళ ఒక్క రోజులో అయిపోతుందా? ఇంత మాట్లాడుతున్నారు కదా, 4 రోజులు అసెంబ్లీని ఎక్స్‌టెండ్ చేయమనండి· ఎక్కువ సమయం తీసుకోకుండా హౌజ్‌ను ఎడ్జర్న్ చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – మేరు చెప్పిన విధంగా శాంతిభద్రతలకు సంబంధించిన చర్చను శాంతియుతంగా కొనసాగించడానికి మేమందరం సహకరిస్తున్నాము ఎవరమూ ప్రివోక్ చేయడానికి ప్రయత్నం చేయడంలేదు ఉదయం 10 00 గంటలకు హౌజ్ ప్రారంభమైతే ఇప్పుడు రాత్రి 10 00 గంటలు అవుతోంది 12, 13 గంటలు కంటిన్యుయస్‌గా చర్చలలో పాల్గొనాలంటే కష్టంగా ఉంటుంది మనకంటే బయట పోలీసు డిపార్ట్‌మెంటువారుకానీ, ఇతర ఉద్యోగస్థులు కాని చాలా ఇబ్బందులు పడుతున్నారు ఇక్కడ బండ్లు లేకుండా వున్న ఎం ఎల్ ఏ లు భోజనాలకు చాలా ఇబ్బందులు పడుతున్నారు మీరు వర్కింగ్ లంచ్ పెట్టి ఉంటే కంటిన్యూ అయ్యేది మీరు ముందర చెప్పలేదు పదే పదే అడిగినా చెప్పలేదు కనీసం, ఇన్ని గంటలసేపు హౌజ్ వుంటుందని చెబితే భోజనం చేసి వచ్చేవారు ఏదీ చెప్పకుండా కంటిన్యూ చేస్తామంటే ఎట్లా? మాధవ రెడ్డిగారు శాంతియుతంగా సమాధానాలు చెబుతారు చీఫ్ విప్‌గారు మీమీద కోపపడితే ఎట్లా? అశోకగజపతిరాజుగారు కంటిన్యూ చేయమంటే ఎట్లా? మీరు ముందర చెప్పలేదు కాబట్టి 12 గంటల కంటే ఎక్కువ కూర్చునే పరిస్థితి లేదు శాంతిభద్రతల చర్చను రేపు కొనసాగించాని కోరుతున్నాను దయచేసి సెలవు ఇప్పిస్తే మేము వెళ్లిపోతాము

శ్రీ పి అశోకగజపతిరాజు – అధ్యక్షా, ఇబ్బంది అందరికీ వుంది ఇబ్బంది లేక కాదు మనమందరం ప్రజాస్వామ్యంలో వున్నాము ఇప్పుడు ప్రైమరీ డ్యూటీలు మనకందరికీ వున్నాయి తమరికి తెలియంది కాదు ఎజండాలో తమరు ప్రతి డిమాండుకు సమయం కేటాయిస్తారు ప్రజాస్వామ్యంలో మన అందరి పరిమితులు మనకందరికీ తెలుసు తెలిసినప్పటికి కూడా మనం 5 రోజులు పెనుక వున్నాము ఇది తమరికి తెలియంది కాదు గౌరవసభ్యులకు తెలియంది కాదు రూల్స్‌లో 18 రోజులు డిమాండ్స్ చర్చించడానికి సమయం పెట్టుకున్నాం అయితే ప్రజాస్వామిక పద్ధతులలో ప్రతి రాజకీయ పార్టీ తన నిష్పత్తులలో వున్న సమయాన్ని వినియోగించుకోవాలి· బద్దం బాల్‌రెడ్డిగారు కాని, సి పి ఐ , సి పి ఎం వారు గాని, కాంగ్రెస్ మిత్రులు కాని, ఆ నిష్పత్తులలో సమయాన్ని వినియోగించుకుని వుంటే ఈ ఇబ్బందులు వచ్చేవి కాదు

శ్రీ సివాచ్ రాడిరెడి - సర్, ఆయన ప్రివోక్ చేస్తున్నారు

శ్రీ పి అశోకగజపతిరాజు - సర్, నేను ఎవరినీ ప్రివోక్ చేయడంలేదు ప్రివోక్ చేసే అధికారం నాది కాదు మిత్రులలో కొందరు నేను శాసించేది ప్రజాస్వామ్యం అనే డిఫినిషన్ ఇచ్చేసారు అది మాకు ఇబ్బంది మీతోపాటు మేము కూడా ఇబ్బంది పడుతున్నాము మీరందరూ భోజనాలు చేసిన తరువాత నేను భోజనం చేస్తాను ఈ రోజేకాదు రోజూ అంతే I am the first man to come to the House and the last man to leave the House.వారికి తెలియందికాదు I,therefore, request that let us behave like democratics and allow the Parliamentary Process to go on. నేను ఎవరినీ ప్రివోక్ చేయడం లేదు దయచేసి మాట్లాడమని కోరుతున్నాను సమయాన్ని దృష్టిలో వుంచుకుని ధర్మంగా, మీకు ఎంత సమయం వుందో మీకు తెలుసు కనుక, దాని ప్రకారంగా చేస్తే, స్పీకర్ గారికి ఇబ్బంది ఉండదు నాకు కూడా ఇబ్బంది వుండదు ఈ రోజు ఈ డిమాండ్లకు ఎందుకు కూర్చున్నాము? 5 రోజులే కాకుండా 6 రోజులు వెనుకపడితే ప్రజలు నవ్వుతారు అందుకోసం కూర్చుంటున్నాము దయచేసి మీరు డెమొక్రాట్స్‌గా పాల్గొని దీనిని సక్సెస్ చేయాలని కోరుతూ, ఈ వాళ ఈ డిమాండ్లు పాస్‌చేస్తే ఈ గ్రూప్ మళ్ళీ వెనుకకు పోకుండా వుంటుంది సమయాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు వెళతే ప్రజాస్వామ్యానికి కాస్త న్యాయం చేసినవారం అవుతామని గౌరవసభకు మనవిచేస్తూ అందరినీ దయచేసి సహకరించమని ప్రార్థిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను

శ్రీ పి జనార్థనరెడ్డి - అధ్యక్షా, మీరు దయచేసి ఆలోచించండి అశోక్ గజపతిరాజుగారు పదే పదే ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారు వారు ఇప్పుడు కొత్తగా ఎం ఎల్ ఎ కాలేదు 1978 నుంచి వున్నారు మేము కూడా వున్నాము నేను చెప్పేది, అందరు ప్రతిపక్ష పార్టీల వారూ కోరుతున్నారు స్పీకరుగారు బి ఎ సి-లో మాట్లాడడం జరిగింది 5 రోజులు సాయంత్రం హౌజ్ నడిపిస్తామని చెప్పారు 4 నుంచి 8 గంటల వరకు నడిపిస్తామని చెప్పారు ఇప్పుడు మరొక రెండు గంటలు అవుతుంది, అంటే 12, 1 00 గంట అవుతుంది ఇదెక్కడి ప్రజాస్వామ్యం? ఇది బలవంతంగా మామీద రుద్దే ప్రజాస్వామ్యం అవుతుంది నాకంటే ముందు మాట్లాడిన శాసనసభ్యులు చెప్పడం జరిగింది శాంతిభద్రతల గురించి ఈ విధంగా డిస్కషన్ జరుగుతూ వుంటే ఎట్లా? పద్ధతిగా నడవనీయండి ఇప్పటికి హౌజ్ ఎడ్జర్న్ చేయండి నెక్స్ట్ డే తీసుకోండి మంత్రిగారు రిప్లయి ఇస్తారు చాలామంది మాట్లాడాలి ప్రజలకు నమ్మకం, విశ్వాసం కుదరాలి దయచేసి మీరు చెయిర్‌లో వున్నారు. కాబట్టి ఒక నిర్ణయం తీసుకోండి

శ్రీ కె రామకృష్ణ - అధ్యక్షా, ఇప్పుడు 10 00 గంటలు అయింది సుబ్బరాజుగారు, వెంకట నర్సయ్యగారు, జీవన్‌రెడ్డిగారు మాట్లాడాలి వీళ్ళు వీళ్ళేగారు ఆలోచించాలి. ఉదయం ఒక 304 ఓదులుకుంటే ఇరిగేషన్ డిమాండ్స్ మీద రిప్లయి ఇస్తామంటే ప్రతిపక్షాలు మొత్తం కోపరేట్ చేసాయి ఇపుడు కూడా మీ సభ్యులూ,

మా సభ్యులూ అందరూ వున్నారు మేము మాట్లాడిన తరువాత హోం మినిస్టరుగారు రిప్లయి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు ఎందుకంటే ఆయన కూడా ఆషామాషీగా సమధానం చెప్పరు సబ్జక్టులోకి లోతుగా వెళ్ళి వివరాలు చెప్పగలరు క్లారిఫికేషన్స్ అడగాల్సి ఉంటుంది. కట్‌మోషన్స్ ఉంటాయి ఇవన్నీ తీసుకొనెప్పటికి రాత్రి 12 గంటలు దాటవచ్చు అప్పటి వరకు ఇక్కడనే ఉండడం సమంజసం కాదు ప్రజాస్వామ్య పద్ధతుల గురించి చెపుతున్నారు 10 గంటలు కాదు 12 గంటలయినా పాస్ చేస్తే తప్ప ప్రజాస్వామ్యం వెళ్ళి విరువరని చెప్పడం బాగా లేదు మనకు చైతన్యం ఉంది ఇప్పటికే 10 గంటలు అయ్యింది సభని వాయిదా వేసి రేపు తీసుకోవాలని మా పార్టీ తరపున కోరుతున్నాను

10 o'clock

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – సుబ్బరాజుగారు మీరు మాట్లాడండి

(అంతరాయం)

సుబ్బరాజుగారు మీరు మాట్లాడతారా లేదా? మినిస్టర్‌గారు మీరు రిప్లయి ఇవ్వండి

(అంతరాయం)

శ్రీ పి అశోక్‌గజపతిరాజు – అధ్యక్షా, 10 మంది గౌరవ శాసనసభ్యులు మాట్లాడడం జరిగింది వారు వేలువెత్తిన సలహాలను ఇవ్వడం జరిగింది మాకు సంతోషంగా ఉంది అయితే కొందరు మన అడ్మినిస్ట్రేషన్ అండ్ జస్టిస్ కానీ, బెజిటరీ అండ్ అకౌంట్స్ మరియు ఇతర ఫినికల్ సర్వీసెస్‌లు కాన్, పెన్షన్స్‌కానీ, లోన్స్‌లు గవర్నమెంట్ సర్వీసెస్ అండ్ అదర్ మిస్‌లేనియస్ లోన్స్ విషయాలపై మాట్లాడలేదన్న విషయం గౌరవసభకి తెలిసిందే అలాగే ప్రింటింగ్ అండ్ స్టేషనరీ సబ్జక్ట్‌పై కూడా చాలామంది గౌరవసభ్యులు మాట్లాడలేదు, బండి పుల్లయ్యగారు మాట్లాడుతూ మన చట్టాలు చాలా పాతవనమ్మనవని బ్రిటిషువారి చట్టాలని ఈ చట్టాలను మార్పు తీసుకు వస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – సుబ్బరాజుగారు మీరు మాట్లాడండి

(అంతరాయం)

శ్రీ కె సుబ్బరాజు – అధ్యక్షా, నేను మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నాను హౌజ్ అర్డర్‌లో పెట్టండి

శ్రీ పి జనార్థనరెడ్డి – ఈ విధంగా మీరు చేయడం సబబుగా లేదు. ఇదేమి పద్ధతి మీరు అధ్యక్షస్థానంలో ఉన్నారు మిమ్మల్ని వాయిదా వేయమని రిక్వెస్ట్ చేస్తున్నాను

(అంతరాయం)

శ్రీ కె సుబ్బరాజు - నేను ఒక సజెషన్ ఇస్తాను రేపు రెండు గంటలకు సభ వాయిదా వేయకుండా కంటిన్యూ చేసి ఈ డిమాండ్లను తీసుకోండి మీ మాట మేము గౌరవిస్తున్నాము దయతో అర్థం చేసుకొని ప్రస్తుతం సభని వాయిదా వేయండి

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - చాలామంది ఊరువెళ్లేవారు రేపు ఉంటారు

(అంతరాయం)

శ్రీ పి అశోక్‌గజపతిరాజు - 5 రోజులు వెనుకబడి ఉన్నాము ఏమిటండి అధ్యక్షా, వారికి ఇష్టము లేకపోతే you can allow me Sir. I am prepared to give my reply

(అంతరాయం)

శ్రీ టి కేవన్‌రెడ్డి - ప్రజాస్వామ్యాన్ని గుర్తించండి

(అంతరాయం)

శ్రీ ఎం ఎ గఫూర్ - అధ్యక్షా, మీరు మా హక్కులను కాపాడాలి డబ్బులు ఇస్తాము అన్నం పెట్టించండి కనీసం మానవత్వం లేదు

శ్రీ పి అశోక్‌గజపతిరాజు - గఫూర్‌గారు కావాలంటే నేనూ అయనతో ఆకలితో కూర్చుంటాను అయన ఒక్కరికే ఇబ్బంది లేదు మాకూ ఇబ్బంది వుంది ఆ ఇబ్బంది తెచ్చిపెట్టి ఈ నాటకము ఆడడం మంచిది కాదు

(అంతరాయం)

శ్రీ ఎం ఎ గఫూర్ - ఏమి నాటకమో చెప్పండి మాకు నాటకాలు రావు అయనే నాటకము ఆడుతున్నాడు అయన ఇష్టం వచ్చినట్లు చేస్తున్నాడు

(అంతరాయం)

అయనే నాటకాలరాయుడు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - అయన నాటకం అని ఎప్పుడు చెప్పాడు అనలేదు

(అంతరాయం)

శ్రీ ఎం ఎ గఫూర్ - అన్నాడండి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - అది అన్‌పార్లమెంటరీ కాదు కదా అన్‌పార్లమెంటరీగా చెప్పలేదు కదా

శ్రీ ఎం ఎ గఫూర్ - మేము అప్పల్ చేశాము మీరు డెసిషన్ తీసుకోండి మేము నాటికాలు ఆడడానికి ఇక్కడికి రాలేదు

(అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I have started my reply, and I am ready to answer all the points raised by the Hon'ble Members ..

(Interruptions)

శ్రీ ఎం ఎ గఫూర్ - అయన చెప్పింది రికార్డులోకి వెళ్ళింది నాకు మాట్లాడ డానికి అవకాశం ఇవ్వండి

(అంతరాయం)

శ్రీ వి. అశోకగజపతిరాజు - బండి పుల్లయ్యగారు ఒకమాట చెప్పారు,

10 10 రా | అధ్యక్షా, కొందరికి ఓపిక ఉండదు అప్పుడప్పుడు స్వామిక పరిస్థితులలో అందరినీ బలవంతం చేయాలని అనుకుంటారు దానిని అప్పుజాస్వామికంగా చేయాలంటే అది మంచి పద్ధతి కాదు,

Sir, I have already started my reply and let me be allowed to complete it

శ్రీ పాపిరెడ్డి రాజిరెడ్డి - అధ్యక్షా,

శ్రీ ఎం ఎ గఫూర్ - అధ్యక్షా,

శ్రీ ఎం కోదండరెడ్డి - మేము రిక్వెస్టు చేస్తున్నాం అన్ని ప్రతిపక్షపార్టీలూ చేసే రిక్వస్టు వినండి మీరు దయచేసి ఒక అవకాశం యివ్వండి అన్ని ప్రతిపక్ష పార్టీలూ ఎట్లా సడపాలో అనేది చెప్పేది వినండి అడ్జర్నమెంటు చేయమని అడిగేము మా మనవి వారు వినాలి దానిని గురించి ఆలోచించాలి

Sri P. Ashok Gajapathi Raju:- Sir, just like Legislature is independent, so as the Judiciary. Both these things..

(శ్రీ పాటూరు రామయ్య పోడియం వద్దకు వెళ్ళి, అక్కడనుండి మాట్లాడడానికి ప్రయత్నించారు)

శ్రీ ఎం ఎ గఫూర్ - స్పీకర్ సార్, నేను మీద్వారా అప్పీల్ చేశాను అప్పుడు నాకు మైకు లేదు మధ్యాహ్నం మూడున్నర వరకూ బయటకు పోకుండా ఉన్నాం మేము ఇక్కడ కుటుంబాలు ఉన్నవాళ్ళం కాదు. హోటల్స్‌లో వుంటున్నాము డబ్బులు యిస్తాం భోజనం అయినా ఏర్పాటు చేయండన్నాం అప్పుడు మైకు లేదు దానిని గౌరవ మంత్రిగారు. వారికి చెప్పే అధికారం ఉండవచ్చు ఆయన ఇక్కడ మేము నాటికాలు

ఆడటానికి వచ్చామని చెబుతున్నారు భోజనం చేసి వచ్చినట్లు చెబుతున్నారు మేము నాటకం ఆడటానికి రాలేదు మా బాధ్యత నిర్వర్తించడానికి వచ్చాం అయినే ఉద్దేశ పూర్వకంగా ఈ నాటకం ఆడిస్తున్నారు మాకు అభ్యంతరం లేదు ఒక డెసిషన్ మీరు తీసుకోండి వారు ఏదో ప్రజాస్వామ్యాన్ని రక్షించేవాళ్లు అన్ని పార్టీలూ అపీల్ చేస్తున్నాము రెచ్చగొట్టే విధంగా మాట్లాడి బయటకుపంపి సభను నడుపుకోవాలనుకునే పద్ధతి ఏం పద్ధతి?

శ్రీ వి అశోకిగజపతిరాజు - అధ్యక్షా, నేను ఎవరినీ రెచ్చగొట్టడం నా అభిమతం కాకూడదు నాకు తెలుసు నన్ను ఎంత provoke చేసినప్పటికి, సాయంత్రం వారు cool mood లో ఉంటారని, వేరే అర్థం వచ్చేలా pig-headed వారు పట్టినవి రెండు కాళ్లు, మూడు కాళ్లు అని మాట్లాడినా నేను ఏమీ అనలేదు నేను హౌస్‌ను ఒక ప్రజాస్వామిక వ్యవస్థగా, ప్రజల సమస్యలను యిక్కడ ప్రతిబింబిస్తూ వుంటే సంతోషించే వ్యక్తులలో నేను మొదటివాడిని అధ్యక్షా మీరు గంటసేపు సుబ్బరాజుగారిని పిలిచారు మాట్లాడమని ఆయన మాట్లాడటానికి నిరాకరిస్తే is it my fault I request the Hon'ble Members of this House to run the business democratically. Do not under-run the principles of democracy and thus make mobocracy. That is my submission to this August House. మనం చాలా గంటలు పనిచేస్తున్నాము మనకు ప్రతి డిమాండుకూ కేటాయించిన సమయాన్ని ప్రజాస్వామిక పద్ధతులలో వినియోగించుకుంటే మనకు 5 రోజులు చెనక్కి అయ్యేది కాదు, ఈ దుస్థితి ఎవరికీ వచ్చేది కాదు ఆ పక్కవారికైనా ఈ పక్కవారికైనా. ఈ సత్యాన్ని గమనించమని ప్రార్థేయతతో అడిగేను తప్ప, ఎవరినీ రెచ్చగొట్టడం లేదు అధ్యక్షా. Let us behave like democrates A handful of Member can not hold the House to ransom.

శ్రీ ఎం కోదండరెడ్డి - అధ్యక్షా,

శ్రీ బి. భద్రయ్య - ఎన్నిసార్లు ఈ అభిప్రాయాలు సార్? మాకు ఏమిటో పొంస?

* శ్రీ ఎం కోదండరెడ్డి - అధ్యక్షా, ఒకటే రిక్వెస్టు మేము యిక్కడ ప్రతి పక్షంలో ఉన్న ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, కాంగ్రెసు, బి జె పి లతో సహా పదే పదే తమకు, ప్రభుత్వానికి ప్రత్యేకంగా లెజిస్లేచర్ మంత్రిగారికి రిక్వెస్టు చేశాము మా బాధ మీద్వారా వినిపించాము, ఒక సందర్భంలో వారన్నారు నేను ఉదయం ఎనిమిదిన్నర గంటలకు వచ్చి మీ అందరి తర్వాతనే వెడతాను అని శాసనసభ జరిగే రోజులలో మీ తర్వాతనే భోజనము చేస్తానని వారు చెప్పారు ఒక సందర్భంలో నేనన్నాను అలసిపోయి, సొలసిపోయి యిబ్బందిపడుతున్నారు అంటే వారు బాధ పడుతున్నారు వారు మరోవిధంగా భావిస్తే క్షమించమని కోరుతున్నాను వారనేక సందర్భాలలో అన్నారు ఉదయం ఎనిమిదిన్నరకు వచ్చి సాయంత్రం వరకూ ఉంటానని మరి మేము కూడా ఉంటున్నాము ఈ రోజు ప్రధానంగా రెండు 304 మీద చర్చ జరగాలంటే, ఒక సదుద్దేశ్యంతో మీరు వాయిదా వేస్తే కూడా మేము ఒప్పుకున్నాము మధ్యాహ్నం

వర్కింగు లంచ్ కూడా ఏర్పాటు చేయకుండా మూడున్నర వరకు శాసనసభ జరిపితే ఒప్పుకున్నాము మధ్యాహ్నం కొన్ని హౌసుకమిటీలు కూడా పెడితే వాటికి కూడా అటెండ్ అయ్యాము మళ్లీ 5 గంటలకు పెడితే వచ్చాము క్యాంటీనులో మంచినీళ్లు కూడా లేవు డెమోక్రసీలో ప్రతిపక్షాల అభ్యర్థనను కూడా మన్నించాలి, మూడవ సారీ అభ్యర్థిస్తున్నాము, పంతానికి పోకండి శాసనసభ వ్యవహారాల మంత్రి పట్టింపులకు పోకుండా రేపటికి అడ్జర్ను చేయాలని కోరుతున్నాం, రేపు కూడ్చుందాం మళ్లీ వివరిసారిగా వాయిదా వేయాలని కోరుతూ, తమరు ఒక నిర్ణయం తీసుకోవాలని మనవి చేస్తున్నాను

శ్రీ కె సుబ్బరాజు - అధ్యక్షా, ఈ రోజు వంతో ముఖ్యమైనటువంటి

10.20 hrs

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - జనార్ధనరెడ్డిగారు మీరందరూ కూర్చోండి

(అంతరాయం)

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా, మేమందరం కోపరేట్ చేస్తామని మంత్రిగారికి పదే పదే చెప్పాము ఈ డిమాండు ఎంతో ప్రాముఖ్యత గల డిమాండు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితులు చెప్పవలసిన అవసరం ఉన్నది

(అంతరాయం)

శ్రీ ఎన్ వరదరాజులు రెడ్డి - అధ్యక్షా, మమ్మల్ను సస్పెండు చేయండి

(అంతరాయం)

శ్రీ పి అశోకగజపతిరాజు - అధ్యక్షా, సస్పెండు చేయమని ఇన్‌విటేషన్ ఏమిటండీ నాకు అర్థం కావడంలేదు

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ - నేను డిమాండ్లు పాస్ చేయమంటే పాస్ చేస్తాను

Sri P Ashok Gajapathi Raju - I may be permitted to give my reply.

శ్రీ టి భద్రయ్య - అధ్యక్షా, ఇప్పటికే మనం 5 రోజులు వెనుకబడి ఉన్నామని, వర్కింగ్ డేస్ చాలా తక్కువగా ఉన్నాయని ఆర్థిక శాఖామాత్యులు పదే పదే చెప్పడం జరిగింది 50 శాఖలకు సంబంధించిన డిమాండ్లు పాస్ చేసుకోవలసియున్నది డిమాండ్లు తప్పనిసరిగా పాస్ కావాలి గిల్లిన్ చేసుకోవాలనే పట్టుదలతో కాంగ్రెస్ వారు ఉన్నట్లు మాకు అర్థం అవుతుంది లేకపోతే హోం మంత్రిగారి డిమాండ్లు పాస్ అయ్యేవి అనవసరంగా సభ టైము అంతా వేస్టు అయినది ఇప్పటికే అర్ధరాత్రి అవుతుంది ఎంత ఇబ్బంది సర్ మాకు.

(అంతరాయం)

శ్రీ కె.సుబ్బరాజు - అధ్యక్షా, జుడిషీయర్‌కి సంబందించినంతవరకు రెండు, మూడు అంశాలు ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావలసిన అవసరం వుంది

(అంతరాయం)

(బషిరుద్దీన్‌బాబుఖాన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఎస్ వరదరాజులు రెడ్డి - అధ్యక్షా, ముఖ్యమైన పద్దులు, అందరూ మాట్లాడాలి ఒక గంటలో అయిపోతుంది అంటే ఇది మంచి పద్ధతి కాదు ఏమైనా అర్థం ఉండాలి

(అంతరాయం)

Chairman - Varadarajulu Reddy garu, since one and half hours, no proceedings have taken place. By this time the reply would have been completed

శ్రీ కె సుబ్బరాజు - అధ్యక్షా, హౌస్ ఆర్డర్‌లో లేదు

(అంతరాయం)

10 30 ర.

Sri P Ashok Gajapathi Raju - Through you, I want to make one submission If they do not want to speak, I will give my reply and you can put it for vote The other Ministers will also give their reply

Sri K.Subba Raju - I am ready to speak. The House is not in order

మిస్టర్ చైర్మన్:- మీరు లోగ్ బైఠ్ జాయియే. ఎవరు కా వక్త్ ఖరాబ్ హోరహా హై. గవర్నమెంట్ జవాబ్ దేనా చాహతీ హై. ఆప్ లోగ్ ఐసా కరనే సే క్యా ఫాయిదా. రాత్ దేర్ తక్ బైఠ్నా యహ్ కోయీ నయీ బాత్ నహీం హై. ఇస్ సే పహ్లే భీ కయీ మర్తబా రాత్ దేర్ తక్ బైఠే థే. గవర్నమెంట్ కో మీటింగ్ చలానా హై ఔర్ ఉన్హేం జవాబ్ భీ దేనా హై.

శ్రీ ఎస్ వరదరాజులురెడ్డి - రిప్లై అయిన తరువాత క్లారిఫికేషన్స్‌కు కూడా టైమ్ ఇవ్వాలి, మూడు గంటలకు తక్కువ కాదు

ఛైర్మన్ - ఇప్పటికే ఒక గంట అయిపోయింది, మీరు కూర్చోండి సుబ్బరాజుగారూ మాట్లాడండి

శ్రీ కె సుబ్బరాజు - ఆడిషియరీకి సంబంధించినంతవరకు

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- దేఢ్ ఘంటా హోగయా హై అభీ తీన్ మెంబర్స్ బాత్ కరనా హై యహ్ బహుత్ హీ ఇంపార్టెంట్ సబ్జక్ట్ హై.

మిస్టర్ చైర్మన్:- మైం ఆప్ లోగోం సే దర్‌ఖాస్త్ కరతా హూం వక్త్ ఖరాబ్ మత్ కీజియే.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- గవర్నమెంట్ కీ నీయత్ ఠీక్ నహీం హై.

مسٹر چیرمن :۔ عہاری نیت اچھی ہے۔

شری ایم۔ کودنڈا ریڈی :۔ یہ بہت ہی اہم سبجکٹ ہے۔ ہم ضرور اس پر بات کرنا چاہتے ہیں۔ لیکن بہت ہی رات ہوگئی ہے اسلئے اب ایوان کی کارروائی کو کل کیلئے ملتوی کردیں۔ کل دوبارہ اس سبجکٹ پر بات کرنیکا موقع دیجیئے۔

مسٹر چیرمن :۔ ایجوکیشن منسٹر صاحب نے کہا کہ ایجنڈے کے حساب سے ہم لوگ لیٹ چل رہے ہیں۔

شری ایم۔ کودنڈا ریڈی :۔ ہمکو جواب دیجیئے۔ یہ ہماری درخواست ہے۔ ایوان کی کارروائی کو کل کیلئے ملتوی کیا جائے۔ رات بہت ہوچکی۔ کھانے کیلئے یہاں پر کینٹین بھی بند ہوگئی ہے۔ باہر ہوٹلیں بھی بند ہوگئے ہیں۔ بعض ایم ایل ایز کے یہاں پر فیملیز بھی نہیں ہے۔ آپ کارروائی کو ملتوی کریں۔

مسٹر چیرمن :۔ یہ پہلی بار رات میں یہیں بیٹھ رہے ہیں۔ آپ لوگ بیٹھ جائیے۔

شری ایم۔ کودنڈا ریڈی :۔ ہم آپ کے ساتھ تعاون کرنے کیلئے تیار ہیں۔ بعض وقت رات ۱۲ بجے تک بھی بیٹھے ہیں۔ بلس کے وقت ہم لوگ تعاون کئے۔ کارروائی کو کل تک کیلئے ملتوی کریئے۔ یہ بہت ہی اہم سبجکٹ ہے۔ اسلئے آپ بھی اپنے عہدہ سے مستعفی ہوگئے تھے کیونکہ سنٹرل گورنمنٹ میں بھی لاء اینڈ آرڈر ٹھیک نہیں تھا۔

مسٹر چیرمن :۔ رات بہت ہوگئی ہے آپ لوگ بیٹھ جائیے۔ ایوان کی کارروائی چلنے دیجیئے۔ وقت ضائع ہورہا ہے۔

شری ایم۔ کودنڈا ریڈی :۔ آج صبح میں ہمارے ۱۰۴ کے تحت جو دو سوالات تھے آپ اسکو ملتوی کرنے کیلئے کہا۔ ہم نے آپ سے تعاون کئے۔ حکم التوا پر بات کرنا ہمارا حق ہے۔ وزیر فینانس کیا کہہ رہے ہیں ہمکو سنتا نہیں ہے۔ اسکو بولنے دیجیئے۔

Chairman:- Mr. Kodanda Reddy it is not the first time where we are sitting late. You have been a Member for a long time.

Sri P.Ashok Gajapathi Raju - I want to draw your attention. If they are not willing to speak, we may be permitted to reply and you can put the Demands to vote. Already ten Members have spoken

(Interruptions from Sri K. Subba Raju)

Then why are not speaking?

శ్రీ కె సుబ్బరాజు - హౌస్ ఆర్డర్‌లో పెడితే మేము మాట్లాడటానికి సిద్ధంగా ఉన్నాము

శ్రీ ఎమ్ ఎ గఫూర్ - మీరు హౌస్ ఆర్డర్‌లో పెట్టండి మాట్లాడతారు

మిస్టర్ చేయర్మన్ :- ఆప్ లోగ్ బైఠ్ జాయిఏ కార్‌వాయీ చలానే دیجیئے ۔

శ్రీమతి ఎమ్ - కోదండరెడ్డి :- వీరు ఏమైనా ప్రశ్నలు వేస్తే జవాబు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. వారు ప్రశ్నలు వేయకుండా మేము సమాధానం ఇవ్వడం ఎలా? ముందు వారు ప్రశ్నలు వేయాలి. వారు అడిగిన ప్రశ్నలకు మేము సమాధానం ఇస్తాము. ఇంకా ఎవరైనా ప్రశ్నలు వేస్తే వారికి కూడా

శ్రీ ఎ జె వి బుచ్చి మహేశ్వరరావు - మేతోపాటు మేము కూడా ఉన్నాం కదా సర్

(అంతరాయం)

శ్రీ ఎం కోదండరెడ్డి - మా నాలికలు ఎండిపోతున్నాయి సార్

Chairman - We have decided to continue the sitting and hear the Members and the Ministers would give their replies

శ్రీ ఎ జె వి బుచ్చిమహేశ్వరరావు - మేము కూడా ఉన్నాం కదా

10 40
శ్రీ ఎం కోదండరెడ్డి - మీరు ముందే ప్లాన్ చేసుకొని వచ్చారు కాబట్టి కూర్చున్నారు

(అంతరాయం)

అమ్మా, ప్రతిభా భారతి గారూ, మీరైనా చెప్పండి మా నాలికలు ఎండిపోతున్నాయి

శ్రీమతి కె ప్రతిభా భారతి - సార్, ఇప్పుడు 10 40 అయ్యింది 9 15కు స్టార్ట్ అయ్యింది ఒకవేళ మీరు అంతరాయం కలిగించకుండావుంటే 9 15 నుండి సుబ్బరాజుగారు, రాంభూపాల్‌రెడ్డిగారూ మాట్లాడడం పూర్తయిపోయి మినిస్టర్‌గారి రిప్లయ్ కూడా అయిపోయి ఉండేది శ్రీ సుబ్బరాజుగారు మాట్లాడకుండా సీనియర్ సభ్యులైన శ్రీ కోదండరెడ్డిగారి లాంటి పెద్దలే అడ్డు తగిలితే ఎలా? ఈరోజే ఈ డిమాండ్స్ పాస్ చేసుకోవలసిన అవసరముందని మినిస్టర్‌గారు చెబుతున్నారు కదా డిమాండ్స్ పాస్ చేయడం ఇంపార్టెంట్ కదా లేడి సభ్యులమైన మేమంతా ఇంత రాత్రయినా సభలో కూర్చున్నప్పుడు మీలాంటి సీనియర్ సభ్యులు అలా మాట్లాడడం సబబు కాదు కాబట్టి డిమాండ్స్‌పైన కాన్‌సన్‌ట్రేట్ చేస్తే ఇట్ విల్ బి బెటర్

Chairman:- Allow the proceedings to go on. Please resume your seats.

*శ్రీ ఎం కోదండరెడ్డి - ప్రతిభా భారతిగారు ఈ శిక్ష నుండి తప్పిస్తారనుకుంటే వారు కూడా ఇలా మాట్లాడుతున్నారు సార్, మిమ్మల్ని పదే పదే రిక్వెస్ట్ చేస్తున్నాము శాసనసభా వ్యవహారాల మంత్రిగారిని దయచేసి పోస్ట్‌పోన్ చేయించమని కోరుతున్నాము కావాలంటే రేపు చర్చ పెట్టండి మేము చర్చలో పాల్గొనడానికి తయారుగా ఉన్నాము హోంమంత్రిగారికి ఆలోచన చేయమని కోరతున్నాము ఎందుకంటే నిన్న, మొన్నా హోండిపార్ట్‌మెంటు మీద అనేక అభాండాలు వచ్చాయి

మీరు అనేక సమాధానాలు చెప్పవలసిన అవసరముంది మేము అనేక ప్రశ్నలకు జవాబులు రాబట్టవలసిన అవసరముంది దయచేసి మీరు మా అభ్యర్థనను మీరే ఇచ్చిన రూలింగ్ ప్రకారం ఈ డిమాండ్స్‌ను పాస్ చేసుకోవాలన్న ఆలోచన పెట్టుకోవద్దని మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ కె సుబ్బరాజు – అధ్యక్షా, పరుగుతున్న రోజును అరికట్టేందుకు ఇలాగే రోజులకు తగిన శిక్ష విధించేందుకు చట్టంలో అవకాశమున్న మార్పులు చేయవలసిన అవసరముంది. ఉరిశిక్ష లాంటి శిక్షలను కూడా కొన్ని సందర్భాలలో ఉపయోగించడానికి వీలుపడే పద్ధతిలో చర్యలు తీసుకోవలసిన అవసరం కూడా ఉంది

(అంతరాయం)

శ్రీ ఎం కోదండరెడ్డి – అధ్యక్షా, ఇది మంచి పద్ధతి కాదు.

శ్రీ కె సుబ్బరాజు – ఇక జడ్జీలకు నియమించినంత వరకు కొత్త పెన్షన్ ఇచ్చారు ఇది చాలా ఖరీదైన వ్యవహారమైనది దేశంలో ఎక్కడా లేదు అలాగే క్రిందిస్థాయి కోర్టులు, జిల్లాస్థాయి కోర్టులు హైకోర్టులోని కక్షిదారులకు అవసరమైన సదుపాయాలను కల్పించి

(అంతరాయం)

శ్రీ ఎం కోదండరెడ్డి – అధ్యక్షా, సభను వాయిదా వెయ్యండి లేక మాట్లాడదాము

Chairman - I agree, the discussion on the law and order is without maintaining the order inside.

శ్రీ ఎం ఎ గఫూర్ – ఎలా మాట్లాడతారు సార్, మీరు దయచేసి ఆర్డర్‌లో పెట్టండి

Chairman - I appeal to all the Congress Members to resume their seats

శ్రీ ఎం కోదండరెడ్డి – అధ్యక్షా, మీరు దయచేసి మా అభ్యర్థనను కూడా వినాలి

Chairman:- We have considered your opinion. The Government wants to transact the business. They have their own responsibility. They will complete the demands. Please cooperate with the Chair. I request you to sit down Since last one and half hours the proceedings are not taking place.

శ్రీ కె పుబ్బరాజు:- ఇలాగో, ప్రధానంగా కోర్టులోని కక్షిదారులకు తగిన కనీస వసుపాయాలు లేవనుంటే పరిస్థితి ఉంది ఇటువంటి వాటిని రెక్టిఫై చేయవలసిన అవసరముంది సంచార న్యాయస్థానాలకు సంబంధించినంతవరకు కొన్ని ప్రధాన నగరాల్లోనే పెట్టారాదు. విజయవాడ లాంటి కొన్ని నగరాలలోనే ఉన్నాయి కాబట్టి ఈ సంచార న్యాయస్థానాలను గుంటూరు, రాజమండ్రి కర్నూలు లాంటి

(అంతరాయం)

శ్రీ ఎం.ఎ గఫూర్:- ఇదేమీ పద్ధతి సార్, సభ నడిపే పద్ధతి ఇదా? హౌస్‌ను ఆర్డర్‌లోనైనా పెట్టండి. లేకపోతే ఆడ్జర్న్ అయినా చెయ్యండి మేము అర్ధరాత్రి అయినా మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నాము మీరు హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి

శ్రీ వై.ఎస్ వివేకానందరెడ్డి:- రేపు లంచ్ బ్రేక్ లేకుండా కంటిన్యూ చేయండి ఇప్పుడు సభను ఆడ్జర్న్ చేయండి సార్-

(అంతరాయం)

శ్రీ ఎం కోదండరెడ్డి:- మా అభిప్రాయాలు చెప్పడానికి మాకు అవకాశం ఇవ్వాలి.

Chairman:- Mr.Subba Raju:- I will give you five minutes time. Other wise, the Ministers will give their replies.

శ్రీ ఎం.ఎ.గఫూర్:- హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి. లేకపోతే ఆడ్జర్న్ చేయండి పుబ్బరాజుగారు మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నారు మీరు హౌస్ ఆర్డర్‌లో పెట్టకుండా ఎన్ని నిమిషాల్లో కంప్లీట్ చేయమంటే ఎలా?

(అంతరాయం)

Sri P Ashok Gajapathi Raju.- If they are not interested I may be permitted to reply and then you can put the Demands to vote.

Sri M A.Gafoor:- We are ready to speak. హౌసు ఫర్ వోట్‌లో పెట్టండి హౌస్ డిసార్డర్‌లో ఉంటే ఎలా మాట్లాడతారు?

ఎం కోదండరెడ్డి - మేము ఛెయిర్ ద్వారా కాపసపెట్టి వ్యవసాయ మంత్రిగారికి రిక్వెస్ట్ చేస్తున్నాము మా మాట వినండి

Sri P.Ashok Gajapathi Raju:- For the past two and half hours we are seeing how you are ready to speak. Chairman sir, I may be permitted to reply. I will be brief also because it is quite late and Members have gone through lot of trouble. Ten Hon'ble Members have spoken. Sri Subba Raju started his speech but he could not..

(Interruptions)

శ్రీ ఎం ఎ గఫూర్ - సార్, ఏమిటి సార్ ఈ పద్ధతి, మేము మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నాము మేము మాట్లాడకుండా మనమర్యగారు ఎలా రిప్లయ్ ఇస్తారు? హౌస్ ఆర్డర్‌లో పెట్టండి మేము ఎన్నో విషయాలు సభ దృష్టికి తీసుకురావలసినవి ఉన్నాయి దయచేసి మాకు మాట్లాడడానికి అవకాశమివ్వండి- మేము వ్యక్తుత్వానికి కొన్ని సూచనలు చేయవలసివుంది హౌస్‌సు ఆర్డర్‌లో పెట్టండి

Sri P.Ashok Gajapathi Raju:- We are all Hon'ble Members of this august House. Holding the House to ransom is incorrect.

(Interruptions)

Everybody should cooperate. We have seen the cooperation for the past two and half hours.

శ్రీ ఎం ఎ గఫూర్:- సార్ ఆర్డరీలో లేనప్పుడు కాన్సన్సేషన్ ఎలా ఉంటుంది సార్?

10.50 Sri P. Ashok Gajapathi Raju:-Infact, the Speaker has called the name of Subba Raju. Since Subba Raju is not speaking I myself will speak and finish the reply. Sri N.Varadarajulu Reddy who started the discussion, did not speak at all on administration of justice, treasury accounts and other financial services. pensions, loans to Government servants and other miscellaneous loans. He did not even talk about the printing and stationery. He confined himself to the police administration. S. Bandi Pullaiah spoke about the antiquated laws, he talked about the British legacy. He said that justice delayed and judgements delayed are judgements denied. He threw up a suggestion that work of the executive magistrates should be expanded and then he talked about the vigilence on the indiciary.

శ్రీ ఎం ఎ.గఫూర్ - సార్, మీరు ప్యానల్ స్పీకర్‌గా ఉన్నారు మా హక్కులను కాపాడాలి మీరు ఆ సీట్లో కూర్చున్నారు కాబట్టి మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి మేము మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నాం. అవకాశం యివ్వండని అరవీ అరవీ గొంతులు పగిలిపోతున్నాయి మేము మాట్లాడాలి. మాకు అవకాశం యివ్వండి

Sri P.Ashok Gajapathi Raju - If the Chair desires, I will move a resolution under the provisions of the Rule 300. I have no objection. If you name the filibustering and delinquent Members, I am willing to move the resolution.

Sri M.A.Gafoor:- It is left to you.

Sri P.Ashok Gajapathi Raju:- Every thing is ultimately left. If they are still insisting in wasting the time of the House, I will move the resolution.

Chairman:- I will give you one more opportunity.

శ్రీ పి జనార్థన్‌రెడ్డి - ***

Sri P Ashok Gajapathi Raju:- If they want to stage a walk out, I have no objection. If he does not want to stage a walk out, I do not mind throwing him out

Chairman:- Mr.Kodanda Reddy:- ask your Members to resume their seats.

శ్రీ పి జనార్థన్‌రెడ్డి - స్పీకర్‌గారు మమ్ములను బిజినెస్ అడ్వయిజర్ కమిటీకి పిలిచారు. ఛైర్మన్ మీద గౌరవంతో అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్ కమిటీ మీటింగ్‌కు వెళ్ళాం. సమావేశాలను ఉదయం 9 00 గంటల నుంచి 2 00 గంటల వరకు నడిపించాలని నిర్ణయించడం జరిగింది అయితే మళ్ళీ 4-30 గంటలకు కూడా సమావేశాలను నిర్వహించాలన్నారు. రాఘవరెడ్డిగారు, నాగేశ్వర రావుగారు, బాల్‌రెడ్డిగారు, ఓవైసీగారు, అమానుల్లాఖాన్‌గారు, లక్ష్మీపార్వతిగారు ఈవిధంగా మేమంతా రాత్రి 8 00 గంటల వరకు ఉండలేమని చెప్పాం ఇంతకుముందు అనేకసార్లు సమావేశం రెండు గంటల వరకు జరిగితే మేమంతా సహకరించాం. ఈరోజు కూడా సా 3 30 వరకున్నాం అయితే మళ్ళీ సాయంత్రం 5 00 గంటల నుంచి పెట్టారు- మేజర్ డిమాండ్స్ అయిన యిరిగేషన్ మరియు పవర్‌లపై కూలంకుషంగా చర్చించాలని 304 క్రింద రెండు సార్లు నోటీసు యిచ్చినా. వాటిని రెండు రోజుల నుంచి వాయిదా వేస్తూనే ఉన్నారు. డిమాండ్స్ పాస్ కావాలి కాబట్టి, సాయంత్రం 4-30 నుంచి రాత్రి 8 00 గంటల వరకు పెట్టాలని చెబితే దానికి మేము కూడా ఒప్పుకున్నాం అయితే కొంతమంది యింకా భోజనం చేయలేదు. కొంతమంది కుటుంబాలు ఊర్లలో ఉన్నాయి. మళ్ళీ ఉదయం యిక్కడకు రావాలి. కావాలంటే సోమవారం పెట్టండి. ఎంతవరక్కైనా పెట్టండి దానికి మేము సిద్ధంగా ఉన్నాం. లా అండ్ ఆర్డర్ డిమాండ్‌పై చాలా చర్చించవలసివుంది. అసలే ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు. యిక్కడ మనం ఏమి చర్చిస్తున్నామో ప్రజలు తెలుసుకోవాలి ఈ రోజు రాష్ట్రంలో దొంగనోట్ల ప్రింట్ అవుతున్నాయి. దొంగసారా అమ్మినవారి పేర్లను యిక్కడ పెట్టడం జరిగింది, చాలా మంది మీద కేసులు పెట్టారు. 500 మంది క్రిమినల్స్‌పై కేసులు బుక్ చేశారు, అయిదు వందల కేసులను విత్‌డ్రా చేశారు, దొంగనోట్ల ప్రింటు చేయడం జరిగింది----

(అంతరాయం)

***Expunged as ordered by the Chair.

Sri P Ashok Gajapatni Raju:- What is this? what does he wa it? Is he going to stage a walk out?

(Interruptions)

They invited suspension earlier.

(Interruptions)

The Chair has given him an opportunity to stage a walk out but he has decided not to stage a walk out. Since you have named him.. ..

(Interruptions)

11 00 ప్రభుత్వ ప్రతిపాదన
కొంతమంది కాంగ్రెస్ సభ్యుల సస్పెన్షన్ గురించి

(The Hon'ble Members of the Congress-I continued to interrupt the Proceedings standing the well of the House)

Sri P Ashok Gajapathi Raju:- Sir, there is total disorder in the House. Hence, I beg to move:

"That under sub-rule (2) of Rule 300 of the Rules of Rules of Procedure & Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members may be suspended from the service of the House for the rest of the day for gross disorder:

Sri P Janardhan Reddy
Sri M.Kodanda Reddy
Sri G.Muddukrishnam Naidu
Sri N.Varadarajulu Reddy
Sri K. Rambhupal Reddy
Sri T.Jeevan Reddy
Sri Y.S.Vivekananda Reddy
Smt. Kommi Reddy Jyothi Devi.

Chairman:- Motion moved. The question is:

"That under sub-rule (2) of Rule 300 of the Rules of Procedure & Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members may be suspended from the service of the House for the rest of the day for gross disorders

Sri P.Janardhan Reddy
Sri M.Kodanda Reddy
Sri G.Muddukrishnam Naidu
Sri N.Varadarajulu Reddy
Sri K.Rambhupal Reddy
Sri T.Jeevan Reddy
Sri Y.S.Vivekananda Reddy
Smt. Kommi Reddy Jyothi Devi.

(Pause)

The Motion was adopted and Sri P.Janardhan Reddy, Sri M Kodanda Reddy, Sri G.Muddukrishnam Naidu, Sri N.Varadarajulu Reddy, Sri K.Rambhupal Reddy, Sri T.Jeevan Reddy, Sri Y.S Vivekananda Reddy and Smt. K.Jyothi Devi were suspended from the service of the House for the rest of the day.)

Chairman:- The Resolution is passed. kindly withdraw from the House.

As the suspended Members did not leave the House and continued to stand the Well of the House interrupting the Proceedings of the House Marshals entered He House. At this juncture the suspended Members left the House.

న్యాయ పరిపాలన మరియు ఇతర అభ్యర్థనలపై చర్చ (క్రొనసాగింపు)

శ్రీ పాటూరు రామయ్య – చాలా ముఖ్యమైన సబ్జెక్టు ఉన్నాయి కొంత మంది మాత్రమే మట్లాడారు ఇంకా ప్రతిపక్ష o నుంచి చాలామంది మాట్లాడవలసి వున్నది యీ పరిస్థితిలో యీ సమయం మేము ఒప్పుకున్నది కూడా రాత్రి 8 00 8 30 గంటలవరకు మాత్రమే ఒప్పుకున్నాము అది ఏమో తప్పిపోయింది ఇష్టం ఉన్నట్లు పోతున్నారు దానికి సాధ్యమైన పరిస్థితి మేము చెప్పాము సాయంను ఆర్డర్‌లో పెట్టండి మేము కూడా పాల్గొంటామని చెప్పాము ప్రొటెస్టు చేస్తామని చెప్పిన తరువాత నస్సెండు చేసి బయటకు పంపించిన వ్యవహారి మంచిదీ కాదు· ఈ పోలీసు డిపార్టుమెంటు గురించి చెప్పాలంటే, చాలా లోతుగా కూలంకుషంగా చెప్పవలసిన విషయాలు ఉన్నాయి వేదలు అంటే లెక్క చేసే పరిస్థితి కూడా లేదు అదే ఉన్నవారు, కలిగినవారు చెప్పుతల్లో పోలీసు వున్నది వారు కోరితే నేవారి మాడ పగలకొట్టే పోలీసు వ్యవహారి వుంది ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని అనుకున్నాం కాని, ఇక్కడ పరిస్థితి అట్లా లేదు దీనికి ముఖ్యమైన బాధ్యత గౌరవ శాసనసభా వ్యవహారాలశాఖమంత్రిగారు వహించాలి· వారు కర్కోపెత్తనంతో సభను నిర్వహించాలని చూస్తే, అది సర్వనా వ్యవహారి కాదు బలవంతంగా కూర్చొబెట్టి సభను నడుపుకోవాలని చూస్తే బాగా లేదు ఆయన పదేపదే ఏ ప్రజాస్వామ్యాన్ని అయితే భేషుతున్నాడో ఆ ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమైన చర్య తీసుకుంటున్నారు ఇవీ మాత్రం సమ్మతించి కాదు దీనికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము

(సి పి ఐ ఎం శాసనసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – స్పీకర్‌సార్, మేము కూడా పదేపదే చెపుతున్నాము ప్రతిపక్షం బీసినెస్ ఎడ్వయిజరీ కమిటీలో అనుకున్నది రెండు మూడు సార్లు సమావేశమైనప్పుడు చాలావరకు డిమాండ్సు చాలా గిలటిన్ అయ్యాయని, యీ సారి, ప్రభుత్వ పరంగా స్పీకరు గార్ల ప్రతిపక్ష పార్టీలు వివరి అసెంబ్లీ కాబట్టి డిమాండ్సు మీద బాగా మాట్లాడాలంటే, సాయంత్రం దాకా సభను నడుపుతామని శ్రీ అశోకగజపతి రాజుగారు చెక్కెస్సు లేదు అందుకని ఒప్పుకున్నారు ప్రతిరోజూ సాయంత్రం ఏర్పాటు చేయాలని, సోమవారం మాత్రం వీటిని తీసుకుంటామని ప్రత్యేకంగా అంటే ఒప్పుకున్నాము డిమాండ్సు మీద సాయంత్రం మాట్లాడతామంటే, రాత్రి 12 గంటలదాకా కూర్చోవాలని కాదు ఒక పద్ధతిని మేం దృష్టికి తీసుకొస్తున్నాను సభ ఆర్డర్‌లో

11 10 రా

ఉన్నప్పటికీ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా మాట్లాడారని, చర్చ లేకుండానే డిమాండ్స్‌ను గిలిటిన్ చేసుకునే పద్ధతి మంచిది కాదు డిమాండ్స్‌పై చర్చ లేకుండానే గిలిటిన్ చేయాలనే ఉద్దేశ్యం మాకు లేదు మేము సభకు అంతరాయం కలిగించడం లేదు, యిక్కడ దురదృష్టం ఏమంటే, ఎన శాసనసభ వ్యవహారాల శాఖమంత్రిగారు అశోకగజపతిరాజుగారు మంచి హృదయంతోనే అంటుంటారు, మరి అది మాకు అర్థం కాకనో, లేక ఏమోగాని అది గందరగోళంగా తయారవుతోంది– వీలుచ్చిన సభాసమయం వ్యర్థం అవుతోంది· ప్రతిపక్షాల మీద నిందవేయడం మంచిది కాదు

ఈరోజు కాంగ్రెస్‌వాళ్లు మాట్లాడారు. వారు ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి. వారు విమర్శించే పద్ధతిలో వారు విమర్శించారు మాపద్ధతి వేరు. వారి పద్ధతి వేరు విమర్శించే హక్కు లేకుండా, మా హక్కును దోచుకుంటూ, ఈరోజు మేరు వాళ్లను బయటకు పంపించిన పద్ధతి మంచిది కాదు రామయ్యగారు ఒక రకంగా మాట్లాడారు. ఆయనను బయటకు పంపడానికి మార్షల్స్‌ను ఈడ్చుకొచ్చామా. లేదే. ఆయనను కూడా సస్పెండ్ చేయడం జరిగింది. నేను కూడా వికలవనంతో మాట్లాడతాను. ఈవిధంగా ప్రతిపక్షాలకు విమర్శించడానికి అవకాశం యివ్వకుండా సస్పెండ్ చేయడం మంచిది కాదు ఇది చాలా విలువైన సమయం. శాంతిభద్రతలు యితర విషయాల గురించి మాట్లాడుతున్న సందర్భంలో. మేము మాట్లాడినంతా వినే తర్వాత దానికై వివరణ చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వ మీద ఉంది. అవిధంగా జరిగేలా ప్రభుత్వం మాడాలి. మీరు చేసింది అందరికీ బాధ కలిగించేదిగా ఉంది కాబట్టి మాట్లాడకుండా విరసన వ్యక్తం చేసా కూర్చుంటున్నాను

శ్రీ పి అశోక్‌గజపతిరాజు – అధ్యక్షా, ఒకప్రక్క బాధగా ఉంది- శాసనసభ్యులను సస్పెండ్ చేయడానికి ఎవరికీ కూడా యిష్టం ఉండదు- అయితే విధ్యుక్త ధర్మాన్ని నెరవేర్చడానికి ఎంత బాధ ఉన్నా. చేయవలసి వస్తోంది ఈపద్దుపై చర్చించడానికి వాలు గంటల సమయాన్ని కేటాయించారు. నాలుగు గంటలు పూర్తి అయినా, రెండు గంటలు ఎక్కువ అయిన తర్వాత, మళ్లీ యింకా గడువు కొనసాగించడానికి ప్రయత్నిస్తే, అపుడు సస్పెండు చేయడం నా విధ్యుక్త ధర్మమని నేను భావిస్తున్నాను- నేను వారిని సస్పెండ్ చేయకుండా ఉంటే, బహుశా, ఈశాసనసభకు తీరని అన్యాయం జరిగేదని నాభావన- అధ్యక్షా, నాకు యింతవరకు ఆశ్చర్యం కలిగించేదేమంటే, పెద్దలు రామయ్యగారు, నిజాయ ఇతగలవారు, అంత దూరం మాట్లాడారు- అన్ని విషయాలు మెబుతూ. రూలింగ్ పార్టీ వాళ్లే మాట్లాడారు, ప్రతిపక్షాలకు అవకాశం యివ్వలేదని అన్నారు. మాట్లాడే అవకాశం యివ్వలేదా? ఎవరు నమ్ముతారు అధ్యక్షా, వరదరాజులరెడ్డిగారు, బండి పుల్లయ్యగారు, రాఘవరెడ్డిగారు, బద్దంబాల్‌రెడ్డిగారు, వీరంతా టీ-డి-పి- పార్టీ వాళ్లేనా? శ్రీమతి లక్ష్మీపార్వతిగారు యింకొక పార్టీని రిజిస్టర్ చేశారు. అది ఎన్ టి ఆర్ టి డి పి (ఎల్ పి) కె సుబ్బరాజుగారు టి డి-పి- పార్టీ వారేనా? ముత్యంరెడ్డిగారు, కాశిరెడ్డిగారు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిగారు మాత్రం టి-డి-పి- వాళ్లే ఎవరు మాట్లాడారు అధ్యక్షా? పార్లమెంటరీ వ్యవస్థలో సమయాన్ని విధిగా కేటాయించారో స్పష్టంగా వ్రాయబడింది- ఒక్కటైనా పాటించారా? This is the thing. Villain of peace. I do not mind being falsely accused because the accuser has no conviction and I might have to hang my head in shame. Is this the way of democracy? Is this the way to run the House? Is it Mobocracy or Democracy? చర్చ లా అండి అర్థంపై జరుగుతోంది. మీరు కూడా అర్థం చేశారు- Let us maintain law and order in this House. Democracy means

self-restraint. Have we restrained ourselves? Anyway, as the Hon'ble Members have been here for longer hours I do not take much time. I want to be very brief in my reply Parliamentary courtesy demands that the people who have asked questions should sit in the House. He did not talk anything about Administration of Justice, Treasury and Accounts and Other Fiscal Services, Pensions and Loans to Government Servants and other Miscellaneous Loans and also Stationery and Printing. He has confined only to the part of the Demand of my colleague and that is Police Administration. I do not think he has spoken much. Bandi Pullaiah spoke of antiquated laws which are British heritage. He said that justice delayed is justice denied. He talked about Executive Magistrates and that they should receive more encouragement. What bothered me most is that he spoke that there should be vigilance on justice. We are in a democracy. We are all creatures of the Constitution. Art. 212 of the Constitution does not permit the Courts to interfere with the Legislature Neither the Legislature nor the Courts can interfere with each other's business It is very clear. We are creatures of the Constitution. We have to respect one another. If law and order and if rule of law have to be a reality here we should be careful because democracy cannot be shouted for an hour or two. It means supporting the values of a democratic structure. It means nurturing the democratic structure. Our first Speaker of Lok Sabha in the country, the late Moulankar said that the democracy did not mean counting of hands. It is an opportunity and we should reach avail that opportunity. If a party is not willing to choose it then, it is left to them. But, the TDP has been clear in its thinking and will support all democratic actions. Then, Lakshmi Parvathi raised something but, she is not here. I do not want to answer her because she has not extended her courtesy to me. Asaduddin Owaisi is not here to extend courtesy and I need not extend my courtesy. I am prepared to him with regard to what he raised. He needs no courtesy. Subba Raju decided to walk out. I do not think I need to raise anything. Since the Congress people have decided

gh
themselves to be suspended and they did not speak on any one of the Demands I need not answer anything. I whole heartedly thank you, Sir and thank this August House because today has been extremely trying day for all of us. Sir, your patience has been tested by the undemocrats of the Congress Party. I must congratulate you, Sir.

11.20 ర

Sri P. Ashok Gajapathi Raju:- Sir, Mr. Bal Reddy was one of the main speakers in the speech on Demands. But, he has not mentioned even one point. He is now getting up. He has not mentioned a word of Administration of Justice, Treasury, Accounts, Fiscal Services, Pensions and Loans to Government Servants and other miscellaneous loans. Not a word and he spoke for more than half-an-hour.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – సార్, సెషనరీ పద్దుమీద ఎవరూ మాట్లాడలేదని చెప్పారు. నేను అడుగుతాను వారికి సంతోషం కలుగుతుంది కాబట్టి వారిని క్లారిఫికేషన్ అడుగుతాను

Sri P. Ashok Gajapathi Raju:- Baddam Bal Reddy garu has already spoken for more than half-an-hour.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – మాట్లాడేందుకు టైమ్ ఇవ్వకుండా, మాట్లాడలేదు అంటే ఎట్లా సార్?

Sri P. Ashok Gajapathi Raju:- He has spoken on the Demand but he has not mentioned even one point on the Demands except Home

శ్రీ ఎ మాధవరెడ్డి – అధ్యక్ష, ఈ శాసనసభ సమావేశాలు మొదలైనప్పటి నుండి హోమ్ డిపార్ట్‌మెంట్ డిమాండ్స్ ఎప్పుడు వస్తాయా అని ఎంతో ఆత్రుతతో నేను ఎదురుచూశాను ప్రతిపక్ష నాయకులందరూ తమ అమూల్య సలహాలిచ్చినట్లయితే, రాష్ట్రంలో ఇంకా శాంతిభద్రతలను కాపాడుతూ, ప్రశాంత వాతావరణం నెలకొల్పుతూ ముందుకు పోవడానికి అవకాశాలుంటాయి అనే ఆలోచనతో నేను చాల రోజుల నుండి ఎదురుచూస్తూ ఉన్నాను కాని ఈ రోజు చూస్తే పరిస్థితి కాందుకు భిన్నంగా ఉంది. కాంగ్రెస్‌పార్టీ ఈనాడే కాదు మొదటినుండి చూస్తున్నాను – లా అండ్ ఆర్డర్ డిమాండ్ వచ్చినపుడు డిస్కస్ చేయండి అని నేను ఎన్నోసార్లు చెప్పాను అదేవిధంగా నక్సలైట్స్ విషయం వచ్చినపుడు కూడ దానిమీద డిఫిక్ట్‌గా డిస్కస్ చేయాలి ఇది ఏ అధికారపక్షమో బాధ్యత వహించాలి ప్రభుత్వమే బాధ్యత వహించాలి అని చెప్పినపుడు అందరూ బాధ్యత వహించాలి అందరి సహకారం కూడ ఉండాలి అని చెప్పి కోరాను అయితే ఇప్పుడు వారంతా తప్పించుకోవడం జరిగింది లా అండ్ ఆర్డర్ డిమాండ్స్ మీద

